# శ్రీ రామ చంద్రజీ స్వీయ చరిత్ర

Volume -1

1899-1932

# బాల్యము

నేను 1899 ఏప్రిల్ 30 ఆదివారం ఉ॥ గం. 7.26 ని॥ లకు జన్మించితిని. (విక్రమ సం ॥ శకయుగము 1821 వైశాఖ , బాడి పంచమి సమయము 4 ఘ॥ 55 వి.ఘ॥)

మా తండ్రిగారు రాయబహదూర్ శ్రీ బద్రిప్రసాద్ , ఫస్ట్ క్లాసు , హానరరి స్పెషల్ మెజిస్ట్రేట్. నా చిన్నతనములో పిల్లలందరికి మాములుగా తిండి యందు ఉండే ధ్యాస నాకు ఉండేడిది కాదు అని మా తల్లిగారు చెబుతూ ఉండేడి వారు. నాకు భోజనము వడ్డించునప్పుడు , బలవంతముగా ఎవరో నా నోటిలో ఉంచితే తప్పించి నా అంతట నేను తినేడివాడను కాను. ప్రతి దశలోను మా తల్లిగారు సత్యనిష్ట కలిగి యుండవలెను(నిజాయితీగా ఉండవలెను) దొంగతనము చేయరాదు అని బోధించెడివారు. ఆమె శిక్షణ ఫలితముగా నా జీవన విధానములో అది ఒక భాగమైపోయినది.

పసిబిడ్డ మాట్లాడుట, ఆలోచించగల స్థితి వచ్చువరకు , తల్లిదండ్రుల, ఇతరుల యొక్క సూచనలు , సలహాలు (భావప్రేరణలు) అప్పుడే ఏర్పడుచున్న వారి శీలము పై ప్రభావము కలుగి , వారి జీవన విధానములో ఒక భాగమైపోవును. ఆ బిడ్డకు యవ్వనము వచ్చుసరికి , తల్లిదండ్రుల, ఇతరుల సలహాలు,సూచనలుయొక్కప్రభావముఆ బిడ్డ మీద చాలా వరకు పనిచేయును. ఈ వయసు నుండే ఆలోచనాశక్తి ప్రారంభమగును గావున , తనకు తానుగా వాటికి తగినట్లుగా మలచుకొనును. యీ వయసులోనే తన చుట్టూ ఉన్న వాతావరణము ఆ బిడ్డ మీద ప్రభావముచూపును. మరియు ఆ బిడ్డ చుట్టచుట్టిన త్రాడులా తయారగును (త్రాడుచుట్ట) అప్పుడు ఆ చుట్టను భస్మము చేసినను ఆ చుట్ట చెరిగిపోదు. అందువలన తల్లిదండ్రులు , చంటిపిల్లలు మాట్లాడుట, తమకు తాముగా అలోచిమ్చగల స్థితి వచ్చువరకు యీ విషయమై తగు శ్రద్ధ వహించవలయును. తల్లిదండ్రులు ఆ వయసులో చంటి పిల్లల ముందు సముచితమైన వాటినే మాట్లాడవలయును. పసిబిడ్డకు గ్రహణశక్తి , ఆలోచించుశక్తి

లేకపోయినప్పటికి తల్లిదండ్రులు మాట్లాడిన మాటల గుర్తులు , ముద్రలను గ్రహించగలదు. అందువలన పెద్దలు పసిపిల్లల ముందు అర్థంలేని అసందర్భపు మాటలు మాట్లాడకూడదు. భారతంలో అభిమన్యుడు గర్భంలో ఉండగా చక్రవ్యూహమును చేధించుట గురించి అర్జునుడు తన భార్యకు చెప్పెను. భారత యుద్ధము ప్రారంభమైన్ప్పటికి అభిమన్యుడికి 16 సం ॥ల వయస్సు. అతను తన పినతండ్రులకు , పెదతండ్రులకు, తాను చక్రవ్యూహమును చేధించగలనని చెప్పెను. తానుచక్రవ్యూహములో ప్రవేశించెను , కాని తిరిగి రాలేకపోయెను. ఎందువలననగా అర్జునుడు తన భర్యకు చక్రవ్యూహము నుండి తిరిగి వచ్చుట చెప్పలేదు. యీ విషయములో నా స్వంత ఉదాహరణ ఒకటి చెప్పెదను. నేను ధ్యానము ప్రారంభిచిన కొంత కాలమునకు ఒకరోజున నేను 2-3 నెలల చంటి బిడ్డగా ఉన్నప్పుడు చేట పైపరుండినట్లు కానవచ్చింది. (ధాన్యము ఆరబెట్టుటకు ఉపయోగించునది.)దీని గురించి నేను ఆలోచించగా మా తల్లిగారు ఆ చేట మీద నన్ను చిన్నప్పుడు పరుండబెట్టి ఉండవచ్చునని నిర్ణయమునకు వచ్చితిని. మా తల్లిగారిని ఆ విషయమును అడుగగా నన్ను ఆ విధముగా అనేకమార్లు పరుండబెట్టితినని ధృవీకరించినది.

నా చిన్నతనములో 6-7 సం॥ల వయస్సప్పుడు మా తల్లిగారు అలవాటు పద్ధతిలో తరచు పూజలు చేయుట చూచితిని. ఆమె చేయుచున్న పూజా విధానము నాకు నేర్పమని నేను కోరితిని. ఆమె నా నుదుట మంచిగంధము బొట్టుపెట్టెడివారు. దానితో నేను ఆ రోజు పూజ చేసితినని సంతోషపడెడివాడిని. ఈ విధముగా కొన్నాళ్ళుసాగినది.

నా తొమ్మిదవ ఏట నుంచి నాలో సత్యతత్వమును గురిచి ఒకరకమైన తృష్ణ బయలుదేరినది. దానితో నేను నీటమునిగిన వానివలె కలవరము , తొట్రుపాటుతో దిక్కుతోచక ఉండిపోయితిని. అప్పుడు నేను భగవద్గీత చదువుట ప్రారంభించితిని. కాని అది నేను ఆరాటపడుచున్న స్థితిని యివ్వలేదు. దైవ సాక్షత్కారమును ప్రసాదించే పూజా విధానమును చెప్పమని మా పురోహితుని అడిగితిని. రామనామము జపించమని ఆయన చెప్పెను. నేను దీనిని కూడా ఏడు రోజుల పాటు నిర్ణీత సమయములో చేసితిని. నా పరిస్థితి లో ఏ విధమైన మార్పు రాలేదు. ఆ తరువాత విగ్రహారధన ప్రయత్నించితిని. అది నన్ను ముందుకు తీసుకు వెళ్ళుటకు బదు లు వెనుకకు లాగుట గమనించితిని. అందువలన దానిని కూడా తప్పనిసరిగా విడిచి పెట్టవలసి వచ్చినది. యివన్నియు నా తృష్ణ ను తీర్చలేకపోయినవి. యీ కాలమంతయు నాకు ఒక మంచి సమర్థుడైన గురువును ప్రసాదించమని ప్రార్థించుచుంటిని. యీ భావముతో నేను ఎవరినైన సమీపించినట్లయితే వారినే తప్పక గురువుగారిగా అంగీకరించివేయుదునని నిర్ణయమునకు వచ్చితిని.

అదేవయసులో వాసన ద్వారా నా దుస్తులను ఆనవాలు పట్టు ఒక విచిత్రమైన సహజ ప్రవృతి నాలో పెంపొందినది. యీ 14 ఏళ్ళ వయస్సులోనే చెమట వాసన ద్వారా వ్యక్తుల స్వభావములను తెలిసికొనగల ప్రవృతి పెంపొందినది.

కొంతకాలము గడిచిన పిదప నాకు తత్వ శాస్త్రములో అభిరుచి బయలుదేరి జీవన సమస్యల పరిష్కారము గురించి నాకు తోచిన రీతిలో నేను ఆలోచిచేడివాడిని ,15,16 ఏళ్ళ వయస్సులో తత్వశాస్త్ర గ్రంధములను అధ్యయనము చెయ్యవలెనని బుద్ధి పుట్టినది. "మిల్స్!ఉపయోగితావాదము అను గ్రంధమును రప్పించి కొన్ని పుటలు చదివితిని. యిటివంటి పుస్తకములను చదివినట్లయిన వారి ఆలోచనలనే నేను ఉదాహారణ్ములుగా వ్రాయుదునని స్వంత ప్రజ్ఞ కోల్పోవుదునని ఒక ఆలోచన నాలో బయలుదేరినది. పుస్తకములను మూసివేసి వాటిని ఒక ప్రక్కకు పెట్టి నా సొంత ప్రజ్ఞ ను పెంపొందించుకొంటిని. నా అతి చిన్న వయసు నుండి నన్ను చూసిన బంధువులు ఇతరులు ప్రతివారు నేను చాలా మందబుద్ధిని అనెడి అభిప్రాయము వ్యక్తము చేసెడివారు నాలో ఏ విధమైన నటనా స్వభావములేదు. యిప్పుడు కూడా అదే పరిస్థితి కాని దాని స్థితి మాత్రము మారినది. యిప్పుడు ప్రజలు నన్నొక సామాన్య మానవుడుగా భావింతురు.

6 సం ||ల వయసులో ఒక అధ్యాపకుని వద్ద చదువును ప్రారంభించితిని. ఒక సం || పోయిన తరువాత సన్నిపాత జ్వరము వచ్చినది (టైఫాయిడ్). దాని నుండి కోలుకొనుటకు ఒక సం ||.ర కాలము పట్టినది. యీ మధ్యకాలంలో అంత వరకు చదివినదంతయు మరచిపోతిని. నేను సర్వమూ ఎలా మరచిపోతినో అని యిప్పటికె నాకు ఆశ్చర్యమే. నా మనసు ఏ బాధ్యతలు లేకుండా శుభ్రము చేసిన పలకవలేనున్నది. నా విధ్యా జీవితమంతా అపజయాల మరకలతో కూడినదే. దానికి ముఖ్యమైన కారణము గణితము. నా జీవిత గమనమే పాడయిపోయినది. మా ఉపాధ్యాయుడు కొంత యింటి దగ్గర చేయవసిన పని యిచ్చెడివాడు. గణితమునకు సంబంధించిన ప్రశ్నలు ఎన్నడు పూర్తి చేయలేదు. (వాయిదా వేయడము జరిగెడిది) యిప్పుడు నా గురించి ఒక హాస్య స్పదమైన కధను చెప్పెదను. ఒకప్పుడు నాకిచ్చిన ప్రశ్నలకు జవాబు వ్రాయలేదు. ఉపాధ్యాయుడు దండించునేమోనని ఆలోచించుఓటిని దండన తప్పించుకొనుటకు నా వ్రేలిని కందిరీగలచే కుట్టించు కొనుటకు ఒక కన్నములో పెట్టితిని. ఉపాధ్యాయుడు వచ్చినప్పుడు నా వ్రేలిని కందిరీగలు కుట్టినవి , అందువలన ప్రశ్నలకు జవాబులు వ్రాయలేకపోయితిని అని చెప్పితిని. శిక్ష నుంచి తప్పించుకొంటిని గాని కందిరీగల కుట్టుకంటే ఉపాధ్యాయిడి శిక్షయే మేలుగా ఉండేడిది. నాకు ౧౬ సం వచ్చునప్పటికి నాకు ఆంగ్లము , ఉర్దూ, పరియన్ భాషల సాహిత్యము నందు ప్రేమ పెంపొందెను. భూగోళ శాస్త్రము అంటే నాకు చాలా అభిమానము. దాని మీద అనేక సంపుటము లు చదివితిని. నిజము చెప్పవలెనంటే ఆ వయసు వరకు నాకు చదువుమీద శ్రద్ధకలుగలేదు.

నేను చేయు పనులయందు సత్యనిష్ట అతి ముఖ్యము . ఒకప్పుడు మా పాఠశాల ఆవరణలో ఒక రూపాయి చూసితిని. దానిని మా ప్రధానోపాధ్యాయునికి అందచేసి అది ఎవ్వరిదో వారికి యిప్పించివేయమని కోరితిని. ఆయనకు చాలా ఆనందమై నా నిజాయితీని మెచ్చుకొంటూ క్లాసులన్నిటికీ చీటీలు పంపించెను. నేను బడికిపెళ్ళే రోజులలో గుర్రము మీద బడికి వెళ్ళేవాడిని. గుర్రపుస్వారి నాకు

చాలా యిష్టము. మా నాన్నగారు నా కొరకు ఆ గుర్రమును కొనిరి. అశ్వపాలకుడు అదసరము లేకుండానే గుర్రపు స్వారి అభ్యాసము చేసెడివాడిని.

నేను చదువుకునే రోజులలో నా స్నేహితుడు ఇంద్రజాలముతో వ్యాధులను నయము చేసెడివాడు. నాకు దాని యందు శ్రద్ధ కలిగి ఇంద్రజాలకులు ఆ విద్యను నేర్చిన మూల సూత్రమేమైయొడును అని ఆలోచింపసాగితిని. ఒక పనిని నిర్వహించుటకు ఆలోచనా గర్భితమైన శక్తి ప్రవాహము , ఏకాగ్రత తప్ప వేరు కాదు అని అర్ధమైనది. కొన్నాళ్ళ తరువాత మా బంధువు ఒకాయన వచ్చి తాను కూడా ఒక ఇంద్రజాలకుడనేనని చెప్పెను. ఆ విద్యను నాకు కూడా నేర్పమని అతనిని కోరితిని. కాని ఆయన పాత పద్ధతులలో శుశ్రూష చేస్తే తప్ప అంత సులువు గా నాకు దానిని నేర్పుటకిచ్చగించలేదు. అప్పుడు నేను అతనితో నీవు మరల తిరిగివచ్చు సరికి నేను ఏమి సాధన చేయకొండగనే నీకు యింద్రజాలము నేర్పుదును అని చెప్పితిని. నా బుద్ధి తాత్వికచింతన కలది యగుట వలన వాస్తవత దనియందు నెలకొని యుండెడిది. దాని సహాయముతో రోగులకు వైద్యము చేయుట ప్రారంభించితిని. కాని పెద్ద సంఖ్యలో కాదు. మా బంధువు మరల వ్చ్చినప్పుడు నేను అతనితో నేను చేయగలిగినదినీవు చేయలేవు , నీవు కోరినట్లయిన నన్ను పరీక్షించుకో అని చెప్పితిని. నేను బడికి వెళ్ళే రోజులలో ఒకప్పుడు ప్రధానోపాధ్యాయుడు తీవ్రమైన నులినొప్పితో బాధపడు చుండెను. అప్పుడు నేను అతని చేతి బొటన వ్రేళ్ళను నా చేతి బొటనవ్రేలి తో అదిమి పట్టి ఒక నిముషము సేపు నీవు బాగుగానేయున్నావు అనే సూచనతో విద్యుత్తును పసారము చేసితిని. వెంటనే బాధతగ్గిపోయినది. రోగి నిద్రపోయెను. అప్పటి నుండి పిల్లలకెవరికైనా ఆటలలో దెబ్బలు తగిలిన వైద్యము కొరకు నా దగ్గరకు పంపించెడి వారు.

నేను మంచి హాకీ ఆటగాడిని. మా తరగతి బృందమునకు నాయకుడిని. ఒకప్పుడు పాఠశాల విరామ సమయములో మా ప్రధానోపాధ్యాయుడు ఆట సామాన్లు యివ్వ నిరాకరించిరి. అప్పటి నుండి ఆటలకు స్వస్థి చెప్పితిని.

నా విద్యాభ్యాసకాలములో మా ఉపాధ్యాయులందరు నన్ను అధికముగ ప్రేమించెడివారు. నాకు అవసరమైనప్పుడు ఏ సహాయమునైన చేయుటకు సిద్ధముగ నుండెడివారు. అది నా అదృష్టము. నాకు తత్త్వ శాస్త్రమందు అభిరుచిమెండు. కావున నేను తాత్విక విషయముల మీద వ్యాసములు వ్రాసెడివాడిని. మెదడు యొక్క తీరుతెన్నులు (Dynamic of mind ) మెదడు యొక్క గతిక స్వభావము) అను అంశము నా వ్యాసములో ప్రధానముగ ఉండెడిది. మా ఆంగ్ల భాషా బోధకుడు కూడా తత్వవేత్తయే. ఆయన బి.ఎ. తరగతి లో చదివిన తాత్విక చింతనల గురించి నేను అటువంటి వ్యాసములను ఏ విధముగ వ్రాయ గలుగు చున్నాను అని ఆశ్చర్యపడెడివాడు. యీ విషయము (తత్వసంబంధ ఆలోచనలు) నాకు నా ప్రస్తుత ఆధ్యాత్మిక జీవితములో యోగ పరిశోధనకు చాలా ఉపకరించినది.నా యోగ పరిశోధనా ఫలితములను గ్రంధరూపములోను, వ్యాస రూపములోను, జాబులు రూపములోను , ప్రజలకు అంద జేయుట జరిగినది. సితాపూర్ లో ఒక గొప్ప సమావేశములో

భారతదేశంలోని గొప్ప యోగులందరూ యోగపరిశోధనలు జరుపవలెనని సూచించితిని. కాని అది ఇంతవరకు జరుగలేదు. యోగములో పరిశోధన జరుపుట పెద్ద కష్టమైన పనేమి కాదు. కాని అది చాలా కష్టమైన అని గా తలంతురు. దానికి కావలసిన ప్రధానమైన అర్హత అతీత చైతన్యము యొక్క (Super consciousness) అన్ని దశల యొక్కయు సంపూర్ణ జ్ఞాన సంపన్నుడైన , సమర్థుడైన యోగి అయి ఉండవలెను. అతని ఆలోచనా విధనము వాస్తవముగా ఉండవలెను. నీవు ఆలోచించునది ఎంత చిన్న సమస్య ఐనను అది వాస్తవమైనదిగా ఉండవలెను. దానిని హృదయము ధృవపరావలెను. (అంగీకరించవలెను) అపరిశోధనా కృషికి అవసరమగు దైవసాధనలు తెలిసికొనుటకు ప్రజలు శ్రద్ధ చూపరు. ఆలోచించుట మన పని , దాని వాస్తవతకు అంగీకారము తెలుపుట హృదయము పని , హృదయము వేర్వేరు రకరకముల సంజ్ఞలను తెలుపును. వాటిని అర్థము చేసికొనుట సులభముకాదు. యీ విషయమును సంతృప్తికరముగ విశదీకరించుటకు నాకు మాటలు ఇంతవరకు దొరకలేదు. కాని సాధన చేసినట్లయిన దాని స్వభావము తెలియనగును.శరీరములోని జీవము కలిగియున్న ప్రతీ అవయవము దృష్టిని దానిమీద కేంద్రీకరించినట్లయిన అది మనతో మాట్లాడును. ఇది నా అనుభవము కేంద్రీకరణము అనునది దివ్యజ్ఞాన అపాదరణమునకు (అవిష్కరణకు- తెలుపుటకు) కేవలము ఒక సాధన మాత్రమే. కేంద్రీకరణముద్వారా (Concentration) భగవంతుడు లభ్యముకాడు. కేంద్రీకరణములో ఒక విషయములోని ఒకేఒక బిందువు మీద అవధాన ముండును. ధ్యానములో నీ అంతశ్చైతన్యము దైవము కొరకు ఎదురు చూచుచుండును(వేచి యుండును- నిరీక్షించును) నీ ఆలోచన భగవంతుడు కావున భగవంతుని కొరకే చూచుచుందువు.

కొంతమంది అంతరాత్మయే (అంతఃకరణము) తమ గురువని దానిని వారు అనుసరింతురు. అంతఃకరణము(అంతరాత్మ) అనునది-మనసు , బుద్ధి, చిత్తము, అహంకారములతో కూడియున్నది. యివన్నియు శుద్ధి చేయబడి సమతులస్థితికి వచ్చిన కాని , అంతరాత్మ ఋతువాణి నీయజాలదు. (సత్యవాణి- Voice Real) అందువలన మన మనసు యొక్క సర్వకార్య కలాపముల యందు పవిత్రత అవసరము (పైన చెప్పిన అన్ని శాఖల పనుల యందు) దీని మీద పరిశోధన చేయుటకు ప్రజలు ప్రయత్నము చేయవచ్చు. నేనొక చాలా మంచి విషయమును చెప్పెదను. నీవొక సమస్య పరిష్కారము కొరకు ఆలోచించున్నప్పుడు దాని విషయమై నీకు కొంత తెలిసి ఉండవచ్చు. అది ఆ సమయములో నిజమే కావచ్చును కూడా. ఆ భావమును నీ అంతఃశ్చైతన్యములో (Sub-Consciousness) ఉంచినట్లయిన నీ సమస్య పరిష్కారము తెలియనుగును. అది పరిష్కారమైన తరువాత దానిని ధృవీకరించుకొనవచ్చు. ఏ బిందువు వద్ద సత్యము యొక్క నిజస్థితి కాననగునో అచ్చట ధ్యానము చేసినట్లయిన నీ హృదయము సంపూర్ణముగ సంతృప్తి నొందును.

నా చిన్నతనములో ముందు జరుగబోవు విషయములు కొన్నింటిని గురించి చెప్పితిని. అవి నిజమైనవి. సాధకుల ఉత్సాహ ము కొరకు మనిషి వందల సంవత్సరముల తరువాత జరుగబోవు

విషయములను ఏ విధముగ చెప్పగలడో చెప్పెదను. తలలో ఎడమ పార్శ్వమున ఒక అతీత చైతన్యము యొక్క (Super conciousness) స్థానము గలదు. అది సర్వ ప్రశ్నలకు సమాధానమొసగును. యీ విషయము ను "రాజయోగ ప్రభావము" పుస్తకములో వివరముగ చర్చింతిని. ఎవరైన రాబోవు సంఘటనల గురించి ఆలోచించుచూ వారి ఆలోచనలను , ఆ స్థానము వైపు మరలించిన అవి వారికి తెలియవచ్చును. ఆ ఆలోచన సంకల్పము మీద ఏ విధమైన ఒత్తిడి ని ప్రయోగించినట్లయిన ఆ ప్రయత్నము అసహజమగును. ఫలితము స్థూలత్వమే(Grossness) సంభవించును. యీ పద్ధతి అతి ప్రశాంతముగ ఆచరించవలయును. యీ పద్ధతి పవిత్రత కూడా చాలా అవసరము.

# యౌవనము- ఉద్యోగము

నా 19వ ఏట మధురలో వివాహముజరిగినది. నా భార్య చాలా అసహనపు స్వభావము గలది. (ఓర్పులేమి తనము) ఆమె పేరు భగవతి. ఆమె చివరి భాగములో చనిపోయినది. ఆకాలములో నేను కూడా సహనములేనివాడినే. కాని ఆమె సహచర్యములో నేను సహనము నేర్చుకొంటిని. అది నా ఆధ్యాత్మిక అన్వేషణలో సహాయపడినది. మా గురువు గారి పాదముల చెంత చేరిన తరువాత నా కోపము అణగారిపోయినది. దాని విషయమై నా దినచర్య పట్టిక లో గురువుగారికి అనేక మార్లు మొరపెట్టుకొంటిని. కొంతకాలము పోయిన తరువాత ఆయన ఒక ప్రశ్న అడిగిరి. నీ కోపములో ఎప్పుడైనా నీ యింద్రియములు వశము తప్పిపోయినవా? ఎన్నడూ కాలేదు అని జవాబుచ్చితిని. అప్పటి నుండి నేను కోపములో కూడా చక్కగ ప్రవర్తించెడి వాడిని.

యిప్పుడు అన్ని విషయములలోను నా విజయమునకు రహస్యము చెప్పెదను. అనుమానములను తొలగించి, నీలో నీకు విశ్వాసమును పెంపొందించు కొనుము. నీ సర్వ ప్రయత్నములు దిగ్విజయముగా నెరవేరును. నిజము చెప్పవలెనన్న ఎవరైనా తన సంకల్పమును పాడు చేసుకొనవలెనన్న తనలో చిన్న అనుమానమును సృష్టించుకొనిన చాలును. సర్వ విషయముల యందు , నిజాయితీ, దానికి యిచ్చు ప్రాముఖ్యత మంచిఫలితములను యిచ్చును. వీటన్నింటిని , నిరుపయోగముగా తలంచి వాటిని విడిచి పెట్టివేసి ఊపిరితిత్తులకు సంబంధించిన తీవ్రమైన శ్వాస , వ్యాయాయము (ప్రాణాయామము) ప్రారంభించితిని. అది నా మనసును ప్రశాంతముగా ఉంచెడిది. నేను 7 1/2ని॥ల పాటు శ్వాసను బంధించగలిగేవాడిని. దానిని 6 సం॥ల పాటు సాధన చేసి మా గురువుగారి పాదాల చెంత చేరిన తరువాత దానిని పూర్తిగా వదిలివేసితిని.

ఏదో ఒక విధముగ ఒక మంచి సమర్ధ గురువు శ్రీ రామచంద్రజీ మహారాజ్ ఫతేఘర్(యు.పి) లో ఉన్నట్లు తెలిసికొంటిని. వీలైనంత త్వరలో అచ్చటికి వెళ్ళవలెనని నేను ఆయన వైపు ఆకర్షితుడనైతిని (ప్రేరేపింపబడితిని) ఒక శుభ దినమున ఉదయమునే జూన్ ౩ వ తేది 1922 న మా గురువు గారి పాదముల చెంత చేరితిని. వారు చెప్పిన విధముగ నేను ధ్యానములో కూర్చొనినప్పుడు దాని యందు నాకు చాలా ప్రగాఢమైనవిశ్వాసము కలిగించి నటువంటి స్థితి నొకదానిని నేను అనుభవించితిని ( అటువంటి అనుభవమును పొందితిని) "నేను గురువును కనుగొంటిని" అనెడి ఆలోచన వెంటనే నా మనసులో ఉదయించినది.నేను యిదివరకు వెలిబుచ్చిన నా నిర్ణయము ఆయనని నా గురువునా స్వీకరించునట్లు చేసినది. నా గురువుగారి నుండి యింటికి వచ్చిన తరువాత నేను సాధన కొనసాగించితిని. కానినేను కావున ఎక్కువ తీవ్రముగా సాధనా కృషి చేయలేకపోతిని పరీక్షలో ఉత్తీర్ణుడనైన తరువాత షాజహాన్ పూరు జడ్జి న్యాయస్థానములో (కోర్టు) 1925,12 న జనవరిన ఉద్యోగములో ప్రవేశించితిని 1956లో రికార్డు కీపరుగా ఉద్యోగము విరమణచేసితిని. మా గురువులు కూడా ఫతేఘర్ కలెక్టరు వారి కార్యాలయములో రికార్డు కీపరుగా పదవీ విరమణ చేసిరి. నేను పనిచేసిన చోట నాపై అధికారులు నా పనియందు , సంతృప్తిని, చాలా సంతోషమును వ్యక్తపరచెడివారు. నా పని నైపుణ్యత, నిజాయితీ, నిష్కపటము వలన వారు నాకు చాలా గౌరవము నిచ్చెడివారు. నా తోటి పనివారి యందు నా ప్రవర్తన అత్యంత ప్రశంశనీయముగా ఉండెడిది.

నా జీవితములో స్వప్రయోజనము కంటే న్యాయమునకే ఉన్నతస్థానమిచ్చెడి వాడిని. ఉదాహరణకు నాతోటి ఉద్యోగి ఒకతను నాకంటే రెండురోజులు ముందుగ ఉద్యోగములో చేరెను. కొన్ని సంవత్సరముల తరువాత ఇద్దరము వేర్వేరు శాఖలకు బదిలీ అయితిమి. తిరిగి మరల ఒకే హోదాతో శ్రేణిలో ఒకే తరగతిలో మమ్ముపంపితిరి. నాతోటి ఉద్యోగి యీ ఉద్యోగములో నా కంటే రెండు రోజుల తర్వాత చేరెను. ఆ విధముగా యీ ఉద్యోగములో నా కంటే చిన్నవాడయ్యెను. తరువాత ఉద్యోగము హోదా పెరుగుటకు ఖాళీ ఏర్పడినప్పుడు నా సహ ఉద్యోగి ఆ హోదా తాను ప్రధముగా ఉద్యోగములో ముందుచేరుటవలన ఆ హోదా పెరుగుదల తనకు రావలసియున్నదని ఫిర్యాదు చేసెను. యీ విషయములో మాపై అధికారులు నయందు ఎక్కువ అభిమానము కలవారు కావున నన్ను పిలిచిరి. నాకు దానివలన వ్యక్తిగతముగ చాలా లాభమున్నప్పటికి నా సహ ఉద్యోగి నాకంటే ప్రస్తుతము ఉద్యోగములో చిన్నవాడైనప్పటికి ప్రధమ ఉద్యోగములో ముందు చేరుటవలన హోదా పెంపు అతనికే యివ్వవలయునని చెప్పితిని. అతనికి అది లభించినది. నాపై అతనికి విపరీతమైన గౌరవము పెరిగినది.

ఉద్యోగములో నేను ఏదైనా యిబ్బంది సెదుర్కొనినట్లయిన మా కార్యాలయములో చిన్నవారి నుండి పెద్దవారి వరకు నా యందు మిక్కిలి సానుభూతి చూపెడివారు. అదియే కాకుండా మా అధికారులు కూడా చాలా సహకరించెడివారు. నేను తయారు చేసిన చిత్తు ప్రతుల అధికారిక ఉత్తర్వులను ఏ విధమైన సంకోచము లేకుండా అనుమతి సంతకమును చేయునంత నమ్మకమును నాలో వారు

పెంపొందించుకొనిరి. నేను ఆ చిత్తు ప్రతుల ఉత్తర్వులను తయారు చేయుటలో అవి అత్యంత యదార్థమైనవిగ ఉండుటకు మిక్కిలి శ్రద్ధ వహించెడివాడిని.

ఒక గుమస్తా కుల దురభిమానముతో , నేను ఉద్యోగమునకు రాజీనామా చేయవలెనని నిర్ణయమును వచ్చేటంతవరకు నన్ను వేధించుట జరిగెను. నేను ఉద్యోగములో చేరినది క్రొత్త. అందువలన నాకు పని తెలియదు. అతను నాకు పని నేర్పించుటకు బదులుగా మున్సిఫ్ కోర్టు ఉద్యోగి తో నా గురించి ఎల్లప్పుడు చెడ్డగా చెప్పెడివాడు. ఫలితముగా నేను మున్సిఫ్ దగ్గరకు వెళ్ళి నా రాజీనామా ఉద్దేశ్యముతో సహా ఉన్న నిజములన్నియూ ఆయనకు చెప్పితిని.

మున్సిఫ్ పేరు మహరాజ బహదూర్. ఆయన ఆ ప్రదేశములో ఉండగా నేను రాజీనామా చేయుటకు వీలులేదని చెప్పెను. నాకు పని నేర్పించెదనని కూడా చెప్పెను. ఎందువలననగా నా వంటి నీతిమంతుడు మరొకడు ఆయనకు దొరకడు అని చెప్పెను.ఆయన విధముగానే చేసెను. ఆ విధముగ నేను ఆయనచే ప్రోత్సాహించబడి ప్రభుత్వపు చట్టములు నియమ నిబంధనలు చదువుట ప్రారంభించితిని. నేను మరొక వేరే పని కూడా నేర్చుకొంటిని. నిజాయితి అనునది చివరి దశలో లభించును. కాని అవినీతి , దానికి ఏ కొద్దిపాటి ఫలితమున్నను అది ప్రారంభములోనే ఫలించునట్లు అగుపడును.

ఒక నెలరోజులలో శ్రమించి పనిచేయుటవలన నాకు వప్పగించిన పనిని చక్కగా నిర్వహించుటలో సిద్ధహస్తుడనైతిని. నాకు కలిగిన యిబ్బందులను మా తండ్రి గారికి కూడా చెప్పితిని నేను ఉద్యోగమునకు రాజీనామా చేయనివ్వకపోయి నట్లయితే ఆత్మహత్య చేసుకొనెదనని కూడా చెప్పితిని. ఉద్యోగమును వెంటనే విడిచి పెట్టివేయమని మా తండ్రిగారు చెప్పిరి. కాని నా పై అధికారి నన్ను ప్రోత్సహించి , ఉత్సాహపరుచుట వలన ఉద్యోగములో కొనసాగితిని. నన్ను వేధించిన వానితో నాకు శత్రుత్వము ఏమియునులేదు.అతని యందు కొంత ప్రేమతో కూడా ప్రవర్తించేది వాడిని ప్రజలు నన్ను అతి సామాన్యుడనని పిలుతురు. నన్ను వారు అ విధముగ పిలుచుట సరియైనదే కూడా. యీ సంఘటన నేను ఏ క్షణంలోనైన ఆత్మహత్య కు సిద్ధముగా ఉండుటకు దారి తీసినది. కాని నేను ఎన్నడూ , నా ప్రవర్తనను మార్చుకొనలేదు. నాలో అతనియందు కొత ప్రేమ కూడా ఉన్నది. ఎందువలననగా - "ఇతరులు నా యందు నిర్వర్తించవలసిన ధర్మమును నిర్వర్తించలేక పోయినట్లయిన , వారి యందు నా ధర్మమును ఎందు కు విడనాడవలెను" ఇది నా నీతి (అధర్మము-నైతిక ధర్మము) మరొక మాటలో ఎవరైనా వారి ధర్మమును నిర్వర్తించలేనప్పుడు వారియందు నా ధర్మమును నేను ఎందు కు నిర్వర్తించకూడదు. నీకు నేను ఏయునది నా కర్తవ్యము. నీవు చేయలేనిది నీ కర్తవ్యము. ఎవరైనా నాకు కొద్దిపాటి ఉపకారము చేసినట్లయిన దానికి ప్రత్యుపకారము చేయుట నా స్వభావము.

నన్ను వేధించిన వాని ప్రకృతి శపించినదని వ్రాయుటకు నాకు చాలా బాధగాయున్నది. అతని కుటుంబములో దాని నుండి ఎవరూ తప్పించుకొనలేకపోయిరి. అతను చనిపోయిన తరువాత అతని

కొడుకును కూడా నేను ఆదుకొంటిని. అతను జడ్జికోర్టు ఉద్యోగి , కాని అతను కూడా చనిపోయెను. ప్రజలు తను అత్యంత , అల్పమైన జీవిత కాల వ్యవధిలో భగవంతుడు శిక్షించునను విషయమును కూడా గమనించకుండా అనేకమైన అసహ్యకరమైన పనులు చేయుదురు. వారు భగవంతుని శిక్షకు కూడా భయపడరు.

**నాపై అధికారులు నా శీలమును గురించిన పట్టికలో యీ విధముగా వ్రాసిరి:.**

(1) అతని పని యందు నాకు సంతృప్తి కలిగినది. అతను శాన్తు చిత్తుడు అతని పని అతనికి తెలుసు (తేది. 2,సెప్టెంబరు 1929).

(2) అతను సమర్థుడు , కష్టపడి పనిచేయును. అతని పనితో నాకు పూర్తి సంతృప్తి కలిగించెను. అతనినిజాయితీ యందు ఇతరులు అసూయపడునంత నిజమైన నిజాయితీపరుడు. (5, జనవరి 1949).

(3) మున్సారిమ్ గా అతని పని పరిపూర్ణమైన సంతృప్తి అయినది. అతను జాగ్రతగలిగి , కష్టించి పనిచేయు ఉద్యోగాధికారి. అతనికి సాధారణముగ అత్యంత నిజాయితీపరుడుగా పేరున్నది.(6,జులై1949 ).

(4) ఏ విధమైన అహంభావము లేని పని యందు సమర్థకలవాడు. అత్యంత నిజాయితీ పేరుకలవాడు.

(5) పవిత్ర జీవితము గడుపుటలో నమ్మకము కలవాడు. ఉద్యోగ సంబంధమైన పనులలోకూడా అదే సూత్రమునకు కట్టుబడియుండును. (౩ ,జులై1953.)

(6) అహంభావము లేక , శాంతముగా తన పనిని తాను చేసుకొనువాడు. అతను యోగి జీవితమును గడుపు వాడు అను పేరు కలవాడు. (17 జనవరి 1955 )

(7) అతను యోగ్యమైన యోగి జీవితమును అడుపును. అతని దైనందిన జీవన చర్యలలో యోగి సూత్రములనే ఆచరించును. రికార్డు కీపరుగా , రికార్డు రూమ్ మీద మంచి ఆదిపత్యము కలిగియున్నడు. రికార్డు కీపరుగా అతని విధుల యందు చాలా మెళుకవ కవాడు. అతని పనితో నేను చాలా సంతృప్తినొందితిని.(21 ఫిబ్రవరి 1955).

(8) ఉద్యోగ విరమణ సమయములో : అతని నిజాయితీకి , క్రమశిక్షణకు యితరులు అసూయపడునంత పేరు సంపాదించెను. అహంభావము లేకుండా , పట్టుదలగా, శ్రద్ధగా పనిచేసెను. క్రింది ఉద్యోగులుకు ఆదర్శప్రాయుడు, ఆయన పదవీ విరమణతో ఆ తరగతి ఉద్యోగులుకు ఆ విధముగ కొరత ఏర్పడును.

ప్రాంతీయ భారతసేవక్ సమాజము అధ్యక్షుడు ఎ.జి.ఖేర్ నుండి నాకొక ప్రశంసా పత్రము కూడా కలదు.

****

# గురువు గారి పాదపద్మముల చెంతకు

## (పాద పద్మముల దరి)

ఇంతకు ముందు చెప్పిన విధముగ 1922 జూన్ 3 వ తేదిన మెదటిసారిగ గురువుగారి నుండి ప్రాణాహుతిని పొందుటకు ఆయన పాదముల దరిచేరితిని. ఆయన ప్రాణాహుతి ఫలితముగ బహ్య వాతావరణము నుంది పూర్తిగ భిన్నమైన పరిసరముల స్థితికి గినిపోబడితిని. యీ భావము కొనసాగినది. ఆ స్థితిలో చాలా రోజులు ఉండి పోయితిని. రామచంద్ర మిషన్ పద్ధతి ప్రకారము అ నేను దివ్య తేజస్సు మీద ధ్యానము ప్రారంభించలేదు. మా గురువుగారి సంపూర్ణ రూపమును , నా హృదయములో నిలుపుకొని ఆయన రూపము మీద ధ్యానము చేయుట ప్రారంభించితిని. ఇది తలవని తలంపుగా దానంతటదే ప్రారంభమైనది. దానిసే నేను కొనసాగించితిని.

నేను ఎస్.ఎస్.ఎల్.సి. మెట్రిక్ పరీక్షలలో ఉత్తీర్ణుడైన తరువాత నేను ధ్యానమును నిజమైన విధముగ ప్రారంభించితిని. ఆరు మాసముల తరువాత ధ్యానములో నా హృదయము ప్రశాంతమైన దివ్యతేజస్సుతో నిండిపోవుట గమనించితిని. మరియు ఒక తేజోవృక్షము దాని శాఖోపశాఖల నుండి , దాని ఆకుల నుండి కూడా తేజస్సును వెదజల్లుచుండెను. నేను సాధనను కొనసాగించుచుంటిని. మరొక ఆరు మాసముల తరువాత నా హృదయములో ఒక విచిత్రమైన విషయము కనుగొంటిని నా హృదయము "ఓమ్" ను జపించుచుండేను.దీనిని మనము"అజప" అనెదము. అది ఏ విధముగ ప్రారంభమగును ? గురువు తన దివ్యశక్తితో దానిని ప్రవేశపెట్టినట్లయిన అదివెంటనే ప్రారంభమగును. అది అభ్యాసికి అతని అంతట అతనికి వదిలివేసినట్లయిన అది ప్రారంభమగునప్పుడు అతని హృదయమునకు ఒకటి రెండు మార్లు ఒక కుదుపును (అదురుపాటు) యిచ్చును. అది శరీరమంతటప్రతి అణువునందును ప్రారంభమగును. దానిని "అనాహత"అనెదము. కొంతమంది వారి హృదయములో మంత్రమును జపించుట ద్వారా అజప సాధన చేయుదురు. అజప సాధన అది కృత్రిమము , జపించుట కొంతకాలము ఆపివేసినట్లయిన అజప అదృశ్యమైపోవును. గురువుకు ప్రాణాహుతి నివ్వగల శక్తి ఉన్నప్పుడు మాత్రమే అజప యొక్క నిజస్థితి ప్రవేశపెట్టుట సాధ్యమగును. ప్రాణాహుతి ఒక్కటి మాత్రమే , అభ్యాసిని ఉన్నత ఆధ్యాత్మిక స్థితులకు గొనిపోవును. కొంతదూరము వెళ్ళిన తరువాత అభ్యాసి యొక్క స్వయంకృషి విఫలమగును. ఎందువలననగా అభ్యాసి ఉన్నతస్థితులు చేరుకొను కొలది అతను సూక్ష్మమైన దివ్యశక్తితో తటస్థపడును.

అది అభ్యాసి ని క్రిందకు త్రోసివేయును. ఎందువలననగా అతను దానిని సమీపించలేడు. అట్టి పరిస్థితులలో ఆయా ఆధ్యాత్మిక స్థితుల మీద ఆదిపత్యము కలిగిన సమర్థ గురువుల యొక్క సహాయము ఎంతయినా అవసరము.

నాలో అజప ప్రారంభమయినప్పుడు దానికి నేను గర్వపడితిని. నాకు అజప లభించితిని అని నా గురువుగారికి విన్నవించితిని. పసిబిడ్డకు ఆట వస్తువు లభించినప్పుడు అది చాలా సంతోషించును. బిడ్డ పెరుగుకొలది, దాని ఆనందము కూడా పెరుగును. నా విషయములో కూడా అదే పరిస్థితి. నా గురువు గారు నాకు జ్ఞానోదయము కలిగించిన తరువాత నేను అగాధమైన మహాసముద్రమును యీదవలసి ఉన్నదని గ్రహించితిని.

1924 లో నాకు ప్రతి జీవ నిర్జీవ వస్తువుల యందు అణ్వులయందు ఒక సర్వవ్యాప్తమైన శక్తి ఉన్నదని భావము కలిగినది. ఒక సంభ్రమాశ్చర్యముల మహా సముద్రములో మునిగిపోతిని. పగటి పూట వెలుగువలె భగవంతుడు అన్నింటా వ్యాపించి యున్న భావము అనుభవము కలిగినది.

దైవత్వమునకు సంబంధించిన యీ విషయములన్నియు ఉన్నత ఆధ్యాత్మిక స్థితులతో పోల్చిన అవి కేవలము ఒక ధ్యానపు గింజ వంటిదే. అభ్యాసి తనకు తటస్థపడు ఏ అధ్యాత్మిక స్థితితోనూ సంతృప్తి పడకూడదు. ఎందువలననగా- యింకనూ- ముందుకు-ముందుకు సాగవలెనని అనుభవము చెప్పుచిన్నది. నా సాధన ఈ విధముగ కొనసాగుచు మా గురువు గారి అనుగ్రహము వలన ఒక దశ తర్వాత మరొక దశలో ప్రవేశించుచు వాటిని అధిగమించుట జరిగినది. వేసవి శెలవులలో రోజుకు 4-5 గంటలు పేకాటలో గడుపుట జరిగినది. ఈ విధముగ ఒక వారము రోజులపాటు సాగినది. దానికి ఫలితము నేను మంచము మీద పరుండినప్పుడు యిదివకటి అలవాటు ప్రకారము మా గురువుగారిని తలంచుకొనుటకు బదులు పేకాటగుర్తుకు వచ్చేది. ఒకరోజు కలలో మా గురువుగారు నీవు పేకాట నిలిపివేయ వలయును అని ఆదేశించిరి. అప్పటి నుండి యిప్పటి వరకు నేను పేకాట ఆడలేదు.

ధ్యాన సమయములో నా అంతరానుభవములో మరొక మార్పు ఏమన , భగవంతుడి భావము పోయి ఆ స్థానములో మా గురువుగారి ఏకైక భావము చోటు చేసుకొనినది.

నాకు సంబంధించినంతవరకు నాకు మా గురువుగారు తప్ప మరి వేరు భగవంతుడు లేదు. యీ క్రింది మాటలలో మా గురువుగారు ఆయన శరీరము వదలిన తరువాత కలలో చెప్పిన స్థితిని చేరువరకు సర్వయితర విషయములను ప్రక్కకు పెట్టి నేను దానితో కొనసాగితిని. "నేను నీవైతిని నీవు నేనయితిని" ఇప్పుడు నేను, నీవు వేర్వురు అని ఎవరూ చెప్పలేరు.

ఫతేఘర్ లో మాగురువుగారు ప్రతి సంవత్సరము ఆధ్యాత్మిక వార్షికోత్సవములు జరిపెడివారు. అటువంటి ఒక రోజు నాకు నిజముగా చాలా ఆనందకరమైన రోజు. నేను అకస్మాత్తుగా మా గురువుగారి అనుగ్రహము వలన ఆయన ఆధ్యాత్మిక స్థితిని పోలు 'బ్రహ్మలో లయ స్థితిని' పొందితిని. అదే అనుభవము మరల తిరిగి , తిరిగి ,మూడుమార్లు కలిగినది. నేను సాధించవలసిన నిజమైన ఆధ్యాత్మిక

స్థితి అదియే అని నాకు నమ్మకము స్థిరపడినది. అప్పటి నుండి నేను ఆ నిజస్థితిని పొందుటకు నన్ను నేను సర్దుబాటు చేసుకొనుట ప్రారంభించితిని. నేను ఆ స్థితిలో ఉన్నాను అనునది ఒక భావము మాత్రమే కాదు. ఒక నిజమైన స్థితి నాలో మేల్కొనినది. దానిని మా గురువుగారికి కూడా తెలుపకుండ నిశ్శబ్ధముగ కొనసాగించితిని.

నాలో మా గురువు గారి నిరంతర స్మరణ ఆయన నాకు ప్రధమమంగా ప్రాణాహుతి నిచ్చిన మొదటి రోజునుండియే ప్రారంభమయినది. అందువలన నేను దానిని మూడు విషయములతో కలిపి కొనసాగించు చుంటిని. మా గురువుగారి నిరంతర స్మరణ , మా గురువు గారి లయావస్థను పొదుటకు నన్ను నేను సర్దుబాటు చేసుకొనుట , ఆ సమయములో నేను ప్రయాణించు చున్న ఆధ్యాత్మిక స్థితిలో ఏమి జరుగుచున్నది అనుభవించుచూ దానిని పరిశీలించుట.

నేను ముందుచెప్పినట్లుగ నా హృదయములో మా గురువు గారి రూపము మీద ధ్యానము మొదలుపెట్టితిని. ప్రారంభములో ఆయన రూపము దృష్టిలో ఉండెడిది. కాని కొంత కాలము గతించిన తరువాత అదృశ్యము యొక్క ప్రతిబింబము మాత్రమే మిగులు వరకు అది వెలసి పోవుట ప్రారంభమయ్యెను. ఆకారము మాత్రమే మిగిలెను. కొంతకాలము తరువాత ఇది కూడా కరిగిపోయి కేవలము భావము మాత్రమే మిగిలెను. ఇది కాకుండా ఆయన పూర్తి రూపము నా ముందుంచుకొని దాని మీద ధ్యానము చేసెడి వాడిని. యీ సాధనా కార్యక్రమములో తరువాత దశలు కూడా యీ మాదిరివే. కొంత సాధన తరువాత రూపము సూక్ష్మతను పొంది ఆ తరువాత అది వెలసిపోవును. దాని స్థానములో కేవలము దాని భావము మాత్రమే మిగిలెను. ఆ భావము కూడా అదృశ్యము అయినప్పుడే సాధకుడు అది అక్కడ ఉన్నదని ఊహను మాత్రమే కలిగియుండవలెను. కొంత కాలము తరువాత ఆ ఊహ కూడామాయమైపోయినప్పుడు , రెండవదశ ప్రారంభమగును. కాని యీ స్థితి సహజముగా దానంతటదే సంభవించవలెను. కాని ఆ స్థితిని సృష్టించుకొనుటకు సంకల్పము యొక్క ఒత్తిడి పనికిరాదు. (బలవంతపు సంకల్పము) యీ స్థితిలో అభ్యాసితానే గురువునని భావించుట ప్రారంభమగును. అతనికి తగినంత అనుభవశక్తి కనుక ఉన్నట్లయిన తన సర్వాంగములు(కాళ్ళూ,చేతులు, సర్వము) గురువుగారి అంగములుగనే భావించుట ప్రారంభమగును. అతనికి ఇక్కడకూడా నేను అదే హెచ్చరికను చేయుదును. ఇది సహజముగా , తనంటదే సంభవించవలయును. కాని , బలవంతపు సంకల్పము వలన మాత్రము కాదు. అభ్యాసి సరియైన పద్దతిలో కొనసాగినట్లయిన త్వరలోనే అతను శరీర భావమును కోల్పోవును. అభ్యాసికి యీ శరీరము గురువు గారిదే అను భావమును అతను కలిగియుండవలెను. ఆ భావము పోయిన తరువాత తనే గురువునని భావించవలెను. చివరిలో ఆ ఊహ కూడా వెలసిపోయిన తరువాత యీ పద్దతి దానంతటదే మూడవదశను ప్రారంభించును.అదియే గురువుగారిలోని ఆత్మ. ఇది దానంతటదే అన్ని దశలను పూర్తి చేయును. ఆ తరువాత శరీర భావముకాని , ఆత్మభావము కాని మిగులదు. యిప్పుడు ఆయన పని

ఏమియులేదు. చేపట్టిన కార్యము వాస్తవముగ పూర్తి అయినది. నేను ఆత్మమీద ధ్యానము చేయు , చివరిదశలో ఉన్నప్పుడు కలలో మా గురువుగారు కేవలం ఆత్మమీదనే ధ్యానము చేయమని చెప్పిరి. దానికి పద్ధతి కూడా వివరించిరి. అది యీ క్రింద నీయబడునది **. ప్రక్క మీద తిన్నగా పరుండి కదలికలేకుండా కొంతసేపు ఆత్మమీద ధ్యానము చేయుము.**

నేను ఆ విధముగ ఒకనెల రోజుల పూర్తిగా చేసితిని. దానికి వీలైనంత ఎక్కువ కాలము వినియోగించుటకు ఉద్యోగమునకు ఆ నెలరోజులు సెలవు పెట్టితిని. అది అంతయు మా గురువుగారి అనుగ్రహము వలననే. కేవలము మా గురువుగారి వలన మాత్రమే యీ పద్ధతి అంతయు దానంతటదే నా మనసులోనికి వచ్చినది. ప్రతి దశ , దాని తరువాత దశకు అవసరమైన కీలకమును (రహస్యమును) తెలిపెడిది.

మా గురువుగారు ఎన్నడూ ఎవరిని తన రూపముమీద ధ్యానము చేయమని చెప్పలేదు. నేనొక్కడినే యీ పద్ధతి ని అనుసరించినందుకు నేను గర్వపడుతున్నాను.యితరు లు చా లామంది అప్పుడప్పుడూ ఆయనను గుర్తు తెచ్చుకొను చుండెడి వారు. యీ పద్ధతినంతనూ సంపూర్ణముగ పూర్తి చేసిన తరువాత వైరాగ్యమందు కూడా విరక్తి కలిగించుకొనుటకు (వైరాగ్యమందువైరాగ్యం) ప్రయత్నించుట ప్రారంభించితిని. అది చేయునప్పుడు గురువుగారి అనుగ్రహము నా మీద కొండపోత వర్షములా వర్షించేది (వైరాగ్యము యొక్క వైరాగ్యమును సాధన చేయునప్పుడు – Nagation of Nagation) యిది జరిగిన అతి త్వరలోనే మా గురువుగారు వారొక విషయమును తెలిపిరి. నేను యీ సాధన చివరి కార్యక్రమమును చేపట్టుట వలన ఆయన నాకు ప్రకృతి కార్యమును కేటాయించుట తప్పనిసరి అయినది. లేకున్న మరికొంత కాలము పట్టియుండెడిది. ఆ విధముగ కాకపోయినట్లయిన నాకు ఇతరులకు శిక్షణ యిచ్చుటకు సాధ్యపడి యుండెడిది కాదు. యితరులకు శిక్షణ యిచ్చు విషయము తరువాత చర్చించబడును. నా సాధన కాలములోనేనొక విచిత్రమైన అనుభవమును పొందితిని. అది- యీ ప్రపంచములోని ప్రతి వస్తువు- యిటుకలు , రాళ్ళు, ఆకులు, పువ్వులు అంతట దివ్యశక్తి ప్రసరించుచున్నవి. వాటిని అనగా ముళ్ళపొదలను కూడా భక్తి ప్రేమలతో కౌగలించుకొనవలెనని భావము కలిగినది. యీ స్థితి ఒక వారముండినది. ఆ తరువాత మరొక విషయము వెల్లడైనది. దాని నా పుస్తకము "అనంతయాత్ర" (Towards infinity) లో వివరించితిని. మరియు అనేక మైన విషయములు ఒక దాని తరువాత మరొకటి నాకు అనుభవములోనికి వచ్చినవి. వాటన్నిటిని కాలక్రమములో సకాలములో మా గురువుగారికి తెలియపరచితిని. కొన్ని ఉత్తరములకు ఆయన కూడా యిచ్చిరి.

1931 ఆగష్టు 15 ఉదయము నాలోపల, బయట, సర్వమూ ఒక అత్యంత ఉధృతమైన శక్తిని మా గురువు గారు నాకు అనుగ్రహించిరి (ప్రసాదించిరి) మా గురువుగారు ౧౯౩౧ ఆగష్టు ౧౪ రాత్రి మహా సమాధిలోనికి వెళ్ళిరి. (మహా సమాధిలో ప్రవేశించిరి) కాని ఆ విషయము అప్పటికి యింకనూ నాకు తెలియదు (తెలుపబడలేదు) యిది సమర్ధులైన యోగులు తమ శక్తిని బదిలీ చేయుటకు (యితరులకు

అప్పగించుటకు) సామన్యముగా అనుసరించు పద్ధతి. యీ ప్రక్రియ నిజముగ మా గురువుగారు నాలో లయము పొందుటయే ( లీనమగుట).

సాయంత్రము నా ఉద్యోగము నుండి యింటికి తిరిగి వచ్చుసరికి మా సోదరి (బాంధవ్యముద్వారా Cousin) మా గురువు  గారు పరమపదించిన విచారకర వార్తను తెలిపినది. అది నాకు భయంకరమైన గుండె పగిలిపోవునంతగ తల్లడిల్లిపోవునట్లు చేసినది. నాలో ఆ విపరీత ఘాతము యొక్క ముద్ర సంవత్సరముల తరబడి నిలిచిపోయినది అది యిప్పుడు కొంచెము తక్కువగ యింకనూ ఉన్నది. నా సంతాపము తెలియజేయుటకు వెళ్ళుటకు ఉద్యోగము నుండి సెలవు తీసుకొంటిని నాకు విరేచనములు పట్టుకున్నవి. సెలవు కాలమంతా ఆ వ్యాధితోనే గడిచిపోయినది. దానిని చివరకు కలరా అని తేల్చిరి. ఆ తరువాత ఆ విరేచనములు కొన్ని నెలలు పాటు కొనసాగినవి. కలరా నుండి కోలుకున్న తరువాత ఒక రోజు ఆయనను ఉదయము ౭ గంటలకు కలలో చూచితిని. "విరేచనముల పరిస్థితి ఎట్లు ఉన్నది ?" అని నన్ను ఆయన ప్రశ్నించిరి. "అది యింకనూ కొనసాగుచున్నదని" జవాబిచ్చితిని. అల్లోపతి వైద్యమును నిలిపివేయమని ఆయన చెప్పిరి. ఆరోజుననే దానిని నిలిపివేసితిని. ఆ తరువాతనే "ఆధ్యాత్మిక స్థితి ఎట్లు ఉన్నది?"  అని ప్రశ్నించిరి. "అది మీకే బాగుగ తెలియును" అని జవాబిచ్చితిని. అది ఆయన బాధ్యత అని ఉద్దేశ్యము. "అటులనా ?"  "అవును ప్రభూ!" అప్పుడు ఆయన నాకు ఒక ప్రాణాహుతి కుదుపును యిచ్చిరి (jerk) అప్పుడు నా శరీర మంతయు నఖశిఖపర్యంతము ఆధ్యాత్మిక శక్తి తో నింపి వేయుటకు సిద్ధముగానున్నది. గుండెలో విపరీతమైన బాధకలిగినది. మూడవ కుదుపు యిచ్చి యుందినట్లయిన నా జీవితము పరిసమాప్తి అయి ఉండేది.(అంతమొంది-యుండెడిది) యీ ఉద్ధేశ్యముతోనే (యిందు కొరకే యీ కోరికతోనే) పూర్వపు ఋషులు సంవత్సరముల కొలది అడవులలో ప్రాయశ్చితామునుభవించెడివారు. వారు ఆధ్యాత్మిక దైవీ పీఠము మీద వారి సర్వస్వమూ త్యాగము చేయుచుండిరి. అందువలన ఆయనను ప్రాణాహుతిని నిలిపివేయమని కోరుట నాకు సబబు కాదు.(మర్యాదకాదు) దీనికొరకే నేను అప్పుడు మా గురువుగారి చెంతచేరినది. దానినిప్పుడు నేను మూల్యము లేకుండగానే (ఊరకనే) పొందుచున్నాను. కాని నేను దానిని మరొక విధముగ వ్యక్తము చేసితిని. "ఓ ప్రభూ నేను మరణించిననూ లక్ష్య పెట్టను. " ఇది వినగానే ఆయన కలవరము చెంది (ఉలికిపడి) ప్రాణాహుతిని నిలిపివేసెను.

యిప్పుడు ఆ ప్రాణాహుతి ప్రభావమును. యిచ్చుట వివరించెదను. చాలా రోజులపాటు ఆయన నా శరీరపు ప్రతి రంధ్రములోను ప్రతి అణువులోను నివసించి యుండుట నేను అనుభవించితిని (కనుగొంటిని)అది కొతకాలము సాగినది. యిది  చాలా అత్యున్నతమైన వృద్ధి చెందిన ఆధ్యాత్మిక స్థితి. దాని కొరకు యోగులు ఎంతో ఆరాటపడెదరు(తీవ్రముగ కోరుకొందురు) అది గురువుగారిలో పరిపూర్ణమైన నిమగ్నతను (లయమును) సూచించును.

మా గురువుగారికి నా స్థితి గురించి ఉత్తరములు వ్రాయుచుండెడి వాడిని. కాని వాటి నకలులను భద్రము చేయలేదు. ఆయన వారి శిష్యులను వారి అధ్యాత్మిక స్థితులను దినచర్య పట్టికలో వ్రాయమని ఆజ్ఞాపించినప్పుడు నేను వాని నకలులను భద్రపరచుట ప్రారంభించితిని , ఇప్పుడివి ఒక దాని తరువాత ఒకటి తెలుపబడును.

# 1928

ఆధ్యాత్మిక దినచర్యయొక్క ముఖ్యోద్దేశము అభ్యాసి తన ఆధ్యాత్మిక స్థితి యందు అవధాన చిత్తుడైయుండుటయే. ఎందువల ననగా అతను ఆ స్థితి ని గురించిన అనుభవమును వ్రాయ వలసియుండును. కావున అభ్యాసి తన స్థితి యందు అవధానము కలిగియుండి నట్లయున అతని అనుభవశక్తి వృద్ధి చెందును. ఎందువలన అనగా అతని అవధానమును ఒకచోట కేంద్రీకృతము చేయును గావున కేంద్రీకరణము లేక ఏకాగ్రత దివ్య జ్ఞానోదయమునకు దైవ సాధనము. ఏకాగ్రత లేనిదే ధ్యానము నిరుపయోగమని ప్రజలు తలంతురు. ఏకాగ్రత వలన భగవంతుని పొందలేరు , అని నేను దృడముగ చెప్పగలను. ఏకాగ్రతలో నీ దృష్టిని ఒకే బిందువు మీద నిలిపెదవు. అచ్చట నిరీక్షణ ఉండదు. ( అనగా ఒపికతో దేని గురించి ఎదురుచూడవు) వేచియుండవు. కాని , నీదు ధ్యానములో ఒకదాని కొరకు వేచియుందువు. ఎదురుచూచుచుందువు. అది భగవంతుడు. ఈ వేచియుండుట లేక ఎదురుచూచుటలోని అవిరామ ప్రయత్నము వలన తనంతటదే ఒక విధమైన ఆకర్షణను కలుగజేయును.

నీవు పిలిచినట్లయిన ఆత్మలు కూడా నీ దగ్గరకు వచ్చునంతవరకు ఆ ఆకర్షణ వృద్ధిపొందును. ఆ ఆకర్షణ శిఖరము నందుకున్నట్లయున మహా గొప్ప ఆత్మలు కూడా నీ పిలుపును నిరాకరించలేవు. మనిషి తన దైవత్వమును కోల్పోవుట వలన మనిషికి తనశక్తి తనకు తెలియదు. దైవత్వమునకు వ్యతిరేకమైనది మరొకటి ఉండవలెను. అందువలన మన శరీర నిర్మాణమంతయు చివరకు పూర్తిగా దైవత్వముగా మారిపోవు వరకు మనము దైవత్వమును పెంపొందించుకొందుము. క్లుప్తముగా ఇంద్రియము లన్నియు వాటి యధాస్థితికి వచ్చును. మరొకమాటలో ఎగువ కేంద్రములు , దిగువ కేంద్రములను ఆధీనములోనికి తీసుకొని వాటి యందు పనిచేయుట ప్రారంభించును. అదియేకాకుండా దైవ కేంద్రములు , ఎగువ కేంద్రములను అధీనములోనికి తీసుకొనును. యిప్పుడు రేఖారూపమున (Geometrically) దిగువ కేంద్రములు ఎగువ కేంద్రముల ఆదీనములోనున్నవి. దివ్య కేంద్రముల అధీనములో ఎగువ కేంద్రములున్నవి. కావున దిగువకేంద్రములుకూడా దైవ కేంద్రముల ఆధీనములోనికి వచ్చును. ఆ విధముగ సర్వ వివరములతోను దివ్య శక్తి పనిచేయుట ప్రారంభించును.

యివన్నియు మనము ఏదో విధముగ సమర్థ గురువును పొందగలిగినప్పుడు సులభముగా సాధ్యపడును. అభ్యాసిలో ప్రాణాహుతి సహాయములో పరిపూర్ణ పరివర్తన (మార్పు)ను తీసుకొని

రాగలిగిన వ్యక్తి యే సమర్ధ గురువు , గురువు తాను భగవంతుడితో సంపూర్ణముగ లీనమైనవాడై యుండవలయును. అతను నిజమైన గురువు. అటువంటి గురువు లభించినట్లయిన ఎన్నో సంవత్సరముల వ్యయ ప్రయాసలు కలిసి వచ్చును. (వ్యయ ప్రయాసలుండవు) అటువంటి గురువు దొరుకుట చాలా కష్టమని ప్రజలు భావింతురు. అదే విధముగా అర్హత గలిగి యోగ్యుడైన శిష్యుడు దొరుకుట అంతేకష్టమని నేను చెప్పుదును.

యిప్పుడు నేను యిచ్చట నాకు అభిమానమైన మాటను మరల తిరిగి చెప్పుట అసందర్భముకాదు. "అభ్యాసి యొక్క నిజమైన ఆర్తి గురువును తన గుమ్మము వద్ధకు తీసుకొనివచ్చును" మనము పై నుండి క్రిందికి దిగివచ్చితిమి. యిప్పుడు మరల మనకు పైకి వెళ్ళు చున్నాము. దానికి మనము ప్రకృతి యొక్క సూక్ష్మ శక్తులను ఆశ్రయించుచున్నాము. అభ్యాసికి వాటిని దరిజేరుట కూడ సులభముకాదు. అందులకు గురువు తప్పనిసరి అవసరము. ఏదో విధముగ అభ్యాసి స్వయంకృషి వలన ఒకానొక స్థితిని చేరుకొని, ఆ తరువాత పైకి వెళ్ళలేకపోవు చున్నప్పుడు ఒక విధమైన స్థూల స్థితి ఏర్పడును. (ఔస్పన్సికి ప్రకారముగా ఒక వక్రరేక- మలువు ఏర్పడును.) ఔస్పన్సికి ఈ విషయమును చెప్పక మునుపే మా గురువు గారు యీ విషయము చెప్పిరి.

నేను సాధన ప్రారంభించునప్పటి నుండి నా గురువు గారి పాదముల చెంత , నాలో వచ్చిన మార్పులను నా దినపట్టికలో యిచ్చుట జరిగినది. నేను సాధ్యమైనంత వరకు నాలో మార్పు వచ్చిన తేదిన విడిచి , విషయములన్నిటిని క్లుప్తముగా వ్రాసితిని. ఒక సాధకుని అధ్యాత్మిక విషయములను తెలిసికొనుటకు అతనికి వచ్చు కలల వలన తెలిసికొనవచ్చునని ఒక రచయత చెప్పెను. ఆలోచనలు పవిత్రమైనవై నట్లయిన దృశ్యము కూడా పవిత్రమైనదే అయి చుండును. కలలు కూడా అదే విధముగ ఉండును. అందువలన పవిత్రత సర్వత్రా అవసరము. యిందులకు మన సహజ మార్గ పద్ధతిలో శుద్ధీకరణ పద్ధతులు యివ్వబడినవి. గురువుగారు వాటి అవసరమును నొక్కి చెప్పిరి. తిరుపతి చెందిన డా॥కె.సి.వరదాచారి యీ శుద్ధీకరణపద్ధతి అతి స్వలపముగా జైనిజమ్ లో తప్ప మరెక్కడా కానరాదు అని తన అనుభవమును వ్యక్త పరచెను. హృదయము నిర్మలమైనప్పుడు ఆలోచన కంఠ చక్రముతో కలసినప్పుడు కలలు వచ్చును. స్థూల రూపములో అది మాయ యొక్క స్థానము నేను నిద్రించుచున్నప్పుడు మా తల్లిగారు అకస్మాత్తుగా నన్ను నిద్ర నుండి లేపినప్పుడు నాకు ఈ విషయము తెలిసినది. నేను కంఠ చక్రము లో ఉన్నట్లు కనుగొంటిని. ఒక అభ్యాసి కంఠ చక్రము లో ప్రవేశించుటకు సాధన చేయుచున్నట్లయిన అతనికి జాగ్రతావస్థలో కూడా కలలు వచ్చును. మనము పగలు ప్రోగుచేసిన విష పదార్థములు రాత్రి కలలు వలన హరించి వేయబడును అని అమెరికాలో ఒక వైద్యుడు చెప్పెను.

నేను హృదయమండలములో ప్రయాణించు చున్నప్పుడు వారమునకు మూడు మార్లు అవధూత మాదిరి యోగులను చూచెడివాడిని. అభ్యాసి ఒకప్పుడు అతను చూచు తేజస్సు వలన ఆకర్షితుడై దానివలన ప్రభావితుడగును. లేక అతను అనుభవించుచున్న స్థితి వలన కూడా ఆ

అవిధముగా కావచ్చును. అతను దానిని పోగొట్టుకొనుటకు ఇష్టపడడు. మరియు ఆ స్థితి లో మునిగి పోవును. అతని ఆధ్యాత్మిక పురోగమనము లో ఏ దశలోనైన అది జరుగవచ్చును. అవధూత యోగి కనుక ప్రాణాహుతి యిచ్చినట్లయిన అతని యావత్ శక్తిని ధారపోయవలయును. ఫలితముగ అభ్యాసి కూడా అవధూత అగును. అవధూత గతికి సహజ మార్గములో స్థానము లేదు. ఎందువలననగా మనము ప్రతి విషయమును సమతుల స్థితికి (సమత్వ పరిపూర్ణ దృష్టి) గొనివచ్చుటకు ప్రారంభము నుండి ప్రయత్నింతుము. మరియు అవధూత గతి అనునది కొంత సున్నితమైన అసహజత్వము. దానికి సహజ మార్గము లో ప్రవేశములేదు.

హృదయమండల యాత్ర ముగిసిన తరువాత నేనొక సూక్ష్మ స్థితిలో ప్రవేశించితిని. నేను యితర యోగులు, గృహస్థులు, విరక్తులు అయిన యోగులను కూడా చూచెడివాడిని. వారిద్దరు కూడా నా లో సూక్ష్మత్వము సూక్ష్మతరము అయిన స్థితులను కలిగించెడివారు. నే నిప్పుడున్న ప్రస్తుత స్థితి చేరువరకు అది కొనసాగినది.

ధ్యాన సమయములో నేనొక విచిత్రమైన అనుభవమును పొందితిని , దానిని నా దినపట్టికలో యీ విధముగా వ్రాసితిని. దాని యీ దిగువ వ్రాసిన పద్యపాదము తెలుపును . " ప్రార్ధనలో శిరస్సు వంచకుండా నమస్కారము(అభివాదము) చేసిన అది నమస్కారమెట్లగును ?. అది అహంకారమే అగును. అది నమస్కారమను మాటయే పొరబాటగును. పరిమితమైన ఎరుక కరిగిన ఆత్మార్పణ లేక విధేయత, దైవ ధూషణయే కాని ఆత్మార్పణ కానేరదు.

ఆధ్యాత్మిక శిక్షణ కు గురువు దగ్గరకు వెళ్ళునపుడు సామాన్యముగ ఆయన నీకు ఉపయోగపడగలడని నమ్ముదువు. గురువు యొక్క ఉపయోగమును నీవు అనుభవించునపుడు నీలో నమ్మకము పెంపొందును. అత్యంత శిఖరాగ్ర స్థితిలో గురువు కు విధేయత కలిగియుండుట ఆత్మార్పణయగును. సాక్షాత్కారము లక్ష్యముగ కలవారికి ఆత్మార్పణ ఏ విధముగ పొందగలము ? అనునది సర్వ సామాన్యమైన ప్రశ్న. ఆత్మార్పణ అనగా "నేను" లేదు మరొక మాటలో నేను అను భావము తొలగింపుట భగవంతునియందు భక్తి శ్రద్ధలతో సర్వవేళలయందు అధారపడి యుండుటయే. దీనికి అత్యంత సులభమైన మార్గము. నీవు ఆత్మార్పణ కొరకు ప్రయత్నించినట్లయిన "నేను" అను భావముండును. అది క్రమముగ శక్తివంతమై దానిని వృద్ధి పొందునట్లు చేయును. ఈ విధముగా నీటిలో దుముకుటకు ప్రయత్నించుటకు బదులు దూకును. యిప్పుడు నా ఆధ్యాత్మిక దినపట్టిక నుండి విషయములను గ్రహించుము.

**4ఏప్రిల్ 1928:** ఉదయము ధ్యానములో కూర్చుంటిని. గొప్ప ప్రశాంత స్థితిని అనుభవించితిని. ప్రశాంతత అనుభవములోనికి రావడము, మరల దాని వెనుకటి స్థితి కి తిరిగి మరలి రావడము జరిగినది. అత్యంత ప్రశాంత స్థితిలో ఒక పద్య పాదము గుర్తుకు వచ్చినది.

"ఎన్నాళ్ళు యీ మొగ్గ తెరచాటున దాగియొండును? ఆ తరువాత ఏదో ఒకటి వచ్చినది. దాని తాలుకు ఆఖరి మాటలే గుర్తున్నది. దైవానుగ్రహము, ఆయన దయ దిగి వచ్చును.

**5 ఏప్రిల్ 1928**: ఇంచు మించు మార్పులేని మనశ్శాంతి. రాత్రి మక్కాలో మహమ్మదు ప్రవక్త ఆలయమును దర్శించినట్లు కలవచ్చినది. అచ్చట నేను త్రికూటికి పై భాగమున ( Cavernus Plexus) ఒక బిందువు వద్ద ప్రకంపనలు శిరస్సుతో సంబంధము కలిగి ఉన్న ఒక విధమైన శక్తి ని అనుభవించితిని.

నేను మా గురువు గారు దగ్గరకు వెళ్ళేటప్పటికి ఆయన దగ్గరకు ప్రజలు సాక్షాత్కారము కొరకే వచ్చెడివారు. యిప్పుడు నా దగ్గరకు వచ్చేవారిలో చాలామందికి మనశ్శాంతి మాత్రమే కావలెను. కాల ప్రభావము ఆ విధమైన మార్పును తీసుకువచ్చినది (కాలము ఆవిధముగ మారిపోయినది) అశాంతి ఎల్లెడల అలుముకొనియున్నది. ప్రతి ఒక్కరు మనశ్శాంతి కే ఆరాటపడుచున్నారు. కాని యిక్కడ ఉన్న చిక్కు అంతా ప్రశాంతత అనగా ఏమిటో ఎవరికి తెలియదు. ఒకరు ప్రతిదినము భగవంతుని ఆరాధించుచూ, ఒక రోజు ఆరాధించక పోయినట్లయిన అతనిలో అశాంతి బయలుదేరును. అతని ఆరాధనకు ఆటంకము కలగకపోయినట్లయిన అతనికి సంతృప్తి కలుగును. ప్రజలు సంతృప్తి నే శాంతి అనుకొందురు. అందువలన వారికి శాంతి లేదు. కేవలము సంతృప్తియే. వాస్తవముగ అశాంతి ,శాంతి నుండి లేక విరామ స్థితి నుండి వచ్చును. అది దైవత్వములోనికి దాని మార్గమును తొలచికొనిపోవును. శాంతి అను పదార్థము మనకు కావలెను. దానికి అశాంతి అనెడు ఆయుధమును (సాధనమును-పనిముట్టును) ఉపయోగింతుము.అశాంతి నుండి మనము పొందునది శాంతి.అశాంతిదైవత్వము వైపు పురోగమించునట్లు చేయును. ప్రశాంత స్థితి నిద్రాణము (నిద్రకు సంబంధించినది) సంతృప్తి స్థితి చైతన్యము. ప్రశాంతత దాని అంతిమ స్థితి యందు అది శాంతి కాని శాంతి , మరియు సంతృప్తి దాని చివరి దశయందు, స్థూలము భారము, శాంతి భగవంతుని నిశ్శబ్దత వైపు ను తాకును , సంతృప్తి భగవంతుని చైతన్యము వైపు తాకును. నీవు నిజమైన స్థితిని పొందవలెనన్న చైతన్యము ఉండవలెను. సంతృప్తి మానవుని సృష్టి. శాంతి భగవంతుని సృష్టి.

**6 ఏప్రిల్ 1928** : ఉదయం భావోద్రేకపు ప్రభావము కొంత చూపినది మిగిలిన స్థితి యధాప్రకారముగానే యుండినది.

మనిషి కి ఉద్రేకము కంటే ముఖ్యమైనది మరొకటి ఉండదు. అన్ని మత గ్రంధములలోను యీ ఉద్రేకములను అనేక విధములుగ తెలుపబడినది. దాని అసలు రూపము మరొకటి. శక్తి యొక్క మొదటి కుదుపు ఉద్రేకము. సృష్టికి అవసరమగు సర్వశక్తులతోను అది గర్భితమైయున్నది. అది అత్యున్నతమైన సూక్ష్మబుద్ధి నుండి వచ్చినది. (అవగాహన , వివేకము, మేధ) ఎందువలననగా అది దైవ సంకల్పమునకు చైతన్యము నిచ్చు అంశము. అది మన వంతుకు కూడా వచ్చినది. కాని దాని

చక్కదనమును మనము కోల్పోతిమి. ఎందువలననగా దానిని "నేను" వివిధ కోణములలో నుండి చూచితిని. సూక్ష్మబుద్ధి యొక్క చరమ స్థితికి , ఉద్రేకమునకు యీ రెండింటికి కేంద్రము ఒకటే. దానిని ఎవరు ఏ విధముగును నాశనము చేయలేడు(తుడిచిపెట్టలేరు) ఎందువలననగా అది కార్యోన్ముఖతను ప్రేరేపించును. అది మనిషికి అవసరము. మనిషి బలముతో ఆధ్యాత్మికత వైపు త్రోయబడక పోయినట్లయిన అతను ఆధ్యాత్మిక జీవితములో ప్రవేశింపలేడు.

**9 ఏప్రిల్ 1928** : సాయంత్రము కారణము లేకుండగానే కోపమునకు గురి ఐతిని. అది ఒక గంట సేపు ఉండినది.

కోపము- ఉద్రేకము(కామ-క్రోధములు) దైవ నిర్మితములు , లోభమోహములు మానవ నిర్మితములు(లోభము- దురాశ , తనది కాని దాని యందు ప్రగాఢ వాంఛ , మోహము- అనవసర వ్యామోహము) దైవసృష్టి ని ఎవరూ నాశనము చేయలేరు. కాని మనము వాటి ఉధృతమును తగ్గించగలము. నీ సృష్టి ని మాత్రము నీవు నాశనము గావింపుము. కేంద్రము యొక్క పరిసరముల నుండి శక్తి దిగివచ్చినపుడు అది సృష్టి కార్యమున కు తోడ్పడినది. సర్వత్ర అపసవ్య చలనముల కారణముగ పదార్థమేర్పడినది. ఆ చలనములు సెకనుకు మూడు లక్షలకు తక్కువ కాకుండా ఉండినది. ఆ చలనములు అంత ఉధృతము బలమైనవి కాపోయినట్లయిన పదార్థము ఏర్పడి యుండెడిదికాదు. ఆ చలనములు కొంత పదార్థమును ఏర్పరచినవి. ఆ విధముగ ఏర్పడిన పదార్థమే సర్వ సృష్టికి ఆధారమైనది. అచ్చట చలనమున్నది. ఆ చలనము లోపల కూడా చలనమున్నది. యీ చలనములోని చలనములు పరస్పర విరుద్ధములైన ఫలితములను సంభవింపజేసినవి. అది చాలా ఉధృతమైన చలనము . ఆ ఉధృత చలనము కొంత శక్తిని సృష్టించినది. ఆ శక్తి చివరకు క్రోధావేశముగ మారినది. ఇవన్నియు మనవంతుకు కూడా వచ్చినవి. విశ్వము యొక్క సంగ్రహ సారాంశమే మానవుడు. చలనములలోని చలనముల వలన పదార్థమేర్పడగా, ఆచలనముల ఉధృత చలనముల వలన జనించిన శక్తి, పదార్థ సంబంధమైన శక్తి ఏర్పడినది. సంకల్పము ఆ పదార్థ సంబంధమైన శక్తి యొక్క లోతులను తాకినప్పుడు ఒక విధమైన చికాకును కలిగించును. ఆ శక్తి తో వినోదించుటకు ప్రయత్నించునపుడు అతను చికాకును అనుభవించును. నిలకడలేని చలనము( unbalanced movement) స్థూలము , మాంద్యము, నిరుత్సాహము అయిన భార స్థితి కి కారణమైనది. ఆ సమత్వసమతుల స్థితికి భంగము కలుగపోయినట్లయిన సృష్టి ఉండెడిది కాదు. ప్రతి ప్రగతికి , అటు పోటులు (ఎగుడు- దిగుడులు) తప్పనిసరి.

**11 ఏప్రిల్ 1928** : ఉదయం 7 గంటలకు ప్రేమకు సంబంధించిన ఉద్వేగము కొన్ని నిముషముల పాటు ప్రేరేపింబడినది. మిగిలిన రోజంతయు ఒకే రకమైన స్థితి , ఏ విధమైన మార్పులేకుండా ఉండినది.

**12 ఏప్రిల్ 1928** : ఉదయం 6 గంటలకు ఒక సమరస స్థితిని (Moderate Condition) అనుభవించితిని కాని ధ్యానములో నిమగ్నము కాలేకపోయితిని. చికాకు పరచు ఆలోచనలు ఉదయము 7 గంటలవరకు ఉన్నవి.

**14 ఏప్రిల్ 1928** : ఉదయము 4-5 మధ్య నేను చనిపోవుచున్నట్లు కలవచ్చినది. ప్రగాఢమైన ప్రశాంత స్థితి యొక్క అనుభవము కలిగెను. రోజంతయు చాలా సూక్ష్మమైన స్థితి నెలకొనియుండెను. చనిపోవుచున్న స్థితి అనుభవము కంటే బలమైనప్పుడు అది అన్ని గ్రంధులలోను ప్రారంభమగును. అనగా అభ్యాసి తన అస్థిత్వమును (వ్యక్తిత్వమును) పూర్తిగ కోల్పోయి కేంద్ర స్థితిలో సంపూర్ణముగ లీనమైపోయినట్లు దీనియర్ధము.

ప్రగాఢ ప్రశాంత స్థితిని బహుశః "జ్ఞానము" అను మాటతో వివరించవచ్చు. మనము "జ్ఞానము" అను మాట ను ఉచ్చరించునపుడు 'జ్ఞ' 'న' శబ్ధ ప్రవాహము మూలాక్షరము నుండి బయలుదేరి చివరి అక్షరము దగ్గర ఆగిపోయినట్లు మనకు తెలుపును. మూలమున ఏదైతే ఉన్నదో , అంత్యమున కూడా అదియే ఉండవలయునని మనకు తెలుపును. నీవు పరమాత్మ (కేవలతత్వము) జ్ఞానముతో సంబంధము కలిగియున్నప్పుడు వేర్వేరు పరిస్థితుల కనుగుణముగ సత్యతత్వము ప్రదర్శితమగును. అందువలన జ్ఞానమనగా ఒక వస్తువు అది ఏమిటి ? అందులో ఏమున్నది ? ఆ ఉన్నది ఏమిటి ? అని తెలిసికొన గోరుటకుద్ధేశింపబడినదే జ్ఞానము కాదు. దైవస్థితి ని కలిగియున్నప్పుడు (దైవమును కలిగియున్నపుడు) నిజ యదార్ధమును తెలుపును ( True Reality) అది నిజయదార్ధము యొక్క ప్రభావము వలన సృష్టింపబడిన చలనముల యొక్క ఒకానొక నృత్యము అందులో వివిధ దశలు కలవు. వాటిని "అనంతయాత్ర" పుస్తకములో వివరించితిని. క్లుప్తముగా జ్ఞాన మనగా తెలుసుకొనుట కాదు. అనుభవించుట. ఇది జ్ఞానము , చైతన్యము ఒకటియే అయినప్పుడు సంభవించు స్థితి (ఒక్కటే ఐనప్పుడు) దైవము ఆయన పరిధి లో ప్రదర్శించిన దానిసే మనము మన పరిధిలో ఆయన శక్తి తో ప్రదర్శింతుము.

నిజము చెప్పవలెనన్న దాని శిఖరగ్ర స్థితిలో అది ప్రళయము. ప్రళయకాలమందు ఒక్క భగవంతుడు తప్ప మరేమి మిగులదు. భగవంతుడు ఆయన పరిధి లో ఆయన కేవలము మనము మన పరిధిలో మనము కేవలము. ఆయన కేవలము ఆయన పరిపూర్ణ సమగ్ర కేవలతత్వము జ్ఞానము ఉపరితమున కదలాడును(Swims). యదార్ధము ఆధారము నందు పనిచేయును( at the base) అందువలన యదార్ధమే ఏకైక జ్ఞానము. అందువలన మనము యదార్ధమును పొందునపుడు దాని ఎరుక మనకు కలుగును. యదార్ధము యదార్ధతత్వము ఐనప్పుడు ( Real becomes Reality) జ్ఞానము నొసంగును. బయట కూడా యదార్ధమే అయినప్పుడు అదియే జ్ఞానము.

**15 ఏప్రిల్ 1928** : రాత్రి 9 గంటలకు ప్రేమ భావోద్వేగము కొద్దిసేపు వెలిగింబడినది. నేను భగవంతుని ఏందుకు ప్రేమించుచున్నాను , దేనికొరకు ప్రేమించుచున్నానో తెలియనప్పుడు ప్రేమయనగా ఏమి ?

ఒక్కొక్కప్పుడు ప్రేమ స్థితిలో ఉన్నప్పుడు దానివెంబడి ఉద్వేగము వచ్చును. ( Emotion ) ఒక్కొక్కప్పుడు మనిషి ఎడ్చును. మరొకప్పుడు ఏడ్పు స్థితిలో ఉండును. ఆవేశము(ఉద్వేగము) అనునది ఒక మానవ బలహీనత సందేహములేదు. కాని అది సహజముగ వచ్చును. కనుక నేను దానిఇ అనుమతించవచ్చు( Allow) దాని వలన కీడులేదు. కాని కొంత లాభమును కాడా చేకూర్చును. సాధారణముగ ఒక మనిషి ఒక విషయమును భరించలేనప్పుడు ఏడుపువచ్చును. మరొక మాటలో దానిని భరించుటకు అతనికి శక్తిలేదు అని అర్థము.

**18 జూన్ 1928** : ఉదయము 9 గంటలకు నేనుకోర్టుకు వెళ్ళుచుండగా యీ ప్రపంచమంతయూ ప్రకృతి క్రీడారంగము అను భావము తోచినది. కాని యీ సర్వ ప్రాపంచిక కార్యకలాపములన్నియు ఆ యదార్థ విశ్వాత్మయే నిర్వహించుచున్నదన్న విషయము మరచిపోయి ప్రపంచములోని ప్రతి ఒక్కరు పరిపూర్ణ పక్వత కొరకు పాటుపడుచున్నారు.పరి పక్వతను యోగులు చర్చనీయంశముగ గైకొనిరి. కాని నా అభిప్రాయములో అది అత్యంత సామాన్యమైన స్వల్ప విషయము. ఆ స్థితిలో మానవుడు యించుమించు పరిపూర్ణ సమత్వ స్థితిలో ఉండును. మరియు యీ భౌతిక ప్రపంచము , తేజో ప్రపంచము ,నకు భేదము అతనికి గోచరము కాదు. భౌతిక ప్రపంచము , తేజో ప్రపంచము , రెండూ ఒకదాని ప్రక్క మరొకటి సమానాంతరముగా పయనించును. (అనగా ఒకదానికొకటి వ్యతిరేకముకావు) . ఆధ్యాత్మికము వైపు పరిపూర్ణత కలిగి యుండి , భౌతికము అసంపూర్ణముగ ఉండిన , అది అంగ వికలమైన పరిపూర్ణత అని పిలిచెదను. మనిషి పరిపూర్ణ మానవుడిగ పరిణితి పొందుటకు ప్రయత్నించవలెను. గాని తానే భగవంతుడగుటకు ప్రయత్నింపకూడదు. మనము యీ లోకములోనికి వచ్చినది , దైవనియతిని యధావిధిగా కొనసాగించుటకే గాని, దానిని భంగము చేయుటకు కాదు.

**20 జూన్1928** : పరిస్థితిలో ఏమీ మార్పులేదు. రాత్రి మాత్రము నా అస్థిత్వము గురువుగారి అస్థిత్వము ఒక్కటే యని భావము కలిగినది.

**22 జూన్ 1928** : నా సహచరులిద్దరితో కలిసి ఒక ప్రదేశమును దర్శించినట్లుగా రాత్రి కల వచ్చినది. అచ్చట అగరా యోగిని కలిసితిమి. (తాంత్రిక యోగి) నీవు నీ ఆధ్యాత్మిక పురోభివృద్ధి యందు కూడా శ్రద్ధలేని విధముగ నీ గురువుగారి ప్రేమలో మునిగిపోయి ఉన్నావు అని అతను తెలిపెను. పురోగతి సాధించవలెనని భావము. ప్రయత్నము (ప్రేరణ కోరిక) రెండూ అవసరమే.

**5 జూలై 1928** : రాత్రి కలలో ఒక ప్రేరితుడైన యోగి ( Inspired Saint) ని చూచితిని. ఆయనను చూచిన వేంటనే మా గురువుగారి ధ్యానములోనికి వెళ్ళిపోతిని. అది చూచి అతను నీవు చాలా తెలివైనవాడివి అని నుడివెను. ఆ తరువాత మరొక ప్రదేశమును చేరితిని. అచ్చట ఒక యోగి తన కుటుంబముతో ఉండెను. అతనికి నా కల గురించి చెప్పితిని. అతను నాకు ప్రాణాహుతి నిచ్చెను. ప్రాణాహుతి అనగా మానవ పరిణమమునకు దైవశక్తిని ఉపయోగించుట. మేధావుల ప్రకారముగ మానవుడు ఒక సాంఘిక జంతువు. అనగా మనిషిలో జంతుత్వమున్నదని అర్థము. ఆ పరిణామ

క్రమములో సాంఘీక జంతువు, జంతువుకు అతీతముగను, అతీతజంతువు నుండి మనిషిగను , మనిషి నుండి మనిషి వెనుక ఉన్న మనిషిగను మార్పు చెందును. ఇది ప్రాణాహుతి వలన సంభవించు మానవ పరిణామ క్రమము. మనసు యొక్క స్వభావములు మార్పు చెందును. ప్రతి విషయమును అతను , సక్రమమైన పద్ధతిలో చేయనారంభించును. అతని శక్తులను సరియైన విధముగ ఉపయోగించుట నేర్చుకొనును. మనను సుశిక్షితమై చివరగా దైవత్వమును పొందును.ప్రాణాహుతి అటువంటి గొప్ప ఫలితము ఇచ్చును. యీ లక్ష్యము సాధించుటకే యీ ప్రాణాహుతి సాధనము ను ఉపయోగింతుము. ప్రాణాహుతి వలన ప్రతి పరిణామ దశలోను దైవత్వము తొంగి చూచును. చివరగా దైవముగ మారుటలో ( దైవత్వమును పొందుటలో) అంతమొందును.

**11జూలై 1928** : ఉదయము చికాకుగ ఉన్నది. ఆ చికాకు ఒక అర గంట సేపు ఉన్నది. సౌఖ్యమునకు అవలయిన్నది అసౌఖ్యము. ఏకరీతి స్థితి కి భంగము కలిగినప్పుడు మనిషికి దాని ఎరుక తెలియును. సౌఖ్యమున్నంత వరకు చికాకు తెలియదు. మనము ధ్యానము సహాయముతో పొందిన స్థితి మనము మరల వెనుకకు మరలునట్లు చేయును( Repulse) మనసు యిక్క స్వభావములు , బయటికి పోవుచున్నప్పుడు అది సౌఖ్యస్థితిని తాకినట్లయిన దానికి వ్యతిరేకమైన స్థితి (అసౌఖ్యము) సంభవించును. అందువలన మనము బయటకు పోవుచున్న మనో ప్రవృత్తులను కూడా కొంత శాంత పర్చుటకు ప్రయత్నించవలయును. యిప్పుడు చికాకు గురించి నీకు కొంత చెప్పెదను. ఏదో విధముగ మనిషి చికాకుస్థితి లోసౌఖ్యమును అనుభవించగలిగి నట్లయిన అప్పుడు బయటికి పోవుచున్న మనో ప్రవృత్తులను అతను సౌఖ్యపరిధి లోనికి ప్రవేశింపనీయదు.

**17 జూలై 1928** : నాకు మధ్యాహ్నము వచ్చిన కలలో మా యింటికి చేరువలోనున్న వేదికపై కొంతమంది సమావేశమై యుండగా నేను ఆ వేదికపై ఉండినట్లుగా చూచితిని. నేను నిలుచొని వుండగా ఒక యోగి నాకు ప్రాణాహుతి యిచ్చెను.నేను యించుమించు తూలిపోతూండగా ఆయోగి నన్ను పడెపోకుండా కాపాడెను. రెండవసారి ప్రాణాహుతి యిచ్చునప్పుడు నేను క్రింద పడిపోతిని. కాని ఆ పడిపోవుట నటనయే కాని పడిపోవుట కాదు. ఆ పడిపోవుట ప్రాణాహుతి ప్రభావము వలన కాదు. నేను నటించితిని. యిది ఆ యోగి ని చికాకు పరచినది. గురువు గారు కూడా అచ్చుటనే ఉన్నారు.

**22-23 జూలై 1928**: బలవంతుడైన మల్లయోధుడు తన సర్వము (తన సర్వ శక్తి యంతయూ) శరీరమేయని భావంచునట్లు నేను నా సర్వమూ అత్మయే అనుభావము అనుభవించితిని.

**2ఆగష్టు 1928** : నా సమక్షములో ఒక యోగి (అహంబ్రహ్మాస్మి" అను అంశము ను మరొకరికి వివరించుచున్నట్లు కలగాంచితిని. ఇది వినుచుండగా మా గురువుగారు నేను ఒకటేయని ( ఆయన అస్తిత్వము, నా అస్థిత్వము ఒకటేయని) ఆయన లోపలి నుండి నేను ఉన్నాను అని శబ్దము వచ్చుచున్నట్లు కల. ఆశబ్ధము నేను నిద్రలోను కలలోను ఉన్నంతసేపు వినవచ్చుచునే యున్నది. నిద్ర నుండి మెల్కొంచిన కూడా అదే శబ్ధము ను కొంత సేపటివరకు వినుచుంటిని.

**4 ఆగష్టు 1928** : కలలో ఒక యోగి నన్ను కూర్చుండమని , నాకు ప్రాణాహుతి నిచ్చెను. నేను నిద్ర లేచి కొంత సేపు ధ్యానములో కూర్చొంటిని. సంవత్సరముల సాధన తరువాత ధ్యానము గంభీరమైనప్పుడు ఆలోచన ఊర్ధ్వముఖముగ ప్రయాణించుచున్నప్పుడు " నా అంతట నేనే శక్తిని" అని భావించుచు ఒకానొక దశను చేరుకొనును. అది సురత్ దివ్య దృశ్యములతో తటస్థ పడినప్పుడు సంభవించును. అది దాని స్వభావము ను వీడి దైవ స్వభావమును సంతరించు కొనును. అచ్చట సాధకుడు "నేనేబ్రహ్మను" అని భావంచుట ప్రారంభించును. సురత్ కు అర్థము చెప్పెదను. ఆలోచన అత్మతో సంబంధమేర్పడినప్పుడు మూడవది ఒక కాంతి కణము( Spark ) వెలువడును. ఇది సురత్ అనబడును. ఇది ఉన్నత స్థితులను చేర్చును. (అత్యంతఉన్నత స్థితులను ) . ఆలోచనలు వెనుకబడిపోవును. దైవ పరిధిలో ఆలోచన లకు తావులేదు.

కొంతకాలము తరువాత సురత్ ముందుకు సాగిన తరువాత దైవ లక్షణములను సంభవించజేయును. నేను అనునది తుడిచి వేయబడినది. అందువలన సాధకుడు సహజముగనే మరికొంత ముందుకు సాగును. ప్రతి ఒక్క అడుగు పురోగమనము మరికొంత అధికపు దైవత్వము ను గొని వచ్చును. అందువలన అతని ఆలోచనలో దైవత్వమే మెలగుచుండును. అప్పుడు దైవము యొక్క గొప్పతనమును అనుభవించుట ప్రారంభమగును. అతని మనసుకూడ అందులకు శిక్షణ పొందినది. అచ్చట అతను "సర్వము ఆయన నుండియే" అను భావమును పెంపొందించు కొనును. దానికి ఒక అడుగు వెనుకకు వేసిన భగవంతుని లక్షణములో ఒక భాగమైన "అంతయు బ్రహ్మమే" అనునది తెలుపబడును. యిది తాను యదార్థముతో నిండిపోవుట , దాని ఆవల స్థితికి మధ్యస్థమైనదాని ప్రభావము. అంతయు భగవంతుని నుండియే అను అనుభవమును పొందును.

ఈ దశలన్నియు పూర్తి అయిన పిమ్మట సాధకుడు ముందు చెప్పబడిన వాటన్నిటికి అతీతమైన వాడిని అని భవంచును. ఆ విధముగ బ్రహ్మ యొక్క నిజస్థితి , తన యొక్క నిజస్థితి తెలుసుకొనుట ప్రారంభించును. అన్నిటిని అధిగమించి వాటికి అతీతముగ వెళ్ళుట అనునది నిశ్శబ్దము. అప్పుడు నిశ్శబ్దము కూడ నిశ్శబ్దమగును.

గౌరవనీయులైన యిహ-పరాల రెండిటికి గురుదేవులయిన మీకు - మీరు సుదీర్ఘ కాలము వర్థిల్లవలెనని ప్రార్థించు చున్నాను. సవినయ ప్రణామములర్పించిన తరువాత యిచ్చట అంతయు సరిగనే యున్నదని తెలుపటకు మిమ్ములను ప్రార్థించుచున్నాను. మీ అనుగ్రహము ఏదో ఒక రోజున యీ అసహాయ, అనామకుడిని, జీవన నౌకను సంసార మహా సాగరమును తప్పక దాటించగలరని గొప్ప ఆశ నాకు కలదు. యిప్పుడు నా స్థితి ని మీ పవిత్రాత్మకు విన్నవించుకొను చున్నాను. నా దినచర్య పట్టిక ను లక్నో నుండి మీ పవిత్ర పాద పద్మములకు పంపించితిని. దానిలో "నేను" అనుభావము నా హృదయము నుండి తొలగిపోవుట ప్రారంభమైనట్లు కల వచ్చినది అని తెలిపితిని. ప్రయాణము నుండి తిరిగి వచ్చిన తరువాత సంపూర్ణ అత్మార్పణ , విధేయత భావములు రోజంతయు ప్రబలియున్నది.

సర్వము గురువుగారి సంకల్పమునకు వదిలి వేయబడినది. యీ స్థితి కొన్ని రోజుల తరువాత అదృశ్యమైపోయినది. యిప్పుడు నాహృదయము లో గొప్ప ధైర్యమును (భయములేని తనమును) అనుభవించుచున్నాను. కాని ఆ ధైర్యములో తొందరపాటు కూడా ఉన్నది. భయము అధోగతి మనసు యొక్క సృష్టి (దిగువ మనసు)( Lower Mind ) ప్రేమ ఊర్ధ్వగతి మనసు యొక్క సృష్టి (ఎగువ మనసు) భయము ఒక రకమైన మానసిక భ్రమ కూడ. ప్రేమ మేల్కాంచినపుడు భయము మాయమైపోవును. అధ్యాత్మిక సాధకుడికి నిష్కారణముగ (కారణము లేకుండగనే) భయపడు స్థితి కూడ ఒక్కపుడు సంభవించును. అనగా అధోగతి మనసు ( Lower Mind ) వీడ్కోలు పలుకు స్థితి కి అతను పెరుగు చున్నాడని దీని అర్థము. దీపము ఆరిపోయిన తరువాత పురుగులు దాని మీద పడవు. బీజము దగ్ధమైపోయిన పిమ్మట (విత్తనము నశించిపోయిన తరువాత) అది మొలకెత్తుటకు అవకాశము లేదు. ఆధ్యాత్మిక భాస్కరుడు ప్రకాశించునపుడు ప్రపంచమునకు ఘన కీర్తులు గల తేజో వైభవమును (Glory) గొనివచ్చును. దానిని కేవలము పరచైతన్యము ( Ultimate consciousness) మాత్రమే రూపొందించగలదు. (అంతిమ ఎరుక , చరమ చైతన్యము) ఆ ఘనకార్య నిర్వహణకే నేను మనుష్యులను తయారు చేయుచున్నాను. యీ నా కృషి యొక్క ఫలితము ను ప్రజలు అనుభవింతురని నా ప్రగాఢ విశ్వాసము.

1928 అక్టోబరు 9 వ తేదిన నేను కోర్టుకు వెళ్ళు చున్నట్లు కల వచ్చినది. మార్గ మధ్యములో ఒక యోగి కలియుట జరిగినది. ఆయన నాకు ప్రాణాహుతి యిచ్చుట ప్రారంభించెను. ఆ ప్రాణాహుతి వరద వచ్చిన నదీ ప్రవహము వలె ఉన్నది. కాని నేను మా గురువు గారి ఆలోచనలో మునిగిపోతిని. కొంతసేపు అయిన తరువాత ఆ యోగి ప్రాణాహుతి ఆపు చేసెను. ఆయన ప్రాణాహుతి పెద్ద గొప్పగా చెప్పుకోదగిన దేమీ కాదని ఆయనతో చెప్పితిని.

ఈయన మా గురువు గారి ప్రాణాహుతి ఎప్పుడైన అనుభవించినట్లయితే అప్పుడాయనకు దాని గురించి తెలిసి యుండెడిది. అని నాలో నేను అనుకొంటిని. "వెళ్ళిపో -- నిన్ను వట్టినే వదిలిపేయుచున్నాను". అని ఆ యోగి అనెను. ఆ సమయములో నా స్థితి భరించలేనిదిగ ఉన్నది. అందువలన ఏదైనా వాహనము దొరికితే కోర్టుకు వెళ్ళ గలను అని కోరిక కలిగినది. నా ముందుగా రెండు శకటములు మలముతో నిండుగా వెళ్ళుట చూచితిని వాటి మీద నేను వెళ్ళను అని అనుకొంటిని. దీని తరువాత నాకు మెలకువ వచ్చినది. నా మంచమునకు ఎడమ ప్రక్కగా ఒక గొప్ప ఆత్మ దాని నీడ నా మీద పడునట్లు నిలుచుని యుండుట చూచితిని. అతని శరీరము ముఖము అత్యంత ప్రశాంతముగయున్నది. నిద్ర నుండి అకస్మాత్తుగ లేచుట వలన కొంచము భయపడితిని. ఆ ఆత్మ యొక్క నీడ మాయమై పోయినది. ఆ కలవలన నేను రెండు రోజుల పాటు తల తిరుగుట అనుభవించితిని. నా స్థితి ఒక చెవిటి , మూగ వానివలె ఉన్నది. దీని తరువాత అదే అక్టోబరు నెలలో మరొక కలవచ్చినది. అందులో నేను ఒక మంచము పై విశ్రాంతి తీసుకొనుచుంటున్నట్లు , మా

గురువుగారు నా పాదములవైపు కూర్చుండినట్లు , నేను నా పాదములను ప్రక్కకు జరిపినట్లు , అందులకు మా గురువు గారు అలా ఎందుకు చేసితిని అని ప్రశ్నించినట్లు , మీకు చోటిచ్చుటకు నేను ఆ విధముగ చేసితిని వినయముతో మీకు చోటిచ్చుటకు నేను ఆ విధముగ చేసితిని వినయముతో బదులు చెప్పినట్లు ఆకల వచ్చినది. యీ లోపల మరొక యోగి కూడా వచ్చెను. ఆ యిద్దరు మహానుభావులు రామచంద్ర స్థితి చాలా బాగున్నదని వారిలో వారు మాట్లాడుకొనుచుండిరి.

నేను నఖశిఖ పర్యంతము యదార్థమును అను భావము కలిగియుండుట అప్పటి నా పరిస్థితి యీ స్థితి రెండు రోజులు కొనసాగినది. ఆ తరువాత నా ఉనికి సంబంధించిన ఎరుక ఏ మాత్రము మిగులలేదు. ఆ విధముగ నా స్థితి మార్పు చెందినది. యీ ప్రపంచమును గురించిన ఆలోచనగాని , ఆ ప్రపంచమును గురించిన ఆలోచనగాని ఏమియు లేదు. ప్రేమ కాని , పగ కాని, ఏమియు లేవు. యింతకు పూర్వము నా ఉనికి మా గురువు గారి ఉనికి వలె ఉండెడిది. ఇప్పుడు గురువుగారి ఉనికి భావమే లేదు.
ఒక్కొక్కప్పుడు నేను ప్రయత్నించినప్పటికి మా గురువు గారి మీద ధ్యానము చేయలేక పోవుచున్నాను. శాంతి లేదు, ప్రశాంతత లేదు.

నేను అసందర్భపు అనవసర ఆవేశ ఉద్వేగము నుండి విముక్తి పొందితిని. మనసులో ఏకాగ్రత( Single Pointedness) గాని చంచలత(Distractedness )- పరధ్యానము గాని అదే విధముగ సంయోగమునకు (Union) గాని వియోగమునకు ( Separation) గాని కోరిక లేదు. ఆలోచన , ఆలోచన యందే కరిగిపోయినట్లు అగుపించు చున్నది. (లీనమై పోయినట్లు - లయమై పోయినట్లు( Dissolved) కలవరము, దుఃఖము, ఆనందము, పారవశ్యము ఇవేమియు లేవు. ఈ స్థితిని ఏమని పిలువ వలెనో నాకు అర్థమగుట లేదు. అయినప్పటికి లోతుగ ఆలోచించిన పిమ్మట దాని ఒత్తిడి అనుభవము కొంచము తెలియుచున్నది. ఓ తపించే హృదయమా (బాధపడే హృదయమా) కనీసము నీపైన దాని యదార్థమును తెలుపుము. యీ చిక్కు సమస్య నాకు అర్థమగుట లేదు.
**చెవిటి మూగస్థితి** : నీ స్వీయ స్వభావములో నీవు వినోదించుచున్నావు. (నీలో నీవే ఆనందించున్నావు) నీ మూలమును నీవు స్పృశించుచున్నావు. ( నీ రహస్యముతో నీకు సంబంధమేర్పడినదని అర్థము) నీ ఇంద్రియములకు నీవు పూర్తిగ దూరమైతివి (యింద్రియాతీతుడవు) ఇది సాధకుడు తన పరిమిత పరిధులను అధిగమించునపుడు సంభవించుస్థితి. యిది శాశ్వతమైన స్థితి కాదు. దీని కంటే అది చాలా ఉన్నతమైన స్థితి. అది మార్పులేని స్థితి. అది మన స్వాతంత్ర్య పురోగమనము లో మోక్ష గమనములో) సంభవించును. ఇది సర్వ కార్యకలాపముల అంతము.

యిహ పరాలకు గురుదేవులు , పూజ్యులు అయిన మీరు చిరకాలము వర్ధిల్ల వలెనని ప్రార్థించుచున్నాను. నా దినచర్య పట్టిక క్రమము తప్పకుండ వ్రాయుచున్నానని మీకు సవినయముగా విన్నవించుకొనుచున్నాను. నాలో ఒక దివ్య శక్తి నఖ శిఖ పర్యంతము చైతన్యవంతమై పని చేయుచున్నదను భావము కలుగుచున్నది. బుద్ధి కొంచెము సునిశితమైనట్లగుపించుచున్నది.

ధ్యానములో ప్రతి చిన్న విషయము నాకు తెలియచున్నది. కాని నేను వాటిని లక్ష్య పెట్టకుండా , వాటి యందు శ్రద్ధ చూపకుండా , నా మనసు వాటి యందు మరల కుండా నిగ్రహించు కొనుచున్నాను. వివిధ రకముల ఆధ్యాత్మిక , తాత్విక విషయములు వాటంతటవే పొడచూపుచున్నవి. కాని వాటి యందు అంతరంగములో నాకు ఏ మాత్రము కోరికలేదు.

**4/27-12-1928**: చాలా ఉత్సాహముగ ఉన్నది. 27 వ తేదిన మా పూజ్య గురువుల పేరిట అగ్నిలో ఒక పరిమళ ద్రవ్యమును చల్లుచున్నట్లు కలగాంచితిని. ఒక పురోహితుడు నాకు ఎడమ పార్శ్వమున కూర్చొని యుండెను. నేను ఎంతో ప్రేమోద్వేగముతో ఏడ్చుచుంటిని ఆ తరువాత మా గురువు గారి ప్రదేశమును చేరుకొంటిని. ఆయనంతట ఆయనయే నా మొత్తము కలనంతను నాకు తిరిగి చెప్పిరి. అప్పుడు మా గురువుగారు దివ్య పరవశము పొంది ఆయన ఛాతితో నా ఛాతి మధ్య భాగమున ఒక త్రోపు త్రోసిరి. నాకు ఛాతి లో నొప్పి వచ్చుట ప్రారంభమైనది. అప్పుడు అచ్చట ఉన్న ఒక యోగి మా గురువుగారు నాకు చేసిన దానివలన నాకు ఏదైన ఒక కష్టము సంభవిచవచ్చునని చెప్పెను. ఉదయము నేను ప్రేమోద్వేగమును అనుభవించితిని. అది చాలా రోజులుండినది.

**28-31-12-1928** : నా ప్రేమావేశము , అప్పుడప్పుడు హఠాత్తుగ జ్వలించెడిది. గురువుగారిని చేరవలెనని తీవ్రమైన వాంఛ కలిగినది.

# 1929

**1 జనవరి1929** : కలలలో మీ పవిత్ర దర్శనము కాంచితిని. నా అన్ని బిందువులు ప్రాణాహుతి నిచ్చిరి మరియు ఒక ప్రత్యేక మైన ప్రాణాహుతి వలన నా మొత్తము శరీరములో ఉష్ణము జనించినది. కాని దాని వలన ఏ విధమైన బాధ కలుగలేదు.

**11 జనవరి1929** : కలలో ఒక యోగిని చూచితిని ఆయన నాకు ప్రాణాహుతి నిచ్చెను. అది నా శరీరమంతటా విద్యుత్ వలె ప్రాకినది. ఒక దివ్య ప్రకాశపొ నదీ ప్రవాహము నా వైపు మరలింపబడినట్లు నేను అనుభవించితిని. మరుసటి రోజున అదివ్య ప్రకాశము యొక్క ప్రవాహము ఉధృతమైనది. అందువలన నా ఆలోచనలో చైతన్యతలేదు. అంతయు ఆగమ్యగోచరముగా ఉన్నది. (అర్థమగుట లేదు,did not comprehend) అంతరంగములో ఒక విధమైన నిర్లిప్తత అనాసక్తి నెలకొనెను. పని చేయడము నిలిపు వేసిన వెంటనే ప్రవాహము ఉధృతమైనది.

**14 జనవరి1929** : ఉదయము నాకు, నా ఆధ్యాత్మిక స్థితికి మధ్య ఒక ఆలోచన తెర ఉన్నట్లు భావము కలిగినది. ఆ ఆలోచన చించివేసినట్లయిన ఆ స్థితిలో ఏకత్వము పొంది దానిలో లీనము అయిపోదును. ఆలోచన అనునది యధార్థమునకు త్రుప్పు (పొర) . పదములకు (మాటలకు) మూలము ఆలోచనయే. ఆలోచనలు పవిత్రమైనవైన, మాటలు కూడా పవిత్రము ప్రభావము కలవి యగును.

భక్తి : ఏమి చేయుచున్నది, ఎందుకు చేయుచున్నది. ఏ మాత్రము ఎరుక లేకుండా పరమాత్మ వెల్లువలో తల మునకలగుట భక్తి ( Lashing in the wave of Divine). తన ఎరుక తనకు తెలియకుండుట దాని ప్రయత్నము. ఏ మాత్రము ఎరుక లోనికి రాకుండ ఉండునది, అత్యంత ఉన్నత శ్రేణికి చెందిన భక్తి.

**17 జనవరి1929** : కలలో మా గురువుగారు కనుపించిరి. వారిని చూడగనే నన్ను నేను మరచిపోవునంత ప్రేమోద్వేగము కలిగినది. యీ లోపులో మా గురువు గారు నన్ను ఆయన చెంతకు పిలిచి , సంతోషముతో, నేను క్రిందటి జన్మలో రాజును కాకపోయినప్పటికి ఒక తెగకు నాయకుడనని, దైవ సాక్షాత్కారము కొరకు సాధన చేసెడి వాడినని అందువలన ఈ జన్మలో త్వరితగతిని పురోభివృద్ధి సాధించితినని తెలిపిరి.

ఇహపరాల రెండిటికి పూజ్య గురువులైన మీరు సుదీర్ఘముగ వర్ధిల్లుగాక.

యీ నా దినచర్య పట్టిక మూడు ముఖ్యమైన లోపములున్నవి.

**మొదటిది** :నేను అబద్దాలు చెప్పడము ప్రారంభించితిని. నాకు అబద్దాలు చెప్పడము పరమ అసహ్యాము. కాని యిది ఎందులకు, ఏ విధముగ చేసితినో నాకు తెలియదు. తరువాత నాకు అది తెలియ వచ్చినది.

**రెండవది** : యీ మధ్య గమనించినది అహంకారము. అది చాలా సూక్ష్మముగ గాయపరచును. ఆ గాయము బాధ తెలిసికొనుటకు అతి సూక్ష్మమైన గ్రహణ శక్తి కావలెను. అది గాయపరచిన తరువాతనే నాకు అది గాయపరచినట్లు తెలిసెడిది. లేదా నేను మరొక ఆలోచనలో నిమగ్నమై యున్నప్పుడు దాని ప్రత్యేకత తెలిసెడిది (its distinct entity)

మీ ప్రేమాభిమానము వలన ఈ అనుభవ శక్తి వృద్ధి చెందుచున్నది. ( Sensibility ) అహంకారము నాపై దాడి జరిపే ముందు దాని ఛాయా ప్రతి బింబములు నాకు తెలియుచున్నవి. అయినప్పటికి దాని ప్రభావమునకు కొంత గురియగుచున్నాను. ఒక్కొక్కప్పుడు దాని ఆధీనములోనికి పూర్తిగ వశమైన తరువాత దాని ఎరుక తెలియచున్నది.

**మూడవది** : హానికరమైన చెడు ఉదకము ఫిబ్రవరి 28, 1929 నుండి అనుభవించుచుంటిని నా పరిస్థితి విద్యుత్తును దాని అణువులతో సహా ఆకాశములో విచ్చల విడిగా విడిచి పెట్టినట్లున్నది. ఒక క్షణం సేపు సర్వేంద్రియముల అనుభూతి ప్రవాహము నా శరీరములో ప్రవహించుచున్నట్లు అనుకొంటిని కాని అది నన్ను తాకలేదు.

అహంకారము ప్రస్తుత పూర్వకవులందరి వలనను నిందింపబడినది. అహంకారము సర్వ కాలముల యందు చైతన్యము చలనము చేకూర్చును. నీవు ఒక పనిని చేయుట కవసర మైన శక్తి నీకున్నదని అహంకారము గుర్తు చేయును. కాని అహంకారము ఆత్మ సంబంధమైన దానిగ భావించుటకు బదులు శరీర సంబంధమైన దానిగ భావించెదము(నేను , శరీరము అని భావించెదము). నేను అత్మకు సంబంధించినదని భావించము) . నేను అనునది (అహంకారము) దైవసృష్టి దానిని నీవు నాశనము చేయలేవు. నీవు దానిని మార్పు చేయవలెను

ఒక వ్యక్తి విపరీతమైన ధనమును కలిగి , దానికి అతను గర్వించుచున్నాడనిఅనుకొనుము. అతను ఏమీ పాపము చేయలేదు. అతని గర్వభావము ఎవరికి హాని కలిగించదు.దాని ఫలితము అతని వివేకము మందగించును.

**9/10 ఫిబ్రవరి 1929** : ఎక్కువ విసుగుపట్టించు మనోభావము కలదు. నన్ను నేను అనామకుడనని తలంతును. ఎంతోబద్ధకము, నిరుత్సాహము, ధ్యానము కూడా, ఉత్సాహము లేక నామ మాత్రము గానే జరుగుచున్నది. యీ స్థితి కారణముగ మనః స్థితి మీద ఎక్కువ అసహ్యాము , హానికరమైన ప్రభావములు కలుగుచున్నవి. లోపలి నుండి పనిచేయవలయునని ప్రోత్సాహకరముగ ఉన్నది. కాని బద్ధకము వలన దానికి ఆటంకము కలుగుచున్నది. మానవ బాధ్యత ననుసరించి నా అంతరంగిక భావములను మీకు తేటతెల్లము చేయుచున్నాను.(విప్పి చెప్పుచున్నాను).ఎంతో ప్రయత్నము మీద , చాలా ఆలోచించిన పిమ్మట కొంతవరకు మాటలలో నా స్థితి ని వ్యక్తము చేయుటకు , నా భావములను వివరించుటకు ప్రయత్నించుచున్నాను. కాని యీ వివరణలు సరియినవో కావో నాకు తెలియదు. మీ పరిశీలనకు పంపుటకు నా దినచర్య పట్టిక ను వ్రాయుచున్నప్పుడు నేను గమనించిన అశ్చర్యకరమైన సూటిగ గ్రహించిన విషయము ఏమన నా స్థితి మందకొడిగను సోమరితనముగను తయారగును. అప్పుడు ఏదో ఒక అంతరంగిక స్థితి ముందుకు వచ్చి దాని ప్రభావమును చూపును . ఇది మద్యమును త్రాగకుండా దాని వాసన మాత్రమే చూసిన వాని స్థితి వంటి భావమును కలిగిచునదిగ ఉన్నది.

**12 ఫిబ్రవరి 1929** : రాత్రి పరిస్థితి ఉధృతముగ ఉన్నది. మిగిలినది యధా ప్రకారమే.

**15 ఫిబ్రవరి 1929** : కోర్టు కు హాజరుకాలేదు. అందువలన ఆ స్థితిని మరింత ఉధృతముగ అనుభవించితిని. మధ్యాహ్నము అహంకారపు ప్రభావము అనుభవములోనికి వచ్చినది.

**గమనిక:** నేను కోర్టుకు హాజరు కానప్పుడు పరిస్థితి ప్రభావము ఉధృతమగుట గమనించితిని. ఆ ఉధృతము ఉష్ణము కోల్పోయిన జ్వలించుచున్న నిప్పు కణము మాదిరి ఉండును. కాని దాని ప్రకాశము మెరపు మాత్రము ఉండును.

**16 ఫిబ్రవరి 1929** : జ్ఞాని , గతమునకు వగవడు , వర్తమానమునకు కృతజ్ఞుడై ఉండును , అని ఉదయము ధ్యానములో తట్టినది.

**17 ఫిబ్రవరి 1929** : కోర్టుకు వెళ్ళలేదు. రోజంతయు మంచి ఉత్సాహముగ ఉన్నది. () సాయంకాలము సత్సంగములో, తలలోను, నుదుటి యందు ఆనందానుభూతి కలిగినది.

**20 ఫిబ్రవరి 1929** : ఉదయము ధ్యానమునకు కూర్చుండినపుడు లోపలి ఆత్మ స్థానము నుండి , నుదుటి భాగమునకు (ఇంద్రియాను భూత స్థానమై యుండవచ్చు) ఒక అత్యంత సూక్ష్మమైన , సూటియైన రేఖ వంటి బంధము కలదని ఆ బంధము యొక్క రెండు కొనలు కరిగి పోయినవని అనుభవము కలిగినది. కొంత సమయము గడచిన తరువాత ఆత్మ స్థానము యొక్క బంధము తెగిపోయినదని,ఆలోచన మాత్రము ఇంద్రియానుభవముల స్థానము పైననే నిలిచియున్నదని

అనుభవము కలిగినది. ఆత్మ స్థానము నకు ఇంద్రియానుభూతుల స్థానమునకు గల బంధము నిలిచి ఉన్నంతవరకు ఇంద్రియ విషయాలోచనల తీవ్ర ఉద్రేకము సాటిలేని విధముగ అనుభవములోనికి వచ్చినది. వానిని ముందుమాటలో సూచించితిని. కొంత సమయము గడచిన తరువాత ఆ తీవ్ర ఉద్రేక , వాంఛా విషయాలో లత స్థితి నిలిచి పోయినది. (అంతమై పోయినది) ధ్యానములో నుదుటి భాగములో ఒక విధమైన గిలిగింత కలిగినది. ఇంద్రియనుభూతి స్థానమునకు ఆలోచన అతుక్కుపోయినది. శరీరమంతయు స్పర్శ తెలియని విధముగ అత్యంత ఉధృతముగ ప్రబలియున్నది. చేతులు , కాళ్ళూ ఉంచిన అవికదలుటలేదు. కదలుటకు నాకు అసహ్యముగ ఉన్నది. ధ్యానము తరువాత తలలో భారము అనిపించినది. ఆ భారము రోజంతయు ఉన్నది.

**21 ఫిబ్రవరి 1929** : రాత్రి నాకు యిప్పుడు చనిపోవలెనని అనిపించినది. చనిపోవలెనని కోరిక హృదయములో ఉధృతముగ ఉన్నది. యీ క్రింది పద్యములో దాని భావము ఇమిడియున్నది. "మరణమునకు ప్రపంచముభీతిల్లును, నాకు ఆనందము, నేను ఎప్పుడు చనిపోయి, పరిపూర్ణ ప్రశాంతత ను పొందుదును?"

**22 ఫిబ్రవరి 1929** : చనిపోవలెనని కోరిక , జీవించి యుండుట కంటే మరణించుటయే మేలనెడి ఆలోచన రోజంతయు కొనసాగినది. మనసులోనికి ఏ ఆలోచన వచ్చినను అది మరణము గురించి కోరికకు సంబంధించినదే. బాహ్య భావములు ఏమియు లేకుండా ఈ స్థితి లోనికి లోతుగ వెళ్ళుట లయా వస్థ అనబడును. ఇంత కంటె కూడా గొప్ప స్థితి ఉన్నది. దానిని మరణము యొక్క మరణము అని పిలువ వచ్చును. ఈ స్థితిని చేరుకున్న సాధకుడు తాను నిజముగ చనిపోయితిని అని భావించును. యిచ్చట మరణ భావము ఏ మాత్రము మిగులని అత్యంత సూక్ష్మస్థితి అనగా ఆ స్థితి మానవ అస్థిత్వపు అత్యంత అంతరాళములోనికి పోయి అది అతని జీవితములో ఒక భాగమై పోవును.

**25 ఫిబ్రవరి 1929** : అప్పుడప్పుడు చెడు ఆలోచనలు వచ్చుట , వాటి యందు వ్యామోహములు కలుగుట కూడా గలదు. రాత్రి కలలో ఒక యోగి ని చూచితిని. అతను నేనొక స్థితిని దాటితినని నాకు అభినందనలు తెలిపెను. మరొక స్థితిని గూడా త్వరలో దాటబోవుచున్నానని చెప్పెను.

**26 ఫిబ్రవరి 1929** : ఉదయము ధ్యాన సమయ మందు ఇంద్రియ విషయములకు సంబంధించిన ఆలోచనలు.

**27 ఫిబ్రవరి 1929** : సాయంకాలము సత్సంగమునకు కొంచెము ముందు యింద్రియ విషయములకు సంబంధించిన ఆలోచనలు, సత్సంగమునకు వెళ్ళవలెనని అలోచనలేదు. కాని అది తప్పిపోవునేమోనని ఆలోచన వచ్చునప్పుడు సత్సంగములో కూర్చొనవలెనని కోరిక కలిగినది. ఒక సాధకుడు తన మోక్ష మార్గములో త్రికుటిని చేరినప్పుడు అటువంటి పరిస్థితులు సంభవంచును. అక్కడికి చేరిన తరువాత అభ్యాసికి కలిగిన అనుభవములు : సూర్యుడు ప్రకాశించుచున్నప్పుడు కూడా చీకటి ఆవరించియుండుట అనుభవము కలుగును.

# 1 మార్చి 1929

**1మార్చి1929**: మార్పు లేదు. ఆ రాత్రి నేను మా గురువు గారిని ప్రేమించుటలేదని భావము కలిగినది. అటువంటి ప్రేమ జనించుటకు కారణము తెలియక కలవరపడితిని.

**2 మార్చి1929** : గత రాత్రి గురువుగారు ప్రాణాహుతి నిచ్చుచుండగా ఒక రకమైన ప్రతి ధ్వని దాని ఫలితముగ వెన్నెముక మధ్య భాగము నుండి ఒక అనుభూతి (సంవేదన) పైకి ప్రయాణించుచున్నట్లు అనుభవము కలిగినది. సహజ మార్గ పద్ధతి లో మన మోక్ష మార్గములో వేర్వేరు ప్రదేశములకు సంబంధించిన వేర్వేరుఅనుభవములును పొందెదము.వెన్నెముక లోని బిందువులు కూడా మన సాధకునకు శక్తినిచ్చుట ప్రారంభమగును.

యిహ పరాలకు పూజ్యు గురువులైన మీరు దీర్ఘకాలము వర్ధిల్లుగాక. కోర్టు పనిలో నిమగ్నమైయుండుట వలన ప్రతి రోజు నా దినచర్య పట్టికలో వ్రాయుటకు విషయములు దొరుకుటలేదని మీకు విన్నవించవలసియున్నది. అది నా పురోగమనము నకు ఆటంకమగుచున్నది. కాని దైవాజ్ఞను పాటించవలసినదే (శిరసావహించవలసినదే) మీకు కాలక్రమముగ తెలుపుచున్న నా పరిస్థితి యధాతథముగానే యున్నది. కాని మరొక క్రొత్త విషయమేమన , నేను ప్రాపంచిక విధులను గాని , ఆధ్యాత్మిక విధులను గాని నిర్వర్తించుచున్నపుడు అవి నా వలన నిర్వర్తింప బడుచున్నవో లేదో ఎవరైన ఒక అజ్ఞాత వ్యక్తి వలన నిర్వర్తింబడుచున్నవో నాకు తెలియుట లేదు. ఏదో ఒక యంత్రము పని చేయుచున్నట్లు అగుపడుచున్నది. ఆ పని చేయుచున్నది నేనే అని స్పష్టము చేయుటకు ప్రయత్నించు చున్నప్పటికి ఆ పని చేయుచున్నవాడెవరో తెలియుటలేదు. మరొక మాటలో వేర్వేరు పనులకొరకు దైవదత్తమైన వేర్వేరు శక్తులు వాటంతటవే పని చేయుచున్నవి. ఉదహారణకు ఆలోచన ధ్యానము పనిచేయుచున్నది. చేయి వ్రాత పనిచేయుచున్నది మొ ॥నది. కాని ఎవరు పనిచేయుచున్నది ,నాకు తెలియుట లేదు. ఎందువలననగా నేను పని చేయుచున్నట్లు గాని కనుబడుటలేదు. నేను ఒక యంత్రము ను అని భావించినట్లయిన బహుశా అది నా స్థితి ని వివరించవచ్చు.నా పరిస్థితి తక్కెడ (త్రాసు) యొక్క సిబ్బివలె నున్నది. ఒక సిబ్బిలో బరువుంచినట్లు అయిన అది భారముతో స్థానభ్రంశము నొందును. ఆ బరువును తొలగించినపుడు రెండు సిబ్బెలు సమానమగును యీ పోలిక నా స్థితినంతయు చిత్రీకరించును.

గురువుగారి నుండి ఒక ఉత్తరము వచ్చినదని అందులో నాకు రెండు ఆదేశములు కలవని నా సహాధ్యాయి ఒకడు చెప్పినట్లు కలవచ్చినది. మొదటి ఆదేశము యింటిని అరణ్యముగ భావించవలెనని , రెండవ ఆదేశము నాకు జ్ఞాపకము లేదు. కాని ప్రాధాన్యత నాకు అర్ధము కాలేదు. ఆ తరువాత ఒక యోగిని చూచితిని. అతను నాకు ఆలేఘర్ రైల్వేస్టేషనులో ప్రాణాహుతి యిచ్చెను. అప్పుడు నేనొక నదిని దాటుచున్నట్లు కలవచ్చినది. ఆ నది మధ్యలో ఒక ఎండిపోయిన మార్గము కలదు. ఆ యోగి ఆ నదికి

ఆవతలి ఒడ్డున నిలిచియుండెను. ఆవలి ఒడ్డు చాలా ఎత్తుగ ఉండెను. ఆయన దగ్గరికి చేరునప్పటికి ఆయన నా చేతులు పట్టుకొని పైకి లాగెను. ఆ తరువాత పూజ్య గురువులు ప్రాణాహుతి యిచ్చిరి.

ఆ మరుసటి రోజు కలలో పూజ్య గురువులను చూచితిని. ఆయనకు 4 గజముల దూరములో నేను నేల మీద కూర్చుండుట చూచితిని. ప్రేమోద్వేగము మంచి ఉధృతము గా ఉండినది. దాని వలన నేను స్పృహ పూర్తిగా కోల్పోయితిని. నా తలలో ఏదో ఒక శక్తి నన్ను పైకి లాగుచున్నది. ఇది చూచి గురువుగారు నన్ను ఆయనకు దగ్గరగా కూర్చోనమని సైగ చేసిరి. అప్పుడు నేను మేల్కొంటిని.

నా పరిస్థితి కొన్ని రోజుల నుండి నేను ఏదైనా ఒక పనిని చేయదలచినప్పుడు బద్ధకము నన్ను ఆవహించి ఆ పనిని చేయనిచ్చుట లేదు. ప్రతి పనిని వాయిదా వేయవలసి వచ్చుచున్నది. కొత్త బట్టలు కుట్టించవలెనంటే అది ఎన్నటికి జరుగని అని. ఎవరైన నాకు తటస్థించినప్పుడు ఆ పనిని వారిని చేయమని అడుగుదును. లేకపోయినట్లయిన కాదు.

భోజనము మినహాయించి చాలా వరకు నాకు ఏ విధమైన వ్యక్తిగతమైన కోరిక ఉన్నట్లు నాకు తెలియదు. తరచు భోజనము చేయుట మరచిపోవుదును. నా కోటుకు ఒక బొత్తాము ఊడిపోయినట్లయిన దానిని మరల కుట్టుట అనేది జరిగేది కాదు. ప్రతి పనిని ముఖ్యముగావ్యక్తి గతమైన పనిని వాయుదా వేయడము నిర్లిప్తత.

యిహ పరాల పూజ్య గురువులైన మీరు దీర్ఘ కాలము వర్ధిల్లవలెను. మీకు వందనములతో నా దినచర్య పట్టికను 3 మార్చి నుండి 29 మార్చి 1929 వరకు విధేయత తో సమర్పించుచున్నాను. 29మార్చి నుండి ఏప్రిల్ 1 వ తేది వరకు నేను ఫతేఘర్ లో ఉన్నాను. దాని తరువాత అనారోగ్య కారణముగ మనసు కలవరముగ ఉన్నది. అందువలన దినచర్య పట్టిక వ్రాయలేకపోతిని 11 ఏప్రిల్ నుండి మరల మొదలు పెట్టితిని.

**7 మార్చి 1929**: యిది వరకటి పరిస్థితి మార్పు చెందుచున్నది. అప్పుడప్పుడు భగవంతుడికి , ప్రకృతికి సంబంధించిన తాత్విక ఆలోచనలు నా మనసులో ప్రతి ధ్వనించుచున్నవి. కాని వాటి యందు నేను శ్రద్ధ చూపలేదు.

**8 మార్చి 1929**: ఇంతకు ముందటి పరిస్థితి కొనసాగుచున్నది. సాయంత్రము అతి చిన్న విషయముల మీద కూడా కోపము వచ్చినది.

**9 మార్చి 1929** : సాయంత్రము మీరు దయతో ప్రాణాహుతి యిచ్చిరి. నా మనసులో ప్రదీప్తమైన (Lustrous) ఆలోచనలు తిరుగాడినవి. ఆ తరువాత నేను కూర్చోని నంతసేపు నా పరిస్థితి వర్ణ రహితమై యున్నది. (రంగులేనిది) రాత్రి నేను పరిక్షలో ఉత్తీర్ణుడనైతిని. అని కలకాంచితిని. అది ఏమి పరిక్షయో నాకు తెలియదు. పొంగి పొరలుచున్న ప్రేమతో నేను ఏడ్చుచున్నాను. భగవంతునికి ధన్యవాదములు తెలుపుచున్నాను.

**11 మార్చి 1929**: పరిస్థితిలో మార్పులేదు. రాత్రి 9 గంటలకు యీ విశ్వ సృష్టి ని గురించిన ఆలోచనలు నా మనసులో ప్రతి ధ్వనించినవి. వాటికి నేను ఎక్కువ శ్రద్ధ చూపలేదు. ముందటి ఆలోచనల పరంపరలో, సత్వ, రజసిక, తమోగుణముల యదార్ధమును గురించిన ఆలోచనలు నా మనోనేత్రము ముందు ప్రతిబింబించుట ప్రారంభమైనది. ఆ ఆలోచనలు గురించి యిది వరకే మీకు విశదీకరించితిని.

**12 మార్చి 1929** : మార్పులేదు

**17 మార్చి 1929** : ఉదయము ధ్యాన సమయములో కోపాగ్ని జ్వాలలు చెలరేగినవి. రోజంతా ప్రపంచ మంతయూ ఒక కలయా అనునట్లగుపించినది.

**18 మార్చి 1929** : సాయంత్రము సత్సంగములో పాల్గొనినప్పుడు ఒక క్షణం సేపు సమాధిలో ఉంటిని. అప్పుడు అసుపురంగు యొక్క అస్పష్టమైన భావము స్ఫురించినది. బహుశా యీ భావము రంగు గురించి ఎక్కువగా వినుట వలన సృష్టింపబడవచ్చు.

**19 మార్చి 1929**: సాయంత్రము నా అంతరంగిక స్థితి , భాహ్య స్థితి మీద ప్రాభావము చూపుచున్నది. సర్వ ప్రపంచము ఒకేఒక ఏకైక స్థితిలో లేనమై యున్నది. షాజహాన్ పూర్ కంతకు నాకు తెలియకుండగానే ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నాను. ప్రాణాహుతిప్రసారము యొక్క ఫలితము నిరోధించుటకు ప్రయత్నించితిని. కాని, నాకు సాధ్యపడలేదు. ఆ ప్రభావము దానంతటదే ఒక అంతరంగిక స్థితి నుండి బయల్వెడలుచున్నది. ఉదయం౧౧ గంటల సమయము అర్హులయిన వారు నా నుండి ప్రాణాహుతిని పొందుచున్నారని భావము కలిగినది.

**20 మార్చి నుండి 24 వరకు 1929**: స్థితి మార్పులేదు.

**25 మార్చి 1929**: మనసు చికాకుగా యున్నది.

**26 మార్చి నుండి 28 వరకు1929**: స్థితి లో మార్పులేదు.

**29 మార్చి1929**: నాకొక ఉత్తరము వచ్చినట్లు కల వచ్చినది. అందులో యీ విధముగా నున్నది. ఎవరికి ఘనకీర్తి చెందవలెనో , ఎవరు ద్వేష , అహంకారములు కలవారో వారు పరాజితులగుదురు. యిహపరములకు గౌరవనీయులైన గురువు గారు చిరకాలము వర్ధిల్లవలెను. నా స్థితి ఈ విధముగ ఉన్నది.

ఒకానొక్కప్పుడు ఔన్నత్యపు శిఖరాల మీద కూర్చొని యుండును. మరొక్కప్పుడు నా పాదము వెనుక ఏమున్నదో కూడా చూడలేను. ఒక్కొక్కప్పుడు నేను అత్యంత సూక్ష్మ స్థితిలో ఉండును. అటువంటి స్థితిలో ఆలోచన అతి సూక్ష్మమైన దానితో సంబంధము కలిగియుండును. అది అత్యంత ఆనంద , సంతోషములను కలుగజేయును. కాని అది ఇంద్రియములకు సంబంధించినది కాదు. మరొక్కప్పుడు చెడు ఆలోచనలు నన్ను కలవరపెట్టును. అటువంటప్పుడు నేను అధ్యాత్మిక విషయములో. ఒ ,న,మ, లు తెలియని కేవల లౌకికుడినిగా భావింతును.

**20 ఏప్రిల్ నుండి 22వరకు1929** : మార్పులేదు.

**23 ఏప్రిల్1929** : ఉదయము 10-11 గంటల మధ్య ప్రతి మనిషి గురువుగారి వలె కనిపించెడివారు యీ అనుభవము అప్పుడప్పుడు వచ్చి పోతూ ఉండెడిది. దాని అవగాహన నీటిబుడగ మాదిరి ఉండినది. యీ స్థితి యింతవరకు అనుభవమునకు రాలేదు.

**27 ఏప్రిల్ 1929** : రాత్రి 9 గంటల ప్రాతంలో ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రవాహము నా నుండి బయలు దేరి బయటికి వెళ్ళుచున్నట్లు అనుభవము కలిగినది. ఇటువంటి ఆధ్యాత్మిక ప్రవాహమే సృష్టి సమయములో భగవంతుని నుండి బయలుదేరి సృష్టి ఏర్పడినదని ఆలోచన నా మనసుకు తట్టినది. యిప్పుడు కూడా అదే ప్రవాహము మార్పులేకుండా ఉన్నది. కాని దానిని హృదయముతో చూడవలయును.

**28 ఏప్రిల్ నుండి మే 1వరకు 1929** : మార్పు లేదు.

**2 మే1929** : కలలో లాలాజీ మహరాజ్ ను చూచితిని స్థితి లో మార్పులేదు.

**3 మే1929 నుండి 5 వరకు 1929** : పరిస్థితి లో ఏమీ మార్పులేదు.

**14 మే1929** : ఉదయము సమాధి స్థితిని అనుభవించిన తరువాత కొంత ఉత్సాహముగా ఉన్నది. ఉ ॥ 11 గంటల ప్రాంతములో యీ ప్రపంచమంతయు దివ్య ప్రేమతో నిండియున్నదనే, అనుభవము కలిగినది.

**15 మే నుండి 17 వరకు 1929**:మార్పులేదు.

**18 మే 1929**: కలలో ఒక యోగిని చూచితిని .ప్రేమోద్వేగముతో నేను ఏడ్చుట ప్రారంభించితిని.

**19 మే1929 నుండి 20 వరకు**: మార్పులేదు.

**21 మే 1929**: నా కలలో ఒక పూజ్యుడైన యోగి కనిపించెను. నా అస్థిత్వము మ గురువుగారి తేజస్సులో ప్రవేశించినదని ఆయన నాతో చెప్పెను. నేను తేజస్సు మీద ఏ విధముగ ధ్యానము చేయవెలెనని ఆలోచించితిని. ఆ తరువాత ఒక వ్యక్తి నన్ను యింటికి వెళ్ళిపొమ్మని చెప్పెను. ఆ యోగి కారులో తనతో రమ్మని చెప్పెను.

**22 మే1929** : సాయంత్రము - నేను పూజనేయుడనని బావించు స్థితిలో ఉంటిని ఇతరులు నాకు పూజలు చేయుట భక్తిని ప్రకటించుట వారి విధియని భావమున్నది.

**23 మే నుండి 24 వరకు 1929** : రోజంతయు పైన చెప్పిన స్థితి ప్రబలియున్నది. (యితరులు నాకు భక్తి గౌరవములు ప్రకటించవలయును)

**25 మే నుండి 28 వరకు1929** : పరిస్థితి లో మార్పులేదు.

**29 మే 1929**: నేను ఎక్కిలో మా గురువుగారి యింటికి వెళ్ళుచున్నట్లు కలవచ్చినది. మార్గమధ్యములో చేతితో కర్ర పట్టుకొని ఉన్న ఒక ఫకీరు కలిసెను. అతని కర్రను నేను తాకితిని. అతను కూడా నాతో వచ్చెను. మా గురువుగారితో కూర్చొనుట వలన అతను లాభమును పొందెను. మా గురువుగారికి ప్రణామములు ఆచరించిన పిమ్మట వారి పాదములను తాకితిని ఆయన పాదములను తాక కూడదని చెప్పిరి. అంతకు మించి నాకు ఆ కల ఏమియు గుర్తులేదు.

**౩౦ మే నుండి జూన్ ౩ వరకు1929** : పరిస్థితి లో మార్పులేదు.

**4 జూన్ 1929**: ఒక యోగి కలసి ఫతేఘుర్ వెళ్ళుచున్నట్లు కలవచ్చినది. నాతో కూడా ఒక గుంపు ప్రయాణము చేయవలసియున్నట్లు అగుపించినది. నేను అన్ని మజిలీలను దాటి ప్రదేశమును చేరుకొంటిని. అచ్చటికి ఫతేఘుర్ దాని తరవాత మజిలీయే , గమ్యమునకు ముందు మజిలీలో ఏదో ఒక దృశ్యము గోచరించినది. కాని అకస్మాత్తుగ ఆ యోగి అస్వస్థత కు గురి అయ్యెను. అందువలన నేను అక్కడి నుండి కదులుటకు వీలులేకపోయెను. కొంతసేపటికి నేను మేల్కాంచితిని.

**5 జూన్ నుండి జులై వరకు 1929**: పరిస్థితి లో మార్పులేదు.

**9 జులై 1929** : రాత్రి నా ఆధ్యాత్మిక స్థితులను తెలిపే అనేక అనుభవములు కలిగినవి. తెల్లవారి లేచిన తరువాత ఒకటి కూడా గుర్తులేదు.

**15 ఆగష్టు1929**: కలలో పూజ్యులైన మహాత్మజీవి మరొక యోగితో చూచితిని. ఆ యోగి నాకు ప్రాణాహుతి యిచ్చుచుండెను. అత్యంత ప్రశాంత పరిస్థితి నెలకొని యుండెను. గురువుగారు ఆ యోగితో నేను నిద్రపోకుండా ఉండునట్లు ప్రాణాహుతి యిమ్మని చెప్పిరి. అచ్చట మరొక మహాత్ముడు కూడా ఉండెను. బహుశః ఆ మహాత్ముడు భూగాం వద్ద యోగి తో ఉండిన ఆయన అయి ఉండవచ్చు. అందరిని మీరే ఆకర్షించుచున్నారు. కనీసము ఒకరినైన తనకు విడిచిపెట్టమని కోరెను. అప్పుడు మహా త్ములు ఒక నవ్వు నవ్వి మిన్నకుండిరి. (తేది గుర్తు లేదు) మరొక కలవచ్చినది. బడిపిల్లలతో కలసి నేను ఎచ్చటికో వెళ్ళు చుంటిని మీరు మరొక యోగి కూడా నాతో ఉన్నారు. మీరు నాకొక ప్రాణాహుతి యిచ్చిరి అలా నడచుచుండగా ఒక ప్రదేశమును చేరుకొంటిని. అచ్చట ఒక మార్గము ఏర్పడినది. ఆ తరువాత ఒక పెద్ద బహిరంగ మైదానము వ్యాపించియున్నది. అచ్చట నీరులేదు. కాని అది తడిచియున్నట్లు భావము కలిగించును. దానిని చూచిన వారికి అలసట తీరి కొంత ఉ పశమనము కలుగును. క్లుప్తముగా కలలో ఉత్సాహవంతమైన, ఆనందదాయకమైన వాహ్యాళిని అనుభవించితిని. దానికి మించి ఏదీ గుర్తులేదు. మార్గ మధ్యములో ఒక వెడల్పైన నదిని దాటవలసి వచ్చినది. ఆ నది మధ్య నుండి కొంత మార్గము వెళ్ళిన తరువాత ఒక మార్గము ఏర్పడినది. అది క్రిందికి నె టారుగ ఉండి , అది పైకి లేచి ప్రవహించుచున్నది. నేను మీరు ఆ నదిని దాటితిమి. దారిలో కొంత నీరు ఉన్నది . మన పాదములు ఆ నీటిలో తడచిపోవునను కొంటిమి. కాని నీటి ప్రభావము లేదు. మా బట్టలు కాని , పాదములు కాని తడవలేదు. అప్పుడు నేను బైటకు వచ్చితిని. అచ్చట మా తండ్రిగారు యిది వరకు కూర్చొను చుండిరి. అచ్చట ఒక ముస్లిం దివ్య పురుషుడు , మరొక యోగి , మరొక వ్యక్తి యున్నారు. ఆ వ్యక్తిని నేను గుర్తుపట్టలేదు. ఆవ్యక్తినిముస్లిం దివ్య పురుషుడు , నా వెన్నుముకను పరీక్షించమని చెప్పెను. నా చొక్కాను తీసివేసి నావెన్నుముకను పరీక్షించుట జరిగినది. ఆయన నా వెన్నుముకను పరీక్షించి సంతృప్తి నొందినట్లు అగుపించినది. నా పరిస్థితి చాలా బాగున్నదని చెప్పెను. నాకు మా గురువు గారి యందున్న ప్రేమకు సంబంధించిన ఉద్వేగము గురించి సూచించిరి. మా గురువు గారిని నా యందు

ప్రత్యేక శ్రద్ధ చూపమని , ప్రత్యేక ముగ బోధించమని నన్ను వారిని అర్థించమని ఆయన నాతో చెప్పిరి. ఆ విధముగ లాలాజీ మహారాజ్ గారికి తెలిపితిని. వారు కూడా నన్ను నా పరిస్థితి గురించి ఎప్పటి కప్పుడు ఆయనకు తెలియపరచు చుండమని చెప్పిరి. అనగా నేను ఎల్లప్పుడూ వారివైపే చూడవయునని నాకు అర్థమయినది.

**1 నవంబరు 1929**: మధ్యాహ్నము నా పరిస్థితి ఉధృతమైనది. లక్నోలో టాంగా మీద వెళ్ళుచున్నట్లు కలవచ్చినది. నేను దారి తప్పిపోయితిని. లాలాజీ మహారాజ్ వచ్చి నాకు దారి చూపించిరి. అక్కడ ఒక కోరీ ఉన్నది. ఎక్కడా మార్గము కనుబడుటలేదు. లాలాజీ మహారాజ్ తలుపుతీసి నన్ను బయటికి తీసుకువచ్చిరి. నేను అడవిలో 12 సంవత్సరాలు వనవాసము చేయుటకు బహిష్కరింపబడిన అనుభవము కలిగినది. అందువలనే యీ ఆపద, మీద పడినది అనుభావము కూడా కలిగినది. అప్పుడు నా కంటి ముందు పాండవ వనవాసము కనబడినది. నేను పాండవులలో ఒకడిని అనుభావము కూడా కలిగినది. అర్జునుడు సంకెలలో బంధింపబడి యున్నాడు. భీముడు వంటగదిలో కూర్చొనియున్నాడు. అర్జునుని దయనీయ స్థితి చూచి నాకు జాలి కలిగినది. ఎందువలననగా పాండవులలో ఒకడిని అనుభావము కలుగుట వలన నేను భీముడని అనుకొంటినో లేక నకులుడిని అని అనుకొంటినో మరెవరైనా అనుకొంటినో తెలియదు. అర్జునుని బంధించిన వానిని శిక్షించవలెనని అనుకొంటిని . కాని 12 సంII ల వనవాసము యిక కేవలము 5 నిIIలనే ముగియును. అని భీముని ద్వారా లెలిసినది. అందువలన నన్ను నేను నిగ్రహించుకొంటిని. 12 వ సంII వనవాస పరిమితి పూర్తి అయిన వెంటనే నాకు మెలకువ వచ్చినది. యీ కలలో పాండవుల ఆలోచనలకు నా ఆలోచనలకు గల బేధము --పాండవులు శ్రీకృష్ణుని గురువుగా తరించిరి. నేను గురుమహరాజ్ ను గురువుగా తలచితిని.

**2నవంబరు 1929**: పరిస్థితి మారలేదు. రాత్రి యందు నేను గురువును అను భావము నెలకొని యున్నది.

**3నవంబరు1929** : మధ్యాహ్న సమయమందు పరిస్థితి ఉధృతమైనది. తల నుండి పాదముల వరకు ఒక ఆలోచనా ప్రవాహము దిగివచ్చున్నట్లు అనుభవము కలిగినది. **అనాహత్** ప్రబలియున్నది. దాని ప్రకంపనలు శరీరములో వాటి ప్రతిధ్వని వలన కలుగుచున్నది. రాత్రి ఒక వంతెన మీద మన సోదరులు యిద్దరు ఒక ఫకీరుతో కలసి కూర్చున్నట్లు కలవచ్చినది. ఆ ఫకీరు నాకు ప్రాణాహుతి యివ్వదలంచెను. కాని మన సోదరులలో ఒకరు నేను దీక్ష పొందినవాడినని , అందువలన ఆయన నాకు ప్రాణాహుతి నీయలేడని చెప్పెను. కాని ఫకీరు దానిని లెక్కపెట్టక నాకు ప్రాణాహుతి యిచ్చెను. కాని దాని ఉపయోగము లేకపోయెను. అప్పుడు మన సోదరుడు ఆ ప్రాణాహుతినంతను గ్రహించెను. ఆ ప్రాణాహుతి నిచ్చు సోదరుడు నా యందు ఎక్కువ దృష్టి నిలుపుటకు ప్రయత్నించగా యితరులు అతనిని ఆ విధముగ చేయుటకు నిరోధించిరని చెప్పెను. ఉదయముకు అతను నాకు ప్రాణాహుతి యిచ్చెను. కాని అది రెండవ వానిచే గ్రహింపబడెను.

**అనాహత్**: అది దివ్య గోళముల గానము (గోళముల గీత) విశ్వములో శాశ్వతమైన శబ్దమొకటి కలదు. అది ఎవరికి వినబడదు. అది కేవలము దైవానుగ్రహము వలన అంతర అనుభవశక్తిని పొందిన వారికే అది వినబడును. అదియే అనహత్ అజపము.

మనము హృదయము మీద ధ్యానము చేయుదుము. ధ్యానములో మనము సహజముగనే అంతరాంత రాళములలోనికి లోలోతుగ సహజ స్పందనము 'ఓమ్' వినపడు వరకు పోయెదము. అది సాధకుడు ఊర్ధ్వమును -- పై దానిని స్పృశించు  చున్నాడను దానికి సూచన. చివరకు అది తన సహజ స్వభావమును అవగతము చేయును. హృదయములో అజప అనుభవము కలిగినప్పుడు అది శరీరమంతయు వ్యాపించును. గ్రంధుల వద్ద దాని ప్రత్యేక ప్రభావము చూపును. అది నఖశిఖ పర్యంతము శరీర నిర్మాణము నందంతయు దాని అనుభవము కలుగును. అనహత్ నిజముగా సాధకుడు తన యాత్రలో త్రికుటిలో ప్రవేశించినపుడు అతని గురువు ఆయన శక్తి తో ప్రబల విధముగ అతనిని నింపినట్లయిన అది ప్రారంభమగును. సాధకుడు త్రికుటిలో  ప్రవేశించినప్పటికి అనహత్ ప్రారంభము కాక పోయినట్లయిన దానిని ప్రారంభించుట గురువు  యొక్క విధి.   త్రికుటిలో ప్రవేశించుట అనహత్ ప్రారంభగుటకు
పరిపక్వ సమయము (తగిన సమయము)  అనహత్  ను అంతకు పూర్వమే ప్రారంభించవచ్చును. కాని అది గురుపే నిర్ణయించవలెను.

**4 నవంబరు 1929**: పరిస్థితి లో మార్పు లేదు.

**5 నవంబరు    1929:** 10  గంటల సమయములో నేను ఎక్కిలో కోర్టుకు వెళ్ళుచున్నాను. మార్గ మధ్యములో నేనే గురువును అను బలమైన ఆలోచన కలిగినది. నేనే విశ్వమునకంతకు గురువును అను భావము వచ్చినది. ప్రపంచమంతయు నా ఆజ్ఞాను సారముగ ప్రవర్తించు చున్నది. అనుభవము కలిగినది. యీ నా పరిస్థితి మీ పరిశీలనకు పంపిన ఉత్తరములో వివరించితిని.

**6 నవంబరు 1929**: నేనే గురువును అను భావము చాలా ఎక్కువగా ఉన్నది.

**10 నవంబరు 1929:** మార్పు లేదు.

**1 నవంబరు 1929**: నా అంతరంగిక స్థితి నా ముందు కనుపించుచున్నది. ఇది ఉదయము  11 గంటలకు జరిగినది.

**12  నవంబరు 1929 :** 10  గంటల ప్రాంతములో చికాకుగా ఉన్నది. ఎక్కడో అడవిలో కూర్చుని ఇంటి వ్యవహారములకు దూరముగ ఉండవలెనని ఆలోచన కలిగినది. ఇంటి వ్యవహారములు వేడి పుట్టించినవి. సాయంత్రము ఎక్కువ కోపము వచ్చి చాలా సేపు ఉండినది.

**13  నవంబరు 1929** : మతిమరుపు తనము పరిస్థితి లో మార్పు లేదు.ఆ పరిస్థితి మధ్యాహ్నము ఉధృతమైనది.

**14 నవంబరు 1929 : నవంబరు 16** వరకు**1929:** మార్పు లేదు.మధ్యాహ్నము ఉత్సాహముగానే ఉన్నది.

**20 నవంబరు 1929:** ఉదయము 10 గంటల ప్రాంతములో ఆత్మలన్నియు గురుమహరాజ్ నుండియే అను అనుభవము కలిగినది. ఈ స్థితి చాలా కొద్దిసేపు మాత్రమే ఉన్నది. మధ్యాహ్నము ఎక్కువైనది. పైన చెప్పిన స్థితి తరచు కంటిముందు కనబడును. కాని, స్థిరపడలేదు.

**21/23 నవంబరు1929:** పరిస్థితి లో మార్పు లేదు.ఉధృతము ఎక్కువైనది.

**24 నవంబరు 1929** : రోజయంతయు పరిస్థితి ఉధృతము గానే యున్నది. నా శక్తులన్నియు మేల్కొల్పబడినట్లు భావము కలిగినది. ఆ శక్తులన్నియు పరబ్రహ్మాండ మండలముతో సంబంధించియున్నవని భావము కలిగినది. (Macro Cosmo )

**25 నవంబరు 1929:** ఉదయము మందు కొరకై ఒక వైద్యుని యింటికి వెళ్ళితిని. నేను దగ్గర దారియని స్మశానము గుండా వెళ్ళితిని. నేను వైద్యుని యిల్లు సమీపించుచుండగా ఒక ఆధ్యాత్మిక స్థితి ప్రారంభమైనది. ఆ స్థితిలో గురువు గారి తేజస్సు ఎల్లెడల వ్యాపించియున్నది. యీ తేజస్సు యొక్క స్థితి చాలా ఆనందకరముగ ఉన్నది. నేనే యీ చెట్లన్నిటిని పెంచి ఫలించునట్లు చేసితినని యీ భూమి నంతయు సారవంతమైన దానిగ చేసితినని , మరి ఎన్నో ఆలోచనలు వస్తున్నవి. యీ పరిస్థితిని ఎక్కువ కాలము ఉంచుటకు ప్రయత్నించితిని. కాని యీ స్థితి సుమారు రెండు గంటలు మాత్రమే ఉంది. తరువాత క్షీణించుట ప్రారంభమైనది మరియు యీ స్థితి నిర్జన ప్రదేశములలో (అడవులలో) ఎక్కువగా ఉండి జనపదముల యందు తక్కువగా ఉన్నది.

**26 నవంబరు1929:** పరిస్థితి మారలేదు.

**27 నవంబరు1929:** కలలో గురువు గారిని , మరొక యోగిని చూచితిని , కలను మరిచిపోతిని. కాని ఆ కల వలన లాభము పొందినట్లు గుర్తున్నది.

**28 నవంబరు1929:** రాత్రి పరుండబోవు సమయమందు గత కాలములోని యోగులతో నాకు ఒక ఆలోచనా సంబంధమున్నట్లు (నా ఆలోచన వారితో సంబంధింపబడి యున్నట్లు) వారు నా యందు దృష్టి ని కేంద్రీకరించి యున్నారను భావము కలిగినది. వారి దృష్టినంతను నాయందే నిలిపియున్నారు. రాత్రి కలలో ఒక పూలతోట , అందులో ఒక దేవాలయము , ఆ దేవాలయము దగ్గర ఒక ఎత్తైన ప్రదేశము. శ్రీకృష్ణ భగవానుడు ఆ ఎత్తైన ప్రదేశము మీద నిలిచి యున్నట్లు చూచితిని. నన్ను చూచి శ్రీకృష్ణ భగవానుడు ఆ ఎత్తైన ప్రదేశము నుండి దిగి వచ్చి నన్ను కౌగలించుకొనెను. అప్పుడు నేను గురువు గారి యందు ప్రేమతో అమితానందముతో ఏడ్చుట ప్రారంభించితిని. శ్రీకృష్ణ భగవానుడు నన్ను కౌగలించుకొనినప్పుడు ఆయన నా శరీరములో లయమైపోయెను. ఆ విధముగ లయమైనపుడు నా శరీరము నఖశిఖ పర్యంతము సూక్ష్మమైపోయినది. యిది శ్రీకృష్ణ భగవానుడు నా శరీరములో లయమైపోయినపుడు నేను గమనించిన ఆశ్చర్యకరమైన విషయము. మల్లయోధుడు తన శరీర

సౌష్టవము, బలమును ఆరాధించు విధముగ నాకు నా సూక్ష్మశరీరము యొక్క ఎరుక ఉన్నది. యీ కల తరువాత నిద్ర లో కూడా నేను అత్యంత మెలుకువగా ఉన్నట్లు అనుభవము కలిగినది. యీ సూక్ష్మశరీరము యొక్క అనుభవస్థితి రాత్రి అంతయు ఉండినది. మేల్కొమ్చిన తరువాత కూడా ఆ అనుభవము ఉండినది.

**29 నవంబరు 1929**: పరిస్థితి లో మార్పు లేదు. సాయంత్రము 7 గంటలకు గతంలోని యోగులందరి దృష్టి నా మీదే కేంద్రీకృతమైనట్లు అనుభవము కలిగినది. యీ స్థితిని నేను ధ్యానములోనికి వెళ్ళూనపుడు అనుభవంచితిని.

**30 నవంబరు 1929** : ఉదయము గం. 10.30 ని.లకు కోర్టుకు వెళ్ళుచున్నాను. అప్పుడు నేను యీ విశ్వమునంతకు అధిపతిని అను అనుభవము కలిగినది. యీ మధ్య ఈ దివ్య స్థితి ఎల్లవేళలా నెలకొనియుంటున్నది. ఆలోచనా వలయములో అత్యంత సూక్ష్మమైన చైతన్యము వలన ఆపై ప్రభావము యొక్క అనుభవము ప్రారంభమగును.

యిహ పరముల యందు నా గురువులైన మెమ్ములను భగ్వంతుడు ఆశీర్వదించుగాక.
మీకు ప్రణామములు ఆచరించిన తరువాత నేను విన్నవించునది. కొద్ది కాలము క్రిందటి మరియు ప్రస్తుతము నా స్థితులను మీకు తెలియపరుచుట అవసరమని నేను భావించితిని.

1929 నవంబరు 1 వ తేదిన రాత్రి 8 గంటల సమయమందు నా ఒకానొక అంతరంగిక స్థితి వ్యాకోచము వలన (విస్తృతమగుట వలన) నాకు సంబంధించి న ఒకా నొక నా స్వంత ఆధ్యాత్మిక స్థితి నఖశిఖ పర్యంతము శరీరమంతయు వ్యాపించెను. ఆలోచన ఏకత్వముతో లీనమైయున్నది. అనగా ఆలోచన ఏకత్వముతో మునిగి పోయినది. ఆ స్థితి శిరస్సు నుండి పాదము వరకు నేనే గురువునను భావము కలిగించుచున్నది. అనగా ఆ స్థితి (ఏకత్వములో) ప్రతి విషయము కరిగిపోవును. అనునది నిజమను విషయమును, నేనే గురువునను భావముతో నిశ్శబ్దముగా తేటతెల్లము చేయుచున్నది. కాని చాలా ఉత్సాహముగా యున్నది. అపరిమితమైన దైర్యము , నేను ఏ పనినైనా చేయగలను , సర్వ సమర్థుడను, అను భావము , నేను సర్వాధికారినను తలంపు ఉన్నవి. కొంతసేపు ఆ భావములో నిమగ్నుదనై యుంటిని. కాని అంతులేని ధైర్యము అను ఆలోచన కలుగటను నేను అహంకారము అని భావించితిని. నేను లోతుగ మునిగిపోయి, నిమగ్నమైయున్న స్థితి నుండి బయట పడి తేలిక ఆలోచన వైపు మనసు మరలించితిని. అందువలన నేను అహంకారమని భావించిన సర్వ సమర్థతకు సంబంధించిన ఆలోచనలు అనుభవమునకు వచ్చుట వీలుపడదు.

కొంత కాలము యీ విషయములపై మరలియుంటిని ఆ తరువాత భోజనము తరువాత రాత్రి విశ్రాంతి కొరకు నిష్క్రమించితిని. రాత్రి 10 గంటల సమయములో - "భగవంతుడు నా వాడే మరొకటి కాదు" -- అను భజనను పాడుచుంటిని. మరల అదే విషయము అనుభవములోనికి వచ్చినది.మతి మరుపు స్థితి

వచ్చినది. మతి మరుపు స్థితి  మిత స్వభావము ఎక్కువగా ఉండి నా అస్థిత్వము (ఉనికి) తెలిసెడిదికాదు (Dissolution)

8-11-1929 తేదీన పట్టణములో జరుగుచున్న విషయములు నాలో మెదలుచున్నవి. ఎవరి గురించైన ఆలోచించిన లేక ఎవరైన మార్గ మధ్యములో తటస్థ పడిన వారి స్వభావము  , వారికి రాబోవు కష్టములు నా కన్నుల ముందు ప్రతిబింబించెడివి. ఆలోచనలకు కొంచెము బలము ఎక్కువైనట్లయితే ఆ వ్యక్తి రాబోవు జన్మలో సంభవించెడు సంఘటన వివరముగ కనబడేది. యీ పరిస్థితి యందు నేను శ్రద్ధ చూపలేదు. పట్టణములో జరుగు విషయములు పట్టణములో ప్రబలియున్న వాతావరణము నాలో అలలను రేపెడివి. దాని వలన తరచు బాధకలిగెడిది. ఒక్కొక్కప్పుడు నిర్మల జలాలలో శిలమాదిరిగా ఉండెడి వాడిని. యీ స్థితులు తరచు అనుభవమునకు ఉధృతముగ వచ్చుట వలన వాటిని మీ పవిత్ర పాదపద్మములకు విన్నవించుచున్నాను. ఎందువలననగా నా అల్పబుద్ధికి ఆ స్థితులు ఇష్టములేదు. అది ఒక వల (వ్యూహము) వలె కనుపించుచున్నది. నా స్థితి యీ క్రింది పాదములతో సరిపడియున్నది.

"బుద్ధికి అది ఆకర్షణీయము
ఆఆకర్షణీయమే నాకు ప్రతిబంధకము"

ఈ సమయములో జరుగుచున్న సంఘటనలు నా మనసులో అలలు ఏర్పరచుచున్నవి. -- అనగా యింకనూ జరగనివి, జరుగబోవునవి రెండూ అనుభవించుచున్నాను. అటువంటి సంఘటనల వైపు నేను మరలింపబడకుండా ఏదో ఒక శక్తి నా ఆలోచనను నిరోధించుచున్నది. మరియు పట్టణములో జరుగు వర్తమాన, భవిష్యద్ సంఘటనలు తెలిసికొనుటకు సహాయపడుటలేదు. ఈ శక్తి ఆలోచనలకు సంకెలలు వేసి బంధించుచున్నప్పటికి, ఆలోచన కొంతవరకు వాటి వైపు పరుగిడుచున్నది. అలలు అదే విధముగా ఉన్నవి.

మీ పవిత్ర పాద పద్మముల ఎరుకకు తీసుకురావలసిన మరొక ముఖ్య విషయము (యిదినా నైతిక స్థితిని తెలుపును) నన్ను యింటిలో వేధించుట ఎక్కువైనందున నేను ఒక్కొక్కప్పుడు యింటి నుండి పారిపోవలెనని అనిపించును. మరొకప్పుడు నేను ఏదైనా ప్రమాదము తెచ్చి పెట్టుకొనవలెనని అనిపించును. యీ విషయములలో నేను పూర్తిగా నిస్సహాయుడను. అందువలన నేను యింటికి చేరిన వెంటనే నేను అనవసరముగ కోపము తెచ్చుకొనుట గాని లేక తప్పని సరిగా అసభ్యముగ ప్రవర్తించుట కాని జరుగుచున్నది. ఈ కారణముగ తప్పనిసరిగ కోపము తెచ్చుకొనే అలవాటును ఏర్పరచుకొనవలసి వచ్చినది. అందువలన నేను చాలా నష్టపోవలసి వచ్చినది. ఉదాహరణ ఏదో ఒక వస్తువును పగలగొట్టుటయే జరుగుచున్నది.            కోపముయింటికి మాత్రమే పరిమితమై యుండును. నేను

ఏకాంతముగ ఉండినపుడు ముఖ్యముగ దైవానుగ్రహము పొందుచున్నప్పుడు నేను ఊరట పొందుచున్నాను. లేక పోయినట్లయిన చేయకూడని పని ఏదో ఎదురగును. అటువంటి విషయమును అంగీకరించుట ఉచితము కాదు. నాకు ఇష్టము కాదు. అటువంటి విషయమును చేయకుండా ఉండుటయే మంచిది. అటువంటివి నేను న్యాయస్థానము నుండి (కోర్టు) తిరిగి వచ్చినప్పుడు లేదా పని ఒత్తిడి వలన అలసిపోయినపుడు సంభవించును. "ఎక్కడో ఉన్న గులాబీలు ,దైవములకంటే ఇంటిలోని ముళ్ళు మేలు" అని ఎవరో ఒకాయన అన్నారు. అతి చిన్న విషయములకు అతి తొందరగా కోపము వచ్చును. ఆ కోపము చల్లారిపోయినపుడు , పగగాని, దుష్ట సంకల్పము కాని ఉండవు. పైగా అతని పాదములు పట్టుకొనవలెనని భావము కలుగును. ఎందువలననగ యింటి దగ్గర , కోపము నకు అలవాటు పడిపోవుట వలన , కోపము తెప్పించుకొనుటకు ఏదో ఒక సాకును వెదకవలెను.

కొన్ని నెలలకు పూర్వము యీ స్థితి చాలా వరకు తగ్గినది. ఇప్పుడది మరింత ఎక్కువైనది. నా స్వభావము సహనము లేనిదిగను విసుగు చెందునట్టిదిగను తయారైనది. ఎన్నో ఆధ్యాత్మిక సమస్యలు , పరిష్కరించుటకు వీలు కాని అనేకమైన ప్రతిపాదనలు వాటంతటవే ఎదురగును. నేను పవిత్రత ఎక్కువగా నెలకొనియుండునపుడు అవి పరిష్కారమై పోవును. కాలక్రమములో నేను వినుచున్న మన ఋషుల వాఖ్యలు నాకు సమస్యలను పరిష్కరించుటకు యూక్లిడ్ సూత్రములవలే పని చేయుచున్నవి. అవి మార్గముల వెంబడి దీపములవలె సహాయపడుచున్నవి. కాని అటువంటి విషయములు నన్ను ఆకర్షించుట గాని , ఆనందము కలిగించుటకాని జరుగదు. ఎందువలననగా నేను వాటి యందు ఏ మాత్రము శ్రద్ధ చూపను. నాశ్రద్ధ అంతయు గురువుగారే.

భగవంతుడు మీకు శాశ్వతానుగ్రహము ప్రసాదించు గాక!

మీకు ప్రణామము లాచరించిన తరువాత నా దినచర్య పట్టికను మీ పరిశీలనకు సమర్పించుముందు నేను విన్న వించునది , నా అధ్యాత్మిక స్థితులను కొన్నింటిని క్లుప్తముగా సమర్పించుచున్నాను. నా సర్వాధి పత్యమునకు, సర్వ సమర్థతకు సంబంధించిన ఆలోచనలు ఎల్లవేళల నెలకొని యున్నవి. ఉ.. నా వలననే యీ తరులతాదులన్నియు పెరుగుచున్నవి. సర్వజీవులకు జీవము నేనే యిచ్చుచున్నాను. సృష్టిలో సర్వ చైతన్యము నా శక్తియే నేనే జగద్గురువును. సూర్యుని లోని వేడిమి నా నుండియే , నా ప్రకృతి నా నిలయమమే ప్రపంచములో పని చేయుచున్నది. మొదలగున్నవి. గీతలో శ్రీ కృష్ణ భగవానుని వలన ఉవాచింపబడిన యీ స్థితిలన్నియు నాకు అనుభవములోనికి వచ్చుచున్నవి. మరియు అవి శాశ్వతమే అని తెలియుచున్నది. ప్రేమ ప్రపంచ వ్యాప్తమగుచున్నది. వేరు భావము తొలగిపోయినది. యితరుల లోపములు, దోషములు నా దృష్టిలోనికి రావు. ప్రతి క్షణము నేను స్వచ్ఛందముగా మనిషి యొక్క సుఖ సంతోషముల గురించి ప్రార్థింతును. నాకు లభ్యమైన దానిని యితరులతో పంచుకొందును. ఎవరైన కష్టములలో ఉన్నప్పుడు ఎవరైనా ప్రాపంచిక సమస్యలలో కాని దెయ్యాలు , భూతాల

సమస్యలలో కాని చిక్కుకొని నప్పుడు నేను చేతులెత్తి ప్రార్థింతును. అది నా స్వభావము అయినట్లు. నేను బయట లోపల ఒకే ఒక స్థితిని అనుభవించుచున్నాను. అనగా నా మనసులోని ఆలోచన , ఆధ్యాత్మికము వైపు పయనించునది. ఏ విధమైన సాధ్య విషయమునకు సంబంధము లేనటువంటి అత్యంత సూక్ష్మమైనది. దాని యందు ఏవిధమైన రంగు కాని , రూపముకాని, ఉత్సాహము , తీవ్రతగాని లేవు. అది ఎల్లవేళల ఒకే స్థితి అదే స్థితి ప్రపంచ మంతయు వ్యాపించ్యున్నట్లు అనుభవము కలుగుచున్నది. కాని అత్యంత సూక్ష్మమైన విధముగా , చెప్పుకొనదగిన విశిష్టమైన ప్రత్యేక ఆధ్యాత్మిక స్థితుల యందు ఎల్లవేళల నాకు అత్యంత గౌరవ వినయ విధేయతలు కలిగియుండును.

**1 డిసెంబరు1929**: కాన్పూర్ వెళ్ళుటకు బయలుదేరితిని. ప్రయాణములో మంచి ఉత్సాహముగా ఉన్నది.

**2 డిసెంబరు1929**: మధ్యాహ్నము నుండి కాన్పూర్ లో ఉంటిని. అత్యంత ఉత్సాహముగా ఉన్నది.

**3/5 డిసెంబరు1929** : పరిస్థితి మరలేదు.

**6 డిసెంబరు1929** : ఉదయము నుండి ప్రతి అణువు దైవస్థితిని కలిగియున్నది అను అనుభవము కలుగుచున్నది. ప్రతి అణువు యందు ప్రేమాభిమానములు కలుగుచున్నవి. పైన తల భాగమున ధ్యానము చేయుచున్నప్పుడు ఒక శాశ్వతమైన తేజస్సు శిరసు మీదకి దిగివచ్చుచున్నట్లు అచ్చట ఒక యోగి దైవ ధ్యానములో కూర్చుండి యుండినట్లు అను అనుభవము కలిగినది.

**7 డిసెంబరు1929** : పైన చెప్పబడిన స్థితి మారలేదు. రాత్రి కలలో గురువుగారు మంచముపై కుర్చుండినట్లు నేను క్రింద కుర్చుండినట్లు చూచితిని. నేను చాలా కష్టించి కృషి చేసితిని. ఆ కృషిలో నేను ఆయనలో లయము పొందితినని ,ఆయనకు అది చాలా ఆనందముగా ఉన్నదని గురువుగారు చెప్పిరి. ఆయన నా గెడ్డము మీద చేయివేసి కొన్ని భాగములు ఆయన గడ్డమును పోలియున్నదని ఆయన నాకు ఒక ప్రమును ప్రసాదించిరి

**8 డిసెంబరు1929** : ఉదయము 10 గంటల ప్రాంతములో నా ఆలోచన కటిక చీకటి ఉన్నచోటుకు వెళ్ళున్నట్లు అనుభవము కలిగినది. దాని రంగు సూర్యోదయమునకు పూర్వము మనుషుల ముఖములు కనబడనప్పటి చీకటిరంగు వలె ఉన్నది. అదే రోజున నేను బర్నాయి గ్రామమునకు వెళ్ళితిని. అచ్చట నేను , శరీరము నుండి ఒక సూక్ష్మమైన విధ్యుత్ ప్రసారము బయల్వెడలుచున్నది , అది ప్రపంచ మంతటికి జీవితము, నూతనత్వము యిచ్చుచున్నదని భావము కలిగినది.

**9 డిసెంబరు1929**: ఉదయము 8 గంటలకు నాలో వైరాగ్యము హెచ్చు స్థాయిలో ఉన్నది. ఋషికేష్ లోని లక్ష్మఝూలాకు వెళ్ళవలెనని కోరిక కలిగినది. దాని ఊహాచిత్రము ఏర్పడినది. అది గురువు గారి లీల , నేను పిచ్చివానివలె ఉన్నాను. ఉదయము గురువుగారితో భోజనము చేయుచున్నట్లు చంటిపిల్లలు చేయు పనులు చేయడము మెదలగున్నవి. అదే రోజున ఉదయము 11 గంటలకు ఎక్కడికో పొలములోనికి పూర్తి ఏకాంతముగా ఉన్న చోటికి పారిపోవలెనని భావము కలిగినది. అటువంటి ప్రదేశము దగ్గరలో ఎక్కడలేదు. అందువలన నేను భగవంతుని ధ్యానములో లోధిపూర్ రైల్వే వంతెన దగ్గర

విశాలమైన పొలములో కూర్చుండవలెనని కోరిక కలిగినది. కాని కళ్ళెములు మరొకరి చేతిలో ఉన్నవి. ఆయన నాకు వెళ్ళుటకు అనుమతినివ్వలేదు. సాయంత్రము ప్రతి ఒక్కరూ మా గురువు గారి రూపములోనే కనుపించుచున్నారు. సర్వ భూతముల యందు (సజీవ , నిర్జీవ, వస్తువుల యందు) ఆయన అస్థిత్వము ప్రకటితమగుచున్నది. యీ స్థితి సాయంత్రము ౬ గంటలకు మరింత ఉధృతమైనది.

**13 డిసెంబరు1929** : చికాకు స్థి తి మారలేదు.

14 **డిసెంబరు1929** : పరిస్థితి 11 గంటలకు చికాకుగా యున్నది. అది ఒక ఆనందకరమైన దివ్య స్థితి అని తెలియవచ్చినది. 1 గంట తరువాత ఆనందముగ ఉన్నది. కాని అది రికార్డు గదిలో భంగమైనది. ఆ తరువాత స్థితి సుఖముగ ఉన్నది. అందువలన మరుసటి రోజు శూన్యత పెరిగినది.

**15/17 డిసెంబరు1929** : పరిస్థితి ఆనందముగ ఉన్నది.సూక్ష్మత పెరిగినది.

**19/23 డిసెంబరు1929**: పరిస్థితిలో ప్రత్యేకమైన మార్పులేదు.

**24/31 డిసెంబరు1929**: ఒక గ్రామములో మకాము చేసితిని. అచ్చట నేను నా దినచర్య పట్టిక వ్రాయలేకపోతిని. నేను నేరుగ ఊర్ధ్వలోకములకు అనుసంధింపబడినట్లు భావము కలుగుచున్నదని మరల తిరిగి చెప్పుచున్నాను. పూర్వము నేను భగవంతుడిని చూచెడివాడిని. ఇప్పుడు భగవంతుడు నన్ను చూచుచున్నాడు. పూర్వపు మహర్షుల దృష్టి నా వైపుననే కేంద్రీకృతమైయున్నది. నేను తరచుగా వారి కళ్ళల్లో దివ్య తేజస్సును చూచుచున్నాను.

<u>గురువు గారి సమాధానము</u>

ప్రియమైన సోదరా!

నీ పురోభివృద్ధికి నా ఆశీస్సులు . నీ యొక్క పురోభివృద్ధికి సంబంధించిన నీవు వ్రాసిన సంఘటనలను భగవంతుడు శుభప్రదమైనవిగను , అనుకూలమైన విగను చేయుగాక. అవి అహంకారపు ప్రభావము కాదు. పైగా అవి ప్రోత్సాహకరమైనవే. వాటిని అభినందించవలెను. అప్పుడవి అదృశ్యమైపోవును. వాటిని భగవంతునికి ఆపాదించినట్లయిన అది అహంకారము కాదు. అవి భగవంతుని నుండి వచ్చినవే కావున అందులో తన ప్రమేయమేమి ఉండదు. "ఇది అపారవర ప్రసాదియగు భగవంతుడు ప్రసాదించక పోయినట్లయిన తన స్వయం ప్రభావము , శక్తి వలన పొందవీలుకాదు". స్థితి కాని స్థితి యొక్క అనుభవము మంచిది. ఇది శాశ్వతము , బాధలు అనుభవిమ్చుట మంచిది. సహనము , శాంతము, అలవడుటకు గృహము పాఠశాల వంటిది. ఒక విధమైన ఆలోచన తపస్సు మిగిలిన తపస్సులన్నిటి కంటే శ్రేష్టమైనది. అందువలన దుఃఖము , అగ్రహమునకు బదులు "గైరాత్" ను అలవరచుకొనవలెను.(పొరపాటు నాదే అను భావము) యితరులు నిందించినపుడు , మందలించినపుడు, పొరపాటు తనదేనని భావించి ,ఒర్పు వహించడమే పశ్చాత్తాపమనెడి మానసిక స్థితి.

ఇతరులకు అరణ్యములు , ఏకాంతము,ప్రాపంచిక కష్టములు , బాధల నుండి విముక్తి పొందుటకు సహనము అలవరచుకొనుటకు సాధనములు. కాని మనకు కుటుంబ సభ్యుల , స్నేహితుల, మరి యితర లౌకికుల , చీవాట్లు, చిన్న చూపులు , తిరస్కారములు, వెకిలింతలు, హాస్యములు నిజమైన తపస్సు. దైవము అనుగ్రహిస్తే విధేయత, ఆత్మార్పణ ప్రారంభమగును

పూజ్య మహాత్మాజీ నుండి నా ఉత్తరమునకు జవాబు

ప్రియమైన సోదరా!

ఆశీస్సులు , నీఉత్తరము చేరినది. నా హృదయము ఎంతో ఆనంద పడినది. భగవంతుడు ఆయన ఆశీస్సులు , అనుగ్రహము ప్రసాదించి , నీకు ఆధ్యాత్మిక ఉన్నత స్థితులను ప్రసాదించు గాక. నా అనుచరులెవ్వరూ గతంలోని ఋషుల పాదధూళికైనా సరిపోలని వారు. కనీసము యీ అనామకుడికి , కళంకము కాకుండా ఉండవలెనని , ఒకప్పుడు నాకు ఆతురుతగ ఉండెడిది. భగవంతునికి ధన్యవాదములు. గత మహర్షుల ఆశీస్సు వలన అటువంటి సూచనలు ఇప్పుడు కనపడుచున్నవి. వారు భగవంతుని ఆశీస్సులు పొందుచున్నారని తెలియుచున్నది. బహుశః నీవు కూడా వారిలో ఒకడివి కావచ్చు. యిది అంతయు మన మహర్షుల వరమే యీ వరము ఎవరి బాహుబల ప్రదర్శన ఫలితము కాదు. అది కేవలము కరుణామయుడైన దైవమే ప్రసాదించవలయును. మీ ప్రశిక్షకుని యొక్క ప్రేమ , సాహచర్యము, అభిమానము తగినవిగనే యున్నవని భావించవచ్చు. భగవంతుని దయ వలన ఆయన ప్రేమ గల వ్యక్తి. ప్రేమ ఒక్కటే చైతన్యము , శక్తి వంతమైనది. నిన్ను మరి తదితరులను ఆయన ప్రేమాను గ్రహముల నీడను ఉండునట్లు చేయుగాక.

ప్రియమైన రామేశ్వర ప్రసాద్ మీద నాకు ఎన్నో గొప్ప ఆశలు ఉన్నవి. ఆయన కూడా ప్రేమగల వ్యక్తియే. సర్వాంతర్యామి , వరప్రసాది అయిన . భగవంతుడు ఆయనకు గత ఋషులు తమ ప్రేమాభిమానములు , పోషణ యిచ్చి , ఆయన లక్ష్యము , నిర్ణయము, ఒక శాశ్వత రూపమును పొందునట్లు చేయుగాక. సోదరా! శిష్యులనేకము, కాని గురువులు చాలా అరుదు. ఈ రోజులలో శిష్యులు కూడా అరుదుగనే లభ్యమవుతున్నారు. ఇది ఎన్నికగొన్న మహర్షుల వరప్రసాదము. శిష్యులకు , అనుచరులకు తారతమ్యము కనుగొనుట చాలా కష్టము లేకున్న శిష్యుడగుట చాలా కష్టము , సహచరులు, సహచర్యము ప్రభావము పొందినపుడు లేక ఒక క్షణము ఆ వీక్షణపు గాలి సోకిన వారు మేల్కొల్పబడుదురు. మరల ఆ వేడిమి చల్లారిన వెంటనే వారు జారుకొందురు. సత్సంగమునకు హాజరు కారు. వారి వ్యక్తిగత సంబంధము (బాంధవ్యము) ఆవేశము పేరుకు మాత్రమే. కాని యీ మాత్రము చాలును. కెరటము వచ్చినపుడు వారు దానితో ఊగెదరు. అటువంటి వారే ఏ ప్రేరణలేకుండా వారి నిర్ణ్యములను, దృఢముగ అచంచలముగ ఉంచుకొనెదరు. వేర్వేరు వ్యక్తుల యెడ నీ నిందారోపణలేమిటి ? వారు నల్లమందు , గంజాయి, చరస్ కు అనుచరులు , లేక సహచరులు. ఇవి ఉన్నట్లయితేనే వారు

హాజరగుదురు. (వీరు మిత్రులు? వారు కేవలము ఆ పొగతాగి మెల్లగా జారు కొందురు) దైవానుగ్రహము దిగి వచ్చునపుడు వారికి కూడా ఒక కుదుపు వచ్చును. మరల యధా ప్రకారమే ఫలనా పండితుడు అలా, ఫలనా వ్యక్తి ఇలా , అని ఫిర్యాదు చేయుటకు ఏమున్నది ? ఒక సం.. కాలములో బహుశాః సరాసరి 2 నెలలు అతనికి ఆవేశము వచ్చును. (భక్త్యావేశము) అప్పుడు కూడా కొంత వార్తాపత్రికల కొరకు, నాటకముల కొరకు ఆరాటముండును.

అసలు విషయము ఆయన ఎవరిని ఆకర్షింతురో వారికే విజయము చేకూరును. కాని నీవు , నేను ప్రయోజనము లేని కాళ్ళు చేతులు బాదుకొందుము. క్రమముగా వారందరూ సరిఅయిన సమయము వచ్చినపుడు సరిఅయిన మార్గములోనికి వచ్చెదరు. ప్రతి ఒక్కరి భావావేశములు , సంస్కారములు వేర్వేరుగా ఉండును. అందువలన ప్రతి ఒక్కరికి దానికి తగినట్లు గా వేర్వేరు సమయముండును.

నేను అల్హాబాద్ వెళ్ళవలెనని తలంచితిని. కాని నేను ముసలివాడినైపోతిని. చాలా చలిగా ఉన్నది. అందువలన దైర్యము చాలుట లేదు. శిక్షణ యిచ్చు వాని ప్రమాదములను గూడ్సు రైలులో నింపుట సరియైనదికాదు. ప్రస్తుతమునకు ఆ ఆలోచన వదలి వేసితిని. ఎంతో ఆతురుతగా నా కొరకు వేచియుండి , నా వసతి సౌకర్యము లన్నిటికి బాధ్యతను వహించిన మిత్రులు ఏమనుకొందురో నేను చెప్పలేను. ఇప్పుడు నేను కూచ్ వెళ్ళదలంచితిని ఆయన ఆజ్ఞ అయినపుడు అది వీలుపడును. ఫిబ్రవరిలో అల్హాబాద్ వెళ్ళెదను.

యీ మధ్య యూరప్ లో డాక్టర్లు గెడ్డము బాగుగా పెరిగినట్లయిన పంటి వ్యాధులకు సహజమైన రక్షణ యుండునని, వాటికి సంబంధించి యిబ్బందులు తక్కువగునని కనిపెట్టిరి. అందువలన నీవు ప్రజల వెక్కిరింతలు, చిన్న చూపులను ఎదుర్కొనుటకు సిద్ధపడినట్లయిన గెడ్డమును బాగుగా పెంచుము.

పిల్లలకు ప్రేమతో

నీ

శ్రేయోభిలాషి

రామచంద్ర

(ఫతేఘర్

నుండి)

# VI – 1930

యిహ పములకు పూజ్య గురువులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక!

ప్రణామములు ఆచరించిన పిమ్మట నేను విన్నవించునది. జనవరి 1930 న దినచర్య పట్టిక వ్రాయు ముందు నా స్థితిని తెలియబరచు కొంత సంక్షిప్త సారాంశము వంటి దానిని వ్రాయుచున్నాను. నేను దీనికి ముందు దినచర్య పట్టికలో తెలిపినట్లు విశ్వములోని ప్రతి అణువు యందు ఖనిజములు , వృక్ష సంబంధమైన, అన్నిటియందు సర్వ జీవరాసుల యందు సత్యతత్వము గోచరమగుచున్నది. కాని ఆ స్థితి యింకనూ సూక్ష్మమగుచున్నది. అదియే బేధము అనగా ఈ సాక్షాత్కారము అత్యంత సున్నితము (మృదువు) సూక్ష్మము అగుచున్నది. కాని "యీ ప్రపంచము నా మిత్రుని ముఖారవిందము యొక్క ప్రతిబింబము మాత్రమే" అను భావము ప్రబలియున్నది. స్వార్థము , నేను అనుభావము సంపూర్ణముగ తొలగిపోయినది. భగవంతుడు నాకు ప్రాపంచిక విషయములో ఏమీ లోటు చేయలేదు. నేను జమీందారుని, కాని నాకు వాటి యందు ఏ విధమైన వ్యామోహము లేదు. యిది అంతయూ మీ అనుగ్రహము వలననే. ఇప్పుడు నాకు దేని యందు వ్యామోహము లేదు. యించుమించు అన్ని బంధములు తెగిపోయినవి. ప్రపంచము ఒకానొక నాటక రంగము , ప్రజలు వారి పాత్రలను పోషించుచున్నారు. వారి నటనను చూచి నేను ఆనందించుచున్నాను. అందు వలన ప్రజలు టిక్కెట్టు కొని నాటకమును చూచినప్పుడు పొందే ఆనందమునే నేను కూడా పొందుచున్నాను.

ప్రేమ అన్నిటి యందు సమానముగానే యున్నది. భవబంధములు తెగిపోయినట్లగుపించుచున్నవి. నా తండ్రి గారి యందున్న గౌరవ భావమే మా పనివాని యందు కూడా యున్నది. నా పిల్లలయందున్న ప్రేమయే యితరుల పిల్లలయందు కూడా ఉన్నది. కుక్కకు నాకు భేదము లేదనునట్లు నా యందు నాకు

ఎంత శ్రద్ధయున్నదో కుక్క యందు కూడా అంతే శ్రద్ధయున్నది. బంగారము , మట్టి బేధము తెలియటలేదు. పతితులను, పవిత్రులను ఒకే దృష్టితో చూడగలుగుచున్నాను.

రెండవ విషయము నేను తరచు భగవంతుని సృష్టి యందు ప్రేమతో ఏడ్చుచున్నాను. వాటి ఉచ్ఛిష్టములను మహా పవిత్రమైన ప్రసాదము వలె భావించి , వారు తినగా మిగిలిన వానిని భుజించవలెనని భావము కలుగుచున్నది.

ఏ కులమునకు , ఏ మతమునకు చెందినప్పటికి అతను తినగా మిగిలిన దానిని ప్రసాదమువలె భుజించుటకు అంగీకరింపవలెనని నా అభిప్రాయము. అస్థిత్వము కలది , అస్థిత్వము లేని దానిగా కనుపించుచున్నది. (ఉన్నది లేనట్లుగ కనుపించుచున్నది) పూర్వము నా ఉనికి నాకు తెలిసెడిది కాదు. ఇప్పుడు ఎవరి ఉనికి తెలియుటలేదు. కొన్ని నెలలకు పూర్వము నా యందు నాకే పూజ్య భావము . భక్తి భావము ఉండెడిది. ( నన్ను నేనే పూజించుకొనెడి వాడిని) ఇప్పుడు ప్రపంచమంతయు భక్తితో పూజింపతగినది. గౌరవింప తగినది. అని భావము కలుగుచున్నది. లోపల బయట కూడా చీకటియే కనిపించుచున్నది. సూర్యకాంతిలో ఉండి కూడా చీకటి భావము యొక్క అనుభవమే కలుగుచున్నది. అంతరంగము యొక్క ప్రభావము బయటి కూడా కనబడుచుచున్నది. లోపల బయట ఒకటే అయినను కూడా ఆశ్చర్యపడనక్కర్లేదు(ఏకత్వము). ధ్యానములో గురువుగారి స్థితి యొక్క ప్రభావము , నా అంతరంగమంతయు వ్యాపించియున్నదను విషయము ఎల్లవేళల అనుభవించుచున్నాను. అది ప్రాణాహుతి ప్రసారము నుండి భిన్నమైనది. గత కాలములోని మహర్షుల పవిత్రాత్మలు నా అస్థిత్వము లో (నా ఆత్మలో) ఏకత్వము పొందినట్లు గత కొన్ని రోజులుగ ఎడతెగని విధముగా అనుభవించుచున్నాను. యీ స్థితిని యింతకంటే ఎక్కువ విపులీకరించలేను. కూర్చుండిన , లేచిన, నిద్రలోను, మేల్కొనుయున్నప్పుడు అన్ని వేళలా లయావస్థ యొక్క భావము యొక్క అనుభవము కొనసాగుచున్నది. ( Ipso Facto Absorption ) అయినప్పటికి ఇది సంతృప్తి ని కలిగించుటలేదు. యింకను ఎక్కువ నిమగ్నత (లయావస్థ) కావలెనని ఆపేక్షగయున్నది.

1 **జనవరి 1930**: పరిస్థితి మార్పులేదు.కాని ఉధృతము హెచ్చుగయున్నది.

¾ **జనవరి 1930**: మార్పులేదు.

**5 జనవరి 1930**: తోటి మానవుల యందు ప్రేమ ఉధృతముగ ఉన్నది. తరచు ఏడ్చుచున్నాను.

**6 జనవరి 1930**: ఉదయం 10 గంటల ప్రాంతంలో భోజనము చేయుచున్నప్పుడు ప్రపంచములోని ప్రజలందరు ముఖ్యముగ భార్య పిల్లలు స్వార్ధపరులని భావము కలుగుచున్నది. ఈ ఆలోచనానుభవము మరల మరల కలుగుచున్నది.

**7 జనవరి 1930**: పైన చెప్పిన పరిస్థితి ప్రబలియున్నది. దాని తరువాత పరిస్థితి యీ విధముగ ఉన్నది. "నేను నీవు అయితిని నీవు నేనయితివి. నేను శరీరము , నీవు ఆత్మవు. అందువలన దీని తరువాత

నేను నీవు వేరు అని ఎవరు చెప్పలేరు " రోజంతయు నా పరిస్థితి మైకము వదలిన తరువాత సంభవించు ఫలితము వలె ఉన్నది. అది అసౌఖ్యము చికాకుగనుయున్నది. .

**8 జనవరి 1930**: ఈ రోజు కూడా పరిస్థితి అదే విధముగా ఉన్నది. మధ్యాహ్నము 1 గంట ప్రాంతంలో దైవానుగ్రహము దిగివచ్చుచున్నట్లు అగుపించుచున్నది. చికాకు పరిస్థితి సా ll 6 గంటల వరకు మాత్రమే యున్నది. సాయంకాలము గంll6.30 నిllల సమయములో దైవానుగ్రహము ఉధృతముగ దిగివచ్చినది. యీ క్రింది పద్య పాదమును వల్లెవేయుట ప్రారంభించితిని. "తలను అమ్మివేయవలెనని మనసులో కోరికగాయున్నది మన హంతకుని చేతిలో ఎంత శక్తియున్నది. చూడవలసి యున్నది " (భుజ బలమును పరీక్షించవలసియున్నది). పరిస్థితి చాలా ప్రోత్సాహకరముగ ఉన్నది. అది ఎక్కువ కాలము కొనసాగినది. రాత్రికలలో ఒక యోగిని చూచితిని. ఆ కలలో ఒక బంధువుని యింటిలో భోజనము చేసిన తరువాత ఆ యోగిని దర్శించినట్లు కల కాంచితిని. ఆ యోగి మంచము మీద పరుండి విశ్రమించుచుండెను. ఆ రోజు జన్మాష్టమి. ఆ రోజు జన్మాష్టమని విన్నవించితిని. జీర్ణశక్తిని సరిచేయుటకు ఉపవాసముంటిని. అని చెప్పితిని. ఆయన ఎంతో ప్రేమాభిమానముతో నన్ను తన మంచము మీద పరుండమని ఆహ్వానించేను. నేను ఆయన మంచము మీద పరుంటిని. ఆ తరువాత కల నాకు గుర్తులేదు.

**9 జనవరి 1930**: ఉదయము పరిస్థితి చాలా నిర్మలముగను , ప్రశాంతముగను, ఆనందకరముగాను ఉన్నది. యీ భావము ప్రబలియుండి ఎవరి ఎంగిలినైనను (ఉచ్ఛిష్టము) భుజించవచ్చునని భావము కలిగినది. ఆ విధముగ చేయుటకు ఎంతో కుతూహలముగ ఉన్నది. ఎందువలననగా అందరిలోను గురువుగారే ఉండుట వలన ఎవరి ఎంగిలినైనను అది ప్రసాదముతో సమానము. అని భావము కలుగుచున్నది.

**10 జనవరి 1930:** పరిస్థితి మారలేదు.

**11 జనవరి 1930**: మార్పులేదు. "సాయంకాలము గం. 5.30ని.లకు నుండి 7.00గం.ల వరకు నేను లయ వస్థలో ఉండి ప్రపంచమునకంతకు ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు అనుభవము కలిగినది. రాత్రి లయవస్థ మరింత ఉధృతముగ ఉన్నది.

**12 జనవరి 1930**: మధ్యాహ్నము నిద్రపోవుచున్నప్పుడు నేల కొంతభాగము తివాసీలచే పరుపబడియున్నట్లు, దాని మీద కొంతమంది జనులు కూర్చుండినట్లు కలగాంచితిని అందులో ఒకరు మన సాధన పద్ధతిని వివరించమని అడిగిరి. నేను అతనికి విశదీకరించి హృదయ బింధువు నుండి బలమైన ప్రాణాహుతి

నిచ్చితిని. నేను మేల్కాంచిన తరువాత నేను ప్రాణాహుతి ప్రసారము చేయుచున్న అనుభవము కలుగు చున్నది. రాత్రియందు లయవస్థ ఉధృతముగ ఉన్నది.

**13 జనవరి 1930**: ఇన్ ఫ్లూ యంజా వ్యాధి వలన , జ్వరము, ఒళ్ళు నొప్పుల వలన ఆధ్యాత్మిక స్థితిని అనుభవించలేకపోయితిని. కాని ఏకత్వమును అనుభవించితిని.

**14 జనవరి 1930**: పైన చెప్పిన స్థితి రోజంతయు నెలకొనియున్నది. సాయంత్రము నేను కూర్చొని యుండగా ఏ వస్తువునకు  అస్థిత్వములేదు అను భావము కలిగినది. ప్రజలందరూ సినిమా తెర మీద బొమ్మలవలె కనుపించుచున్నారు.

**15 జనవరి 1930**: పై స్థితి ప్రధానముగ ప్రబలియున్నది.

**16/21 జనవరి 1930**: నా తల్లిదండ్రులయందు కాని, నా సోదరుల యందుకాని నన్ను బంధించివేసే ప్రేమ ఏమీలేదు. అనుభావము కలిగినది. ప్రేమయందు ఏకత్వం అనుభవము కలిగినది. ప్రాపంచిక బంధము లన్నియు  తెగిపోయినవి. అని అనిపించినది.

**22 జనవరి 1930**: సాయంత్రము ధ్యానములో కూర్చొంటిని, ఉధృతమైన ప్రేమ స్థితి జనించినది. నాకు యీ క్రింది కబీరు వ్రాసిన పద్యమును పారవశ్యముతో బిగ్గరగా వల్లె వేయవలెనని బలమైన ప్రేరణ కలిగినది.

“యీ తలుపులు, గోడలు అన్నియు దర్పణములు, ఎటుచూచిన నీవే కనుపించుచున్నావు గులకరాళ్ళు, బండలు, విరిగిన ముక్కలు అన్నియు నాకు అద్దములే”

నీ పాదములు పట్టుకొని కన్నీరు మున్నీరుగ ఏడ్వవలెనని - అనిపించుచున్నది. అదే స్థితిలో భగవంతుని, నా సోదరులకు అమితమైన ప్రేమను ప్రసాదించమని ప్రార్థించితిని.

**23 జనవరి 1930**: ఉదయము 10 గంటలకు నేను భోజనము చేయుచుండగా నాకు ఒక ఆవేశము వచ్చినది. అది ప్రతి ఒక్కరికి భక్తి, గౌరవములను ప్రకటించమని ప్రేరేపించుచున్నది. నా హృదయాంతరాళములో . నుండి నేను వారికి గౌరవము ప్రకటించుచున్నాను.

**24 జనవరి 1930**: పైన చెప్పిన పరిస్థితి ప్రధానముగ ప్రబలియున్నది. రాత్రి 9 గంటలకు నేను అను భావము, నా స్వార్థము పూర్తిగ అదృశ్యమై పోయినట్లు అనుభవము కలిగినది. నాకు దేనితోనూ, ఏ విధమైన సంబంధము, బంధములేదు. అస్థిత్వము అదృశ్యమై పోయినట్లు (అస్థిత్వము లేనట్లు) అనుపించినది.

**25 జనవరి 1930**: రోజంతయు పై స్థితియే ప్రధానముగయున్నది. సాయంత్రము గం. 5.30 ని.లకు బజారులో కాయగూరలు కొనుచున్నప్పుడు ప్రపంచమంతయు నాటక శాల అనియు ప్రజలందరూ వారి వారి పాత్రలను పోషించుచున్నారనియు నేను ప్రేక్షకుడననియు భావము కలిగినది.

**26 జనవరి 1930**: రోజంతయు పై స్థితియే ప్రధానముగ ఉండినది. రాత్రి కలలో మీ ఊరిలో ఒక సత్సంగితో కలసి కూర్చుండినట్లు అచ్చట మీరు కూడా ఉన్నట్లు కలవచ్చినది. నాకు నేను అతీతమై యున్నపుడు (నన్ను నేను తెలిసికొనే స్థితిలో లేనప్పుడు) నన్ను ప్రాణాహుతి నీయమని అతను అడిగెను. నేను ఎప్పుడు నాలో ఉండను అని మీరు అతనికి సమాధానము చెప్పిరి. అప్పుడు నేను మీ ప్రదేశమును విడిచి మా గతించిన పినతండ్రి గారింటికి వెళ్ళితిని అచ్చట గురూజీ మహరాజ్ మంచమునకు వెనుక భాగమున పండిత రామేశ్వర ప్రసాద్ తో కలసి కూర్చొనియున్నారు. నేను గౌరవ సూచకంగా నిలబడియున్నాను. నేను నాలో లేను కాబట్టి గౌరవమును సూచింపపనిలేదని మీరు చెప్పిరి. అందువలన మంచము పై భాగమున కూర్చుంటిని, మహాత్మజీ నన్ను వరి అన్నమును భుజింపమని చెప్పిరి.

**27 జనవరి 1930**: పగటిపూట లయ వస్థ ఎక్కువగాయున్నది.

**28 జనవరి 1930**: ఉదయము 10 గంటల సమయములో నాకు అందరి పాదములు పట్టుకొనవలెనని అనిపించుచున్నది. తోటి మానవులయందు ప్రేమావేశము ఎక్కువగయున్నది. నేను సాయంత్రము కోర్టు నుండి తిరిగి వచ్చిన తరువాత నాకు నచ్చిన అల్పాహారము యివ్వనందుకు చాలా కోపము వచ్చినది. రాత్రి 9 గంటల ప్రాంతములో కోపము మరింత ఎక్కువైనది.

**29 జనవరి 1930:** ఏ వస్తువుకు అస్థిత్వములేదు (అస్థిత్వమునకే అస్థిత్వములేదు) అని గత కొద్ది రోజులుగ ప్రబలి ఉన్న భావము ఉధృతమైనది. ప్రతి వస్తువు యొక్క అస్థిత్వము అదృశ్యమైపోయినది. మిత్రుడైన భగవంతునితో కలయికకు బాధ తీవ్రమైపోయినది. దాని కారణముగ ఒక విధమైన ఉద్రిక్తత (పిరికితనము)గ ఉన్నది. ఒక మనిషి నీటిలో దుమికి దాని నుండి బయటకు వచ్చుటకు ప్రయత్నము చేయువాని వలె ఉన్నది నా పరిస్థితి.

**30 జనవరి 1930:** ఉదయము కూడా బాధ ఎక్కువగానే యున్నది. ఉ॥ 10 గంటలకు ఊరకుక్కకు నాకు ఏమి భేదము లేదనిపించినది. సూర్యుడు ప్రకాశించుచున్నప్పటికి ఎక్కడ చూచిన అంతా చీకటిగానే యున్నది. రాత్రి నాకు సభలోని యితరులతో కలసి బలమైన ప్రాణాహుతి ప్రసారము యిచ్చిరని నేను ప్రేమ సూచకముగ బంగారు బొత్తములు కానుక యిచ్చితినని కలవచ్చినది. బొత్తాములతో పాటు శాలువ కూడా యిచ్చి యుండవలసినదని మీరు వ్యాఖ్యానించిరి. దాని తరువాత కల నాకు గుర్తులేదు. కాని కలలో నా స్థితి విచిత్రముగ నున్నది. దాని ఆనందము హృదయమునకే తెలుసు. కలలో జరిగినది, యీ మాత్రము గుర్తున్నది. మేల్కొన్న తరువాత తల తిరుగుట అనుభవము కలిగినది.

**31 జనవరి 1930**: ఉదయము ధ్యానము అయిన తరువాత గత ఋషులు పవిత్ర ప్రోఫెట్, నేను అందరము ఒకటే అనుభావము కలిగినది. యీ విషయము రోజంతయు అనుభవములో యున్నది. సాయంత్రము మీ ప్రదేశమునందు "నేనే" సర్వము అను భావము కలిగినది.

# (1930 ఫిబ్రవరి)

**1930 ఫిబ్రవరి దినచర్య పట్టికతో....**

గురువుగారికి ఉత్తరము.

యిహపరములకు పూజ్యగురువులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక.

1930 ఫిబ్రవరి దినచర్య పట్టిక వ్రాయుముందు నా స్థితిని వ్రాయుచున్నానని చెప్పుటకు మిమ్ములను ప్రార్థించుచున్నాను. (అర్ధించుచున్నాను) యీ నెలలో మీకు అప్పుడప్పుడు వ్రాసిన స్థిరపడిన స్థితులు అనుకున్న వాటికి అదనముగా కొన్ని నూతన స్థితులు అనుభవములోనికి వచ్చినవి. నా యీ స్థితులు స్థిరపడినవని అనుకొని వాటిని మీకు తెలుపుతూ వచ్చితిని. యిప్పుడు వాటికి అదనముగ కొన్ని నూతన స్థితులు అనుభవములోనికి వచ్చినవి. "నేనే బ్రహ్మను" లేదా "నేనే సర్వము" అని స్థితి ప్రబలియున్నది. అప్పుడప్పుడు తెలివి తప్పిపోయెడిది. నేనే రాముడను, కృష్ణుడను గతంలోని మహర్షులు కూడా నేనే అని భావించెడి వాడిని. వారి పాదధూళి యొక్క పవిత్రత పరమానందము ప్రపంచములోని ఏ వస్తువుతోను పోల్చలేము. మరియు అది మానవబుద్ధికి, అవగాహనకు కూడా అతీతము. ఎవరైన ఒక మహర్షి గురించి గాని యోగి గురించిగాని ప్రస్తావన వచ్చినట్లయిన అది నన్ను గురించియే అనెడి భావము కలిగెడిది. ఆ భావములో కాని ఆ ఆలోచనలో కాని ఏ విధమైన అనుమానమునకు కాని, భయ సందేహమునకు గాని తావుండెడిది కాదు. మరియు ఇదే మంత అత్యంత గొప్ప సంతృప్తికరమైన తగినంత మంచి స్థితికాదు అని కూడా భావము కలిగెడిది. మరియు నా ఆలోచన సూరత్ యీ భావమునకు అతీతముగ వెళ్ళిపోవుట అనుభవము కూడా కలిగినది. బాధ మామూలుగానే యున్నది. రెండు కప్పులలోని నీరును ఒకే కప్పులో పోసినట్లయిన ఆ నీరు ఎట్లు ఒకటేయగునో పూర్వ ఋషులతో నా సంబంధము అదే విధముగా ఉన్నట్లు ఆ ఉన్నత ఋషులతో నా సంబంధము యొక్క అనుభవము తరచు ఉధృతముగ కలిగెడిది. అనుక్షణము మహర్షుల ఆశీస్సులు నా మీద వర్షము కురియుచున్నట్లుండెడిది. నేను భగవంతుడి గురించి ఆలోచించునప్పుడు ఆయన యీ అనామకుడి ఆలోచనలో లీనమై యుండెడివారు. మిగిలినది మార్పులేదు.

**1 ఫిబ్రవరి 1930:** ఉదయము 10 గంటలకు నేనే బ్రహ్మను అను భావము చాలా ఉధృతముగ ఉన్నది. సాయంకాలము మీతో ధ్యానములో కూర్చుండినప్పుడు మీతో ఏకత్వము పొందినట్లు అనుభవము

కలిగినది. ఒక దివ్య ప్రవాహము మీ నుండి వచ్చినది. యీ ఇచ్చి పుచ్చు కోవడములు ఒకే విధముగ మారినది.

**2 ఫిబ్రవరి 1930:** మార్పులేదు.

**3 ఫిబ్రవరి 1930:** ఉదయము 11 గంటలకు నేను భోజనము చేసి లేచినప్పుడు నేనే రాముడను. నేనే కృష్ణుడను అనుభావ ము కలిగినది. 12 గంటల మధ్యాహ్నమందు నేనే భగవంతుడనని భావము ఉధృతముగ అనుభవములోనికి వచ్చినది.

**4 ఫిబ్రవరి 1930:** యీ రోజున పరిస్థితి మారలేదు. సాయంత్రము గం. 6-30 నిIIల నుండి 9.00 గంటల మధ్య ఒక విచిత్ర మైన, ఉధృతమైన స్థితి ప్రబలియున్నది. రాత్రి కూడా పరిస్థితి ఉధృతముగను, ఆనందముగను ఉన్నది. గుండె కూడా చాలా వేగముగ కొట్టుకొనుచున్నది. యీ పరిస్థితిని విశదీకరించుటకు మాటలు వచ్చుటలేదు. (తెలియుటలేదు) యీ రాత్రిని షాబ్-ఎ-ఖాదిర్ అని పిలచిన సరియైనదై యుండును అని నా అభిప్రాయము.

షాబ్-ఎ-ఖాదిర్ దీనిని భాషాపరంగా అనువదించ వలెనన్న మహారాత్రియని అనువదించవలెను. రమ్జాన్ సమయములో ఇది వచ్చును. యీ రాత్రి భగవంతుడిని స్మరించినట్లయిన సహస్ర రాత్రులు భగవంతుడిని స్మరించిన ఫలితము వచ్చును. యీ మాటను, ఉర్దూ, పర్షియన్ భాషలలో ఆధ్యాత్మికపరంగా , ఉపయోగింతురు.

**5 ఫిబ్రవరి 1930:** పరిస్థితిలో మార్పులేదు. రాత్రి మషేరు (చాందిని) కట్టబడిన మంచము మీద నేను పరుండినట్లు, నాకు అనారోగ్యము చేసినట్లు కలవచ్చినది. ఒక ప్రియమైన బంధువు అచ్చట ఉండెను. కలరాయని భయపడిరి. కాని ఏ విధమైన బాధలేదు. గురువుగారిని తలంచుకొని ఏడ్చుచున్నాను. దీనికి మించి ఏ గుర్తులేదు.

**6 ఫిబ్రవరి 1930**: ఉదయము 10 గంటల వరకు పరిస్థితి చాలా ఆనందముగా ఉన్నది. సాయంకాలము మీ ప్రదేశములో కూర్చొనియుండగా ఒక సెకనులోని కొంతభాగము సమాధిలోనికి వెళ్ళితిని. ఈలోగా నాలోపల కొన్ని మాటలు వాటంతటవే ప్రతిధ్వనించినవి. ఆ ప్రతి ధ్వనించిన మాటలు యివి.

“నాకున్నదంతా నీకు యిచ్చివేసితిని, మిగిలియున్నది కూడా నీదే”

**7 ఫిబ్రవరి 1930:** యీ రోజంతా పరిస్థితిలో మార్పులేదు. ఉదయము 4 గంటల ప్రాంతములో ఫకీరుల గుంపొకటి సమావేశమైనట్లు కలవచ్చినది. వారిలో స్వామి ఆత్మానంద అను ఒకాయన కూర్చొని యున్నాడు. ఆయన దగ్గర మరొక ఆయన కూడా ఉన్నాడు. స్వామి ఆత్మానంద నాకు ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు అనుభవము కలుగుచున్నది. కాని ప్రాణాహుతి మా గురువుగారి నుండియే వచ్చుచున్నదని నాకు రూఢిగ తెలుసు. మా గురువుగారి జ్ఞాపకముతో ఏడ్చుచున్నాను. ఈలోగా

గురువుగారిని గూడా చూచితిని. యింతకు మించి మరేమీ గుర్తుకు వచ్చుటలేదు. నేను స్వామీ ఆత్మానందను ఎన్నడూ చూచియుండలేదు. కాని వాకబు చేసిన తరువాత ఆయన ముఖము పోలికలు నేను కలలో చూచిన వారి పోలికలు, ముఖము వలె యున్నవి.

**8 ఫిబ్రవరి 1930:** పరిస్థితి మారలేదు.

**9 ఫిబ్రవరి 1930:** రాత్రి కలలో మహాత్మజీ మహరాజ్ నాతో చాలా కాలము గడిపినట్లు కలవచ్చినది. ఆ కాలములో ఆయన నాకు అనేకమార్లు ప్రాణాహుతి యిచ్చినట్లు కల.

**14 ఫిబ్రవరి 1930**: మనిషిని భగవంతుని మార్గములో పెట్టుటకు లేదా ప్రాపంచిక బాధల నుండి విముక్తి కలిగించుటకు వందలాది ధ్యానములు చేయుటకు అంగీకరించవలెనని (అనుమతింపవలెనని) ఆలోచనలు రోజంతయు నాకు కలిగినవి. రాత్రి 7 గంటలకు మంచి చెడులకు సంబంధించిన ప్రశ్నలు నా మనసును ఆకర్షించినవి. మంచిగ కనిపించిన దానిని గ్రహించి చెడును విడిచి వేయడము జరిగినది. దొంగతనము చేయుట తప్పు అని ఆలోచన వచ్చినది. సత్సంగము లాభదాయకమే కాక తప్పనిసరి. కాని మానవ సేవ కొరకు అది తప్పిపోయిన నష్టము లేదు.

**15/19 ఫిబ్రవరి 1930:** పరిస్థితి చాలా ఉధృతముగా ఉన్నది. మా తండ్రి గారి అనారోగ్యము వలన మెలుకువగా ఉండవలసి వచ్చుచున్నది. యిక్కడికి, అక్కడికి, పరుగెత్త వలసి వచ్చుచున్నది. మిత స్వభావము ప్రధానముగ ప్రబలియున్నది

**26 ఫిబ్రవరి 1930**: రోజంతయు నాలో ఉన్నత ఆధ్యాత్మిక బంధనలు కలిగియున్నట్లు భావము కలుగుచున్నది. ప్రస్తుతము గతించిన మహర్షులతో. సన్నిహిత సంబంధమున్నట్లు భావము కలుగుచున్నది.

**27 ఫిబ్రవరి 1930:** పరిస్థితి మారలేదు...

**28 ఫిబ్రవరి 1930**: లక్నో వెళ్ళితిని, మధ్యాహ్నము 3 గంటలకు తిరిగివచ్చుచున్నప్పుడు "అంతయు బ్రహ్మమే" అను అనుభవము కలుగుచున్నది .కాని అది చాలా సున్నితము తేలికగా ఉన్నది . మరి యింకనూ నేను మీకు విన్నవించుటకు అర్థించునది . నేను సగము సమాధిలో లేక మగతలో ఉండగ వందలాది నిశ్శబ్ద విషయములెన్నో అనుభవమునకు వచ్చుచున్నవి . వాటి యందు దృష్టి ఉంచినట్లయిన వాటిని అర్థము చేసుకొనవచ్చు . ఉదాహరణకు గోడకూలిపోయినది . దానిని బాగుచేయించుము. నేను దానికి డబ్బు యిచ్చెదను . యీ సారానంతను ఒక్క గుటక వేయకపోతే నా పేరు ననూకాదు. ఎంతో

ఆలోచించిన మీదట కూడా వీటి ఉద్దేశ్యము అర్థము చేసుకొనలేకపోవుచున్నాను.

యిహపరములకు పూజ్యగురువులు, మీరు చిరకాలము వర్ధిల్లుదురుగాక

మీకు ప్రణామములు ఆచరించిన తరువాత నేను మీకు విన్నవించుకొనుటకు

ప్రార్థించునది. 1930 మార్చి దినచర్య పట్టికను వ్రాసిన తరువాత ఆ సంఘటనల సంక్షిప్త సారాంశమును మీ పరిశీలన కొరకు మీకు సమర్పించుచున్నాను. 1930 ఫిబ్రవరి నెలలో "నేను బ్రహ్మను" అను భావము ప్రధానముగ ప్రబలియున్నది.

యిప్పుడు మార్చి నెలలో "అంతయు బ్రహ్మమే" అను దానిని అనుభవించుచున్నాను.

యీ క్రింది పద్యము ఆ స్థితిని వివరముగ విశదపరచవచ్చును

"ఎవరి ధైర్య సాహసములు యీ నీలాకాశము క్రింద వస్తువుల ఒండొంటి పరస్పర సంబంధమును కలిగించి లేక విస్మరించి తాను దానికి అతీతుడై యుండునో అట్టి దానికి నేను బానిసను"

కొన్ని రోజులపాటు మీరు హృదయమును మార్పు చేయుటకు సూటిగ దాని మీద మీ ప్రభావమును ప్రసారము చేయుచున్నారను. భావము కలిగినది యిప్పుడు యింతకు పూర్వము కంటే హృదయము యొక్క స్థితి చాలా మెరుగుగా యున్నది

అయినప్పటికి యిప్పుడు కూడా యింద్రియ ప్రాబల్యము యొక్క దాడులు కొంచెము .

తక్కువగా యున్నవి. కాని ఆ దాడులు ఒక నిముషము , అర నిముషము కంటే ఎక్కువసేపు ఉండవు. మనసు మిత స్వభావము వైపు కొంచెము ఉన్ముఖమగుచున్నట్లు కనబడుచున్నది. ప్రతి క్షణము ఏదో ఒక రూపములో చికాకు ప్రబలియున్నది. ఒక్కొకడు చికాకు ఉధృత మగుటవలన నేను దానికి లోనై నా మిత్రునితో సంగమము కొరకు కోరిక ఉధృతమగును . దాని పరాకాష్ఠ చేరుకోరిక ప్రబలి , ప్రేమావేశము మరియు ఆ సూక్ష్మ సంబంధము యీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనవికావు. ముఖ్యముగా ఆ సూక్ష్మ సంబంధము ఆధ్యాత్మిక

ప్రపంచములోను, గతంలోని అనేకమైన ఋషులతోను కూడా ఉన్నది . గతించిన ఋషులతోను అత్యంత సన్నిహితమైన సూటి సంబంధ అనుభవము కలుగుచున్నది ' . నేను ఎప్పుడు ధ్యానములోనికి వెళ్ళినను పై నుండి దైవానుగ్రహము సెలయేరులు దిగివచ్చునట్ల గుపడుచున్నది. లోపల బయట కూడా ఒకే విధమైన పరిస్థితి నెలకొనియుంటున్నది . ఎవరు గమనించినను , గమనించక పోయినను కస్తూరి , గులాబీలు, వాటి సుగంధ పరిమళములను సహజముగానే వెదజల్లుట వలన సృష్టిలో వాటి పాత్రలను నిర్వహించునట్లు ఎల్లెడల మితస్వభావ స్థితి వ్యాపించి సత్యతత్వము తేటతెల్లమగుచున్నదని భావము కలుగుచున్నది. అనగా నా ఆలోచనా పరిధి వి స్తృతమైన చాలా ఎక్కువగా వ్యాపకము చెందిన స్థితి అనుభవము కలుగుచున్నది.

కాని నా సంకుచిత బుద్ధి కారణముగ దానిని షాజహాన్ పూర్ మేరకు మాత్రమే పరిమితము చేసితిని ఆ వ్యాపకములో మానవాళి యొక్క శ్రేయస్సు యిమిడియున్నది. వారిని కష్టముల నుండి రక్షించుట, వారి

పురోభివృద్ధి నావిధి. నా ప్రాణాహుతి ప్రసారము యొక్క ప్రభావము దానంతటతే నాకు తెలియకుండగానే వెళ్ళుచున్నది. నేను ప్రశాంతముగా ఉన్నప్పుడు నా మనసు నుండి ప్రాణాహుతి వచ్చి ఆ ఆలోచనా పరిధియందు వ్యాపించును . ఆ ప్రాణాహుతి ప్రసారము చాలా ఉపశమనముగా ఉండి , ఆ ప్రదేశము యొక్క అవుసరములు నా నుండి వచ్చే ఆ ప్రాణాహుతి ప్రసారము వలన నెరవేర్చబడుచున్నవి.

# (1930 మార్చి)

**1 మార్చి 1930:** “అంతయు బ్రహ్మమే” అను భావము మార్పులేకుండా

అట్లేయున్నది. రాత్రి ఒక యోగి నాకు ప్రాణాహుతి యుచ్చునట్లు కలవచ్చినది. తలలో దవుడ దగ్గర ఒక విధమైన అనుభూతి కలిగినది. అప్పుడు ఒక సోదరుని నేను ఒక పాట పాడమని కోరితిని . కాని ఆయన పాట ప్రారంభించక మునుపే మేల్కొంటిని.

**2/3 మార్చి 1930:** పరిస్థితిలో మార్పులేకుండా ఉన్నది.

**4 మార్చి 1930:** రాత్రి ఒక కల చూచితిని . అందులో కొంత భాగమే గుర్తున్నది . నేను ఎక్కడికో వెళ్ళుచున్నాను. ఒకప్పుడు కారులోను, మరొకప్పుడు మరొక వాహనములోను, ఆ విధముగా ఒక చోట ఒక యింటి పైకప్పుపైకి చేరుకొంటిని . ఆ ఇంటి పైకప్పు నుండి క్రిందికి వచ్చుటకు ఒక మార్గము కలదు . మేడమెట్లు పగిలిపోయి అదే స్థిరముగాలేవు . ఒక మనిషి బరువుతోనే అది కూలి పోవునను భావము కలిగినది. చీకటి కూడా ప్రబలియున్నది . చుట్టూ ఉన్న అన్ని యింటికప్పులు చీకటితో అలముకొని యున్నవి. నా ఒడిలో నా చిన్న కుమారుడు ఉన్నాడు . గురూజీ మహరాజ్ గారి ఆలోచన బాగుగానే యున్నది. కాని అదే సమయములో ఒక గొప్ప ముస్లింయోగి ఆలోచన కూడా వచ్చినది . ఆ ఆలోచన వచ్చుట తోడనే ఆకస్మాత్తుగా మెరుపు కాంతి (Gas Light) వచ్చినది. నేను వెంటనే • ధైర్యముతో మెట్లు దిగి వచ్చితిని. ఆ తరువాత మెలకువ వచ్చినది.

**5, 9 మార్చి 1930:** పరిస్థితి మార్పులేదు.

**10 మార్చి 1930:** మా పెద్ద మేనత్తకు లక్నో వరకు తోడు వెళ్ళుచున్నట్లు రాత్రి కల వచ్చినది. రైలు దిగిన తరువాత ఒక మార్గమును చూచితిని . ఆ మార్గము నుండి పైకి వెళ్ళుటకు ఒక నిచ్చెన వేయబడియున్నది. నేను నిచ్చెన ఎక్కి పైకి వెళ్ళితిని . కాని ద్వారము చాలా యిరుకుగా ఉండుటవలన లోపలికి వెళ్ళుట సాధ్యముకాదు . నేను సామానుతో సహా ఆ ద్వారము గుండా పైకి వెళ్ళుటకు ప్రయత్నించితిని. ఈ లోగా కాపలాదారు తలుపును తెరచెను . ఆ తలుపు తెరచిన ద్వారము గుండా పైకి సులువుగా చేరుకొంటిని అచ్చటి నుండి నేను కాన్పూరు చేరుకొంటిని. నేను రొట్టె తినుచు నా స్నేహితునితో మాట్లాడుచుంటిని . ఈ లోగా ఒక పూజ్యయోగిని ఏడ్చుచుండుట గమనించితిని . నేను ఆమెను ఓదార్చితిని. నన్ను ఆమె కుమారుడా అని పిలుచుచూ కౌగలించుకొనెను . మరొక పూజ్యయోగి. కూడా అచ్చట ఉన్నారు . ఆయన నుండి నేను లాభమును పొందితిని . అదే రోజున నా భార్యకు నేను కాన్పూరు నుండి తిరిగివచ్చినట్లు నన్ను ఒక ఆవు పొడిచినట్లు, నేను చనిపోయినట్లు కలవచ్చినది..

**11 మార్చి 1930:** కోర్టులో యధావిధిగ అనేకమార్లు దైవానుగ్రహమును అనుభవించితిని . దాని ఫలితముగ నేను నిద్రపోవలెనని అనుకొంటిని.

**12 మార్చి 1930:** పొలములో విత్తిన విత్తనము మొలకెత్తునపుడు ఉద్భవించు శబ్దము వంటి శబ్దము త్రికూటి యందు ప్రతి ధ్వనించుట, రాత్రి అనుభవించితిని.

**13 మార్చి 1930:** ఉదయము 3 గంటల వరకు విషయాసక్తి (ఇంద్రియ భోగముల యందు ) మెండుగ ఉన్నది. ఉదయము 4 గంటల ప్రాంతములో ఒక డ్రైవరు తన యంత్రము గమ్యముచేరి , ఆగి, నిప్పు చల్లారిపోయిన తరువాత పశమనము పొందునట్లు నా హృదయము చాలా ఉపశమనము పొందినది.

**14 మార్చి 1930:** ఆలీఘర్లో ఒక యింటిలో ఉన్నట్లు కలవచ్చినది . ఒకపెళ్ళి ఊరేగింపు కొరకు ఎదురు చూచుచున్నారు. అది కాన్పూరు నుండి కాని ఫతేఘర్ నుండి కాని రావలసియున్నది . అందులో గురువుగారు పూజ్యయోగి యితర బంధువులు ఉన్నారు . ఆ యింట్లో నేను మూడు రోజులుండి , గురువుగారి జ్ఞాపకముతో ఏడ్చుచున్నాను. పెళ్ళి ఊరేగింపు వచ్చినది. పూజ్యయోగి ఒక ఎత్తైన ప్రదేశము మీద కూర్చుండిరి. ఆ ఎత్తైన ప్రదేశము నెక్కుచుండుగా మూడు కోతులు నన్ను ఎదుర్కొన్నవి . అందులో ఒక కోతిని క్రింద ఒకచెట్టు క్రిందికి వెళ్ళమని ఆదేశించితిని . మరొక కోతిని మరొక చెట్టు క్రిందికి వెళ్ళమంటిని. అవి నా ఆజ్ఞను పాటించినవి . మూడవ కోతి అకస్మాత్తుగ మెరపువలె నన్ను ఆ పూజ్య గురువుల వద్దకు చేర్చినది . ఆయన చాలా ఆనందించి నేను మంచి పని చేసితినని (తగినట్లు ప్రవర్తించితినని) వ్యాఖ్యానించిరి. నేను అప్పుడు గది లోపలికి వెళ్ళితిని . ప్రేమతో ఏడ్చుట చికాకుగ ఉండుట కొనసాగినది . పెళ్ళివారి నందరిని శీతల పానీయములతో సత్కరించిరి . నాకు మాత్రము 1 ఫాయింటు బ్రాందిని యిచ్చిరి. ఆ తరువాత నేను మేల్కొంటిని అప్పటికి బాగుగ ప్రొద్దెక్కినది.

**15 మార్చి 1930:** మనసు చాలా ఉల్లాసముగ ఉన్నది . పరిస్థితి నా అదుపులోనే ఉన్నది . విషయాసక్తి మాత్రము లేదు.

**17 మార్చి 1930:** ఉదయము 8 గంటలకు త్రికూటి కుడిభాగమున చిన్న నొప్పి వచ్చినది.

**18, 21 మార్చి 1930**: పరిస్థితి మారలేదు.

**22 మార్చి 1930:** ఉదయము షాజహాన్ పూర్ న కంతకు ఒక సున్నితమైన ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు స్థితి కలిగినది. యీ స్థితి ఉదయము 10 గంటల వరకు ఉధృతముగ ఉన్నది.

**23, 25 మార్చి 1930:** పరిస్థితి మారలేదు...

**26 మార్చి 1930:** రాత్రి హజరత్ మహమ్మద్ వారి ఆలోచన దానంతటదే ప్రధానముగ ప్రబలియున్నది . ఇదే పరిస్థితి ఉదయము మేల్కొనునప్పటికి గూడా ఉన్నది.

**27 మార్చి 1930:** ఆలోచన వికాసము చెందుచున్నట్లు అనుభవము కలుగుచున్నది. (వ్యాకోచము). నా సంకుచిత దృష్టివలన పొరబాటుగ షాజహాన్ పూరకు మాత్రమే ప్రాణాహుతి ప్రసారమును పరిమితము చేయుచున్నాను అని అనుకొనునది చాలా దూరము వ్యాపించినది . చాలా దూరము చూచుట వలన కళ్ళు మిరిమిట్లుగొలిపి (కన్నులు Dazzling చెదిరిపోయి) దృష్టి పరిధి కనిపించుటలేదు. షాజహాన్ పూర్ ప్రజలందరూ నా నుండి దైవానుగ్రహము పొందుచున్నారను భావము కలిగినది . వారి యోగ క్షేమముల బాధ్యత నాదియను భావము కూడా కలిగినది.

**28 మార్చి 1930:** పై పరిస్థితిలో మార్పులేదు.

**29 మార్చి 1930:** మరొకరితో కలసి ఒక యింటిపై భాగమున ఉన్నట్లు కలవచ్చినది . ఈ లోపుగ ఒక గుహలో నుండి ఒక పెద్దపులి బయటికి వచ్చినది. ఆ తరువాత రెండు పులి పిల్లలు వచ్చినవి. చెవి నుండి పొగబయటికి వచ్చినది. పెద్ద పులిని చూచిన తరువాత నేను యింటిలోపలికి పరుగెత్తుట ప్రారంభించితిని. పెద్దపులి లోపలికి వచ్చి నా మీద దాడి చేయుటకు ప్రయత్నించినది. గురుమహరాజ్ గారి రూపము మీద ధ్యానము చేయుచు పెద్దపులితో ముష్టియుద్ధమునకు కొంతసేపు ప్రయత్నించితిని. కాని ఒక మనిషి పెద్దపులితో ఏ విధముగ సరితూగ గలడు. - చివరకు పెద్దపులి పంజాలు నాపట్టునుండి విడిపోయినవి. పెద్దపులి నన్ను మ్రింగి వేయుటకు ప్రయత్నించినది. నా గురు మహరాజ్ గారి గురించి ఆలోచించుతూ - యుంటిని కాని, నాకు ఆయన పట్ల ప్రేమ లేకపోవుటవలన నాకు సహాయము వచ్చుటలేదు. పూర్తి నిస్సహాయ స్థితిలో కొంత సహాయము (విరామము) కావలెనని కోరితిని. ఆ విరామము గురుమహరాజ్ గారి మీద ధ్యానము చేయుటకు మాత్రమే. చివరి క్షణంలో అది విరామ సమయమిచ్చుటకు నిరాకరించెను. అప్పుడు నేను దానితో నీవు నన్ను మ్రింగివేసినట్లయిన నిన్ను శపింతును. నీ జాతి అంతయు నశించిపోవును అని అంటిని. ఆ భయముతో పెద్దపులి నన్ను వదలివేసినది.

1930 ఏప్రిల్ 12వ తేదీన యీ షాజహాన్ పూర్ అనామకుని గురుదేవులైన పతేఘర్ కు చెందిన శ్రీ రామచంద్ర వారి నుండి నా క్రిందటి దినచర్య పట్టికలకు

జవాబు.

నా ప్రియమైన సోదరా!

భగవంతుడు నీకు దీర్ఘాయుస్సునిచ్చి ఆశీర్వదించు గాక, నీ స్థితుల గురించిన వివరణలతో నీ ఉత్తరం చేరినది. నా హృదయమునకు అవి ఆనందదాయకము. దివ్య తేజస్సు దిగివచ్చుట దాని ప్రకాశము భగవంతుని ఆశీస్సులు నీ ఆధ్యాత్మిక స్థితులు, భావములు, అనుభవములు అన్నిటి మీద ఒకదాని తరువాత మరొకటి వివరించి, తేటతెల్లము చేయవలెనని నా కోరిక. కాని, నాకు తగినంత సమయము, విరామము చిక్కినపుడు అది సాధ్యము. నేను విరామము లేకుండా ప్రయాణము చేయుచున్నాను. యిప్పుడు కూడా ప్రయాణములు ఆగిపోలేదు. బహుశః నేను, రేపుగాని, ఆ మరుచటి రోజు కాని ఈటా వెళ్ళుచున్నాను. అచ్చట నుండి బృందావనము వెళ్ళేదను. బాధ నన్ను ప్రయాణము చేయనిచ్చినట్లయిన తిరిగివచ్చుట ఏప్రిల్ 20 సాయంకాలమునకు వీలుపడును. గత రెండు రోజులుగ అది నన్ను బాధించుచున్నది. కాని అన్నివేళల ఉండుట లేదు. మొహరం నెలలో వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించడమైనది. తరువాత అది తెలియపరచబడును. ప్రస్తుతము దైవానుగ్రహము దివ్యతేజస్సు దిగివచ్చునని ఆశించుచున్నాము.

“అంతయు బ్రహ్మమే” అనునది మధ్యస్థ స్థితి. అది ఎంతోకాలము నిలువదు. ఆ స్థితిలోనే . ఎవరూ నిలిచిపోకూడదు. దైవము సహకరిస్తే ఈ స్థితిని దాటి మరొక స్థితిలో

ప్రవేశించిన వార్త తెలియ వచ్చును ఆమెన్ అచ్చట యితరుల ఆధ్యాత్మిక స్థితుల - గురించిన సమాచారము మీ ప్రశిక్షకుని జాబుల ద్వారా తెలియును. ఒకానొక వ్యక్తి మీద దిగివచ్చుచున్న స్థితులకు నేను భగవంతుడికి కృతజ్ఞుడను. ఆ స్థితులయందు అతనికి స్థిరత్వము లభించునట్లు భగవంతుడు అతనిని ఆశీర్వదించుగాక. మిగిలిన యితరులు వారి స్థితులను వ్రాయకపోవచ్చు. లేక వాటిని వివరించే సమర్థత వారికి లేకపోవచ్చు. కాని వారికి ఆ స్థితులు అనుభవమునకు రాకపోవచ్చు. చాలామంది పూజను కర్మకాండ పద్ధతిలో చేయుదురు. నిజమైన ప్రేరణ, బాధ, అశాంతి వారిలో లేవు. లేకపోయినట్లయిన ఆ స్థితులను వారు కూడా తప్పక అనుభవించియుందురు. ప్రతి రోజు ఒకనూతన జీవనము వారిలోనికి ప్రవేశపెట్టబడును. అయినప్పటికి ఈ మాత్రము చాలును. ఏమీ చేయని దానికంటే వేయిరెట్లు మేలు. మీ ప్రశిక్షకుడు కంగారు పడునేమో అతనిని ఓదార్చవలెను. అతను సున్నిత హృదయము కలవాడు. మితిమీరిన కష్టములు, బాధలు వలన అతను కలత చెందవచ్చు. అందరికి అభివందనములు.

పిల్లలకు ప్రేమతో

నీ శ్రేయోభిలాషి,

రామచంద్ర (ఫతేఘుర్ నుండి)

1930 ఏప్రిల్ నెల దినచర్యపట్టికతో గురువుగారికి ఉత్తరము యిహపరములకు పూజ్యులైన గురువుగారు చిరకాలము వర్ధిల్లుగాక. మీకు ప్రణామములు తరువాత మీకు విన్నవించునది. 1930 ఏప్రిల్ నెల దినచర్య పట్టిక సంక్షిప్త సారాంశమును మీకు వ్రాయుచున్నాను. ఆ తరువాత రోజువారి సంఘటనలను తెలిపెదను. పూర్వము "నేనే బ్రహ్మము" అను స్థితి ప్రధానముగ ఉండెడిది. తరువాత "అంతయు బ్రహ్మమే" అను స్థితిని అనుభవించుతూ వచ్చితిని. ఇప్పుడు ఆ రెండునూ లేవు మనసులో భగవంతుడి ఆలోచన అగాధమైన అనంతములోనికి దిగిపోవుచున్నట్లు లేదా అపరిమితమైన నిస్సార విశాల బయలులోనికి దిగుచు యింకనూ ముత్యాల మాతృకను సేకరించుటలో దిగిపోవుట జరుగుచున్నది . ఆలోచన లయవస్థయందు లేక సంపూర్ణ నిమగ్నత యందు ఉన్ముఖమగుచున్నది . బుద్ధి రోజు రోజుకు శునిశితము వాడియగు చున్నది. పరిస్థితి ప్రశాంతముగ ఉన్నది. కాని యీ యీ ప్రశాంతతఉన్నప్పటికి, అశాంతి, అలజడి ఉన్నది . ఓ భగవంతుడా ఈ అశాంతి ఎప్పటికి అంతమగును ? చెప్పదగిన విషయమొకటున్నది. అది ఇది వరకు నేను ఫకీరును అని భావించెడి వాడిని కాదు . ఒకవేళ ఆ విధముగ తలంచినట్లయిన అది కేవలము కృత్రిమము , నటన మాత్రమే. యిప్పుడు యీ జరుగుచున్న నెలలో పరిస్థితి దానంతటదే నేను ఫకీరును అను భావము కలుగుచున్నది.

నాకు లభ్యమైన ఆధ్యాత్మిక స్థితులన్నియు నా అదుపులో ఉన్నట్లుఅగుపించుచున్నది . నేను అనుభవించిన స్థితి నాకు మరల కావలెనన్న అది తిరిగిఅనుభవమునకు వచ్చును . కాని దివ్య జ్ఞాన సందేశములు (Revealations) నా వశములో లేవు . నాకు వాటి యందు శ్రద్ధకూడాలేదు . ఒక్కొక్కప్పుడు ఆ విషయము తేటతెల్లమయ్యేడిది. మరొకప్పుడు నా పాదము యొక్క వెనుకభాగమును కూడా ఆ చూడలేక పోయెడివాడిని . ప్రాపంచిక విషయములు ఏమైనప్పటికి వాటియందు శ్రద్ధలేదు . అన్ని విషయములలోను పాల్గొనుచున్నప్పటికి వాటితో ఏ విధమైన సంబంధములేదు . నేను మనుష్యులను చూచినప్పుడు వారి ఆలోచనలు ఊర్ధ్వముఖముగ భగవంతుని వైపు మరలి యుండుటకు బదులు అధోముఖముగ ప్రపంచ విషయముల వైపు మరలి యుండుట గమనించితిని . నాకు లోపల వారి యందు ప్రబలియున్న ప్రేమ కొలది . వారి ఆలోచనలను భగవంతుని వైపు ఊర్ధ్వముఖముగ మరలించవలెనని నా కోరిక ఆ విధముగ చేయుటకు నాకు చాలినంత ధైర్యమున్నది కాని శక్తిలేదు . అహంకారము నాతో ముఖాముఖినిమాట్లాడును . అనేకమైన అనవసరమైన పనికిరాని విషయములను తిరిగి తిరిగి ఎదుట పెట్టును . ఈ విధమైన యింద్రియానుభవ విషయములు సమాధిలోఉన్నప్పుడు ధ్యానము లేక మత్తుగా ఉన్నప్పుడు జరుగును.

# (1930 ఏప్రిల్)

**1 ఏప్రిల్ 1930:** పరిస్థితిలో ప్రత్యేకమైనది. ఏమియులేదు. పరిస్థితి  మామూలుగానే యున్నది.

**2 ఏప్రిల్ 1930**: రాత్రి మీతో కలసి ఒక యింటిలో ఉండినట్లు కలవచ్చినది. ఒక గొప్ప ముస్లిం యోగి ప్రాంగణములో కూర్చొని యుండెను. నేను ఆ యోగికి ఎడమ ప్రక్కగా కూర్చుంటిని ఒక చేయి ఆయన చేతితో కరచాలనము చేయుట గమనించితిని. గురువుగారిని గుర్తు తెచ్చుకుంటూ ఎక్కువగా ఏడ్చుచున్నాను.మరొక ప్రక్కగురూజీ మహరాజ్ వరండాలో కనుపించిరి. దీక్ష పొందే సమయములో ఏడ్చుట తగదు. అని వారు చెప్పిరి. ఆ యోగి మా దివ్య గురువులతో ఏదో చెప్పిరి. నా విషయములో ప్రేమతో ఏడ్చుటలో పొరపాటులేదు అని దాని అర్థము. అప్పుడు నా చేతిని అతని అరచేతిలో ఉంచుకొని దీక్ష యిచ్చెను. తరువాత రెండు పద్యపాదములను చదివిరి. ఆ రెండు పాదములు ఒకటి వాగ్దానమునకు సంబంధించినది. మరొకటి బదుడైయుండుటకు సంబంధించినది. (Commitment) (బాధ్యత కలిగియుండుట) ఆ పద్యపాములు పర్షియన్ భాషలో ఉన్నవి. ఆ సమయములో అవి అర్థమైనవికాని తరువాత మరచిపోయితిని. తరువాత మా యింటికి వచ్చితిని. మా వంట మనిషిని అయిదు పెద్ద రొట్టె ముక్కలు తయారు చేయమని చెప్పితిని. ఆమె మూడు ముక్కలనే తయారు చేసి  అవి అయిదు అని చెప్పి వెళ్ళిపోయినది. ఆమె తిరిగివచ్చిన తరువాత ఆమె యందు చాలా కోపముగా యుంటిని. నేను మేల్కొంచిన తరువాత ఆ గొప్ప దివ్య పురుషునితో కలచాలనము చేసిన చేయి ప్రొఫెట్ మహమ్మద్ల వారిదని గమనించితిని .  (అనుభవము కలిగినది.)

**3, 5 ఏప్రిల్ 1930**: పరిస్థితిలో ఈ రోజు మార్పేమిలేదు. ప్రేమభావము కలిగినది. ఆ ప్రేమ భావము యీ ప్రపంచమునకే పరిమితము కాదు. అది ఆధ్యాత్మిక ప్రపంచమునకు, గతించిన మహరులకు సంబంధించినది.

**6 ఏప్రిల్ 1930:** రాత్రి మా గురువుగారిని కలలో చూచితిని. ఆయన మా అమ్మగారింట్లో మంచముపై కూర్చొండి నన్ను ఆయన ఎదురుగా కూర్చొనమని ఆజ్ఞాపించిరి. ప్రశిక్షకుడు పండిత రామేశ్వర ప్రసాద్ మరియు మా మేనమామ అక్కడ ఉన్నారు. మా చనిపోయిన సోదరుడు కూడా ఉన్నాడు. దానికి మించి ఏమీ గుర్తులేదు.

**7 ఏప్రిల్ 1930:** మితస్వభావము హెచ్చుగా అనుభవించితిని.

**8, 12 ఏప్రిల్ 1930**: పరిస్థితి మామూలుగానే యున్నది. మితముగానే ఉన్నది.

**13 ఏప్రిల్ 1930**: రాత్రి 10 గంటలకు నా స్థితి ఒక యోగి స్థితి వంటి స్థితి ప్రారంభమైనదని జాగ్రత్త అవసరమని ఒక ఆలోచన వచ్చినది.

**14 ఏప్రిల్ 1930**: పరిస్థితి మారలేదు.

**15 ఏప్రిల్ 1930**: రాత్రి పరుండబోవు సమయమందు. పరిస్థితి చాలా ప్రశాంతముగా ఉన్నది. ఒక యోగి ఆత్మస్థానము నుండి నాకు ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు అనుభవము కలిగినది.

**16, 21 ఏప్రిల్ 1930**: పరిస్థితి మారలేదు.

**22 ఏప్రిల్ 1930**: సాయంత్రము విషయాసక్తత ఆలోచనలు ప్రతి ధ్వనించుచున్నవి. కాని అవి వచ్చిన వెంటనే సినిమాలోని బొమ్మల మాదిరి మాయమైపోయెడివి. ఒక విధమైన వలయము ఏర్పడినది.

**27 ఏప్రిల్ 1930**: నా పరిస్థితి మరొక మలుపు తిరుగబోవుచున్నదని భావము కలిగినది.

**28 ఏప్రిల్ 1930:** సాయంత్రము ఛాతిలో నొప్పి వచ్చినది. ధ్యానములో బాధ ఎక్కువగా ఉన్నట్లయిన గురువుగారు మర్ధనా చేయుదునని చెప్పిరి.

**29 ఏప్రిల్ 1930**: సాయంత్రము 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఆలోచన జల్లులు చాలా ఎక్కువగా ఉన్నవి. కాని అవి వచ్చిన వెంటనే తొలగిపోయెడివి.

**30 ఏప్రిల్ 1930:** పరిస్థితి మారలేదు.

# (1930మే)

1930 మే నెల దినచర్య పట్టికతో గురువుగారికి ఉత్తరము.

యిహపరములకు పూజ్యగురువులైన మీరు చిరకాలము వర్థిల్లుగాక. మొదట నా దినచర్య పట్టికను యిచ్చుచున్నాను. ఆ తరువాత రోజు వారి సంఘటనలను తెలిపెదను. ఆలోచనా స్థానమైన తలలోని పరిస్థితులను తెలుపుట మాటలకు అతీతము. సూక్ష్మత రోజు రోజుకు పెరుగుచున్నదని మాత్రము చెప్పవచ్చును. పై నుంచి హృదయము మీదికి దిగివచ్చుచున్న ప్రవాహము, కుండలోని ఒక అన్నపు మెతుకును చూచిన మొత్తము అన్నము పచనమైనదో లేదో తెలుసుకొనునటుల

సూక్ష్మముగ ఉన్నది. ఆ ప్రవాహము మనసులో ఊహించి రచించిన రాజకీయ - ఉద్యమ వ్యూహముయుద్ధరంగము యొక్క వ్యూహము. ఇది మీకు మాటలతో తెలియపరచితిని. గమనించదగిన విషయము ఏమనగా నేను ఏదో స్వర్గలోకములో జన్మించినట్లు, నా గృహము అక్కడే ఉన్నట్లు, యీ ప్రపంచంలో నా ఉనికి కేవలము తన భారమును తగ్గించుకొనుటకు మరుగుదొడ్డికి వెళ్ళిన వాని వంటిదనే

భావన కలిగినది. పైనచెప్పిన నా పరిస్థితిని నోటితో చెప్పలేను. కలంతో వ్రాయలేను. యీ దిగువనిచ్చిన వివరణతో దాని గురించి ఒక భావము ఏర్పరచుకొనవచ్చు.

అది వేకువ ఝామున నిర్మలాకాశంలో మిణుకు మిణుకుమనుచున్న ఒక నక్షత్రము వలె ఉన్నది. నక్షత్రము దృష్టి నుండి దూరమై పోయినప్పుడు కేవలము ఆ నక్షత్రము యొక్క అస్పష్టమైన వెలుగు భావము మాత్రమే ఉండును. లేదా నిస్సార నిర్జర ప్రదేశములో ఆనందవైఖరి అనబడును.

**1 మే 1930:** సాయంత్రము ఆకాశంలో ఎగురుచున్న ఆలోచనలు నాకు సంబంధించిన ఆలోచనలు పురుగుల వలె రాలిపోవుచున్నవి.

**2, 6 మే 1930**: ధైర్యపు వెల్లువలు అనుభవించితిని. మరి యిక ఏమియును అనుభవములోనికి రాలేదు.

**8, 10 మే 1930**: పైన చెప్పిన రాజకీయ వ్యవహారము ప్రధానముగ కొనసాగుచున్నది. నాకు అనుభవములోనికి వచ్చిన రెండవ విషయము. నా జన్మ స్థానము స్వర్గలోకములో ఎక్కడో ఒకచోట. నేను ఆప్రదేశము యొక్క నివాసిని అని నా భావము. .

**11 మే 1930**: ఉదయము సత్సంగములో దానంతటదే ఒక సమస్య నా మనసులోనికి వచ్చినది. బయటి నుండి చూచు వారికి గృహస్థుగానున్న ఫకీరు ప్రాపంచిక విషయములలో తగుల్కొని యున్నట్లు ఎందుకు కనుపించును? దీనియందు నాకు ఎక్కువ శ్రద్దలేదు. కావున దీనికి కారణములు తెలుపుటలేదు.

**13 మే 1930**: నాకు చావు బ్రతుకులు రెండూ ఒకటిగానే ఉన్నవి. నన్ను ఎవరైన చంపివేసి నట్లయినను, నేను దాని గురించి ఆలోచించనంతగా యీ శరీము యందు వైరాగ్యము కలిగినది.

**14 మే 1930**: పైన చెప్పిన పరిస్థితి ప్రధానముగ యున్నది.

**15, 21 మే 1930**: చావు బ్రతుకులు రెండూ ఒకే విధముగా ఉన్నది.

**23, 25 మే 1930:** నాకు ఎవరో దైవానుగ్రహము ప్రసాదించుచున్నట్లు నా స్థితియున్నది.

**29, 30 మే 1930**: ప్రభుత్వమును చక్కబెట్టుటకు క్రిష్ణచక్రము కదులుచున్నట్లు అనుభవము కలిగినది. కాని ఆ కదలిక చాలా నెమ్మదిగ ఉన్నది. అయినప్పటికి అది కదులుట ప్రారంభమైనది.

# (1930 జూన్)

జూన్ దినచర్య పట్టికలో గురువుగారికి ఉత్తరము. షాజహాన్ పూర్, 6 జూలై 1930

యిహపరములకు గురువులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక. -

మీకు ప్రణామములు ఆచరించిన తరువాత మీకు విన్నవించుకొనుటకు నేను అర్థించునది. జూన్ నెలలో నా స్థితి ఒక గంభీరమైన మళుపు తిరిగినది. దీనికి ముందు ప్రబలియున్న నా స్థితి దీనికంటే చాలారెట్లు అధికము, ఉధృతము. ప్రస్తుతము నెలకొనియున్న నా పరిస్థితి తుమ్మచెట్టు శ్రావణమాసములో పచ్చగాను ఉండదు, భాద్రపదంలో ఎండిపోను ఎండిపోదు ఆ విధంగా ఉన్నది నా పరిస్థితి. వసంతానికి ప్రయత్నమూలేదు. శరత్ కాలమునకు భయమూ లేదు. పూర్వము ఆలోచన ఎల్లప్పుడూ మనసువైపే మరలి యుండెడిది. దానిని సంకల్పించి ఉధృతము చేసెడివాడిని, ఆ బిందువు యొక్క స్థితిని ఆలోచనకు స్థానమైన బిందువు యొక్క స్థితిని రెండింటిని కూడా అనుభవించితిని. యిప్పుడు యీ స్థితులు ఏమియులేవు. భగవంతుని భావము కాని ఆయన స్మరణకాని లేదు. సంపూర్ణ లయస్థితి లేదు. నా యొక్క ఎరుకయులేదు. అయినప్పటికి నేను ఆయన వైపు మరలుచున్నాను, అను నమ్మకము నిలిచియున్నది. కాని ఆయనవైపు మరలింపబడుట అనుభవము లేదు. "ఆలోచన అక్కడకు చేరలేదు. తెలివి (జ్ఞానము) దానిని సమీపించ లేదు" అని ఒక యోగి చెప్పెను. ఇది సరియైనది వలె కనుపించుచున్నది. ఒకవేళ ఒక విశాలమైన బయలు ప్రదేశము ఒక క్షణం సేపు కనిపించినట్లయిన అది నా సంగమ స్థలమని లేదా నేను పనిచేయవలసిన ప్రదేశమని తెలుపును. ఒక వస్తువును కలిగియుండవలెననెడి భావము, పలుకుబడి (Power) ప్రతి ఒక్కరిని గురువుగారి వలెనే చూచుట, భగవంతుని యందు నా ప్రేమ, ప్రపంచ మంతయు ప్రకృతి క్రీడారంగ మని భావించుట, ప్రతి ఒక్కరి దృష్టి ప్రపంచము వైపే మరలియుండుట భగవంతుడు, ప్రతి మనిషిలోను ఉన్న విషయము తెలిసినను, ఆ భగవంతుని యందు, అజ్ఞానము, యిది అంతయు దైవ సంకల్పమని ఈ విషయములో మానవుడు నిస్సహాయుడని అమాయకుడు అని మొదలగునట్టి స్థితులన్నియు ఇది వరకు అనుభవించినవి.

యీ నెలలో కూడా అనుభవములోనికి వచ్చినది . యిది వరకు అనుభవించినవాటికి జూన్ నెలలో ప్రధానముగా ప్రబలి యున్నవాటికి భేదము - ప్రస్తుతము అనుభవములోనున్న స్థితులు పూర్వము వాటికన్న సూక్ష్మమైనవి . వాటి అనుభవము ఎక్కువ కాలముండుటలేదు . అనగా తిరిగి అనుభవములోనికి వచ్చు విధానము ప్రారంభమైనదని , మునుపటి వాటి కన్న " సూక్ష్మ మైనవి అని. సుమారు 3 సంవత్సరముల వెనుక దైవభీతి స్థితిగుండా (ద్వారా) ప్రయాణించి తిని. దానిని మీ ఎరుకకు తీసుకువచ్చితిని. ఆ స్థితి యీ నెలలో మరల తిరిగివచ్చినది . యిది వరకు కేవలము భయము మాత్రమేఉండినది. కానీ యిప్పుడది "ప్రేమతో కూడిన భయము " ఆ ప్రేమతో కూడిన భయముతో తాను విపరీతముగ ప్రేమించుదానికి, తన వలన తెలిసియో, తెలియకయో ఏదైనా పొరబాటు జరిగినట్లయిన ఆ పొరపాటు తన ప్రియమైనదాని అభీష్టమునకు వ్యతిరేకమగునే మోనని భయముతో జాగ్రత్తగా

వ్యవహరించువానివలె ఉన్నది. మరో మాటలో అటువంటి భావము వెనుక ఎల్లప్పుడూ భయముండును. కాని యిప్పుడా భయము ప్రేమగా మార్పు చెందినదినేను ఎంతోకాలము నుండి పొందవలెనని ఆశించిన ఎరుకస్థితి, మీ అభిమానమువలనను , దయవలనను యిప్పుడు అనుభవములోనికి వచ్చినది . నేను నిద్ర నుండిలేచిన తరువాత , నేను నిద్రపోయిన అనుభవము కలుగదు . నేను మేల్కొనియున్న అనుభవమే కలుగును . తరచు నిద్ర నుండి లేచిన తరువాత ప్రకృతి నన్ను ఒక పనికై వినియోగించు కొనుచున్న దను భావము కలుగును . అప్పుడప్పుడు నేను నిద్ర నుండి లేచిన తరువాత సమాధి స్థితి నుండి వెలుపలకివచ్చితిని అని అనిపించును . నిస్సందేహముగ, నిద్రకు, మెలుకువకు, యీ మాత్రము బేధము కలదు . నిద్రలో వశముతప్పి (ఆధీనము) పనిచేయుదును. మెలుకువలో ఆధీనములో ఉండిపని చేయుదును. అప్పుడప్పుడు నిద్రనించి లేచిన తర్వాత కలలో నేను ఏమిచేయుచుంటినో తెలియవచ్చును. ఒక్కొక్కప్పుడు మేల్కాంచిన తరువాత నా కలలోనేను , నిద్రించుచున్న చక్రములు , తెరలు (Veils) పొరలు యొక్క స్థితి ఒక అస్పష్టభావముగా తెలియును . శిక్షణా పద్ధతులు వాటంతటవే చిహ్నముల రూపములోను , పోలికల (metaphors) రూపములోను నామనసునకుఅవగతమగుచుండును (అర్థమగును) నాకు ధైర్యము పెరుగుచున్నది . (వృద్ధి చెందుచున్నది) నేను ఎప్పుడు ధ్యానము చేసినను గత కాలపు ఋషులు ప్రస్తుత కాలపు ఋషుల దృష్టి ఈక్వేటరు మీద (భూమధ్యరేఖ) సూర్యకిరణములు సంపూర్ణ శక్తితో ప్రసారమగునట్లు నావైపు మరలి యుండుట కనుగొందును . నా వైపుఎల్లప్పుడు ప్రవహించుచున్న దైవానుగ్రహపు ప్రవాహములు నాతో సంబంధించి యుండుట యీ అనామకునికి గర్వకారణము కదా ? దీని నుండి నేను లాభము పొందు చున్నాను. మరియు కర్త అనుభవవించునట్లుగా అదే స్థితి నాలో సెలకొని యుండును . దీనిని ఎన్నోసార్లు మీతో చెప్పి నిర్ధారణ (రూఢి,ఒప్పుకొను) చేసుకొంటిని. అది నిజమే అయ్యెడిది. మీ దయవలన ప్రాపంచిక యిబ్బందులు ఏమియులేవు. నాకున్న కలవరము (యిబ్బంది) కేవలము మరో ప్రపంచము కొరకే. యీ కలవరపాటు అధికమైన కొలది నేను మరొక ప్రపంచము నకు అవసరమైన దానిని సమకూర్చుకొనలేకపోయితినను భావము ఎక్కువ బలము పుంజు కొనును. జీవించి యుండుటకంటే మరణమునే కోరుకొందును. దాని కొరకు ఆత్రుతగ ఎదురు చూతును.

**1 జూన్ 1930**: మామూలుగ ఉండే స్థితియే ప్రధానముగ ఉన్నది.

**2 జూన్ 1930:** కలలో ఒక పూజ్యులైన యోగిని రెండుమార్లు దర్శించితిని . నేను వారి నుండి అనుగ్రహమును పొందితిని.

**3 జూన్ 1930**: రోజులో హృదయము పూర్తిగా నింపబడినది. మనసు లయమై పోయినది.

**4, 10 జూన్ 1930**: నేను ఒక ప్రయాణములో ఉన్నాను.

**11, 14 జూన్ 1930**: పరిస్థితి మారలేదు

**15 జూన్ 1930:** మనుష్యులను చూచినప్పుడు వారిని వారు మరచిపోయిరని వారి యందు జాలికలుగును. కాలము యొక్క వినాశకరశక్తి వలన వారు వారికి తెలియకుండగానే ప్రపంచము వైపు మరలుచున్నారు

**16 జూన్ 1930:** దైవభీతి స్థితి ప్రధానముగా ఉన్నది . రాత్రి మీతోనూ ,మరియొక యోగితోనూ కలసి భోజనము చేయుచున్నట్లు కలవచ్చినదిభోజనములతో అలసిపోయితిని అని నడకకు బయలుదేరితిని . ఆ తరువాత ముగ్గురము భోజన పదార్థము లన్నియు పూర్తి చేసితిమి. ఆ తరువాత ఒక ప్రదేశమునకు వెళ్ళితిమి. అచ్చట ద్వారము (గేటు) ఉన్న యిల్లు ఉన్నది . అచ్చట సత్సంగీలు పూజ్యయోగి కొరకు వేచియున్నారు. మిమ్ములను వారికి ప్రాణాహుతి ప్రసారము చేయమని కోరితిని . మీరు నన్ను సత్సంగము జరిపించమని చెప్పిరి.

**17 జూన్ 1930:** దైవభీతి స్థితి మారలేదు . రాత్రి ఒక వ్యక్తి మసకనీడలోచేతులను రెండుమార్లు నా హృదయము వైపు చాచెను.

**18 జూన్ 1930:** ఆధ్యాత్మిక వార్షికోత్సవము గురించి కలవచ్చినది . నేను గురువుగారి వైపు పాదములుంచి పరుంటిని . నేను లేచుటకు కూడా వీలులేకుండా నఖశిఖ పర్యంతరము శక్తితో నింపివేయబడితిని. నేను పాదములు గురువుగారి వైపు ఉంచి పరుండుట మర్యాద కాకపోయి నప్పటికి నేను అసహాయుడిని , నన్నునా పైకి లేవనెత్తమని ఒకరిని అడిగితిని . కాని ఎవ్వరూ అందుకు సిద్ధపడలేదు. చివరకుగురువుగారే అతను అలసిపోయెను. కాబట్టి ఎవరో ఒకరు అతనిని లేవనెత్తవలెనని వ్యాఖ్యానించిరి. అప్పుడు పండిత రామేశ్వర ప్రసాద్ నన్ను లేవ నెత్తెను. అప్పుడు పూజ్యయోగులు కొంతమందితోను సంభాషణలు జరిపితిని. దానిని గుర్తు తెచ్చుకొనలేను.

**22 జూన్ 1930:** రోజులో అప్పుడప్పుడు ఇంద్రియ సంబంధమైన ఆలోచనలు చొచ్చుకు వచ్చెడివి . మరమ్మత్తు చేసిన మా యింట్లో రాత్రి ఎవరో స్త్రీలు మకాం చేసినట్లు కల వచ్చినది . నేను వారిని యిల్లు విడిచి వెళ్ళిపొమ్మని చెప్పితిని. వారు అంగీకరించలేదు. మీరు ఏ విధంగా విడిచివెళ్ళరో చూచెదను అని అనగానే వారు నిశ్శబ్దమై పోయిరి అనగా విడిచి వెళ్ళేదరని అర్థము . నా పాతకాలపు భావము దృష్టిలో వారు గాలిలో తిరిగే గాలి వాస్తవ్యులని భావించితిని . ఆ స్త్రీలను మీకు మోక్షము కావాలనుకున్న (Solvation) కూర్చొనుడు అని చెప్పితిని .వారిలో ఒకరు కూర్చొనెను .ఆమెకు ప్రాణాహుతి యివ్వ ప్రారంభించితిని అప్పుడునేను మేల్కొంటిని . అప్పుడు నేను నిజంగా ప్రాణాహుతి ప్రసారము చేయుచున్నట్లు కనుగొంటిని.

**23 జూన్ 1930:** పరిస్థితి మారలేదు.

**24 జూన్ 1930:** ఉదయము నిద్రలేచిన తరువాత యీ దిగువ పద్యము నా నాలుక చివరన ఉన్నది.మేఘాలు అమృతము వర్షించినా , లిల్లో వృక్షముల నుండి ఫలములు వచ్చునా ? తరువాత గుర్తు. మిగిలినది **మార్పు**లేదు

**25 జూన్ 1930:** రాత్రి కలలో గురువుగారు తన వ్రేలితో గాలిలో సున్నాలు చుట్టుచున్నట్లు వారు నాకు , ఫకీరు, కబీరి మరియు ఔలియా స్థితులను వివరించుచున్నారు . వారు నాకు ఔలియా మండలము గురించి వివరించి దానిని నేను అనుభవించునట్లు చేసిరి . నిద్రనుండి మేల్కొంచిన తరువాత దానిని జ్ఞప్తికితెచ్చుకొంటిని. అప్పుడు మరల నిద్రపోతిని . కొంతమంది సమావేశమైనట్లు గురుమహరాజ్ గారి జ్ఞాపకములో నేను అతిగా ఏడ్చుచుంటినని , గురువుగారుమీద దైవానుగ్రహము ప్రసాదించుచున్నట్లు మరల కలవచ్చినది . దీని తరువాత మరేమీ గుర్తుకు రాలేదు . ఉదయము నిద్రలేచినప్పుడు పరిస్థితి చాలా ఉపశమనముగా ఉన్నది.

**27 జూన్ 1930**: ఒక వ్యక్తిలో విరాట్ స్థితిని ఏ విధముగా ప్రవేశపెట్టనగును .అని రాత్రి కలలో ఒక యోగి నన్ను అడిగెను. బహుశః విరాట్ మండలముయొక్క చూచాయగ వ్రాసిన బాహ్యారూపమును (Sketech) ఆలోచనలో నింపిదానిని వ్యక్తి హృదయములో ప్రసారము చేయువలెను . అప్పుడు దానిని ఆలోచనాశక్తితో వ్యాకోచింప చేయవలెను. ఇది గురువుగారిచే నిర్ధారణ చేయబడినది.

**28, 30 జూన్ 1930** : పరిస్థితిలో మార్పులేదు.

# (1930 జూలై)

1930 జూలై దినచర్యపట్టికతో గురువుగారికి ఉత్తరము పూజ్యనీయులైన నా గురుదేవులు.

మీకు ప్రణామములు 1930 జూన్ నెల దినచర్య పట్టికలో నన్ను నేను తుమ్మచెట్టుతో పోల్చు కొంటిని. పరిస్థితి అదే విధముగా నున్నది. కాని, వర్ణ రహితము, స్థితి రహితము అయిన స్థితి లోపల బయట కూడా ప్రధానమై యుండునంతగా ఆ స్థితి అధికతరమైనది. నా బాహ్య ఆంతరంగిక స్థితులు అతి సౌందర్యమైనవి అను అభిప్రాయము నాలో జనించినది. పవిత్ర సౌందర్యము నేను అనుభవించితిని. నా శరీరపు జీవకణములు, సూక్ష్మము, ప్రకాశవంతముగను ఉన్నవి. కాని తరచు బుద్ధి స్థిరముగా ఉండదు. అనగా. పరస్పర విరుద్ధములైన, పవిత్రత, అపవిత్రతలు (స్థితులు) అనుభవము లోనికి వచ్చును. పవిత్రత బ్రహ్మాండములో అనుభవములోనికి వచ్చినది. అపవిత్రత పిండ దేశములో ముఖ్యముగా హృదయమునకు దగ్గరగా అనుభవమునకు వచ్చును. కాని, ఆ పవిత్రత ప్రబలియున్నప్పుడు అనేకమైన చిన్న చిన్న శక్తి ప్రవాహములు ఆకాశము నుండి జారిపడుట అనుభవములోనికి వచ్చును. నా చపల

చిత్తమునకు (అస్థిరమతికి) మరొక కారణము - నా ఆలోచనలో కూడా లేని నా గత అపజయములు (భంగపాటులు) దృష్టిలోనికి వచ్చుచున్నవి.

ఒక రకమైన వ్యక్తిత్వము (Individua Vality) మనసులో అనుభవమునకు వచ్చుచున్నది. వ్యక్తిత్వమనగా నా అభిప్రాయము అహంకారము యొక్క అత్యంత సూక్ష్మ రూపము. బహుశహగ్రహణ శక్తి అనుమాట (Perception గ్రహించగల శక్తి, ఉపలబ్ధి) దానికి తగిన వివరణ అయి ఉండవచ్చు. కాని, యీ వ్యక్తిత్వము లేక గ్రహణశక్తి, ఉపలబ్ధి (Perception) కేవలము హేతుయుక్తము, పదార్ధ లక్షణములు, ఏ మియు ఉన్నట్లు కనుపించదు. యీ అసాధారణ విషయము నాకు ఏమీ అర్ధమగుటలేదు. అస్థిత్వములేని సత్తును అస్థిత్వ సత్తగా తీసుకువచ్చుటకు ఇదియే కారణమా? లేక అస్థిత్వము కొనసాగుటకు ఇది అవసరమా? లేక యిది ఏదైన దైవస్థితి యొక్క ప్రతిబింబమా? లేక అస్పష్ట దృశ్యమా? ఇది ఏ మాత్రము అర్ధమగుట లేదు. పై నుండి దిగివచ్చేఅనుగ్రహమేదైనను అది మీ అమితమైన దయ, అభిమానముల వలననే. ఆ అన్వేషణ (త్రవ్వకము - to deepen, dredge) ఎల్లప్పుడూ హృదయము నుండి బయటికి వ్యాపించు చున్నది. నేను ధ్యానము

చేయుచున్నప్పుడు ప్రకృతి ఒక వలయములో నా అశాంతి ప్రాణాహుతి సాధనముతో మెలి వేయుచున్నట్లు (Warping) అనుభవము కలుగుచున్నది. ఆ వలయమునకుపరిమితి పరిధిలేదు. నాలో శక్తి విపరీతముగ పొంగి పొరలుచున్న అనుభవము కలుగుచున్నది. అది శరీరమునకు సంబంధించినది కాదు. జూలై నెలలో విశ్వసృష్టికి సంబంధించిన ఆలోచనలు నాలో ప్రతి ధ్వనించుట కొనసాగినది. కాని, యిది యధార్ధమో, భ్రమయో (Delusion) చెప్పలేను. యీ శరీరము విడిచి, స్వేచ్ఛను పొందవలెననెడి ఆలోచన తరచు నాలో ప్రతి ధ్వనించుచున్నది.

**1 జూలై 1930**: మధ్యాహ్నము గం. 3.30 ని.ల సమయమందు కంఠ చక్రవద్ద (Throat Flexus) ఒక రకమైన కంపనము (Vibration) అనుభవము వచ్చినది. చాలా ఎక్కువ సేపు ఉండినది. ఆ బిందువు యందు ఒక సుడిగుండము ఉన్నట్లు అనిపించినది.

**2 జూలై 1930:** పరిస్థితిలో మార్పులేదు.

**3 జూలై 1930:** సాయంత్రము హృదయము భారముగా ఉన్నది. అందు • దుఃఖము ఉన్నది (విచారము - Sorrow)

**4 జూలై 1930**: రాత్రి 9 గంటలకు నా స్థితిలో మార్పు వచ్చినట్లు అనుభవముకలిగినది. నా కళ్ళకు గంతలు కట్టి ఎక్కడికో తీసుకువచ్చి గంతలు విప్పివేయగా కళ్ళు తెరచిన అనుభవము కలిగినది. అటువంటప్పుడు గంతలు కట్టియుండగ మార్గము తెలియకపోయినప్పటికి ఆ వ్యక్తి ఆయా ప్రదేశము యొక్క వాతావరణమును ఆనందించగలడు.

**5 జూలై 1930**: బయట లోపల కూడా నేను సౌందర్య వంతుడనని అనుభవము కలిగినది. ఒక పవిత్ర సౌందర్యము అనుభవించితిని.

**6 జూలై 1930:** పైన చెప్పిన భావము అదే విధముగా ఉన్నది.

**7 జూలై 1930:** నా సర్వ సంస్కారములు వాటి వాటి స్థానముల నుండి పైదొలగుచు హృదయము వద్ద గుమిగూడి నన్ను కర్మ ఫల భోగమును అనుభవించునట్లు చేయుచున్నవని భావము కలిగినది . ఈ విషయము సుమారు 8 మాసముల నుండి ఉన్నది . కాని, నేను దానిని అనుభవించలేదు . అది చివరి దశను అందుకొను సరికి నేను దానిని అనుభవించితిని . ఈ కారణముగానే ఏఒక్కరోజు బాధనుండి విరామము లేదు.

**9 జూలై 1930:** విపరీతమైన, అపరిమితమైన శక్తి, ధైర్యమును అనుభవించుచుంటిని.

**10 జూలై 1930:** రాత్రి కలలో ఒక పూజ్యయోగి నాకు ఎడమ ప్రక్కగాఒక కుర్చీలో కూర్చొని యుండుట కల గాంచితిని. నేను ప్రస్తుతము నివసించుచున్న యిల్లు అశుభమైనదని , నేను యిది వరకు నిర్మించిన ఇంటిలోనే ఉండవలెనని ఆయన చెప్పుచుండెను . మెలకువ వచ్చినది . ఒక యోగి పవిత్ర పాదములు తాకిన యింటిలో అశుభము నెలకొని యుండుటకు అవకాశము లేదని నాకు ఒక అభిప్రాయము కలదు . పైగా ఆ ప్రదేశము, శుభత్వము, పవిత్రతను పొందును.

**11, 14 జూలై 1930:** పరిస్థితి మార్పులేదు.

**15 జూలై 1930**: సాయంత్రము నుండి ఇంద్రియ సంబంధమైన ఆలోచనలు వచ్చుచున్నవి . కాని అవి రాగానే అదృశ్యమై పోవుచున్నవి. .

**16 జూలై 1930**: పైన చెప్పిన స్థితి కొనసాగుచున్నది . రాత్రి ఒక కలవచ్చినది . కాని కొంత భాగము మాత్రమే గుర్తున్నది. అది గురువుగారి దృశ్యము. ఒక పూజ్యయోగి మీకు ప్రాణాహుతి యిచ్చుటకు మా యింటికి వచ్చి మీకు ప్రాణాహుతి యిచ్చెను . నేను మీకు దగ్గరగా కూర్చొనుట వలన నేను కూడా లాభము పొందితిని . రాత్రి నా స్థితి ఉ ॥ గం. 2.30 ని.ల నుండి 8 గంటల వరకు చాలా ఆనందముగా ఉన్నది. ఆ స్థితిని తెలుపుటకు మాటలు లేవు. నా కళ్ళు తెరచుకొని మరల మూతలు పడెడివి.

**17 జూలై 1930:** రోజంతయు కారణము లేకుండగానే బాధగాను నిరుత్సాహము ఉన్నది.

**18 జూలై 1930:** ప్రశాంతత ఉధృతముగా ఉన్నది. .

**19 జూలై 1930:** పైన చెప్పిన స్థితి యిది వరకు వలెనేయున్నది.

**20 జూలై 1930:** మధ్యాహ్నము ఒక పూజ్యుడైన యోగి నాకు శక్తివంతమైన ప్రాణాహుతి యిచ్చినట్లు కలవచ్చినది. నా తల , తరువాత నా శరీరమంతయు దైవానుగ్రహముతో నిండి పోయినది. మగతగా

ఉన్న స్థితిలో కుదుపులు వచ్చునట్లు నేను సగము కూర్చొని , సగము పరుండి ఉన్నాను . ఆ పూజ్య యోగి ప్రేమతో ఏవో కొన్ని మాటలు పలికెను. కాని అవి నాకు గుర్తులేవు.

**21, 25 జూలై 1930:** విశ్వ సృష్టికి సంబంధించిన ఆలోచనలు వాటి చిక్కులు స్పందించు చున్నవి.

**26 జూలై 1930:** రాత్రి నా శరీరములోని ప్రతి అణువు ప్రకాశవంతమై , దివ్యస్మరణలో నిమగ్న మైయున్నట్లు కలవచ్చినది . ఆ ప్రతి అణువులోను ప్రకాశము యొక్క పరమానందము సూటిగ దిగివచ్చుచున్నది.

**27 జూలై 1930:** స్థితి చాలా తేలికగా యున్నది . ఉదయము అత్యంత భక్తి భావము . అనుభవము కలిగినది. ఉదయం 3 గంటలకు నేను ధ్యానము చేయుచున్నట్లు, యిద్దరు వ్యక్తులు నా వెనుక కూర్చొని యున్నట్లు, వారి యందు కూడా దృష్టి ఉంచమని వారు నన్ను కోరినట్లు అందువలన నేను ప్రాణాహుతియివ్వ ప్రారంభించితిని . వారిద్దరు ధ్యానము చేయుట ప్రారంభించినట్లు కల . నేను ఉ॥ 6 గంటలకు నిద్రలేచినప్పుడు నేను నిజముగా ప్రాణాహుతి ప్రసారము చేయు చున్నట్లు కనుగొంటిని . దైవానుగ్రహము సూటిగ నా మీద కూడాదిగివచ్చుచున్నది .మెలుకువలో కూడా 15 ని॥ల సేపు అదే వేగ ప్రమాణముతో (Same Tempo) నిరాటంకముగ ప్రాణాహుతి ప్రసారము చేసితిని.

**28 జూలై 1930:** రాత్రి కలలో ఒక యోగిని చూచితిని . మే మిద్దరము ఒక ప్రక్కనే కూర్చుని యున్నట్లు కనుగొంటిని. ఆ సమయములో నా స్థితి ఉధృతమగు చున్నదని అతను వ్యాఖ్యానించెను. అది నిజమే అప్పుడు నేను కలలోనే బజారుకు వెళ్ళి ఒక మంచము మీద కూర్చుని సర్వ ప్రపంచమునకు ప్రాణాహుతి . ప్రసారము చేయ ప్రారంభించితిని. ఆ తరువాత మా యింటికి తిరిగి వచ్చితిని

ఆ యోగి అచ్చటనే యున్నాడు. ఇంతకంటే ఏమియు గుర్తులేదు.

**29 జూలై 1930:** లోపలి, బయటి స్థితిలో వర్ణ రహిత స్థితి (Colour lessness) అనుభవము కొనసాగినది.

**30 జూలై 1930:** వర్ణ రహిత స్థితి లోపల బయట అనుభవించుట కొనసాగినది.

**31 జూలై 1930** : మిమ్ములను, మరొక యోగిని కలలో చూచితిని. కాని కలగుర్తులేదు.

# 1930 ఆగష్టు

1930 ఆగష్టు నెల దినచర్య పట్టికతో గురువుగారికి ఉత్తరము

యిహపరములకు పూజ్య గురువులు మీరు చిలకాలము వర్ధిల్లుగాక. మీకు విన్నవించుటకు నేను అర్థించునది. అన్ని సమయములయందు ప్రబలియుండు స్థితిని వర్ణ రహిత స్థితి కారణముగా అనుభవించలేక పోవుచున్నాను. మరియు ఆలోచనలోని, ఊహాలోని, బుద్ధిలోని సూక్ష్మత, ఆ స్థితిని అర్థము చేసుకొనలేకపోవుచున్నది. ఆ స్థితిలోనే నేను ప్రాపంచిక ఆధ్యాత్మిక వ్యవహారములలో వాటి రెండింటియందు కల పోలిక ఒకటే యవి అనిపించును. నేను ఏది చేసిననులది పూజయే అనగా నవ్వుట, మాట్లాడుట మరియు మిగిలిన అన్ని పనులు పూజ లేక ఆరాధనకు సంబంధించినవే (అవి అన్నియు ఆరాధనలో చేరినవే) మరియు యీ పనులన్నియు చేయుచున్నప్పుడు వాటితో నాకు సంబంధము ఏమి ఉండెడిది కాదు. (I am free from them) ఒక ఆశ్చర్యకర విషయమేమన నేను ధ్యానము చేయుచున్నప్పుడు కాని, జపము చేయుచున్నప్పుడు కాని దానిని ఎవరు చేయుచున్నది. దేని కొరకు చేయుచున్నది. తెలిసెడిదికాదు. ఉదాహరణకు, ఎక్కువ జ్వర తీవ్రతలో పరాకు మాటలు, గొణుగుట తేలిక మత్తు ప్రభావములో కాళ్ళు చేతులు కొట్టుకొనుట అనువాటి ఎరుక ఆ స్థితిలో అతనికి ఉండదు. (జ్వర తీవ్రత స్థితిలోను తేలిక మత్తు ప్రభావ స్థితిలోను), అదే విధముగా నిద్రలో దురదకు శరీరమును గీరుకొనుట వలన దురదపోవును. కాని నిద్రలేచిన తరువాత అది అతనికి తెలియదు. సృష్టికర్త గురించిన ఆలోచన నన్ను యిది వరకే వదలిపేసినది. (Already deserted me) దానికి అలవాటు పడిపోవుట వలన ఒక విధమైన పశ్చాత్తాపము కలిగినది. ఈ కార్యక్రమము ఒక్కటే హృదయ శక్తికి (Power of Heart) మూల కారణము. అయినప్పటికి అది మీ సంకల్పమే అయినందు వలన నాకు ఆనందముగానే యున్నది. క్రిందటి దినచర్య పట్టికలో అదుపులేని ఆలోచనలు (Wanton thoughts) క్రమములేక కొనసాగు ఆలోచనలు (వాటి యిష్టము వచ్చిన రీతిని వచ్చు ఆలోచనలు) గత లోపములు దృష్టిలోనికి వచ్చిన రీతిని వచ్చు ఆలోచనలు) గత లోపములు దృష్టిలోనికి వచ్చి నాకు కలవరము సృష్టించినది. అని వ్రాసితిని. ఆగష్టు చివరి వారము నుండి అది కేవలము నామ మాత్రముగానే యున్నందులకు భగవంతునికి ధన్యవాదములు. విశ్వములోని ప్రతి అణువుతోను సంబంధము (Link) కలిగి దానితో బంధింప బడి (Tie up) యున్నట్లు భావము కలుగుచున్నది. మరియు నా శ్రేణిలో (నా తరగతి - ఆర్డర్) యోగులతోను నా శ్రేణికి చెందని యోగులతోను (Outside my order) సంబంధము కలిగియున్నట్లు భావము కలుగుచున్నది.

**4 ఆగష్టు 1930:** ఉదయము 11 గంటలకు ఉత్సాహముగాను, చురుకుగను యున్నది. నా స్థితి మూగ చెవిటివానివలె ఉన్నది.

**8 ఆగష్టు 1930**: రాత్రి 11 గంటలకు ప్రతి అణువునకు, త్రిమూర్తులకు ఆధ్యాత్మిక ప్రపంచమునకు, మా శ్రేణి యోగులకు, యితర శ్రేణి యోగులకు సంబంధము కలదని భావము కలిగినది. రాత్రి యిచ్చట మకాంచేసిన మున్సీమాతా ప్రసాద్ కు బదులు నేను ధ్యానములో కూర్చొని ఒక మంత్రము జపించుచున్నానని నాలో ఏదో ఒకశక్తి ఆ మంత్రమునకు నియమించిన కొన్నిమార్లు జపింపమని

ప్రేరేపించుచున్నట్లు కలవచ్చినది. దానికి ముందు మరొకటి ఏదో జపించుచున్నాను. ప్రక్క ప్రక్కనే ధ్యానము కూడా చేయుచున్నాను. నేను నిద్ర లేచు సరికి ఆ మంత్రమును 8 మార్లు జపించితిని.

**10 ఆగష్టు 1930:** ఒక మూలలో ఒక పాము పైకి ప్రాకుటకు ప్రయత్నించుచున్నట్లు ఆ దగ్గరలోనే ఒక లేడి తల ఉన్నట్లు, దానిని ఆ పాము కరచినట్లు ఆ లేడి తలపైన ఒక ఏనుగు ఒక ఖాళి చోటులో నిలబడి యున్నట్లు, అది పామును చంపుటకు నా కొరకు వేచియున్నట్లు కల. ఏనుగు కొంచెము దిగివచ్చినది. ఈ లోపులో ఆ పాము ఎగిరి నా కుడితొడపై కాటు వేసినది. పాము నన్ను కరవగానే అది చనిపోయినది. నేను దానిని నా చేతితో పారవేసితిని..

**12 ఆగష్టు 1930:** రాత్రి ఒక దీర్ఘమైన కలవచ్చినది. అందులో కొంతభాగమే గుర్తున్నది. మా గురువుగారు మరొకరితో మాట్లాడుచున్నారు. నేను వారికి ప్రణామము చేసితిని. వారు దానిని స్వీకరించిరి. అప్పుడు నా తలను వంచితిని. మా గురువుగారి శరీరము, నా శరీరము అస్పష్టముగా కనబడుచున్నది. కొంత సమయము గౌరవముగా తలవంచుకొని కూర్చొని యుంటిని ఆ తరువాత మెలకువ వచ్చినది.

**18 ఆగష్టు 1930**: మధ్యాహ్నము ఒక కలవచ్చినది. అందులో ఒక పాము గోడ నుండి మరొక గోడకు ప్రాకుచున్నది. నేను ఒక చాప మీద పరుండియున్నాను. పండిత రామేశ్వర ప్రసాద్ కూడా ఉన్నారు. గురువుగారు కొంచము దూరములో  గదిపై భాగమున కూర్చుని యున్నారు. మరొక యోగి నాకు ఎడమ ప్రక్కన పరుండి యున్నారు. ఆ యోగి నాకు, పండిత రామేశ్వర ప్రసాద్ కు ప్రాణాహుతి యిచ్చెను. వర్ణ రహిత స్థితి విస్తృతముగ ప్రబలి యున్నది. ఆ పరవశ స్థితిని వివరించుటకు నలవికాదు. పండిత రామేశ్వర ప్రసాద్ ఆయన స్థితిని వివరించుటకు ప్రయత్నించాను. కాని ఆయన నాకు వివరించమని చెప్పెను. అప్పుడు నేను ఆ గదిలో నుండి వెళ్ళిపోయి ఒక నదీ ప్రవాహము మధ్యలో కూర్చుంటిని. అచ్చట ఒక చిన్నగది నిర్మించబడెను. ఆ గది పూర్తిగ నీటితో నిండియున్నది. నేను నీటిలో పనిచేయుటకు వీలుపడు సాధనములను తీసుకొని అందులో ఈత ఈదితిని కూడా. అప్పుడు యజమాని దగ్గరకు రెండు నెలలుగా వెళ్ళని ఒక గోవును చూచితిని. ఆ గదిలో నేను ఈదుచుండగానే ఆ ఆవు యజమాని దగ్గరకు వెళ్ళుటకు దాని వెంబడి తోడు వెళ్ళితిని. ఈ ఈతలో నా శరీరమంతయు నీటిలో మునిగి యున్నది. నా తల మాత్రము నీటిపై ఒక వ్యక్తి ఒడిలో ఉన్నది. ఆ వ్యక్తి నాకు తెలియును. అతను ఒక సత్సంగి యొక్క చిన్న సోదరుడు ఆయన కూడా నన్ను ప్రేమతోముద్దాడుచున్నాడు. నేను నది ఒడ్డును చేరువరకు ప్రయాణము కొనసాగినది. ఆ ప్రదేశము బందా జిల్లాలోనిది అని అనుకొంటిని. గురువుగారు అచ్చట ఉన్నారు.నా తలను తన ఒడిలో ఉంచుకొనిన వ్యక్తి తనకు గురువుగారు చాలా తొందరగా బోధించిరి. అని వ్యాఖ్యానించెను. నేను ఆ నదీ ప్రవాహము మధ్య గదిలో నుండి బయటికి వచ్చి, అతను కూడా మహాత్మజీ నుండి తెలిసి కొనవలసియున్నదని అతనితో చెప్పితిని. కాని అతను తన అంగీకారమును నిరాశను తెలియపరచెను.

**19 ఆగష్టు 1930:** మధ్యాహ్నము చాలా చికాకుగ యున్నది. బలమంతముగా యింటి నుండి పారిపోవలెనని భావము కలిగినది. హృదయము బరువుగాఉన్నది. వాతావరణములో విష పదార్థములున్నట్లు అనిపించినది. ఆగ్రహావేశము, కామ సంబంధము అయిన అదుపులేని ఆలోచనలు ఆ వాతావరణములో తేలియాడుచున్నట్లగు పడుచున్నది. ప్రాపంచిక ఆలోచనలు, నైతిక సూత్రముల చిత్రపటము నా ఎదురుగా ఉన్నట్లున్నది . ఏ విధముగాను అవి తగ్గక పోయినప్పుడు నేను నిద్రపోయితిని, నేను నిద్ర నుండి లేచినప్పటికి నాకు ఉపశమనము కలిగినది.

**21 ఆగష్టు 1930**: ఉదయము 10 గంటలకు ప్రతి జీవ కణము , ప్రతి ఆకు దైవ స్మరణలో నిమగ్నమై యున్నట్లు భావము కలిగినది. కాని అది పెద్ద మనుషుల విషయములో ఆ విధముగా లేదు.

**23 ఆగష్టు 1930:** రాత్రి 10 గంటల సమయములో నేను ఏమి చేసినను అది పూజయే అను భావము కలిగినది. ధ్యాన నిమగ్నతలో ఒక వ్యక్తి అందమైన తెల్లని దుప్పటి కప్పుకొని మంచము మీద నా ఎడమ ప్రక్కన పడుకొని యున్న అనుభవము కలిగినది.

**29, 31 ఆగష్టు 1930**: నేను ఎవరితో కూర్చొనినను, వారి అశుభ్రత నాకు చికాకు కలిగించెడిది . ఎవరైన మరింకను అశుభ్రతగ నుండిన యెడల నాకు వమనము చేసుకొనవలెనని అనిపించెడిది. ఈ స్థితి మధురలో బయలుదేరినది . ఆ రోజులలో నేను అచ్చట ఉంటిని మీకు మరల నా ఆధ్యాత్మిక స్థితుల యందు ఇప్పుడు నాకు శ్రద్దలేదు . అని మరొకసారి విన్నవించు కొందును. వాటి యందు ఆనందమూ లేదు. ఇది అంతయు ఒక చిక్కు సమస్య. అది నా ముందు పునః పునః ప్రత్యక్షమగుచుండును.

## (1930సెప్టెంబరు)

1930 సెప్టెంబరు నెల దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరముసముచిత గౌరవ వందనములతో నేను మీకు విన్నవించు కొనుటకు అర్థించునది. నేను నా అనారోగ్యము నుండి కోలుకొనుచున్నప్పటి నుండి నేను ఆధ్యాత్మికముగా కూడా కోలుకొనుచున్నట్లు భావము కలుగుచున్నది. మరియు పరస్పర సంబంధము గల స్థితులు వీడ్కోలు చెప్పినవి. వాటి యందు ఏ విధమైనశ్రద్ధ కూడా లేదు. వాస్తవమునకు అవి అన్నియు తరచు వేర్వేరు రూపములలో కనుపించు మాయ యొక్క భ్రమలు, (Illusions) అవాస్తవిక దృశ్యముల) జిగేసా వంటి చిక్కు సమస్యలు అవి ఆలోచనను వాటి వైపు మరలించినది. యీ భావ సముదాయపు జీవితము అంతమొందినది. ఇప్పుడా ధ్యానము లేదు. దివ్య జ్ఞానోదయము లేదు. 24 గంటలు ఒకే ఒక స్థితి ప్రధానముగ ఉండును. అయినప్పటికి దైవానుగ్రహపు ప్రవాహము పై

నుండి క్రిందికి ఉధృతముగ దిగివచ్చుచున్నప్పుడు అంతరంగములో దాని తరంగముల అనుభవము కలుగుచున్నది. దాని యందు ఉత్సుకతగాని, కోపముకాని, ఉధృతముకాని లేదు. అయినప్పటికి మంచి ధైర్యము కలదు. అయినప్పటికి యీ స్థితిని హరోన్మత్తత అని అందును.నేను ఆస్థితిని ఆ విధముగా చెప్పలేక పోయినట్లయిన అది దైవానుగ్రహమునకు కృతఘ్నతయే అగును. నాకు ఏమి పని చేయవలెనని కోరిక లేదు. దుంగవలె పడి ఉండవలెనని ఉన్నది. రోజు రోజుకు సూక్ష్మత పెరుగుచున్నది. కాని ఒక్కొక్కప్పుడు లోపము నానైతిక స్థితిని పాడుచేయుచున్నది. మనసు ఆధీనము తప్పిపోవును. దానివలన యితరులు గాయపడెదరు. నాకు దుఃఖము కలుగును. యిప్పుడే ఆధ్యాత్మికత ప్రారంభమైనదని నా హృదయము నాకు చెప్పును. సామెత ప్రకారము "ఢిల్లీ యింకనూ బహుదూరము". తరచు క్రమ శిక్షణ గురించి ఆలోచన నా మనసులో ప్రతి ధ్వనించుచున్నది. దాని పునాది కూడా మీ అత్యంత దయానుగ్రహము వలననే వేయబడినదని నేను ఊహింతును.

**1 సెప్టెంబరు 1930:** యితరుల అశుభ్రత నన్ను బాధించుట, యింకనూ కొనసాగుతున్నది. క్రిందటి నెలలో కలిగించుబాధ పరిస్థితి యిప్పుడు లేదు

**2 సెప్టెంబరు 1930:** మధ్యాహ్నము నిద్రపోవుచున్నాను . నేను ఏదో ఒక అత్యంత సూక్ష్మమైన ముసుగులో నివసిస్తున్న భావము కలిగినది . దానికి చేరువలోనే నా హృదయము ఒక గజల్ ను గానము చేయుచున్నది. ఒక మహాత్ముని ఆలోచన నా మనసును వశము చేసుకొన్నది . నన్ను ఎవరో మేల్కొల్పినప్పటికి గజల్ యొక్క మొదటి పాదము యికనూ నా ఆలోచనలోనికి చొచ్చుకొని పోలేదు . ఆ మొదటి పాదము యొక్క అర్థము ఎప్పుడో ఒకప్పుడు మరణించే వానికి 2 గజముల స్థలము చాలును.

**4 సెప్టెంబరు 1930:** కలలో రాత్రి ఒక యోగి వచ్చి నాకు ప్రాణాహుతి యివ్వగోరెను. కలలోనే తెల్లవారి పోయినది. గావున అవుసరములను తీర్చుకొనిన తరువాత కూర్చుందుమని అనుకొంటిని . ఆయన పాదములను తాకుటకు నేను చేతులు చాచితిని. గుమ్మమునకు నా చేతులు తగిలి గాయమయ్యెను. ఆ యోగి నేను ధ్యానములో కూర్చొనలేదు . కావున అది శిక్షయని వ్యాఖ్యానించెను . అప్పుడు అక్కడకు చేరిన వారిని కొన్ని ప్రశ్నలు వేసెను . ఆయన అభిప్రాయముతోఅంగీకరించిన వారిని చేతులెత్తమనెను . కొంతమంది చేతులెత్తిరి . ఆయన చివరి ఆజ్ఞ, భౌతిక వాదమునకు వ్యతిరేకమైన వారిని చేతులెత్త మనెను. నేను చేతులెత్తితిని. నాకు సర్వశక్తులు కలవని ఆయన వ్యాఖ్యానించెను

**10 సెప్టెంబరు 1930:** విపరీతమైన శక్తిని అనుభవించు చుంటిని.

**13, 29 సెప్టెంబరు 1930:** కొంచెము ఆనారోగ్యముగనున్నది. ఆరోగ్యము ఉన్నప్పుడు అధ్యాత్మిక స్థితిని అనుభవించలేక పోయితిని. దాని తరువాత సమస్థితిని అనుభవించితిని.

# (1930 అక్టోబరు)

1930 అక్టోబరు నెల దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరము.

యిహపరములకు గురుపైన పూజ్యులు మీరు చిరకాలము వర్ధిల్లుగాక!

మీకు ప్రణామములు ఆచరించిన తరువాత నేను విన్నవించుకొనుటకు అర్థించునది: నా దినచర్య రోజు రోజుకు నిశ్శబ్దమగుచున్నది. (అనగా సంఘటనలులేని స్థితి - Unevenful) కలలు కూడా చాలా అరుదైపోయినవి. అయినప్పటికి ఎంతో ప్రయత్నము మీద నేను అర్ధము చేసుకొనినది వ్రాయుచున్నాను. అప్పటికి నెలకొని యున్న స్థితిలో ఆలోచన లయమై యున్నట్లు అగుపడుచున్నది. నేను కోరినది కూడా యిదియే. అదియే జరిగినది. కాని లయము నేను ఆశించిన మేరకు లేదు. నిస్సందేహముగ పరధ్యానము ప్రబలియున్నది (Unawareness) ఆ పరధ్యానము ఈ విధముగా నున్నది : నేను చేయవలెనను కున్నది ఒకటి ప్రారంభిచునది మరొకటి. ఉదా॥నేను వీధిలోనికి వెళ్ళవలయును. కాని ఆ వీధిని దాటి ముందుకు వెళ్ళిపోవుదును. ఇక సంభాషణల విషయములో నేను మాట్లాడునది నా భావము అయి ఉండెడిదికాదు. నా భావము ఒకటి మాట్లాడునది మరొకటి,అదే సమయములో ఎంత పరధ్యానమున్నదో (unawareness) అంత ఎరుక . ఉన్నది. ఒక్కొక్కప్పుడు ఉత్సాహ మధికమగును. అంతే గాని స్థితి చాలా వరకు తేలికగ యుండును. మరియు తరచు నేను చాలా స్పష్టమైన ప్రశాంత స్థితి కలిగియుండును. లోపల బయట కూడా మర్యాద మానసిక పరిణామముల గురించి అభిప్రాయములు అనుభవములోనికి వచ్చుచున్నది. మిక్కిలి గౌరవించదగిన అంతరంగిక స్థితి ఇప్పుడు సూక్ష్మతతోడై క్రొత్త ఆనందముతో గౌరవించ తగినదిగానే యున్నది. ఆ గౌరవ భావమునకు వినయము, ఆరాధన చేరుట వలన ఆ క్రొత్త ఆనందమునకు కారణము అని నాకు అర్ధమైనది. నా పొరపాటు కారణముగా ఏర్పడిన నా అవివేకత ఏమన (Siliness) ఎవరైన నాతో అ మర్యాదగా ప్రవర్తించిన యెడల నేను బాధపడెడివాడిని, నిజమునకు లోపలి అమర్యాద (Uncivility)మరింత బాధ కలిగించెడిది. ఒక్కొక్కప్పుడు నేనే భక్తి గౌరవములు మూర్తీభవించిన వాడినని (Personified homage) భావము కలిగెడిది.

**14 అక్టోబరు 1930**: హిందూ ముస్లింలు కొట్లాడుకుంటున్నట్లు రాత్రి కలవచ్చినది. నేను కోర్టుకు వెళ్ళదలంచితిని. నేను మీ దగ్గరకు వచ్చితిని. మీ • ప్రాణాహుతితో లాభము పొందితిని. నన్ను దృష్టిలో ఉంచుకొని నీవు వెళ్ళుము ఎవరూ నీకు హాని చేయలేరు. అని మీరు చెప్పిరి. అదియును కాక బహుశః నా గెడ్డము వలననేమో నేను ముస్లింవలె కనుపించుచున్నాను. ఆ తరువాత నేను ఎల్లప్పుడు ముస్లింల గుంపుల ఆటలను చూచుటకు వెళ్ళెడివాడిని ఎవరూ నన్ను ఏమీ చేయలేదు. నేను తిరిగి వచ్చిన

తరువాత మీరు నాకు ప్రాణాహుతి యిచ్చిరి. నేను మిమ్ములను దృష్టిలో ఉంచుకొని వెళ్ళేడివాడిని ఇది చాలా పెద్ద కల అంతయు గుర్తులేదు.

1930 నవంబరు నెల దినచర్య పట్టికతో గురువు గారికి ఒక ఉత్తరము.

యిహపరములకు పూజ్యులైన గురువులు మీరు దీర్ఘకాలము వర్ధిల్లుగాక! - ప్రణామములు తరువాత నేను విన్న వించుకొనునది. “నేను ఒక్కొక్కప్పుడు అత్యంత ఉన్నత శిఖరముపై కూర్చొని యుండును. మరొకప్పుడు నా పాదము వెనుక భాగమును కూడా చూడలేను” ఒక్కొక్కప్పుడు నా స్థితి అత్యంత నిర్మల ప్రశాంతముగను, సూక్ష్మముగను ఉండి, స్థితిలేని స్థితిగ ఉండును. ఒక్కొక్కప్పుడు బుద్ధి చాలా స్పష్టముగా ఉండి చిక్కులన్నియు (Tangles) విడిపోయినట్లగుపడును (Untangled) ఒక్కొక్కప్పుడు నా అనుభవ శక్తి (Faculty of Experience) చాలా ఉధృతమై ప్రతి ఆలోచన మనుష్యుల స్థితులు, ఆయా ప్రదేశముల మీద, వాతావరణము మీద ఆకాశముపైన వాటి ప్రభావము ఏ విధమైన కల్తీ లేకుండా వాటి మూల స్థితిలో అనుభవములోనికి వచ్చెడిది. కాని పూర్తి ప్రాణాహుతి ప్రవాహము ఏ ప్రక్కకు మరలెడిది కాదు. దాని యందు అదే ఘనీభవించియుండెడిది. (It, pranahuti or Transmission, has frozen in it self) దీనికి వ్యతిరేకమైన స్థితి కూడా మరొకప్పుడు వచ్చెడిది. అది ఒక చేయి రెండవ చేతిని చూడలేదు. నేను అధః పాతాళమునకు పతనమైపోతినను భావము. తన సర్వస్వమును ఇతరులు దొంగిలించినపుడు కలిగెడు పిరికితనము, అదుపులేని ఆలోచనలకు గురియగుట, కష్టములలో మునియుండుట, నాకంటే భగవధ్యాస ఏ మాత్రము లేని ప్రతి సామాన్య ప్రపంచిక వ్యక్తులకు ప్రాముఖ్యతను ఇచ్చుట మొదలుగనవి. అయినప్పటికి నాకు ఒక ఓదార్పు, నాకు వచ్చెడి ఆలోచనల గుంపులు అనాహ్వానిత అతిధులవలె మాత్రమే ఉన్నవి. అందులో ఎక్కువ వాటి నుండి శాఖోపశాఖలు బయలుదేరవు. అవి గుర్తూ ఉండవు. అకారణముగా ఎగురు పురుగులవలె హృదయముపై ఎగురు కష్టములు ఒక్కొక్కప్పుడు మణి తొలగింపబడిన నాగుపాము భావము కలుగజేయును. నేను ఒక ఆలోచన ఊహించితిని. (ఆ ఊహ సరియైనదో కాదో చెప్పలేను) ఈ స్థితి హృదయ వాణివలె ఉన్నది (ఆవదిల్) లేదా నా లక్ష్యమును నాకు గుర్తు చేయు ఢంకా దెబ్బ (Beat of the drum) ముక్తికి మార్గము జైలు ద్వారా ప్రయాణించును అని మహాత్మా గాంధీజీ నుడివెను.నాకు అర్థమైనది శాశ్వత ముక్తి మార్గము లేదా అమర జీవితమునకు మార్గము, ముళ్ళు ముళ్ళపొదల గుండ పోవును. ఎందువలెననగా ఇటువంటి స్థితి ప్రబలియున్నప్పుడు అపరిమితమైన బాధలు అధికమగును.

నాకు గల ఒక విచిత్ర లక్షణము లేదా పిచ్చి ఊహ (Whim or idiosyncrasy)అకారణముగా నేను యింకను ప్రారంభ స్థితిలోనే ఉన్నాను, అని అత్యంత మీదయ, అభిమానము వలన నేను ఏ స్థితి పొందినప్పటికి అది ప్రాధమిక దశయే అని భావింతును. ఒక్కొక్కప్పుడు ఆధ్యాత్మికత ఇప్పుడే ప్రారంభమైనదన్న భావము కలుగును. మరొకప్పుడు యివన్నియు మార్గ మధ్యములో వచ్చే

సంఘటనలు. ఆధ్యాత్మికత యింకను ప్రారంభము కావలెను అను నమ్మకము భయము కలుగును. ఈ విషయములు నన్ను తరచు సందేహములో పడవేసి ఒకే సమయములో రెండు విషయములు నిలకడగ ఉండుటకు వీలుపడనీయదు. ఒక సాధకుడు ఒక స్థితిని చేరునప్పుడు అది ప్రారంభమే కాని అంతము కాదు. అని ఎవరో సరిగానే చెప్పిరి. ఈ నెలలో నాకు కొత్తగా అనుభవము లోనికి వచ్చిన విషయము. మీరు నాకు ప్రసాదించిన ధైర్యము ఏదో నా పొరపాటు వలననో లేదా నా లోపము వలననో అది యిప్పుడు లేదు. (ఆ ధైర్యము యిప్పుడు లేదు). అయినప్పటికి అత్యవసర ప్రమాద సమయములో ఒక పిరికి బలహీన క్షత్రియుడు తన వంశ, జాతి ధైర్య సాహసముల సంగతి చెప్పగానే ధైర్యము ఉత్సాహము కూడదీసుకొని (Summons up courage and fervour) కుటుంబ జాతి గర్వకారణముల ప్రభావము వలన ఒకొక్కడు తన ధైర్య పరాక్రమములకు మించి పనిచేయు వాని వంటి అనుభవము నాకు కలుగుచున్నది. శరీరములోని సూక్ష్మ స్థూలత్వముల రెండింటి మధ్య గల సంబంధములు పూర్తిగ తెగిపోవుట గమనించితిని. ఆ సంబంధములు నైలునది నీరు వలె విడిపోయినది. నేను ఒక విషయము గురించి మాట్లాడినప్పుడు, చేయునప్పుడు లేదా నేను, మేము అనుమాటలు పలుకునప్పుడు అవి సూక్ష్మ శరీరముచే ప్రేరేపింపబడును. సర్వకార్యములు సూక్ష్మ శరీరమే చేయుచున్నట్లగు పడును. మనము పనిచేయుచున్నప్పుడు యీ సూక్ష్మ శరీరమే పనిచేయుచున్నదని భావము ఉండనవసరము లేదని లోతుగా ఆలోచించిన మీదట తెలిసినది. నేను ప్రాపంచిక సంబంధమైన పని గాని, నా కార్యాలయము పని గాని, చేయుచున్నప్పుడు గాని ఎవరు ఆ పనిని చేయుచున్నది  తెలియుట లేదు. సూక్ష్మ శరీరము యొక్క స్థితి, పసిబిడ్డ స్థితివలె నుండును. పసిబిడ్డను చూడగనే భగవంతుడు గుర్తుకు వచ్చును. సూక్ష్మ శరీర స్థితిని పసిబిడ్డ అని పిలుచుటకు కారణము పసిబిడ్డలో సర్వశక్తులు ఇమిడియుండును (Inherent) కాని యింకను వికసించలేదు అని అర్థము.

నా శరీరములో మాయ తన సూక్ష్మ రూపములో తన పాత్రను నిర్వహించుచున్నదను భావము నాకు నిరంతరము కలుగుచున్నది. నా అసంపూర్ణ జ్ఞానమునకు తెలిసినంతవరకు దానిని మాయ యొక్క చరమదశయని చెప్పెదను. అనగా యీ స్థితిని దాటిన తరువాత మాయ యొక్క ప్రభావము నా మీద ఉండదు (మాయ నన్ను ఏమీ చేయలేదు - యిబ్బంది పెట్టదు) అగ్ని మనిషిని కాల్చివేయును. విద్యుత్ అగ్ని కంటే వేయిరెట్లు సూక్ష్మము. అది కూడా అగ్ని చేయు  పనియే చేయును. కాని విద్యుత్ పని అతివేగముగాను, ఉధృతముగను ఉండును. (తీవ్రముగా) అగ్నివలన కాలుట తెలియును. కాని విద్యుత్ వలన ఒక సెకెను కాలములో జరుగు అదే విషయము అనుభవమునకు తెలియదు. అగ్ని జ్వాలల నుండి మనిషి రక్షింపబడవచ్చు. కాని విద్యుత్ ఊహా సంబంధమైన అగ్ని ఒక సెకను లో ఆ పనిని పూర్తి చేయును. మాయ యొక్క సూక్ష్మ స్థితిలో నాకు అదేపని జరుగుచున్నది. అది అత్యంత చేదు మందుకు కొంచెము పంచదార కలిపిన దాని వలె పనిచేయు చున్నది. నా ఆలోచనలు వ్యక్తము చేయుటలో నా పని నేను చేసితిని. నన్ను నా నిజమైన భగవంతునికి అర్పించు కొనునప్పుడు ఆయన

యిష్టము వచ్చినట్లు నన్ను మలుచుటకు ఆయన ప్రభువు సర్వ సమర్థుడైన వానిని ఆరాధించుటకు ధైర్యము చేయుటకు యీ అనామకుడు ఎప్పుడు యోగ్యత పొందును? ఎప్పుడు యోగ్యుడగును? కాని యీ రోజు నేను మీ ప్రేమానురాగముల ఒడిలో వృద్ధి చెందుట అనునది ఒక అపరిమితమైన ఉదారమైన కానుక. "నా సర్వమూ మీకు అర్పించుట లో నా భావము యొక్క లాభ నష్టముల అంచనా మీకు తెలుసును" అనునది నా మనసులో కంపించుచున్నది.

**2, 3 నవంబరు 1930:** ఉదయము 7 గంటల నుండి 11 గంటల వరకు పరిస్థితి చాలా సూక్ష్మముగను ఆనందముగాను ఉన్నది.

**7 నవంబరు 1930:** నేను ఏదో ఒక ప్రదేశములో ఉన్నట్లు రాత్రి కలవచ్చినది...

ఆ ప్రదేశములో ఒక వ్యక్తి తన నుండి (వాని నుండి అతని నుండి , "అహం బ్రహ్మాస్మి " స్థితిని తెలిసికొనవలెనని, ఒకరు ఉత్తరము వ్రాసెనని చెప్పెను . మరియు "అహం బ్రహ్మాస్మి " స్థితిని చేరుటకు ఎన్ని దశలు కలవని విచారించెను . ఆ ఉత్తరము ఒకని దగ్గర ఉన్నది . అతను నా నుండి విచారించు చున్నాడు. అనుకొనకుండా (యా దృశ్చికముగా ) నేను నిచ్చెన ఎక్కుచున్నాను . ఆ వ్యక్తి యింకనూ అలాగే ప్రశ్నించు చున్నాడు . (Enquiring) నీవనుకొననది సరియైనదే అని నేను చెప్పుచునే యున్నాను. అతను యింకనూ పట్టుబట్టిన 27 అని చెప్ప దలచితిని. నేను నిచ్చెన ఎక్కుచున్నాను . మెట్లు లెక్కపెట్టుచున్నాను. క్రిందికి దిగివచ్చిన తరువాత లెక్క మరచిపోతిని.

పతేఘర్, పూజ్య మహాత్మ రామచంద్ర వారి నుండి ఒక ప్రశిక్షకునికి ఉత్తరము.

ప్రియమైన సోదరా!

. భగవంతుడు నిన్ను రక్షించుగాక . ఆయన సంకల్పము ఏదైన అది ఆయనదే సరియైన సదావకాశము ఏమిటో ఆయన ఒక్కనికే తెలియును . నాలో ఉన్న సర్వస్వము బయటకు తీసుకురావలెనన్నదే నా కోరిక నాకు ధైర్యమున్నది . నాకున్నదల్లా ధైర్యమే. కాని పరిస్థితులు అత్యవసర పరిస్థితుల ఒత్తిడివలన నా కోరిక ప్రకారము పనిచేయుటకు వీలుపడుటలేదు . నాకు సాధ్యపడినది , నేను వ్రాయుదును . అది స్వల్పమైనను ఉపయోగము , లాభదాయకము అయిన చాలును , తెలివైన వానికి ఒక చిన్న సూచన చాలును.

షాజహాన్ పూర్ నుండి నీవు బదిలీ అగుటవలన ఉత్సవము చెడిపోయే అవకాశము కలదు . అందువలన నా తరఫున, మా పెద్ద వారి తరఫున, పండిత రామేశ్వర ప్రసాద్ యొక్క మనసును నీ పరోక్షములో యీ పని మీద ఉంచుటకు అంగీకరించమని ఆహ్వానించుచున్నాను . భగవంతుడు అతనికి పట్టుదల ధైర్యమును ప్రసాదించుగాక ఆ చిన్నవాడు తన వయసుకు అవసరమైన (తగిన) కోరికలు అతనిలో పరిగణించుటకు వీలులేనంత తక్కువగానే యున్నది . వాటిని విడిచిన తరువాత బహుశ అతను ఒక

గౌరవనీయమైన స్థానమును ఏర్పరచుకొనును .భగవంతుడు అతనికి సహాయము చేయుగాక , ఈ విషయములో సోదరుడు రామచంద్రకు , సమర్థత చురుకుతనము , ఉత్సాహము ఉన్నది . సందేహము లేదు.కాని ఆయన తండ్రి గారి నిబంధనలు , హృదయము సంకుచిత పరిమిత అవకాశము (Space) ఆయన ఇంటి సమస్యలు , ప్రస్తుతమునకు బాధ్యతను ఆయన మీ త్రోసి వేయుటకు నా వివేకము నాకు అనుమతి నీయలేదు.

ప్రస్తుతపు దాని కంటే భగవంతుని నుండి అతను ఎక్కువ లాభము పొందగలడని నేను ఆశింతును . నేను ఈటా జిల్లా వెళ్ళవలసియున్నది . కాని నేను యిప్పుడు వెళ్ళను . మరొకప్పుడు ఆ విషయము గురించి ఆలోచించెదను. కాని ఒక సాధకుడు ప్రస్తుతము ఇక్కడ ఉన్నాడు . బహుశ 15వ తేదీన అతను కాన్పూర్ వెళ్ళవచ్చును. అందరికి వందనములు, నా ఆశీస్సులు. తిల్హార్ లో నీపని విస్తృత పరచుటకై నీకు బదిలీ అయి ఉండవచ్చు. ఇది అంతయూ ఆయనకే తెలియవలయును

రామంచద్ర,

పతేఘర్ నుండి 9-12-1930

# (1930 డిసెంబరు)

1930 డిసెంబరు నెల దినచర్య పట్టికతో గురువు గారికి ఒక ఉత్తరము.

మీకు ప్రణామములు తరువాత నేను చెప్పుటకు అర్థించునది. మీ ప్రదేశములో అంతయు బాగానే యున్నది. నేను కూడా బాగుగానే యున్నాను. గత కొద్ది రోజుల నుండి జీర్ణకోశ సంబంధమైన యిబ్బందులు బయలు దేరినవి.

పండిత గంగా సేవక్ ఈ మధ్య చాలా శ్రమ పడుచున్నాడు. భగవంతుడతని వాంఛా శిఖరమునకు తొందరలో చేర్చుగాక గురుమహరాజ్ సన్నిధి నుండి తిరిగి వచ్చిన తరువాత రోజు రోజుకు నేను క్షాళన కావింపబడు చున్నాను. మరియు నేను సాధన ప్రారంభించుటకు ముందున్న స్థితికి మరల తిరిగి వెళ్ళు చున్నాను. శిక్షణా పద్ధతి పూర్వ భావము చేత (Ipso facto) ఏ విధమైన పోలికలు, గుర్తులు, రూపములో ప్రయత్నము లేకుండా నా మనసులోనికి చొచ్చుకొనిపోవుచున్నది. దీనిని వ్రాత మూలకముగా తెలుపుట చాలా కష్టము కొన్ని స్పష్టమైన నిజములు మినహాయించి అది యించుమించు నాకు అసాధ్యము గత నెలలో డిసెంబరు 1 నుండి 11 వరకు నా శరీరములోని ప్రతి జీవకణమునందు చీకటి ఉన్నట్లు అనుభవించితిని ప్రతి అణువులోను విపరీతమైన శక్తి అనుభవము కలిగినది. ఆ చీకటి కటిక చీకటికాదు. పూర్తి చీకటికాదు. కాని దాని ఛాయ ఒక వ్యక్తి బయట ఎండలో నుండి ఒక గదిలోనికి

ప్రవేశించినపుడు దాని రంగు ఏ విధముగ ఉండునో ఆ విధముగా ఉన్నది. అటువంటి పరిస్థితిలో అతనికి తప్పక చీకటిగానే యుండును. అయినప్పటికి ఒక పలుచని కాంతి కిరణములు (A thinray of light) కూడా ఉండును. డిసెంబరు 1- 11 వరకు యీ భావమే ఉన్నది. దాని తరువాత పరిస్థితి మరొక మలుపు తిరిగినది. ఆ స్థితి అందులో 2, 3 రోజులుండిన తరువాత అవగాహన అగును. ఆ స్థితి శరీరములోని ప్రతి అణువు ఎండిపోయిన ఇసుకవలె ఉన్నది. కాని ఏ మాత్రము వెచ్చదనము లేదు. అటువంటి స్థితి అనుభవములోనికి వచ్చినది. ఒక రకమైన అత్యంత ఏకాంత నిస్సహాయస్థితి అనుభవించితిని. అయినప్పటికి అది ఒక గొప్ప స్థితి కాని స్థితి, రుచిలేదు. అరుచిలేదు. దానికి యింకనూ వేరే మాటలలో స్పష్టపరచవచ్చు (విశదీకరించవచ్చు) అది ఒక నివాస యోగ్యము కాని నివాస స్థలము అక్కడ జనులెవ్వరూ లేరు. మనుషుల మాట అటుంచి పక్షులు కూడా లేవు. అక్కడ వసంత ఋతువులేదు. శరదృతువులేదు. చలిలేదు. వెచ్చదనము లేదు. దీని ముందునెల ఆఖరి వారములో చికాకు, అశాంతి, కలవరము చాలా తీవ్రముగా ఉన్నది. ఒక వ్యక్తిని నీటిలోనికి . త్రోసివేసి అతని మెడపట్టి నీటిలో కొంతసేపు ఉంచినట్లుగా ఉన్నది నా చికాకు. నా విపరీతమైన చికాకు గురించి ఊహించవచ్చు. ఒక వ్యక్తి గనుక దైవసమానుడు మరియు ఋషి అయిన వారి మద్దతులేని దురదృష్టవంతుడై అటువంటి చికాకు గురియైన యెడల అతను ఆత్మహత్యకు పాల్పడవచ్చు. నాలో యీ స్థితి గురువు గారితో సాహచర్యమునకు పూర్వము చాలా కాలమున్నది. కాని యీ మధ్యకాలములో అనుభవించినంత ఎక్కువ మేరకు కాదు. నన్ను భగవంతుని ఘనమైన దర్బారుకు తీసుకువెళ్ళగలిగిన ఒక పరిపూర్ణ మార్గదర్శకుని కొరకు నేను తీవ్రముగా కాంక్షించుచుంటిని. భగవంతునికి ధన్యవాదములు నా అదృష్టమునకు నేను గర్వించుచున్నాను. భగవంతుడు నన్ను ఆయన పాదధూళిని అయినను దొరకుట అత్యంత దుర్లభమైన మార్గదర్శకునికి వప్పగించిరి. ఆ చికాకు ఒక వారము రోజులున్నది. ఆ తరువాత అది ఆనందముగా మారిపోయినది. ఎవరో ఒకాయన సరిగానే చెప్పెను. కోపమును గురించి ఫిర్యాదు చేయకు ఎందువలననగా కష్టములను అనుభవించని వాడు శాంతిని పొందలేడు. ఇప్పటి నా పరిస్థితి తనదైనది ఏమీ లేని స్థితిలో ఏ కాంతముగా కూర్చొని ఉన్న ఒక వ్యక్తి మాదిరి ఉన్నది (Belonginglessness).

**13 డిసెంబరు 1930**: పతేఘర్లో ఉదయం 4 గంటల ప్రాంతంలో నా బండిలో ఒక యోగి కూర్చుండి నట్లు ఆయన నాకు ఏమీ చెప్పకుండగానే దీక్షయిచ్చినట్లు కలవచ్చినది. అప్పుడు ఆయన కొన్ని అరబిక్ పద్యపాదములను చదివి నన్ను కౌగలించుకొనెను. ఆ సమయములో నాకు కన్నీరు కారుట. ప్రారంభమయ్యెను. ఆయన దానిని తుడిచివేసెను. ఆ తరువాత ఆయన నాకు దీక్ష యిచ్చునట్లు తెలిసినది. నాకు యిదివరకే దీక్ష యివ్వబడినదని, ఆయన ఎందులకు ఆ విధముగ చేసిరి. అని అడిగితిని ఆయన తనకు తెలియదని సమాధానము చెప్పెను.

**17 డిసెంబరు 1930:** రాత్రి మక్కా వెళ్ళినట్లు కల వచ్చినది. అక్కడ హాజ్ లు ఉన్నారు . నేను తల వంచితిని. నా పిలక కారణముగ అక్కడ ఉన్న ప్రజలు నన్ను హిందువుగ భావించి, అక్కడ నుండి నన్ను తరిమి వేయుదురను భావము కలిగినది. ఈ లోపులో హజరత్ మహమ్మద్ వారి ఆలయమున్న చోటికి కదలి వెళ్ళితిని . ఆ ఆలయము సంపూర్ణముగ ఎరుపురంగులో నున్నది . ఆయన మాది ఆయన రూపమును పొందియున్నది . ఆయన విశ్రాంతి తీసుకొనుచున్నట్లున్నది . ఆయన నవ్వుతూ నా స్థితి చాలా సూక్ష్మముగా ఉన్నదని నేను మరింత పురోభివృద్ధి చెందవలెనని ఆశీర్వదించెను.

ఆయన చెప్పినది."తుమ్ మే ఫలా దరైన్ న నీజ్ హో యి హ పరముల యందు నీవు సుగుణశీలుడవై యుండుగాక.

**28, 31 డిసెంబరు 1930:** రాత్రి కలలో గురూజీ మహరాజ్ ను చూచితిని . అది కాని నాకు ఏమీ గుర్తులేదు. ఆయన నన్ను ఆశీర్వదించుట మాత్రమే గుర్తున్నది.

# 1931 జనవరి

1931 జనవరి దినచర్య పట్టికతో గురువు గారికి ఒక ఉత్తరము.

యిహపరములకు గురువులైన పూజ్యులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక.

మీకు ప్రణామములు అర్పించిన తరువాత నేను విన్నవించునది. 1931 న జనవరి నా దినచర్య పట్టికలో వ్రాసిన నా ఆధ్యాత్మిక స్థితులను మీ ముందుచుచున్నాను. ఎవరో ఒక కవి వ్రాసినట్లు నా స్థితి యీ రోజులలో విధముగా నున్నది. "ఒక పక్షి ఏ విధముగా ఆయన ఔన్నత్యమును చేరుకొనగలదు." యిచ్చట మన ఎగిరే పక్షికి రెక్కలుగాని, ఈకలుగాని లేవు అనగా దైవము ఎన్నో మైళ్ళ దూరమున ఉన్నాడని మరియు ఆయన గొప్పతనము "ఆయన" వైభవము యొక్క ముద్రలు హృదయము మీద ముద్రింపబడినవి." "ఆయన" సర్వ విశ్వమునకు సర్వ సార్వ భౌముడు మరియు యీ అనామకుడు కేవలము ఒక సామాన్య భిక్షకుడు మాత్రమే. ఇక్కడ జహీర్ పర్యాభి యొక్క పద్యము గుర్తుకు వచ్చుచున్నది. పర్షా రాజును పొగడుతూ రచించినది. అది పూర్తి అతిశయోక్తి అయినను అది నా స్థితి మీద తప్పని సరిగా కొంత వెలుగును చూపును. "తొమ్మిది లోకముల కథను అవగాహన దాని పాదముల క్రింద ఉంచును. అందువలన అది క్విజాల్ అర్సలాన్ జీన్లను ముద్దు పెట్టుకొనగలదు" యీ పద్యములో అవగాహన కనీసము గుర్రపు జీనులనైన చేరగలదు. కాని యీ అనామకుని వినయ విధేయతలు "సమయము వచ్చినది (Stage has arrived) కవచమును (Sheild) విడిచి

పెట్టవలయును (Should be given up) "కవచమును విడువవలసిన దశవచ్చినది" కావున విడువ వలయును అను నా స్థితిలో, నా మనసులోని వినయ విధేయతలున్నవి. యిది కేవలము భక్తి గౌరములతో మౌనముగా ఉండవలసిన ప్రదేశము వలె కనిపించు చున్నది. ఎవరో ఒకని ప్రకారముగా - ఎవరో ఒకరు చెప్పినట్లు "యిది రాజుగారి కొలువు కావున యిక్కడ తొట్రుపాటు పనికిరాదు."

ఒక వ్యక్తి తన ప్రియురాలును ఎన్నడూ చూడలేదు. అతను కేవలము ప్రియురాలి అందము, ఆమె ఆకర్షణీయమైన ప్రవర్తన గురించి విని ఆమెను గాఢముగా ప్రేమించెను. కాని ఆ ప్రియురాలు ఊహకందని దూరాతి దూరాన ఉన్నదని మాత్రమే తెలుసు. దాని ఒకే ఒక ఆశమిగిలియున్నది. ఆ ఆశ ఆమెను చూచి పరమానంద భరితుడగుట నిశ్చయము (ముందుగా నిర్ణయింపబడిన విషయము (Destined). యిక ప్రియుడు తన మధుర స్మృతుల ఆవేదనతో ప్రేమబంధముల బిగింపుతో నిరీక్షించును. అతని ప్రియతమ ప్రియురాలు అతనికి అతి దూరాన ఉన్నది. కేవలము ఆమె యొక్క అత్యంత సామీప్యత స్మృతి మాత్రమే అతనికి అందుబాటులో ఉన్నది. యిది యీ అనామకుని పరిస్థితి, యిటువంటిదే భక్తునికి ఉండు స్థితి కూడా. సాధారణ స్థితి కేవలము నీరువలె ఉన్నది. యిక మైకము మాట ఏమిటి? కనీసము మైకము విడిచిన తరువాత ఉండు ప్రభావము కూడాలేదు. నీటిలో కనీసము గాలివలన తరంగములైన సృష్టింపబడును. కాని యిక్కడ ప్రాపంచిక ఉద్యోగ కార్య కలాపములు నిర్వహించనపుడు కూడా చైతన్యము కలుగుటలేదు. యింద్రియములు వాటి వాటి శక్తులు వాటి యధా స్థానములో నిశ్శబ్దముగా కూర్చుని ఉన్నవి. వాటిని సరియైన అదుపులో ఉంచుట వలన పనులు సక్రమముగా పూర్తియగుచున్నవి. ఇంద్రియములు వాటి శక్తుల స్థితి ఎవరో చనిపోయినట్లున్నది. నేను ఎన్నడైన దివ్యజ్ఞానము యొక్క శిక్షణ పొందిన అనుభవము కూడా లేదు. క్లుప్తముగా నేను పూర్తి సున్న (శూన్య) స్థితిలో ఉన్నాను. అనుగ్రహమే మైనప్పటికి యిప్పుడది ఆయనతోనే యున్నది.

**1, 2 జనవరి 1931:** నా పరిస్థితిలో అశాంతి ఎక్కువగా ఉన్నది. (Restlessness)

**3 జనవరి 1931:** అశాంతి చాలా వరకు తగ్గినది. ఒక యోగి, ఒక స్నేహితుడు రాత్రి కలలో కనిపించిరి. ఆ యోగి నాకు తేలికపాటి ప్రాణాహుతి నిచ్చెను.

**4 జనవరి 1931:** పరిస్థితి ఆనందముగా ఉన్నది (Pleasant) అశాంతి బాగా తగ్గినది.

**6 జనవరి 1931**: మధ్యాహ్నము అమితానందాము మనస్సు నుండి హృదయము పైకి దిగివచ్చుట అనుభవించితిని, ఈ అనుభవము 15 నిIIల సేపు ఉన్నది. .

**9 జనవరి 1931**: ఒక భక్తుడు తన గమ్యమును, ఔన్నత్యమును చేరలేడు. అని మనసులో ఒక ఆలోచన వచ్చినది. (భక్తి ఒక్కటే సాధకుని లక్ష్యమునకు, ఔన్నత్యమునకు చేర్చలేదు).

**10, 11 జనవరి 1931:** పరిస్థితి పైన యున్నట్లు గానే యున్నది.

**12 జనవరి 1931**: సాయంత్రము, గోడలు, తలుపులు అన్నియు నా విధేయతను, వైభవమును తెలుపు చున్నట్లు అనుభవము కలిగినది.

**14 జనవరి 1931**: ఒక ప్రదేశములో యిద్దరు ముస్లిం యువకులు ఉన్నట్లు రాత్రి కలవచ్చినది. నేను కూడా అక్కడ ఉన్నాను. అందులో ఒకరు నాకు అత్యంత సూక్ష్మమైన ప్రాణాహుతి నిచ్చెను. కొత్తవారి నుండి యిటువంటి మాయలు (ఎత్తుగడలు) నా దగ్గర పనిచేయ వని నేను గురుమహరాజ్ లో లయమైపోతిని. తాను నజీరునని అందువలన ప్రాణాహుతి నిచ్చుచున్నానని చెప్పెను (అతని అర్ధము కొర్టు నజీరుని కాదని) అది నాకు తెలుసునని సమాధానమిచ్చితిని.

**15 జనవరి 1931**: రాత్రికలలో నేను గురు మహరాజ్ గారి యింటివద్ద ఉన్నట్లు అచ్చట ఒక యోగి నా మీద దృష్టి నిలిపియున్నాడని చూచితిని. నా పరిస్థితి చెవిటి మూగ వానివలెనున్నది. నా స్థితి బాగుగానే యున్నదని, నా ఆరోగ్యమును మెరుగుపరచుకొనవలెనని అతను వ్యాఖ్యానించెను. (అప్పటికి నేను జీర్ణకోశ వ్యాధులతో బాధపడుచున్నాను). అతను గంగా జలములో అన్ని రంగులు కలవనియు, అది ప్రవహించుచున్నదనియు అందులో నా జీర్ణకోశవ్యాధిని కుదర్చగల ఒకరంగు నాలోనికి చొచ్చుకొని పోవుచున్నదని నన్ను ధ్యానము చేయమని అతను చెప్పెను. ఇతరులు ఎవరైనను వ్యాధితో బాధపడుచున్నప్పుడు ఇదే పద్ధతిలో వారిని నయము చేయవచ్చునని ఆయన చెప్పిరి. నీ గ్రంధుల (చక్రముల) సహాయముతో ఆ వ్యాధికి సంబంధించిన రంగును ఆ వ్యక్తిలో పలికి పంపించవలెనని చెప్పిరి. ఆ రంగు ఏ గ్రంధికి చెందినదో ఆ గ్రంధి ద్వారా ఆ రంగును రోగిలోనికి పంపించవలెను. గురువుగారికి ప్రజలు పొగ గొట్టముతో సత్సంగములో కూర్చొనుట, అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించెను. నేను అప్పుడు మేల్కొంటిని ఆ తరువాత మరొక యోగిని కలలో చూచితిని. ఆయనను చూచి ప్రేమ భావముతో అత్యధికముగా విలపించుచున్నాను . ఆయన కూడా నాకు ప్రాణాహుతి నిచ్చినన్ను పొగడెను. బహుశ ప్రాణాహుతి యొక్క వర్ణ రహిత స్థితి చాలా ఎక్కువ విలయస్థితికి సంబంధించినదై యుండ వచ్చు. యీ సోదరుడు కూడా ప్రాణాహుతి యిచ్చును. కాని అప్పుడు కూడా అది అతనికి తెలియదు. తనను తాను మరచి పోవుట ఆ మేరకు సంపూర్ణమైనది . (మాటలు సరిగా గుర్తులేవు కేవలము భావము నుండి వ్రాయుచున్నాను).

**25 జనవరి 1931**: ఉదయం 9 గంటలకు ఒక తేలికపాటి ఆనందము పూర్తిగ నిండిపోయినట్లున్నది . గానము చేయవలెనని ప్రేరణ కలిగినది. యీ పద్యమును పాడుచుంటిని--

“యీ శరీరము బూడిదకానంతరవకు , హృదయము చనిపోవనంత వరకుకలలో కూడా ప్రియురాలి మోము కనపడదు.”

ఢిల్లీలో గురువుగారు హాజరైన ఒక వివాహ బృందముపై దివ్యానందమ ఎడతెరపు లేకుండా దిగివచ్చుచున్నదని ఒక ఆలోచన వచ్చినది . ఆ ఆనందము యొక్క ప్రభావము నా మీద కూడా

పడుచున్నది. రోజంతయు పరిస్థితి పై విధముగానే యున్నది . కలలో ఒక యోగిని రెండుమార్లు చూచితిని. అతని నుండి దివ్యానందమును పొందితిని . ప్రాణాహుతి ప్రభావమైన ఆఆనందము వలన కలలో క్రింద పడిపోయెడివాడిని . యీ స్థితిలో నిరంతరము దివ్య తరంగములు . గురువు గారి నుండి దిగివచ్చుచూ నా హృదయములోనికి ప్రవేశించు చున్నట్లు నేను అనుభవించెడివాడిని . పైగా ఆయన (గురువు గారు ) ఎవరికి ప్రాణాహుతి యిచ్చినను మా ప్రదేశములో నా వంతు (వాట) నాకు వచ్చెడిది. అది సంపూర్ణ లయ వస్థ పొందినప్పుడు మాత్రమే సాధ్యమగును. రాత్రి ఒక గౌరవనీయులైన యోగి నాతో ఉన్నట్లు కలవచ్చినది. ఆయన నాకు ప్రాణాహుతి నిచ్చెను. దీనికి మించి నాకు ఏమియు గుర్తులేదు.

తేది: 12.2.1931

పూజ్య గురూజీ మహరాజ్ వారి ఉత్తరము.

ప్రియమైన సోదరా! నీకు ఆశీస్సులు నీ ఉత్తరము చేరినది. మరొక యోగితో నేను ఓరాయ కు వెళ్ళితిని. నిన్ననే తిరిగివచ్చి తిని. నీవు పేర్కొనిన స్థితులన్నియు ధన్యవాదము లర్పింపదగినవే. ఇది సంపూర్ణ వైరాగ్యముయొక్క లయస్థితి (శూన్యతయొక్క అంతము, శూన్యము అంతమైపోవుట) యొక్క ఆశీర్వాదము. దీని తరువాత దైవము అనుగ్రహిస్తే అమరత్వపు ఆనందము ప్రసాదింపబడును. అది ఆ ఘనమైన గంభీరమైన ఆలయము నుండి నీకు ప్రదానము చేయబడును. యొక్క అనుభవము చాలా గంటలున్నది. రోజంతయు ఆ అనుభవము ఉధృతముగా లయ వస్థ లో నీ స్థితి ప్రమాణముల మీద ఆధారపడి అమరత్వము ఉన్నది. అది మూగ చెవిటి స్థితివలె ఉన్నది. ఆనందము ప్రసాదింపబడును. నీ కలల విషయము లో ఏ విధమైన విశదీకరణలు యివ్వవలయును? ముఖ్యమైన విషయము మన లక్ష్యము (గమ్యము). యిప్పటి యీ సూచనలన్నియు తగినవిగానే యున్నట్లు తలంచబడినది. (యీ సూచనలు సాధన పురోగమనమునకు చాలినంతగ ఉన్నవి) వివరముల జోలికి పోకుండ సమయము ఆదా చేయబడినది. నీ స్థితులను వేరు వేరుగా విశదీకరించుటకు కాలము ను వృధా చేయలేదు. మిగిలినది సరిగానే యున్నది. (బాగుగానే యున్నది) దైవము సంకల్పించిన నేను మెయిన్ పురిలో 15 నుండి 17 ఫిబ్రవరి వరకు ఉందును. అచ్చట నుండి ఈటా వెళ్ళేదను. అచ్చట వార్షికోత్సవము 20 - 22 వరకు జరుపబడును. అందరికీ ఆశీస్సులు. వినమ్రతతో

రామచంద్ర. ఫతేఘర్ నుండి

1931 ఫిబ్రవరి దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరము రహ పరములకు పూజ్యగురువులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక మీకు ప్రణామములు ఆచరించిన తరువాత నేను చెప్పుకొనుటకు అర్ధించునది. క్రిందటి నెల నా దినచర్య పట్టికలో పేర్కొనిన నా ఆధ్యాత్మిక స్థితులను మీకు వ్రాయుటకు ప్రయత్నించు చున్నాను. నా పరిస్థితిని మాటలలో చెప్పుటకు కాని వ్రాయుటకు కాని సాధ్యముకాదు. అయినప్పటికి నా బుద్ధితో గ్రహించగలిగిన దానిని మీ ముందుంచు చున్నాను. బహుశ నా స్థితి - "ఏమీ లేని సున్న" అని చెప్పిన బాగుండునేమో. యిప్పటి నా పరిస్థితి యించుమించు ప్రారంభములో ఉన్న స్థితి మాదిరిగానే యున్నది. దీని అర్ధము నా సందర్శనముల అనంతరము నేను మరల ఎచ్చటి నుండి బయలు దేరితినో అచ్చటికే తిరిగి వచ్చితిని . నేను చెప్పుకొనకపోయినప్పటికి నా పరిస్థితి కొంచము నిరాశగయున్నది . నిరుత్సాహముఆలోచనలో లోతుగా బలముగా పాతుకు పోయి నా ఆంతరంగిక శక్తులను స్థితిని పూర్తిగ మరచిపోవునట్లు చేసినది . భౌతికముగా అనుభవములోనికి వచ్చిన విషయ ములు నా అంతర్ దృష్టి నుండి అదృశ్యమై పోయినవి . శాపము వలన తన శక్తులను తానే మరచిపోయినటువంటి స్థితి సృష్టింపబడినది. పైకిలెమ్ము,యిది నా ఆజ్ఞ అని శాసించెడి సాహసము గలదిగా నా స్థితి ఒకప్పుడు ఉండెడిది.యిప్పుడు నా స్థితి యిది దైవాజ్ఞ పైకి లెమ్ము అనుటకు గూడ భయముగాఉన్నది . ప్రతి విషయము గురువుగారి ఆధీనము . ఆయన సంకల్పముచే నియంత్రించబడును . నేను పాపాత్ముడనని భగవంతుడి నుండి చాలా దూరము చేయబడి నవాడినని, అనాధనని భావింతును . నేను మరో ప్రపంచమునకు కావలసిన వాటిని పేటిని సముపార్జించుకొనలేదు . పరమార్ధమును సంపాదించుకొనుటకుఎటువంటి శ్రమనుపడలేను. ఆ విధముగ పరిపరి ఆలోచించి నా పరిస్థితిని గురించి, ఏడ్వవలె ననిపించును. జీవించి యుండగానే మరణము యొక్క ఆనందమును అనుభవించుచున్నాను . పూర్తిగా బుద్ధిహీనుడనయి పోయితిని. రామాయణములో తులసిదాసు గారు రచించిన పద్యము నాకు వర్తించును.

"కాళ్ళులేని వాడు నడచును . చెవిటి వాడు వినగలడు చేతులు లేని వాడువివిధ రకముల పనులు చేయగలడు నా అంతరంగిక స్థితి ఒక విధమైన ఉత్సుకతతో కూడిన అపనమ్మకము , స్థితి కాని స్థితి , నీచమైన ఆలోచనలు , ఉద్వేగములు ఉత్పన్నమైనప్పటికి నాలో ఏ విధమైన మార్పును తీసుకువచ్చుటలేదు. మరొక విధమైన మార్పు కూడా అనుభవమునకు వచ్చుట లేదు . గంగానదిలో చెత్త చెదారము తేలియాడునప్పటికి ఆ జలము యొక్క అత్యంత పవిత్రత వలన అవి ఆ నీటిని ఏ విధముగా మలినపరచుటలో విఫలమగునో అదే విధముగా నా ఆలోచన స్థితి ఉన్నది . అంతరంగము లోపల ఉన్నదే బయట విశ్వములోని ప్రతి అణువు నందు కనుపించు చున్నది . బయటి స్థితిని చూచుట వలన అంతరంగిక స్థితి తెలియును. ఇప్పుడు మీ దయ వలన బుడగ నేత్రములు నీటి యొక్క ఉపరితలమును గాంచగలిగినవని కనుగొంటిని.

**1 ఫిబ్రవరి 1931**: రాత్రికలలో గురూజీ మహరాజ్ ప్రాణాహుతి యిచ్చిరి. ప్రేమ ప్రభావములో నేను ఏడ్చుచున్నాను. నీవు తట్టుకొనలేక పోవుచున్నావు. (భరించలేకపోవుచున్నావు) అని వ్యాఖ్యానించిరి ఎవరో. కలలో గురు మహరాజ్ గారితో నేను ప్రతిరోజు వెన్న తింటిని అని చెప్పిరి. కలలో ఎక్కువ భాగము మరచిపోతిని. రాత్రి అంతయు ధ్యానస్థితి నెలకొనియున్నది..

**7 ఫిబ్రవరి 1931**: నేను మీతో కలసి గురుమహరాజ్ యింటి వద్ద ఉన్నట్లు కలవచ్చినది. గురుమహరాజ్ నాకు ప్రాణాహుతి యిచ్చి యింటిలోనికి వెళ్ళిపోయిరి. ఎవరైన వచ్చినట్లయిన వారిని వేచి ఉండమని చెప్పమని నాకు ఆదేశించిరి.తొందరలోనే ఒక స్ఫురద్రూపి వచ్చెను. అతనికి ప్రాణాహుతి యిచ్చితిని. అంతమాత్రమే గుర్తున్నది.

**10 ఫిబ్రవరి 1931:** రాత్రి అనేకమైన కలలు వచ్చినవి. కాని అన్నియు మరచిపోతిని. ఒకరు ఎవరో నా తురీయ అవస్థ ప్రారంభమైనది అని చెప్పినది మాత్రమే గుర్తున్నది.

**13 ఫిబ్రవరి 1931:** లక్నో వెళ్ళుచుండగా రైలులో ఉదయము గం. 7.30 ని.లకు ప్రతి బింబించు స్థితి ఒక ఉన్నత స్థాయిని చేరుకున్నదని, కాని పరిస్థితి అవగతము కావడము లేదని (బహిర్గతము, అపావరణము, తెలియుట) ఒక భావము కలిగినది. సత్సంగములో కూర్చుండినట్లయిన అది తొందరగా తెలుపబడి యుండెడిది. లక్నోలో మధ్యాహ్నము 2 గంటలకు నా పరిస్థితిలో ఒక రకమైన మతిమరుపు అనుభవములోనికి వచ్చినది.

**14 ఫిబ్రవరి 1931**: రాత్రి ఒకయోగి నాకు ప్రాణాహు యిచ్చుచునట్లు నాకు కలవచ్చినది. కొంతసేపు ప్రాణాహుతి యిచ్చిన తరువాత అతనికి నా యందు అమితానురాగము వలన ప్రాణాహుతి ఎక్కువ యిచ్చినట్లు, అదృష్టవశాత్తు అతను దానిని గమనించెను. లేకున్న నేను మరణించి యుండెడి వాడిని అని వ్యాఖ్యానించెను. రోజంతయు నా పరిస్థితిలో మతిమరుపుతనము మార్పు లేకుండా ఒకే విధముగా ఉన్నది.

**18 ఫిబ్రవరి 1931**: మధ్యాహ్నము నిద్రలో నేను ఒక యింట్లో ఉన్నట్లు కలవచ్చినది. ఒక వ్యక్తివచ్చి కోర్టులో పనిచేసే నా స్నేహితుడొకనిని పిలుచుచున్నాడు. అతను ఏమి చేయవలెను అని నేను ప్రశ్నించితిని. దానికి అతను తాను హజరత్ బాఖీ బిల్లా నుండి గొప్ప ఆనందమును పొందిన పిమ్మట వచ్చితినని అందువలన అతను నాతో మాట్లాడనని చెప్పెను. అతను అబద్ధము చెప్పుచున్నాడని నా మనసులో నుండి ఒక స్వరం పలికినది. ఎందువలననగా హజరత్ బాఖీ భిల్లా నుండి నాకు ప్రాణాహుతి వచ్చుచున్నది. ఆ ప్రాణాహుతి ఆనందము నన్ను నా మంచముపై చేయి ఎత్తున గాలిలో నిలబెట్టినది. ఆ తరువాత నాకు మరియు మెలకువ వచ్చినది. అదే రాత్రి ఒక యోగి నాకు, మరి కొంతమంది నాతోటి శిష్యులకు ప్రాణాహుతి యిచ్చుచున్నట్లు నాకు కలవచ్చినది.

**20 ఫిబ్రవరి 1931**: నేను కోర్టులో ఉండినట్లు కల వచ్చినది. నా భౌతిక శరీరము ఎరుక లేనంతగా నా స్థితిలో మునిగిపోయితిని. (నిమగ్నమైపోతిని.)

**21 ఫిబ్రవరి 1931**: సాయంత్రము 4 నుండి 6 గంటల వరకు మంచి నిమగ్నత అనుభవించితిని. మనసు నుండి ఆనందము దిగివచ్చుచున్నట్లు అనుభవము కలిగినది.

పతేఘర్ పూజ్య మహాత్మారామ చంద్రాణీ నుండి 10 మార్చి 1931 : తేదీతో ఉత్తరము

ప్రియమైన సోదరా! భగవంతుడు నీ ఆయుర్దాయమును పెంపొందించుగాక (వృద్ధి చేయుగాక) నీ ఉత్తరము సంతోష వార్తలను గొని తెచ్చినందుకు భగవంతునికి ధన్యవాదములు నీ ఇంతకు ముందు ఉత్తరములకు జవాబు (ప్రత్యుత్తరము) తరువాత వ్రాయవచ్చునని కొంతకాలము నిలిపివేసితిని. గమనించవలసిన ముఖ్య విషయమేమనగా నీ ఉత్తరములో ప్రతి వాక్యము చివర కొంత భాగము సమాధానమిచ్చుటకు సరిపోవును. ఇదే విషయము నీ దీనికి ముందు ఉత్తరములో గమనించితిని. ప్రశ్నలలోనే సమాధానముకల ఉత్తరములకు జవాబిచ్చుట కష్టము.

ప్రారంభించకముందు ఉన్న పరిస్థితే యిప్పుడు కూడా అదే విధముగా ఉన్నది. ఇది “అతనే ఆది, అతనే అంత్యము” అను విధముగానున్నది. ఆత్మ ఎక్కడి నుండి బయలుదేరినదో (ప్రారంభమైనదో) మరల అక్కడికే తిరిగి వచ్చినది. దీనిని వివరించి వ్రాయవలెనన్న ఒక పెద్ద గ్రంధమగును. మరియు పూజ్య భావము కూడా నన్ను వ్రాయుటను నిరోధించుచున్నది. ఎందువలననగా ఇది దైవ రహస్యము , ఆత్మను మానవ శరీరములో ప్రవేశపెట్టడము తోనే అన్ని లక్షణములు, భావములు.జ్ఞానమునకు సంబంధించిన శక్తులు, ఇంద్రియ శక్తులు, అన్నియు అత్యంత పరిపూర్ణ . స్థితిలో సహజముగానే దానిలో అంతర్గతమైయుండును. విశ్వం ఆవిర్భావ సందర్భములో భావోద్వేగములు ఉదయించినవి. ఆత్మ యొక్క దృష్టి పదార్ధముపైపు మరలుట కొనసాగినది. సమతుల స్థితి చెదిరిపోయినది. అన్ని ఉద్వేగములు సమసిపోవు నంతవరకు అంతరంగిక పరిస్థితులలో మిత స్వభావము లేకుండాపోయినది.

నిద్రాణమైయున్న మానసిక ఉద్వేగములను ప్రాణాహుతి మరియు ఆనందముల సహాయములతో ఇప్పుడు గురువులు మరల కార్యరూపములోనికి తీసుకొని వచ్చిరి. మన శ్రేణికి చెందిన ఆధ్యాత్మిక శిక్షణా పద్దతిలో ఆధ్యాత్మిక మైకము (మత్తు-తన్మయత్వము) నుండి ప్రారంభించి, ఆ తన్మయత్వము యొక్క దశలన్నియు పూర్తయిన పిమ్మట, అభ్యాసిని తిరిగి ఆధ్యాత్మిక మార్గమునకు (సులూక్) తీసుకొని వత్తురు. అప్పుడు ఆధ్యాత్మిక పథములోనికి (సులూక్) దశలన్నియు. పూర్తి చేయుదురు. ఇది ఒక్కటే చివరి అత్యంత ఉన్నత ఆధ్యాత్మికత. ఆధ్యాత్మికత యొక్క పరాకాష్ట మానవ హృదయములలోను, ఆశలలోను ప్రారంభములో నెలకొనియున్న వింత స్వభావస్థితి యిప్పుడు వచ్చును. మధ్యస్థముగ ఉన్న స్థితులు అలలు వంటివి. (కెరటములు) ఆ కెరటముల నుండి ప్రశాంతత అనునది ఏమిటి, దాని స్థానము తెలిసికొనలేము. ఇప్పుడు యదార్ధముగా మనిషి ఒక మనిషి రూపములోవున్నాడు. దీనికి పూర్వం

అతను మానవ రూపములో ఉన్న జంతువు. ఎప్పుడు యదార్థము (సత్యతత్వము - reality) అలల రూపములో కనుగొననుగు? యిచ్చట బయలు దేరుట (start) చేరుకొనుట(reach) అనునవి ఉండవు. "ఏమి ఉన్నదో అది ఉండును" బలహీనతలు, ఉద్రేకములు, భావోద్వేగములు అన్నియు అసంపూర్ణ స్థితిలో ఉండును. పరిపూర్ణ స్థితిలో, అలల యొక్క మరియు భావోద్వేగముల జాడవుండదు. అన్ని గుణములు పరిమిత స్థితిలో ఉన్నప్పుడు ప్రశాంతత ఉండును. ఇటువంటి స్థితి కోరికలలో కూడ కోరికలు లేని స్థితి హృదయము శూన్యమైనప్పుడు (ఖాళీ అయినపుడు) లేదా సంతృప్తి ఉపశమనము పొందినప్పుడు నెలకొనును. ఏదైన పని చేయునప్పుడు చివరలో హృదయము విసుగు చెందినట్లుండును. (మార్పు లేని ఒకే ఒక స్థితి (monotonous) అనగా అది "ఉప్రామ్" కులోబడినది అగును, ఆ విసుగుదల స్థితి సత్యతత్వము కొరకే అయిన మంచిదే, అది ప్రాపంచిక విషయముల కొరకే అయిన మంచిదే, అప్పుడు కూడ అది ప్రోత్సాహకరమైనదే. సంతోషించదగినదే ఎందువలననగా దాని తరువాత మరొక సారిఆరోహణ కార్యక్రమము ప్రారంభమగును. (ఊర్ధ్వగతి) దైవ పథంలో ప్రయాణించు వారి సాధన యిది.

పైకి లెమ్ము ఇది నా ఆజ్ఞ అనునది మధ్యస్థ స్థితి. అది పూజ్యభావమునకు వ్యతిరేకము. ఎందువలన ననగా కేవలము ఒక నియమశీలుని దివ్యపురుషునిగా పేర్కొనడము అణ్వేషకునికి అమర్యాద. అది సత్యమునకు కూడ వ్యతిరేకము. అయినప్పటికి దైవాజ్ఞతో పైకి లెమ్ము అను స్థితి. నిజమైన సరియైన స్థితిని సూచించును. ఒక అణ్వేషకునికి అత్యంత ఉన్నతమైన దైవభక్తి, శ్రద్ధ, సంతృప్తి కలిగియుండుట ఆనంద దాయకము. అది "ఇది నా ఆజ్ఞ పైకి లెమ్ము" అను స్థితియొక్క ఫలితము, అనంతర పరిణామము, కాని దీని ముందు స్థితి యందు పూజ్య భావమున్నది. అది ఆత్మ సామీప్యత యొక్క సాహచర్యము యొక్క సంతోష వార్తను తెలుపును. ఆత్మ యొక్క సామీప్యత సాహచర్యములో ఆ మార్గములో స్థిరపడే పురోగమించిన వాడు ఆత్మ ప్రకాశముతో ఆశీర్వదించబడును, ఆత్మ ప్రకాశము, ఆత్మ క్షణములు ఆ రెండూ వేర్వేరు ప్రపంచములు. ఆ రెండింటికి ఒక ప్రపంచమునకు మరో ప్రపంచమునకు ఉన్నంత బేధము. హనుమాన్ జీ యొక్క వినయవిధేయత గుర్తు తెచ్చుకుని ఆనందించని వారెవరు? ఎవరైన అతని శక్తిని గుర్తు తెచ్చినప్పుడు మాత్రమే ఆయనకు ఆయన శక్తి గుర్తుకు వచ్చెడిది. మామిడి ఫలమును భక్షించుట మన లక్ష్యమా? లేక చెట్లను ఆకులకు లెక్కించుట మన లక్ష్యమా? నిరుత్సాహపుటాలోచనలు ఎన్ని వచ్చిననూ డంబములు పలుకుతారు ఎంతో మంది సాధించలేని దానిని ఒక ఆధ్యాత్మిక సాధకుడు సాధించినట్లుయిన అది గొప్ప ఘనకార్యము కాదా? ఒక సేవకుడు తన యజమాని ఎదుట, వెనుక కూడ తన శక్తి సామర్థ్యముల గురించి గొప్పలు చెప్పుకుంటున్నప్పుడు ఆ యజమానికి ,ఎంత బాధ కోపముగ ఉండును. అతని అతిశయము(గర్వము) అక్రమ ఆక్రమణల కారణముగ అతనిని పదవి నుండి తొలగించవచ్చు. మరొక సేవకుడు తన నిరంతర సామీప్య, సాహచర్య సేవల వలన తన యజమాని తన సర్వ అధికారములను సేవకునికి

వప్పగించునంత ప్రభావము (పట్టు) తన యజమాని మిద కలిగి యుండవచ్చు. ఆ సేవకుడు ఆ శక్తులనుపయోగించు నపుడు ప్రతి కార్యమును తన యజమానికి అర్పించి చేసిన యెడల, ఆ యజమాని హృదయములో సేవకుని మీద అపనమ్మకము ఏర్పడు అవకాశము ఎన్నడూ తల ఎత్తదు. తన రాజరికమునకు ఎన్నడూ భంగము ఏర్పడునని తలంచడు. అందువలన యజమాని తన అధికారములను సేవకునికి వప్పగించిన తరువాత అతనిని పదవి నుండి తొలగించడు. తాను పాపాత్ముడనని భావించి ఆ పాప భావమునకు పశ్చాత్తాప కెరటమునకు తలవంచుట మానవ మర్యాద యొక్క పరాకాష్ట (గీటురాయి) పైగా యిది ఒక ప్రత్యేకమైన ఆశీస్సు. మరియు దైవానుగ్రహము నీ పరిస్థితికి నీవు తరచు దుఃఖింతునని వ్రాసితివి. నేతి భక్ష్యములు తినిపించినప్పుడు ఏడ్చుట. ఎండిపోయిన పప్పుదినుసులు నెమరు వేయు నప్పుడు ఆనందించుట చాలా జాలిపడవలసిన విషయము. ఆ పరిస్థితిని భీజదగ్ధ మందురు. దీనివలన బానిసత్వము తొలగి మోక్షము వచ్చును. ఈ పరిస్థితిలో ఏడ్చుట తెలివి తక్కువ తనము. (మూర్ఖత్వము) అజ్ఞానము ఈ భగవదనుగ్రహమునకు (ఆశీస్సులకు) ఏ విధముగా దైవమునకు ధన్యవాదము లర్పించవలెను? అందువలన యీ అపనమ్మకమును, తెలివి తక్కువ తనమును తొలగించుము. లేకపోయినట్లయిన యిది భగవంతుని అనుగ్రహమునకు కృతఘ్నుత యగును. అప్పుడు నీ అంతట నీవే జీవన్మరణ స్థితి నుండి ఆనందమును పొందుచున్నానని వ్రాయుదువు (జీవించి యుండగానే మరణించుచుండుట అను స్థితి) యీ పరస్పర విరుద్ధ వ్రాతలకు అర్థమేమి? ఆత్మయొక్క పొలిమేరలను (సరిహద్దులను) తాకుట స్థితి కాని స్థితి యొక్క లక్షణము. కాని, నీవు యిప్పుడు స్థితి కాని స్థితియందు చిక్కుకొనిపోయితివి. ఈ స్థితి కాని స్థితులు సారూప్యము కలవి. దయామయుడైన భగవంతుడు యీ స్థితిని కూడా సృష్టించును. ఫిబ్రవరి 7 కల బహుశః హుక్కా గురించి అయి ఉండవచ్చు. అది దానికంటే వేరు ఏమికాదు. ఫిబ్రవరి 15 కల చాలా తేటతెల్లము (Self explanatory) దాని ఏ విధమైన వివరణ అక్కరలేదు . మిగిలిన కలలన్నియు సాధారణము. సామాన్యము అయినవి. వాటికి వివరణ అవుసరములేదు. పిలలకు ఆశీస్సులు అందరికి వందనములు ఉతరము లనియు పంపివేయుట జరిగినది . చిరునామాలు తెలియని వారికి ఉత్తరములు వ్రాసి పెట్టితిని.

ఆశీస్సులు.

రామచంద్ర, ఫతేఘర్ నుండి

1931 మార్చి దినచర్య పట్టికతో ప్రశిక్షకునికి ఉత్తరము.

గౌరవనీయులైన సోదరునకు

తగిన ప్రణామముల తరువాత నేను విన్నవించునది . మీ అత్యంత దయానుగ్రహము వలన స్థితి , స్థితి కాని స్థితుల ఆలోచన , భేదము తొలగిపోయినది.యిప్పుడు ఆ స్థితిని "ఏమి ఉన్నదో అది ఉన్నది " అని

వివరించవచ్చు. నేనువివేకము కలవాడిని కాను, లేక ఉన్మాదిని కాను . అచ్చట వియోగము లేదు . కలయిక (సంగమము)లేదు. బంధము లేదు. బంధ విముక్తి లేదు. ఒంటరి తనము లేదు,సమావేశము లేదు, “ఏదియూ దాగియుండనూ లేదు , ప్రత్యక్షమూకాదు”. ఇదియిప్పటి నా పరిస్థితి . హద్దు, హద్దులేని తనముల ఆలోచన నా హృదయము నుండి అదృశ్యమై పోయినది . కాలము, కాలము యొక్క కొలత కేవలము ఊహ్ మాత్రమే అది నాకు ఏ మాత్రము అర్థమగుట లేదు . భూత, భవిష్యత్,వర్తమానములు సాధృశ్య రూపములు దీనిని బట్టి నా కార్య రంగము (నేను పనిచేయు స్థలము ) సమావేశ స్థలము (Rendezvous) దేశ కాలాతీతమైన ఒక బిందువు అని నిర్ణయమునకు వత్తును . నిజముగ అట్టి బిందువు యొక్క దృశ్యముఒక సెకను కాలములో ఒక భాగము కనబడినప్పటికి దానిని మాటలలో కాని,వాక్యములలో కాని వెల్లడి చేయలేము . అది సమస్థితి . (Balanced) అది బంధముల నుండి విముక్తి పొందు స్థితి . ఓర్పు, సంతృప్తి, అనుభవించుచుంటిని మరియు పరాధీన స్థితి , ఆత్మార్పణ ఉధృతముగా ఉన్నది.

నేను ప్రతి ఒక్కరిని భగవంతుని సేవకునిగా భావింతును. ఎవరైన ఐశ్వర్యవంతుడు హోదాగల వ్యక్తి అయినంత మాత్రమున ఏ విధమైన ప్రత్యేకత చూపించను. మహారాజు, పేదవాడు, ఫకీరు, వీరు ముగ్గురు నాకు ఒకటిగానే కనుపింతురు. ఒకరు గవర్నరు అయినంత మాత్రమున నా హృదయము అతని వైపు మరలదు. ఈ స్థితి నాకు గత నెల నుండి అనుభవములోనికి వచ్చినది. ఇప్పుడే నా ఆధ్యాత్మికత ప్రారంభమైనదని నా హృదయము తెలుపుచున్నది. ఢిల్లీ యింకను చాలా దూరమున్నది

**1 మార్చి 1931**: ఆలీఘర్ లో ఉదయము నేను పూజలో లేనప్పుడు నా మనసులో నుండి ఒక ఉన్నత స్థానము నుండి ఒక ప్రవాహము బయటికి పోవుచున్న భావము కలిగినది. దానిని గురించి ఆలోచించగా ఆలీఘర్ లోని ఒక సన్యాసికి ప్రాణాహుతి దానంతటదే వెళ్ళుచున్నట్లు తెలిసినది. ఆలోచన ద్వారా విచారించగా అతను ఆలమ్ కబీర్ లోతులలో మునిగిపోయినట్లు తెలిసినది. (Macrocosmos) నేను యిది వరకే ఆ స్థితిని అధిగమించితిని. ఆయన ప్రేమ నిజమైనదని తెలిసి నాకు ఆనందము కలిగినది.

**3 మార్చి 1931**: రాత్రి కలలో గురూజీ మహారాజ్ ను మరొక దివ్యపురుషుని చూచితిని. నేను కల మరచి పోయితిని. వారిద్దరు కూడా నాకు ప్రాణాహుతి యిచ్చిరని నా స్థితిలో ప్రతిబింబించినది.

**5 మార్చి 1931**: మధ్యాహ్నము నేను కాలపరిజ్ఞానము (Cognition of Time) మరచి పోయితినని అనుభవము కలిగినది. పరిస్థితి సమతుల స్థితి (Balanced). నేను పరిమితము, అపరిమితముల కతీతము అని భావము కలిగినది

**10 మార్చి 1931**: కొంతమంది ఫకీరులు ఒకచోట గుమిగూడినట్లు రాత్రి కల వచ్చినది. వారందరికి గడ్డములు ఉన్నవి. నేను కూడా అక్కడ కూర్చుని ఉన్నాను. ఒక వ్యక్తి నా కుడి ప్రక్కన కూర్చుని ఉన్నాడు. మరొకరెవరో అతను జనకమహారాజు అని చెప్పెను. ఒక చిన్న దేవాలయము, ఒక తెల్లని బంతి

ఉన్నది. ఎవరో ఒకతను ఆ బంతిని రెండుగ పగులగొట్టెను. దాని నుండి కొంతమంది ఫకీరులు బయటికి వచ్చిరి. అందులో ఒకరు సృష్టి యీ విధముగానే సృష్టింపబడినదని వ్యాఖ్యానించెను

**24 మార్చి 1931**: మా యింటిలో యిక ఎంత మాత్రము ఉండకూడదని కాని ఏదో ఒక ఏకాంత మూలలో కూర్చొని దైవ స్మరణ కావించుకొందునని నిర్ణయించుకొన్నట్లు రాత్రి కలవచ్చినది . మా యింటి నుండి బయటికి వచ్చి ఒక ప్రదేశములో కూర్చొని ధ్యానము చేయ ప్రారంభించితిని . సమాధి పరిస్థితి మరియు లయ వస్థ అనుభవము లోనికి వచ్చినవి. నేను ఎప్పుడైన పడిపోవు చుండిననన్ను పడిపోవనీయకుండా ఎవరో పట్టుకొనుచుండిరి. ధ్యానము తరువాత మా యింటిలో కూడా ఇది సాధ్యపడును , అని ఆలోచన వచ్చినది. అటువంటప్పుడు యింటిని ఎందుకు విడిచి పెట్టవలెను. ఆ తరువాత మెలకువ వచ్చినది.

మేధావులు సమాధికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చిరి . అది సర్వ కార్యకలాపముల లక్ష్యమని కూడా కొందరు పేర్కొనిరి. వారు సత్యతత్వమును గమనించలేదు. మనము “సత్యము” అని పలికిన ప్రవాహము సున్నితము, మృదువుగ ఉండును. కాని మనము “సమాధి” అని పలికిన “ధి అను దానిలో ఒత్తిడి ఉన్నది. అనగా ఆ మాటలోనే హెచ్చు తగ్గులు , ఎగుడు దిగుడులు ఉన్నవి . ప్రకృతిలో హెచ్చు తగ్గులులేవు. ఈదుట మునుగుట అనునవి వేర్వేరు విషయములు . నదిలో ఈదుట మనకు తెలుసు . నేలమీద ఈదుట మనము మొదట నేర్చు కొనవలెను . ఆ తరువాత మునుగుట, నీవు సమాధి స్థితిలో నీటిలో మునగవలెనన్న 'ధి'లో నున్న హెచ్చు తగ్గులు నీవు పూర్తిగా మునుగుటకు వీలు పడనీయదు . నా పద్ధతిలో సమాధి అను మాటకు అర్థమిచ్చెదను . దానిని యీ విధముగా చెప్పగలను . “సమ+ఆధి” సమ అనగా సమతులము - సమస్థితి (Balanced) "ఆది” మొదట ఉన్న అనగా మొదట ఆదిలో ఉన్న పరిస్థితి. i.e. మనము యిక్కడికి మొట్ట మొదటి సారిగ వచ్చినపుడు అని అర్థము . యిప్పుడు దానిని ఉపయోగించుటకు మనము “ఆధి” అను మాటను “సమ” అను మాటకు అతికించవలయును. మనము యీ విషయమును కూడా మన ప్రయత్నమునకు లాభదాయకముగ చేసితిమి . అందువలన "ఆధి” “సమ” స్థితికి పోవుటకు సాధన మగును (Instrument)

ఇప్పుడు నా అనుభవమును తెలిపెదను. అది మనిషి తిమ్మిరెక్కిన స్థితిలో మేల్కొనుట. వంటిది. యీ తిమ్మిరి స్థితి తెరవెనుకనుండును మరియు కార్యక్రమము నిరాటంకముగ కొనసాగును . మరొక మాటలో అది స్పృహలేని స్థితిలో స్పృహ యిట్టి స్థితిలో ఉండిన వ్యక్తి దైవకార్యమును తన స్వీయ కార్యమును (ప్రాపంచిక వ్యవహారమును) అత్యంత చాక చక్యముగ నిర్వర్తించగలడు. నా అభిప్రాయములో యీ స్థితి కొరకు దేవతలు కూడా ఆరాటపడెదరు . కాని అది మానవుల వంతుకు మాత్రమే దక్కును దానికి పైన ఏమి ఉన్నది , దానిని కేవలము మౌనము మాత్రమే వర్ణించగలదు . దాని తరువాత ఒకటి ఉన్నది. దానికి నేను మౌనము (నిశ్శబ్దము Silence) అను మాటను ఉపయోగించినట్లయిన అది “సత్యవస్తువు" నకు అపచారము అగును (ధూషణ). ఆకలిలో మరణించుట దైవత్వము కాదు.

# (1931 ఏప్రిల్)

1931 ఏప్రిల్ దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరము యిహపరములకు పూజ్య గురువులైన మీరు చిరకాలము వర్ధిల్లుగాక.

మీకు ప్రణామములు ఆచరించిన తరువాత 1931 ఏప్రిల్ నెలలో నా దినచర్య . పట్టికలో వ్రాసిన నా స్థితులను మీకు విన్నవించెదను . వర్షఋతువులో గాలివీచుట తగ్గినపుడు అది వర్షము వచ్చుటను సూచించును. నిజమునకు గాలివీచుట ఆగిపోదు. కాని దాని మందగమనము (తక్కువగా వీచుట) గాలి స్థంబించి పోయినదని భావింతురు . అట్టి స్థితి దైవ సృష్టికి అత్యంత లాభదాయకము . ప్రతి వస్తువు నూతనముగా పచ్చదనము పొందును . త్రిగుణాత్మకమైన మూడు భూతములు దాని నుండి జీవమును పొందును. అందువలన గాలి స్థంభించి పోవుట (ప్రజలు అనుకొను విధముగ ) నూతన జీవమునకు సహాయకారి. యిట్టి స్థితియే యీ అనామక భక్తుడి మీద చాలా కాలము ప్రబలియున్నది . ఆ తరువాత పరమానందము కుండపోత వర్షమువలె ప్రారంభమై అనుక్షణము కొనసాగుతున్నది . శరీరములోని ప్రతి అణువు దాని నుండి నూతనత్వము పొందుచున్నది . విరామ క్షణములలో నేను పూర్తిగ ధ్యానములో ఉన్నప్పుడు లయ స్థితిలోనికి గొనిపోవునంత ఉధృతముగా

ఆనందము దిగివచ్చుట అనుభవింతును . లేకపోయినట్లయిన అనుక్షణము ఒకమృదుపైన ఆనంద స్థితిని అనుభవింతును . అది నాకు అద్భుతమైన నూతనత్వమును యిచ్చును . (తాజాతనము Freshness) హృదయము ఆనందమును అనుభవించలేనిస్థితిలో ఆ స్థితి యొక్క ఆనందానుభావమును అనుభవించును . నాకు అర్థమైనంతవరకు ఇది పెద్దలచే చెప్పబడిన “శాశ్వతానందము”గా పేర్కొనబడిన “తన్మయత్వము” Intoxication). మైకము యొక్క ప్రారంభము . పరమాత్మతో సంబంధ మేర్పడినదనిభావము కలుగుచున్నది . (సత్త - సత్యతత్వము) శరీరపు పొరలు ఆత్మ ప్రకాశమును కనుపించునట్లు చేయునంతగా శుభ్రము చేయబడినది.

నేను ఏ పనిచేసినను అది భగవంతుని నుండియే అని భావించు (యీ పరిస్థితి కొంతవరకు ప్రబలి యున్నది), క్రమక్రమముగా ఇప్పుడు ఎవరు చేయుచున్నది, ఎవరి నుండి వచ్చుచున్నది. తెలియనంతవరకు అలవాటుగా మారిపోయినది. ఉదాహరణకు నిద్రించుచున్నవాడు అవసరము ను బట్టి తనంతట తానే పక్క మీద పక్కకు తిరిగి పరుండును. అదే విధముగా నిద్రించుచున్నవాడు శరీరము దురదపెట్టినపుడు తనంతట తానే గీకుకొనును. నిద్ర నుండి లేచిన తరువాత అతనిని నిద్ర లో

ఎన్నిమార్లు ప్రక్కకు తిరిగావని అడిగిన, సమాధానము  చెప్పలేడు. వేలాది కోరికలు న్నప్పటికి నా దృష్టిలో అవి. అనియు అనగా ఉద్రేకములు వాంఛలు అన్నియు అంతమైపోవును. రంగులన్నిటిని కలియబోసిన వాటి గుణములను అవి ఏ విధముగా కోల్పోవునో నా స్థితి కూడా అదే విధముగా ఉన్నది. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు అన్నియు అదృశ్యమై పోవును అందువలన నా ప్రస్తుత పరిస్థితిని ఒక సాధారణ స్థితిగ పేర్కొందును. ఇప్పుడు నా పరిస్థితిలో ఏ విధమైన తొందర పాటు, అలజడి, హడావిడి, గడబిడలు లేవు. ప్రేమలో పరాధీనతపాతుకుపోయినది. వందలాది మైళ్ళు దూరముగా పోయిన తరువాత అది నా దృష్టినుండి తొలగిపోయినది. అది ఆలోచనల పరంపర (గొలుసు) దానిని నిలుపు చేయలేనంత స్వేచ్ఛను పొందినది.

**3 ఏప్రిల్ 1931**: రాత్రి వచ్చిన కలను మరచిపోయితిని. గురువుగారు నాకు ప్రాణాహుతి నిచ్చిరి. అను నంత వరకే గుర్తున్నది.

**11 ఏప్రిల్ 1931:** రాత్రి కలలో మీ నుండి, మరొక దివ్య పురుషుని నుండి, ఆనందమును పొందితిని.

**12 ఏప్రిల్ 1931**: రాత్రి పరిస్థితి చాలా బాగున్నది. ఆనందము నాకు - ప్రసాదింపబడుచున్నదా అను భావము కలిగినది.

**15 ఏప్రిల్ 1931**: సాయంత్రము 5 గంటల తరువాత ప్రేమను మరచిపోతిని అను భావము కలిగినది.

**16, 17 ఏప్రిల్ 1931**: పరిస్థితి మారలేదు

**19 ఏప్రిల్ 1931:** మీ ప్రదేశములో కూర్చుని యుండగా ఒక దివ్య పురుషుని ప్రాణాహుతి ప్రభావము వలన కలిగిన అనుభవము యందు నాకు అసహ్యము (ఏవగింపు) కలిగినది.

**20 ఏప్రిల్ 1931**: ఆ అనుభవముయందు ఏవగింపు కొనసాగినది. ఒక కలలో అప్రయత్నముగా ఒకయిల్లు చేరితిని. మెట్లు ద్వారా ఆ యింటి మేడలోని ఒక అంతస్థు చేరితిని. ఆ మెట్లు గుండా వెళ్ళుదారి కొంచెము చాటుగ ఉన్నది. ఒక వ్యక్తి నన్ను పైకి తీసుకొని వెళ్ళి నేను గురువుగారివలె తయారగుచున్నానని చెప్పెను. ఆ తరువాత నా సోదరి యిల్లు చేరితిని. దీనికి మించి నాకు గుర్తులేదు. మేల్కొనిన తరువాత నా హృదయము నుండి నేను గురువుగారి వలె తయారగుచున్నానని ఒక వాణి వినబడినది

**21 ఏప్రిల్ 1931**: మీరు, ఒక ముస్లిం దివ్య పురుషుడు రాత్రి మా యింటిలో  ఉండినట్లు కల వచ్చినది. ఆ దివ్య పురుషునితో ధ్యానములో కూర్చొనమని మీరు నాకు సైగ చేసిరి అందువలన ధ్యానము ప్రారంభమైనది. కొంతసేపు అయిన  తరువాత ఆ దివ్య పురుషుని భోజనమునకు ఆహ్వానించితిని . నేను కూడా ఆయనతో  భోజనము చేసితిని . మా తల్లి దీనినంతను తిలకించు చున్నది . భోజనము నుండి

చెప్పుటవలన దాని రుచి తెలుపబడినదని అర్ధము కాదు . నా పరిస్థితికూడా అదే నా చేతిని వెనుకకు లాగి వేసితిని. అందువలన ఆవిడ నేను మతము మార్చుకొంటినని తలంచదు

**23 ఏప్రిల్ 1931**: రాత్రి 9 గంటలకు మీ ప్రదేశము నుండి తిరిగి వచ్చుచున్నాను. మార్గ మధ్యములో కృతఘ్నుడు ఆధ్యాత్మిక విద్యకు అనర్హుడని ఒకఆలోచన వచ్చినది . అటువంటి వ్యక్తి ఆధ్యాత్మికమువైపు మరలింపబడవలెనన్న అతను తన కృతఘ్నుత అలవాటును విడనాడవలెను.

**26 ఏప్రిల్ 1931**: రాత్రి ఒక కలవచ్చినది. ఆకల చాలా భాగము మరచిపోతిని. ఒక సత్సంగి సోదరునితో కలసి ఫతేఘర్ వెళ్ళినట్లు మాత్రమే గుర్తున్నది . అచ్చట గురూజీ మహరాజ్ ప్రాణాహుతి యిచ్చిరి . ప్రాణాహుతి నుండిలేచుచుండగా మా పెద్ద సోదరి నాతో ఉన్నది . ఆమెను యింటికి పంపించివేసి నేను జలాలాబాద్ లో ఉండిపోయితిని. అచ్చట మీరు ప్రాణాహుతి యిచ్చిరి . అప్పుడు నేను మరొక ప్రదేశమునకు వెళ్ళితిని. అచ్చట మరొక దివ్య పురుషుడు నాకు
ప్రాణాహుతి యిచ్చెను

# (1931 మే)

1931 మే దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరము.

యిహపరములకు పూజ్య గురువులు చిరకాలము వర్ధిల్లుగాక.

ప్రణామముల తరువాత నేను చెప్పునది. నేను 1931 మే నెల నా దినచర్యపట్టికను తమకు అర్పించుచున్నాను. ఈ మధ్య (యీ రోజులలో) నా స్థితి వ్యక్తపరచుటకు వీలులేని విధముగా ఉన్నది. యీ పరిస్థితి యీ విధముగా కొనసాగినట్లయిన భవిష్యత్తులో కూడా బహుశ నా స్థితిని వ్యక్తపరచలేనేమోనని భయమగుచున్నది. ప్రతిరోజు గోధుమ తినెదను. కాని, దాని రుచి భావమునకు మాత్రమే సంబంధించును. యీ భావమును వర్ణించుటకు ఏ విధముగానైనను వీలుపడదు. కాని దాని రుచి తీపి అని మాత్రము చెప్పగలను. యీ. విధముగా విధముగా నున్నది. మనసు "స్థితి కాని స్థితి" వైపు మరలదు అలా అని ఏదోరంగు రంగుల స్థితి యొక్క భావమూలేదు. అయినప్పటికి మనసు గ్రహించిన బాహ్య ప్రభావములు నిర్మల జలాల మీద పొగమంచు, పొగ రూపముల మాదిరి అనుభవము కలిగినది. కాని అప్పటికి నెలకొనియున్న స్థితిలో అవి ఏమీ మార్పును కలిగించలేదు. (నెలకొనియున్న నిశ్శబ్ద స్థితిలో) నేను దానిని వ్యక్తము చేయలేని దాని ప్రభావముగా తీసుకొందును. నేను అత్యంత ప్రగాఢ ప్రశాంత స్థితిలో అత్యంత అశాంత స్థితి యొక్క దృశ్యమును ఆనందించు చున్నాను. అక్కడ ఆ అశాంతి స్థితికి పరిమితిలేదు. మనము దాని యందు ఎక్కువ మనసు ఉంచినట్లయిన బహుశ దానిని నీటి నుండి బయట పడిన చేపగా వర్ణించవచ్చు. నన్ను నేను మరచిపోవు స్థితి, రోజు రోజుకు క్షీణించుపోవుచున్న

లేదా దీర్ఘ వ్యాధిగ్రస్తుడు, శరీరములో ఎచ్చటా శక్తిలేక ఏ పని చేయలేని వానిస్థితివలె ఉన్నది. సాధన, ఉపాసన కూడా అవి ఆరాధన (పూజ)వలె అనుభవమునకు వచ్చుటలేదు. అవి కేవలము దినచర్య వలె సాగిపోవుచున్నవి. ధ్యానములో, సమాధి, నిమగ్నత రెండూకలుగుచున్నవి. కాని వాని నుండి నాకు ఆనందమేమీ లభించుటలేదు. అదే విధముగా తినుట, త్రాగుట మరియు యితర విషయముల యందు కూడా మనసుకొంత అశ్రద్ధగా యున్నది. దైవ స్మరణ యొక్క ఆలోచన కేవలము ఒక భావము వలె లేదా ఒక అస్పష్టమైన ప్రతిబింబము వలె ఉండును. అది వర్షాకాలములో గదిలో తడిసిన వాసనతో చెమ్మతో ప్రేలాడుగుడ్డ పీలికవలె ఉన్నది. నా ప్రస్తుత పరిస్థితి దైవ రహస్యము యొక్క స్థితివలె అనుభవించుచున్నాను. యీ స్థితిని ఎవరైనా క్రొత్తవానికి చెప్పినట్లయిన దానిని ఎవరూ నమ్మరు. ఒకవేళ నమ్మినను అతను తొందరలోనే దారి తప్పిపోవును. కబీరు తన ప్రియశిష్యుడైన ధర్మదాసుతో యీ విధముగా హెచ్చరించుటలో ఆశ్చర్యములేదు.

ఓ ధర్మ దాసా! నిన్ను వెయ్యిమార్లు అర్థింతును. దైవ రహస్యము వెళ్ళడి కాకూడదు. మనసు విధేయతను ప్రేమించుదానిగ తయారైనది. నన్ను ఎవరైన చిన్న చూపు చూచిన నాకు చాలా ఆనందము కలుగును. నన్ను చాలా వరకు చాలా మంది చిన్న చూపు చూచేదరు. నేను ధ్యానములో నిమగ్నమై యున్నప్పుడు గాని మగతగ యున్నప్పుడుగాని, నాకొక విచిత్రమైన, ఆశ్చర్యకరమైన విషయమ అనుభవమునకు వచ్చును. నా లోపలి నుండి ఒక శక్తి ప్రపంచమును గురించి హాస్యాస్పదమైన (అసంగతమగు) విషయములను చెప్పుచుండును. తరచు యీ విషయములు నిజమగును కూడా ఉదాహరణకు "అతనికి తొంబది ఒక కోట్ల రూపాయలనిమ్ము" “నీవు నాకు పది రూపాయల నిచ్చిన చదువు చెప్పుట ప్రారంభించెదను”. డాబామీద (మా యింటి వెనుక ఉన్నది. దాని మీద సాధువులు నివశించెడి వారు) పనికి రాని వారందరు కారణము లేకుండగా జగడమాడుకొందురు” యింకనూ నాకు గుర్తుండనివి ఎన్నో అటువంటి విషయములు కేవలము మీకు తెలుపుట కొరకే పైన చెప్పిన విషయములను కొన్నిటిని గుర్తుంచుకొంటిని. ఒక్కొక్కప్పుడు అతిగాను, మరొకప్పుడు పరిమితముగ ఉండును. యివన్నియు కాకుండా నాలో మరొక క్రొత్త విషయము జనించినది. దానిని మీతో చెప్పకపోయినట్లయిన అగి చాలా హానికరము. ఈ నా అమర్యాదకరమైన ప్రవర్తన నేను మీకు విన్నవించుకొనునది గత రెండు వారముల నుండి కోరికలు ఉద్రేకములు నన్ను వాటి ఆధీనములోనికి తీసుకొని నన్ను వశము చేసుకొనినవి. ఎక్కువ కాలము నా ఆలోచన వాటిలో చిక్కుకొని పోయినది. ఆ స్థితి పశుస్థితిలాగ ఉన్నది. ఇది వరకెన్నడు ఆలోచన వాటిలో అంతకాలము మునిగి ఉండలేదు. దీనివలన ఎవరో ముళ్ళు పరచి బలవంతముగా వాటి మీద నడువమన్నప్పుడు కలుగునంత బాధ కలిగినది.యీ స్థితి కనుక నాలో కొంతకాలము వ్యాపించి యున్నట్లయిన నేను ఏ విధమైన దుస్థితికి (దుర్నీతికి) దిగజారిపోవుదునో నాకు తెలియదు . నా హృదయము చుట్టూ ఒక మంచుతెర (పొగమందు) ఉన్నట్లగుపడుచున్నది. అది ప్రార్థనతో తొలగిపోవుచున్నది . కాని మరల వెనుకకు

తిరిగివచ్చుచున్నది. నాభి స్థానమందు ఒక విధమైన అనుభూతిసంవేదన కలుగుచున్నది . ఇంద్రియ సంబంధమైన బిందువు ఏదైనా రగుల్కొల్పబడినదో (Ignited) లేదో నా గతము యొక్క చెడు కార్యము లు నన్ను వశీకరణము చేసుకొన్నవో నాకు తెలియదు.

**3 మే 1931:** రాత్రి ఒక దివ్య పురుషుడు అస్వస్థుడైనట్లు భగవంతుడునాతో కూర్చుని ఉన్నట్లు కలవచ్చినది. నేను ఆ దివ్య పురుషుని అస్వస్థత గురించి నాకు చాలా కంగారుగా ఉన్నదని భగవంతునితో చెప్పితిని. అందువలననే అతని స్థితి నాలో ప్రవేశించినదని ఆయన వ్యాఖ్యానించెను.

**11 మే 1931**: రాత్రి 3 గంటల సమయమందు మీ ప్రాణాహుతి ప్రభావములో తిలారులో కూర్చొనియున్నాను. ధ్యానములో ఉండగా ఒక వ్యక్తి ఎదుర్కొనెను . నన్ను Accosted). "క్యాజాబిల్ కాసిమ్ నూడుల్లుదా" అని నా హృదయము చెప్పెను.

**12, 14 మే 1931**: అనుభూతిలేని, ఒక జడమైన, మొద్దుబారిన పరిస్థితినెలకొని యున్నది

**17 మే 1931**: కలలో ఒక దివ్య పురుషుని చూచితిని . ఆయన నాకు ప్రాణాహుతి నిచ్చి ఒక కాగితము మీద ఏదో వ్రాసియున్న దానిని నాకు వివరించేను దురదృష్ట వశాత్తు దానిని నేను మరచిపోతిని..

**18 మే 1931**: మిమ్ములను కలలో చూచి చాలా ఆనందమును పొందితిని.

**24 మే 1931**: కలలో మిమ్ములను, మరొక దివ్య పురుషుని చూచితిని, కల గుర్తులేదు

**31 మే 1931**: ఇంద్రియ సంబంధమైన ఆలోచనలు చురుకుగా ఉన్నవి

# (1931 జులై)

1931 జులై దినచర్య పట్టికతో గురువు గారికి ఉత్తరము.

యిహపరములకు పూజ్యులైన గురువులు చిరకాలము వర్ధిల్లుగాక. మీకు ప్రణామములు ఆచరించిన తరువాత మీకు విన్నవించుటకు అర్ధించునది. యీ క్రిందను యిచ్చుచున్నాను. కాన్పూరు నుండి ఆచార్య రాజేంద్ర కుమార్ నుండి ఒక ఉత్తరము వచ్చినది. అందులో పూజ్య లాలాజీ సాహెబ్ 1931 ఆగష్టు 7వ తేదీన పతేఘర్ వెళ్ళినట్లున్నది. కాన్పూర్లో ఆయన అస్వస్థత తీవ్రమైనదని యిప్పుడు ఫతేఘర్ లో కూడా అది తగ్గు ముఖము పట్టలేదని వ్రాసిరి. ఆచార్యులవారి నుండి ఉత్తరము ఆగష్టు 11న వచ్చినది. ఆగష్టు 13వ తేదీన మున్షీ శ్రీరామ్ గారి భావగారు లాలాజీ గారి పరిస్థితి గత రెండు రోజులుగా తీవ్రతరమైనదని వ్రాసిరి. కడుపులో నొప్పి ఎక్కువ అయినది. కాన్పూరులో సిరాతోను (Vinegar) మంచు గడ్డతోను వైద్యము చేసిరి. దాని వలన కడుపులో బొడిపెలు బయలు దేరినవి. ఇప్పుడొక ఆయుర్వేద వైద్యుని వైద్యము కొనసాగుచున్నది. ప్రియ పండిత రామేశ్వర ప్రసాద్ పతేఘర్ కు బయలుదేరివెళ్ళెను.

ఆగష్టు 12వ తేదీన గురూజీ మహరాజ్ కోలుకొనుచున్నారని, ఆయన సూక్ష్మ శరీరము నుండి శక్తి ప్రవాహము ఆయనభౌతిక శరీరము మీదికి దిగి వచ్చుచున్నదని, అందువలన ఆయన సంపూర్ణ ఆరోగ్యమును పొందుతున్నారని ధ్యానము చేయుచుంటిని. అప్పుడు అకస్మాత్తుగా నా హృదయుము నుండి ఒక ఆలోచన (వాణికాదు) దానంతటదే మహాత్మజీ నార్షి ఆకులను ఆహారముగా ఉపయోగించవలెనని వచ్చినది. నార్చినిజముగా విషమును చంపివేయును. అది ఈ రోజులలో పుష్కలముగ లభించును. అది మీకు సరియైనదని తోచిన దయయుంచి వ్రాయవలయును హకీమ్ శ్యామ్లాల్ పతేఘర్ వెళ్ళుటకు సిద్దముగా ఉన్నాడు. కాని ఆయన ఉత్తరమునకు జవాబు వచ్చిన తరువాత బయలుదేరి వెళ్ళేదనని చెప్పుచున్నాడు. యింత వరకు ఉత్తరమునకు జవాబు రాలేదు. అక్కడ విచారించిన తరువాత తంతి యివ్వమని పండిత రామేశ్వర ప్రసాద్ ను అడిగితిని. నేను ఆయనను టిలారు మీదుగా వెళ్ళమని చెప్పితిని. కాని ఆయన సొంత పనిమీద బరేలిలో ఆగవలసి యున్నది. అందువలన ఆయన నేరుగ 3 గంటల రైలులో బయలుదేరి వెళ్ళెను.

యిప్పుడు నేను 1931 జూలై దినచర్య పట్టికను మీ ముందుంచెదను . హృదయము యొక్క స్థితి యొక్క అనుభవమును వ్రాత మూలకముగా వ్యక్తము చేయలేను. ఎందువలననగా ఒకటి సరియైన పదములు దొరకుట లేదు. రెండవది - ఆ స్థితిని వర్ణించుటకు ఏ వర్ణన సరిపడదు . యిబ్బందుల వలన, దినచర్య పట్టికను విపులముగాను , స్పష్టముగాను వ్రాయలేకపో యితిని. ఒక విశాలమైన , జన సమర్థమైన ప్రదేశము కనుపించుచున్నది. దానికి నా హృదయము యజమానినని తలంచుచున్నది. నా కన్నులు రాజు తన ప్రజలను చూచు విధముగాఆ జన సమ్మర్థమును చూచుచున్నవి . ఆ ప్రదేశము యొక్క బాగోగులు , రక్షణ ఎల్లప్పుడు నా మనసులో ఉన్నవి . నా ఆలోచన సమస్థితిని అతి సహజముగా ఆజన సమ్మర్థము మీద వ్యాపింప చేయుచున్నది . ఆ ప్రదేశము యొక్క ప్రజలతో సంబంధము హృదయము ద్వారా అనుభవించుచున్నాను. అనగా ఆ ప్రజలుతో ఉన్న సంబంధమును నా హృదయమునకు నాకు సంధింపబడియున్నది . నా హోదాగురువుగారి హోదావలె కనిపించుచున్నది . కాని ఏ విధమైన గర్వము అహంకారము లేదు. ప్రేమాగ్ని జ్వలింప చేయబడి, గురువు సమక్షములో నా సేవలు తప్ప మరొకటి నాకు ఆనందముకాదు. నా గురువు యందు విశ్వాసము విపరీతముగా పెరిగినది. కాని ప్రేమ మటు మాయమైపోయినది . ధర్మశాస్త్రాను సరణయందు నా హృదయము ఆకర్షింపబడుచున్నది. నాకు కేవలము ధర్మశాస్త్రము పేరు మాత్రమే తెలుసు . అటువంటి స్థితి ఒకటి బీజరూపములో నెలకొనియుండి - మతము యొక్క సర్వ ధర్మములు నీడ రూపములో అందులో ఉండి యీ రకమైన అనుభవమును యిచ్చినందులకు వందలాది ధన్యవాదములు . నీటి ధర్మమునుభూమి లాగివేసినట్లు నీరు భూమిలోనికి యింకిపోయి కేవలము (చెమ్మ) తడి మాత్రమే కనబడునట్లు క్రమక్రమముగా యీ స్థితి హృదయములో స్థిరపడిపోయినది నేను ఎప్పుడైన ధర్మశాస్త్రమునకు

విరుద్ధముగా ప్రవర్తించినపుడు నా హృదయము ద్వేషముతో నిండిపోయి దానిని మరల తిరిగి తిరిగి చేయకుండా ఉండుటకు ప్రయత్నించును.

**7 జూలై 1931**: కలలో గురువుగారిని చూచితిని ఆయన నా మంచమునకు కుడివైపున కూర్చొని యున్నారు.

**10 జూలై 1931**: గురువుగారు నన్ను కలలో నేను క్రొత్త వారికి శిక్షణ యివ్వగలనా అని విచారించిరి. నేను ఆ విషయమును నా హృదయమును అడుగగా అది నిశ్శబ్దముగా ఉండెను. కలలో ఒక పూజ్య దివ్య పురుషుని, గురు మహరాజ్ ని చూచితిని. దీని తరువాత మరచిపోయితిని.

**14 జూలై 1931**: గురువుగారిని కలలో చూచితిని ఒక పూజ్యుడైన దివ్య పురుషుడు మరొక సత్సంగి కూడా అక్కడ ఉన్నారు. కలమరచిపోయితిని.

**18 జూలై 1931**: కలలో ఒక ముస్లిం దివ్య పురుషుని చూచితిని. కలలో చాలా భాగము మరచిపోయి తిని నేను ఒక పండ్ల తోట ఉన్న ప్రదేశమును చేరినట్లు మాత్రము గుర్తున్నది. అక్కడ ఒక గుడి కూడా ఉన్నది. ఆ గుడి ఒక ఫలానా వ్యక్తిది అని ఆ ముస్లిం దివ్య పురుషుడు చెప్పెను. నేను ఆ పేరు మరచిపోయితిని. యీ సంఘటన లన్నిటిని దినచర్య పట్టికలో వ్రాసుకొన వలెనని అతను వ్యాఖ్యానించెను. కలలో ఆయనయే నాచేత వాటినన్నిటిని వ్రాయించెను. ఒక వ్యక్తి, ఆ ముస్లిం దివ్య పురుషునకు నేను చివరి వాడిని అని చెప్పెను. యితర వ్యక్తులు కూడా అక్కడ ఉన్నారు.

**26 జూలై 1931**: నేను ధ్యానములోనికి వెళ్ళినట్లు కలవచ్చినది. హజరత్ బాఖీ బిల్లా గుడివద్ద ఉండినట్లు, ధ్యానము చేయుచున్నట్లు అప్పుడు ఉధృతమైన భావోద్వేగము నాలో ప్రబలియుండి ఒక చిన్న అరుపు నానోటి నుండి వెలువడినది. మరల తిరిగి యీ మధ్యకాలపు రోజులలో మేల్కొల్పబడిన బిందువులు అనంతమైన (అపరిమితమైన) పవిత్రతను, మృధుత్వము, సూక్ష్మత్వము కలిగియున్నవని విన్నవింతును. కాని ఆ బిందువు వద్ద కొంచెము బలహీనత ఉన్నది. నిజముగా యీ పరిస్థితిలో సత్సంగము, విశ్వాసము, గురువు యొక్క అనుగ్రహము లేకపోయి నట్లయిన ముందుకు వెళ్ళుట అసాధ్యము. ఈ బిందువు విచారించలేనంత తేలిక మృధువు అయినది.

గురూజీ మహరాజ్ ఈ శరీరమును విడిచి దైవములో ఐక్యమగుట వలన నాలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొనినది. గురువుగారి యందు నాకేమాత్రము ప్రేమ లేదని రూఢి అయినది. నాలో ప్రేమ కనుక ఉండినట్లయిన ఆ వార్త వినగానే నేను ఆయనతో కూడా సహగమనము చేసియుండెడివాడిని . ఆయన లేనిది నన్ను ఏదీ ఆనందింప జేయలేదు . ఇది మాత్రము నిస్సందేహముగ నిజము నా హృదయములో ఉన్న ఒక అస్థిమిత స్థితి నా హృదయమునకే తెలుసు . ఒక్కొక్కప్పుడు నేను అడవికో, కొండలలోనికో పోయి ఆకలి దప్పులకు వీడ్కోలిచ్చి నా గురువుతోఏకము కావలెనని నా హృదయము

కోరును. సర్వభోగములకు, సౌఖ్యములకు నవ్వు , హాస్యము అన్నిటికి వీడ్కోలు యిచ్చితిని . వాటిని ఆ విధముగా ఆ స్థితిలోకాపాడుటకు గురువుగారు నాకు సహాయము పడెదరుగాక!

నాకు ఆగష్టు 15 నుండి యీ భావము కలుగుచున్నది . యీ రోజులలో నా ఆలోచన నిలిచి ఉన్న బిందువు గురువుగారి అనంతమైన , అపరిమితమైన శక్తితో నిండియున్నదని అది గురువుగారి వలన నాకు ఈయబడినదని నా ఆలోచనను దానికి బలము నిచ్చిన తరువాత దానివైపు లాగుకొను చున్నది. నా ఆలోచనతో గురువుగారిని అణ్వేషించినట్లయిన ఆయన మైళ్ళ తరబడి కనుపించరు అయినప్పటికి ఆ ఆలోచన గురువుగారి అనంత శక్తితో లీనమైపోవుట జరుగుచున్నది. ఒకటి రెండు మార్లు ఒక దుఃఖిత స్థితిలో నా మనసు యొక్క తెర ఏదో తొలగింపబడినదని నా ఆలోచన నేరుగా గురువుగారితో కలుపబడి పోవుట జరిగినదని అనుభవించితిని.

క్లుప్తముగ ఏ విధముగానైనను నాకు ఊరట, ఉపశమనము కలుగుటలేదు.గురువు లేకుండా నాకు ప్రపంచ మంతయు చీకటి , విషాదము, నా హృదయముఅతనితో అనుక్షణము సంగమము కావలెనని కోరును. గురువుగారు శరీరము విడిచిపెట్టుటకు చాలా కాలము ముందుగానే భార్య పిల్లల యందు , తల్లి దండ్రులయందు, ప్రేమ కేవలము సానుభూతిగను ధర్మముగాను , గౌరవముగానే మిగిలిపోయినది . ఏ కోరికలేదు. ఎల్లప్పుడు నా హృదయము . ఏదో విధముగాయీ శరీరమును విడిచి పెట్టివేయవలెనని కోరును. యింకనూ ఎంతకాలము జీవించియుండవలెనో తెలియదు. 22వ తేదీన సాయంత్రము రైలులో పతేఘర్ వెళ్ళి అక్కడ 5, 6 రోజులుండవలెనని కోరికగ ఉన్నది. కాని ఆ విధముగా చేయలేకపోయితిని.

# 1931 ఆగష్టు –నవంబరు

తీవ్రమైన అస్వస్థత కారణముగా రోజు వారి దినచర్య పట్టిక వ్రాయలేకపోయితిని. నాకు గుర్తున్నది వ్రాయుచున్నాను. ఆగష్టు 15 ఉదయము నుండి నా మనస్సులో ఒక బిందువు మేల్కొంచినట్లు భావించుట ప్రారంభమైనది. కాని బలహీనముగా ఉన్నది సంపూర్ణమైన నిశ్శబ్ద స్థితి నెలకొని యున్నది. విశాల అనంత ఆకాశము నా కార్యరంగము. అనంత అపరిమితమైన శక్తి అనుభవము కలుగుచున్నది. ఆ అపరిమిత అనంతశక్తి మా గురువు గారిది. అని నాకు ధృడపడినది. నాకు ప్రసాదింప బడిన పునరుద్ధరణశక్తి నాకు ప్రోత్సాహ మిచ్చు చున్నది. గురువుగారు నన్ను ముందుకు తీసుకొని పోవుచున్నారు. నాలో బలహీనత ఉన్నచోట శక్తితో నింపుచున్నారు. కొన్ని రోజులు ఈ స్థితిలో ఉండిన తరువాత పలుచని విరోచనములు జబ్బు ప్రారంభమైనది. ఆగష్టు 30 రాత్రి అది ప్రమాదకరమైన కలరా

వ్యాధిగా మారినది. మృత్యుముఖములో అడుగుపెట్టే అంతవరకు పరిస్థితి చెడిపోయినది. అప్పటి పరిస్థితి ధన్యవాదము లర్పించదగిన స్థితి గురువుగారు నా హృదయమునకు దేవతలకు కూడా దక్కని ఉపశమనమును ప్రసాదించిరి. భార్య పిల్లల యందు శ్రద్ధకాని, తల్లిదండ్రులయందు ప్రేమ కాని, నా గురించి కాని, భగ వంతుని గురించి కాని ఎట్టి ఆలోచన లేదు. అనగా నేను పూర్తిగ ఆలోచనలేని వాడి గా ఉన్నాను. పరిపూర్ణ ప్రశాంతతను అనుభవించుచున్నాను. నా అనారోగ్య కాలమంతా ఆయన అనుగ్రహము వలన ఆయన నా మంచము ప్రక్కనే యున్నారు. ఆయన రెండుసార్లు నీ అనారోగ్యమును తీసివేయమందువా అని ఈ అనామకుని ప్రశ్నించిరి. ఈ అనామకుడు ఏమియు సమాధాన మీయలేదు. కలరా ప్రభావము పోయి కొన్ని రోజుల తరువాత నా పరిస్థితి మెరుగైనది. నాలో ఒక నూతన అధ్యాత్మిక జీవితము అనుభవమునకు వచ్చినది. ఒక వంద ధన్యవాదముల నర్పింతును. ఆ బిందువు వద్ద బలహీనత పూర్తిగ అదృశ్యమైపోయినది. ఆయన ఆశీర్వాదము వలన నా అనారోగ్యమునకు పూర్వపు స్థితికన్న ఎన్నో మైళ్ళ దూరము పురోగమించితిని. సంకల్ప వికల్పములు తల ఎత్తుటలేదు. తలవని తలంపుగా (అనుకోకకుండా) ఏదైనా కోరిక తలెత్తిన యెడల దానిని ప్రకృతియే నెరవేర్చెడిది. నేను "ప్రియుని అనురాగమును పొందితిని" పూజ్యు దివ్య పురుషులు యీ బిందువు విషయమును గూర్చి కొన్ని నెలలకు ముందుగానే తెలిపిరి. (వ్యక్తము చేసిరి) పైన చెప్పిన స్థితి యొక్క ఆలోచన కొంత కాలముండినది. నాలో అనుకోకుండాగానే కోరిక పుట్టగానే అది నెరవేరెడిది. ఏ ప్రశ్న ఎదురైనను అది పరిష్కరింపబడెడిది. క్రమక్రమముగా పరిస్థితి మరొక మలుపు తిరిగినది. అనగా సంకల్ప వికల్పములు సమసి పోవుట ఆధ్యాత్మిక చిక్కులు వాటంతటవే పరిష్కారమగుట ఆలోచన రాగానే నెరవేరిపోవుట మొదలైనవి. వాటి ఆలోచనలు నా హృదయము నుండి అదృశ్యమైపోయినవి. యిది ఏ విధముగా ఉన్నదనగా రాజభవనములో నివసించువాడు, కొన్నిరోజులపాటు ఆ భవనము యొక్క అలంకరణ దాని వైభవము, ఆ భావనము ఆకారము దాని నిర్మాణ చాతుర్యము (Architecture) మొదలగు వాటి యందు మిక్కిలి ఆకర్షణ కలిగి యుండి ఆ తరువాత వాటి యందు ఆకర్షణ తీరిపోయి మరుగుదొడ్డికి పెళ్ళి పని పూర్తి అయిన తరువాత వాని పరిస్థితివలె ఉండును. యిటువంటి సూక్ష్మస్థితిలో మరొక శాఖ ఉద్భవించినది. అది ఒక ఉద్వేగస్థితి (Emotional) అదొక్కప్పుడు తేలికగను మరొకప్పుడు ఉధృతముగాను ఒక్కొక్కప్పుడు మరింత ఉధృతముగాను ఉండు స్థితి ప్రబలియున్నది. ప్రారంభములో అది కొద్ది సేపు మాత్రమే ఉండెడిది. ఆ తరువాత గంటల తరబడి ఉండి పోయెడిది. ఆ విధముగా పలుమార్లు జరిగినది. ఉద్వేగము పోయిన తరువాత పిరికితనము నన్ను ఆవహించినది. యిప్పుడు ఒక్కొక్కప్పుడు ఆ ఉద్వేగపు స్థితి యొక్క కౌగలింతలో ఉందును. మిగిలిన సమయములో నేను పాపాత్ముడను మారు పేర్లు గలవాడిని పొరపాటు మనిషిని, మురికివాడను అను భావము ఉండును. అన్ని భావములు అంతరించిపోయి హృదయము దేనియందు ఆనందించదు. త్రాళ్ళు కదిపితే కీలు బొమ్మవలె పనిచేయుచున్నాను. నేను శృతి సర్వముల కనుగుణముగా నృత్యము చేయుదును. నాలో

ఒక పరిస్థితి నెలకొనియున్నది. అది నా ఆలోచనలో ధర్మశాస్త్రాను సరణ పద్దతులను బోధించినది. అని నా 1931 దినచర్య పట్టికలో తెలిపితిని. వాటి అన్యోన్య ప్రభావ ఫలితముగా నన్ను ధర్మాను సరణకు ఒత్తిడి చేయును. ఈ స్థితి నిరంతరము అనుభవమునకు వచ్చుచున్నది. యిప్పుడు కూడా నా మనసు దానిని అనుసరించుటకు కోరుచున్నది. కాని నాకు ధర్మశాస్త్రము పేరు తప్ప మరేమీ తెలియదు. నాకు నా గురు మహరాజ్ యందే నమ్మకము ఆయన సంకల్పించినప్పుడు ఆ సంకల్పము నెరవేరును. కలరా వచ్చుటకు ముందు ఒక ( రాత్రి గురువుగారి సమాధి గురించి రాతి భవనము వంటి నా హృదయమును నా కన్నీటితో కరిగించుచున్నాను. అప్పుడు విపరీతమైన అశాంతితో నా కన్నులు మూతపడిపోయినవి. అప్పుడు అకస్మాత్తుగ నా శరీరమందలి ప్రతి అణువునందు నా గురువుగారి రూపము ప్రతిబింబించుట అనుభవము కలిగినది. సృష్టిలో గురువుగారు లేని ఏ అణువు లేదు. ఆ పరిస్థితి చాలా రోజులు వస్తూ పోతూ ఉండెడిది.

# 1931 సెప్టెంబరు

**17 సెప్టెంబరు 1931**: కలలో ఒక దివ్య పురుషుని చూచితిని ఆయన ఒక పరుపుమీద కూర్చుని యున్నారు. మీరు ఆయనకు ఎడమ ప్రక్కన కూర్చునియున్నారు. ఆ దివ్య పురుషుడు నాకు దీక్ష యిచ్చుటకు నా చేయి యిమ్మని అడిగెను. నేను యిది వరకే దీక్ష పొందితిని కదా యని చేయి నిచ్చుటకు సందేహించుచున్నాను. ఏదో విధముగా ఆయనను సంతోషపరచుటకు నా చేయి చాచితిని ఆయన తన చేతిని నా చేతి మీద ఉంచి దీక్ష యిచ్చునపుడు ఏమి చేయవలెనో అది చేసెను. అప్పుడు ఒక చాలా ఉన్నతమైన బిందువు ది చేసెను. అప్పుడు ఒక చాలా ఉన్నతమైన బిందువు మేల్కొల్పబడినదని నేను గ్రహించితిని. యీ స్థితి చాలా రోజులు ఉన్నది.

# 1931 నవంబరు

**25 నవంబరు 1931**: ఒక కల పూర్తయినప్పటికి మెలకువ వచ్చినది. నేను మరల నిద్రపోవుచు న్నప్పుడు మరొక కలలో పూజ్య లాలాజీ సాహెబ్ ను చూచితిని. నన్ను వారు “తర్క మంటే ఏమిటి? దివ్యత్వము అంటే ఏమిటి? అని ప్రశ్నించిరి నేను చెప్పిన సమాధానము సరియైనదేనని వారు ధృవీకరించిరి. అప్పుడు ఆయన "చింతకనస్తు” అనగా నేమి అని ప్రశ్నించిరి. "చింతక” అనగా అర్థము

నాకు తెలియదని సమాధానము చెప్పితిని. వారు "చింతక" అనుమాట ఒక మిశ్రమము అని చెప్పెడి . దీనికి నేను సమాధానమిచ్చిన తరువాత వారు నాకు చాలా చెప్పిరి వారు . ఆ సమయములో నేను మేల్కొంటిని.

**27 నవంబరు 1931:** కేవలము భౌతికానందము కలిగించు ప్రాపంచిక విషయముల యందు హృదయము ఆకర్షింపబడుట మతమునకు వ్యతిరేకము అను ఆలోచన మధ్యహ్నము వచ్చినది.

**గమనిక** : నా అస్వస్థత సమయములో నేను తరచు పూజ్య లాలాజీ సాహెబ్ గారిని కలలో చూచుచుండెడి వాడిని ఆయన నా అస్వస్థత గురించి ఆయన అభిప్రాయమును చెప్పుచుండెడివారు.

**ఉదాహరణకు** : నేను ఈ వ్యాధి గురించి అల్లోపతి వైద్యము వాడరాదు అది పాటించడ మైనది . కలలో తరచు ఆయన ప్రాణాహుతి ప్రసారము యిచ్చుచుండెడి వారు . రెండవ విషయము - నేను 84 లక్షల యోనుల నుండి పుట్టుచున్న ఆనందమును అనుభవించుచున్నాను . అను భావము వలన గత రెండు సంవత్సరములుగా ఏ ఒక్క రోజు నేను బాధను అనుభవించని రోజు లేదుమానసిక భౌతిక బాధలు అనుభ వించుచున్నాను . కలలో కూడా కర్మభోగమును అనుభవించు చున్నాను. ఒకరు బల్లెముతో నన్ను పొడిచెదరు. మరొకరు బాధను కలిగించేదరు మొదలగునవి.

యిప్పుడు ప్రబలియున్న స్థితిని వ్రాతలలోకాని మరొక విధముగా కాని వ్యక్తపరచుట వీలులేదు . సామాన్య మానవుని వలె నా పరిస్థితి చాలా దీన స్థితిలో ఉన్నది . అశుద్ధమునకు, అజ్ఞానమునకు ఏదో ఒక సంబంధ మున్నదని అనిపించును . ప్రస్తుత పరిస్థితికి గతంలోని పరిస్థితికి పోల్చినట్లయిన ఎంతో బేధము కలదు . అందువలన చాలా తరచుగా ఆశ్చర్యము కలుగును . మరియు తొందర పాటుగడబిడ , ఉధృతములు అదృశ్యమై పోయినవి . ఈ పరిస్థితికి అనుగుణముగా నా పెదవుల మీద ఒక శ్లోకము వచ్చుచున్నది.

"లోపలి హృదయము గురించి ఎంతో వింటిని కాని దాని మీద శస్త్రచికిత్స చేయగా ఒక్క చుక్క నెత్తురు కూడా బయటకు రాలేదు . యిప్పుడు ఆధ్యాత్మికత నీలో ప్రారంభమైనదని ఆలోచన చెప్పును. మరొకప్పుడు ఆలోచన "మాయ" మండలము నుండి పూర్తిగ దూరమైనప్పుడే ఆధ్యాత్మికత ప్రారంభమైనదని గ్రహించవలెనని చెప్పును. యివన్నీ మధ్యలో వచ్చే విషయములు ఆధ్యాత్మికత ప్రారంభము యింకనూ చాలా దూరమున్నది.

ప్రస్తుతము నా పరిస్థితి ఒక నీరశించిపోయిన రోగి వలె ఉన్నది. అతని శరీరములోని ప్రతిభాగము బలహీనతనే తెలుపును. నా శరీరదారుఢ్యము నా ఆధ్యాత్మికత వలన నిర్వహింప బడునా అనునది భగవంతునికే తెలియవలెను. లేదా లక్ష్యమును చేరుటకు యిది మార్గమా? ఎవరైన గతించిన ఋషుల గురించి గాని ఆధ్యాత్మికత గురించి గాని మాట్లాడినప్పుడు కొంత ఉధృతమైన ప్రేమ, ధైర్యము కలుగును. అనుక్షణము భగవంతుని ఆశీర్వాదము దిగి వచ్చుచు న్నట్లు అనుభవము కలుగుచున్నది.

మరియు నా స్థితి యందు గురువుగారి అనుగ్రహము అంతర్గతమై యున్నది. దీనికి వందలాది ధన్యవాదము లర్పింతును. యీ మేరకు నిస్సందేహము గా ప్రోత్సాహకరమైనదే. నిజముగా ఈ విధేయుడైన భగవంతుని భక్తుడు ఆయన ఆశీర్వాదమునకు తగినవాడు కాడు. యిది మన శ్రేణికి చెందిన దివ్య పురుషుల అనుగ్రహము వారి ప్రసాదము.

# (1931డిసెంబరు)

**5 డిసెంబరు 1931:** రాత్రి ఒక దివ్య పురుషుడు నాతో ఉన్నట్లు ఆ గొప్ప ముస్లిం దివ్య పురుషుడు ఆయన తొడమీదికి నన్ను తీసుకొని నన్ను ఆయన భుజముల మీద ఎక్కించుకొనుటకు నా పాదరక్షలను ఊడదీయుచున్నట్లు కలవచ్చినది. నేను గౌరవ పూర్వకముగా ఆయన చేయుచున్న పనికి అడ్డుచెప్పితిని. కాని ఆయన దానిని లక్ష్యపెట్టలేదు. నా పాద రక్షలు ఊడదీసి, వాటిని ఆయన చేతులతో పట్టుకొని ఒక నదిని దాటించుటకు. నన్ను ఆయన భుజములపై కూర్చుండబెట్టుకొనెను అనుకొని కలలో నదిని కూడా చూచితిని. దీని తరువాత ఏమియు గురుతులేదు. అయినప్పటికి ఆ దివ్య పురుషుడు కలకొనసాగుచున్నంత కాలము నాతోనేయున్నారు.

**27 డిసెంబరు 1931**: నేను మా స్వగ్రామమునకు వెళ్ళుచున్నట్లు కలవచ్చినది. ఆ దారిలో జలాలాబాద్ వచ్చినది. మునిమ్ (Accountant) జగమోహన్ (గురువు గారి కొడుకు) కూడా అక్కడ ఉన్నారు. జగమోహన్ వ్యాపారము సరిగ నడచుటలేదని అది నేను తలంచుకున్నట్లయితే సరిగా నడచునని మునిమ్ సలహాయిచ్చెను. అది బాగుగా నడవవలెనని నేను ఎందుకు తలంచను? అది అంతయు పరమాత్మ చేతిలో ఉన్నది. అక్కడ కక్కడే నేను జమోహన్ వ్యాపారము బాగుపడవలెనని భగవంతుని ప్రార్ధించితిని. ఆ తరువాత పూజ్య లాలాజీ సాహెబ్ మకామున్న బంగ్లా చేరితిని, మా తల్లి జగమోహన్ మరో బంగ్లాలో ఉన్నారు. బంగ్లా వరదనీటిలో మునిగిపోవుచున్నది. గదులు కూడా వరదనీటితో నిండిపోకుండా కాపాడుటకు ఎన్నో ప్రయత్నములు జరుగుచున్నవి. కాని నీరు మరల వచ్చి వేసినది. అప్పుడు నేను ఆదివ్య పురుషుడున్న బంగ్లాకు వెళ్ళితిని వరండాలో కొంతమంది స్త్రీలు ధ్యానము చేయుచున్నారు. గదిలో పండిత రామేశ్వర ప్రసాద్ (నా తోటి శిష్యుడు) మరొకరిద్దరు కూర్చొని యున్నాను. నేను లోపలికి వెళ్ళితిని. గురువుగారు నన్ను ఆయనకు దగ్గరగా కుడి ప్రక్కన కూర్చుండబెట్టి ప్రాణాహుతి యిచ్చిరి. ఒక ఫలానా ఆ శ్లోకము నీ కల గుర్తున్నదా అని ప్రశ్నించిరి. ఆయన ఉద్దేశించిన శ్లోకమిది.

నేను నీవైతిని, నీవు నేను అయితివి, 'నేను' శరీరము - నీవు ఆత్మవు అయితిమి. కాని నేను గుర్తు తెలచ్చుకొనలేకపోతిని. వారే నేను నీ వైతిని - నీవు నేనని గుర్తు చేసిరి. ఆ తరువాత నేను మేల్కొంటిని - చాలా రోజుల పాటు చాల తేలికయైన సూక్ష్మ స్థితి అనుభవములో ఉండెను.

ఎవరైన చనిపోవునపుడు చూచినట్లయిన నా హృదయము కూడా చనిపోవలెనని కోరును. గురువు గారు మహా సమాధి అయిన తరువాత యీ స్థితి మరింత ఉధృతమైనది. ఆ మహా పరుషుని నీడ ఎల్లవేళలా యీ అనామకుని మీద ఉన్నప్పటికి సత్యతత్వము యొక్క సంపూర్ణ దృశ్యము యీ పాంచభౌతిక పంజరము నుండి ఎగిరిపోయే వరకు కలుగదు. అని యీ అనామకుని ఆభిప్రాయము జీవితకాలము పొడిగించు కొలది పాపముల ప్రమాదము ఎక్కువగును. ఒక ఆంగ్ల సామెత గూడా కలదు. "భగవంతుడు ఎవరిని ఎక్కువగా ప్రేమించునో వారు చిన్న వయసులోనే చనిపోవుదురు". దాని నిజమును కూడా నేను పరీక్షించవలెను. భక్తికి సంబంధించిన విధులను నేను నిర్వర్తించలేక పోవుచున్నాను. నా ఆశ అంతయు గురువుగారి దయమీదనే ఆయన దయవలననే యిది నా ప్రధాన లక్షణమైపోయినది. యీ లక్షణములో నేను సురక్షితముగా ఉండునట్లు కాపాడెదరు గాక. యితరులు తమ విధిని నిర్వర్తించవచ్చు. లేకపోవచ్చు నేను మాత్రము నా విధిని నిర్వర్తించవలెను. అనగా మన విధియందే మనకు ప్రమేయము కాని యితరుల విధితో మనకు ప్రమేయము లేదు. సూక్తికి (Motto) అనుగుణముగా ఉండ వలెను" అతని చెడు ప్రవర్తన అతను వీడవాడడు. అంత మాత్రమున మన మంచి ప్రవర్తనను మనము ఎందుకు మార్చుకొనవలెను" మన గురువు మహరాజ్ యీ సూక్తిని సంపూర్ణముగా అమలులో ఉంచిరి. (నిర్వర్తించిరి). అందువలన యీ తత్వము (Principle) సరియైనది. యిది దృష్టిలో ఉంచుకొని ఆయన అనుగ్రహము కొరకు వేచి యుండవలెను. ఆయన త్వరలో నన్ను ఆయనదగ్గరకు చేర్చుకొనుట అత్యంత గొప్ప అనుగ్రహము.

# 1932

నా స్థితిని ఏమని వర్ణించగలను? దానిని సరియైన విధముగా వర్ణించలేను.

ఒక మహా పురుషుడు చెప్పిన కథలోని సారాంశము గుర్తుకు వచ్చుచున్నది. చూచిన వాడికి చెప్పగల శక్తి ఉండదు. "చెప్పగల శక్తి ఉన్నవాడికి చూడగల శక్తి ఉండదు" అనగా యీ పరిస్థితి వ్యక్తము చేయలేనిది. గురువుగారు నన్ను ప్రయాణము చేయించిన బిందువును మాటలలో వర్ణించలేను. కలముతో వ్రాయలేను అయినప్పటికి ఆత్మయొక్క స్థితులు లేదా దాని ప్రభావములు హృదయము మీదికి దిగివచ్చిన దానిని విన్నవించు చున్నాను. కొన్ని నెలల క్రితము సామీప్యము వృద్ధియగుచు వచ్చినది. కాని ప్రారంభములో నెలకొని యున్న ఆ స్థితి యొక్క సామీప్యత కొన్ని రోజులుండి ఆ

తరువాత రోజు రోజుకు అదే రూపములో పుంజుకొనినది. కాని పోల్చి చూచినట్లయిన ముందటి రోజుకంటే తరువాత రోజు సామీప్యత ఎక్కువగా యున్నది. ఇప్పుడు సామీప్య భావము కాని, దూరపు భావము కాని లేదు. ఏది అయితే ఉన్నదో అదియే ఉన్నది.

ముందటి నెలలో ఆకర్షణ ఎక్కువగా ఉన్నది. నా పరిస్థితి సమత్వము, ఆనందముగాను ఉన్నది. నా నివాసము స్వర్గము అనుభావము ఉద్భృతముగా ఉన్నది. స్వర్గము నా గృహమనియు ఆ ప్రపంచపు వాసినను భావము కల్గినది. ఈ ప్రపంచములో నా హోదా కేవలము ఒక బాటసారి హోదా మాత్రమేననియు. ధ్యానము చేసిన మీదట కూడా నా హోదా బాటసారి స్థితియేనని తెలిసినది. నేను మాట్లాడినప్పుడు తరచు నేను శబ్ద చిత్రమును అనుభావము కలుగును. విద్యుత్,

గ్రామ ఫోను సినిమా తెరవెనుక ఉంచబడును. తెరమీద కాంతిపడగానే తెరమీద బొమ్మలు కనబడును. బొమ్మల మీద శబ్దము యొక్క ముద్రలు (గుర్తులు) ఉండును. గ్రామఫోను శబ్దము ఆచిత్రముల మీద శబ్ద ముద్రలకు సంబంధము ఉండును. అనగా తెరమీద బొమ్మలు గ్రామఫోను నుండి జీవము పొందును.కాని బయటి నుండి చూచు వారికి శబ్దము బొమ్మల నుండి వచ్చుచున్నట్లు కనిపించును. ఇదే విధముగా నా పరిస్థితి కూడా ఉన్నది. బాణము విల్లునుండి దూసుకు పోవును. కాని తెలివిగలవారు బాణము విలుకాని నుండి వచ్చినదని తెలుసుకొందురు.

మనసులోని అజ్ఞానముతో తరచు సంబంధము అనుభవమునకు వచ్చును.ఆధ్యాత్మికత గురించి పూర్తిగ మరచిపోయినట్లగుపడును. ఈ నిస్సారమైన బయలులోనికి నేను ఎన్నడు అడుగిడలేదని అనిపించును అయినప్పటికి అశాంతి ఏదో రూపములో కొనసాగుచున్నది. కనీసము ఏదో ఒకటి ఉన్నందుకు గురువుగారికి ధన్యవాదములు.

నాలో యింకను ఆధ్యాత్మికత ప్రారంభమయినదో లేదో అని తరచు ఒక భయ సందేహము (Misgiving) తలయెత్తును. మరణముతోనే ఆధ్యాత్మికత ప్రారంభమగునని నాకు ఇదివరకు ఒక అభిప్రాయముండెడిది. మరొకరి మాటలలో "మరణము లేకుండా అమరత్వమునకు (శాశ్వతమునకు) మార్గము కనుపించదు" అప్పుడు మరణస్థితి యొక్క మరణము లేదా అంతిమస్థితి యొక్క అంతము ఆధ్యాత్మిక ప్రారంభము అని ఒక భావము వచ్చినది. ఆ తరువాత "కాదు" సాయుజ్యత లేదా బాక్వాతో ఆధ్యాత్మికత ప్రారంభమగునని ఆలోచన వచ్చినది. సత్తలో సూరత్ యొక్క అవగాహన ప్రవేశించినప్పుడే ఆధ్యాత్మికత ప్రారంభమైనట్లుగా గ్రహించవలెను. ఆలోచన యిప్పుడు వచ్చినది. ఎందువలన యీ అపనమ్మకము (భయ సందేహము ప్రబలియున్నదో నాకు తెలియదు.)

**6 అక్టోబరు 1932**: మధ్యాహ్నము నేను నిద్ర లేచినప్పుడు యింకను కళ్ళు సగము తెరువలేదు. మహాత్మాజీ వచ్చినట్లని పించింది. ఒక కల వంటి వాతావరణము ప్రబలి యున్నది. గదిలో నేను నా భార్య ఉన్నాము. గురువుగారు " తాబత్ మీద కూర్చుని యున్నారు. ఒక యిబ్బంది పరిష్కారమునకు

ప్రార్థించుట విధియని మీరు వ్యాఖ్యానించిరి. మరియు ప్రార్థన ధ్యానము ఆరోగ్యమునకు అవసరమని వారు చెప్పిరి. నాకు ఏదో ఒక విపత్తు రాబోవుచున్నదని, అందువలనగురువుగారు ఆ విధముగ మాట్లాడుతున్నారని నేను తలంచితిని. తమరు ఆజ్ఞాపించినది నేను శిరసా వహింతును. కాని ఆరోగ్యము బాధ, నేను లెక్క చేయను. గురువుగారి సమక్షములో ఒక ఆలోచన వచ్చినది. గురువుగారు చెప్పినది.

నాభార్య గురించి అయి ఉండవచ్చు. నేను మౌనముగ ఉంటిని. గురువుగారుఒక బొంతను కప్పుకొని యున్నారు. వారి పవిత్ర మోము అస్పష్టముగ కనుపించుచున్నది. నేను నిద్రపోవు ముందు అస్వస్థతగా ఉంటిని, వాంతి వికారముగ ఉన్నది నాకు విసరుచు ఆమె నిద్రపోయినది . ఆమెను వెంటనే లేపి ప్రశ్నించితిని. కళ్ళు సగము మూతలు పడుచుండగా తనతో ఎవరో ఏమి చెప్పింది గుర్తు లేదని ఆమె చెప్పెను.

**9 అక్టోబరు 1932**: కలలో ఒక దివ్య పురుషుని చూచితిని . కల చాల వరకు మరచిపోతిని . ఆ తరువాత మహాత్మాజీ మహారాజ్ ని చూచితిని . మూడు రోజుల పాటు సత్సంగము వరుసగా జరిగినదని మాత్రము గుర్తున్నది. పండితరామేశ్వర ప్రసాద్ కరుణా శంకర్ అచట ఉన్నారు

**10 అక్టోబరు 1932**: ఒక మనిషి భంగ్ త్రాగిన తరువాత ఏ విధముగ అచేతనుడై పోయినప్పటికి మెలుకవగా ఉండునో ఆ విధముగ నా పరిస్తితిఉన్నట్లు పగలు కల వచ్చినది . నేను కాళ్ళు చేతులు ఆడించలేక పోవుచున్నాను.ఆ తరువాత నేను పూర్తిగ ఖాళీ (సూన్యమై) పోయినట్లు, చనిపోయిన వాని వలె ఉన్నట్లు మరొక కల వచ్చినది.

**11 అక్టోబరు 1932**: కలలో ఒక దివ్య పురుషుని చూచితిని , ఆయన అంగీకారముతో మరొకరెవరో నాకు దీక్ష యిచ్చిరి . ఆయన చేయి నా చేతి మీద ఉంచిన తరువాత నేను దిగంతము చేయి మీదుగా దీక్ష యివ్వ బడితిని అని ఆ దివ్య పురుషుడు నాతో చెప్పించేను . నీవు దిగంతము చేతి మీదుగా దీక్ష యివ్వబడితివా అని ఆ దివ్య పురుషుడు నన్ను ప్రశ్నించెను . నేను అవును అని . సమాధానమిచ్చితిని. ఆ తరువాత మరొకరెవరో నాకు దీక్ష యిచ్చిరి.

**12 అక్టోబరు 1932**: రాత్రి కలలో ఒక పూజనీయుడైన దివ్య పురుషుని చూచితిని . కల అంతయు ఆయన సత్సంగము జరుపుచునే యున్నారు . అదే రాత్రి నేను యించుమించు మేలుకొనే సరికి గురూజీ మహరాజ్ను కలలో చూచితిని . గురువుగారు నా మంచము మీద కూర్చొని నా పలుచని విరేచనములు ఎలా ఉన్నవి అని ప్రశ్నించిరి . నేను 4-5 మార్లు స్పృహ తప్పిపోయితినని చెప్పితిని . అప్పుడు ఆధ్యాత్మికత గురించి ఏదో అడిగిరి. నాకు ఏది లభ్యమైనను అది ఆయన నుండి మాత్రమే లభ్యమగును అని నేను విన్నవించితిని. యింతవరకు ఆయన నాకు ప్రసాదించిన దానిని యితరులకు యిచ్చుట, యివ్వకపోవుట, యితరులకు పంచి యిచ్చుట లేకపోవుట అను విషయములలో ఎంపిక ఆయనదే. యీ విషయము చెప్పి నేను ఏడ్చుట ప్రారంభించితిని. అలా అయినట్లయితే అది మంచిదే అని గురువుగాదరు

చెప్పిరి. నా శరీరములో పక్షులు ఉన్నట్లుగ ప్రాణాహుతితో ప్రతి అణువు ప్రతిధ్వనింనట్టి ప్రాణాహుతి / నా శరీరములోని ప్రతి అణువును ఎవరో మింగి పేయునట్లు అనిపించినది. ఆయన మరొక ప్రాణాహుతినిచ్చిరి. అది నన్ను నఖశిఖ పర్యంతము శక్తితో నింపివేసినది. హృదయము చాలా వ్యాకోచించుచున్నది. దాని వలన గుండె చీల్చివేయు చున్నట్లుగా చాల బాధ కలిగినది. ఆయన మూడు మార్లు ప్రాణాహుతి నిచ్చిరి. ప్రాణాహుతి యిచ్చుచుండగనే ఈ శరీరమును విడిచివేయుదునేమోనని ఆలోచన వచ్చినది. నేను దానికి సిద్ధమేనని చెప్పితిని. గురువుగారు కంగారుపడి ప్రాణాహుతి ప్రవాహమును వెనుకకు తీసుకొనిరి. ఎన్నో రోజులు నేను శక్తితో నింపి వేయబడినట్లు అనుభవమును పొందితిని.

**18 అక్టోబరు 1932**: కలలో ఒక దివ్య పురుషుని చూచితిని. ప్రాణాహుతి వచ్చినది. దీనికి మించి గుర్తులేదు.

**28 నవంబర్ 1932**: నేను గురువుగారు ధ్యానములో కూర్చొని యున్నట్లు కల వచ్చినది. వెంటనే ధ్యానములో ఆయన 6-7 మార్లు ప్రాణాహుతి యిచ్చిరి. నేను నఖశిఖ పర్యంతము పూర్తిగా ప్రాణాహుతితో నింపివేయ బడితిని. ఆ ఆనందము అకస్మాత్తుగ, కుండపోత వర్షము కురియుచున్నట్లుగ ఉన్నది. ఈ విషయము ఆ జీవితము ఉన్నది. కాని మనము జీవితములో జీవితమును అన్వేషించవలెను. ఆ విధముగ కొనసాగుచున్నది. అది యంచుమించు వ్యక్తము చేయలేనంత సూక్ష్మాతి సూక్ష్మముగ వృద్ధి చెందినది. ప్రతి సూక్ష్మ స్థితి దాని తరువాత సూక్ష్మ స్థితి కొరకు వేచి యుండెడిది. సంకుచిత స్థితి నుండి తనంతటదే విశాల స్థితిగా విస్తరించును. గురువుగారి పద్ధతి వలన ప్రతిరోజు నూతన జీవితమును కనుగొనుచుంటిని. నా స్థితిని “జీవితము” అనుమాట సరియైన విధముగ విశదీకరించ గలదో లేదో నాకు తెలియదు . అందువలన దినచర్య పట్టిక సంవత్సరముల తరబడి నిశ్శబ్దముగ యున్నది. అప్పుడు నా గ్రహణ శక్తికి లభ్యమైన సత్యములను నేను వ్రాయగలిగితిని.

నిజము చెప్పవలెనన్న మా గురువుగారు చనిపోలేదు . చనిపోయినది నేను అని అనుభవము వచ్చినది

**మరణము** : నా “రాజయోగ ప్రభావము గ్రంధములో “జీవన్మృతుడు”అను మాటను ఉపయోగించితిని . సాధకుడు లయ స్థితిలో లయమైనప్పుడు వచ్చుస్థితి యిది . (ఫణాయే ఫనాశా) యీ స్థితులను వ్యతిరేక మార్గములో బాగుగ వ్యక్తము చేయవచ్చును . లోకాచార పద్ధతిలో (ప్రాపంచిక) నా అభిప్రాయ మిచ్చెదను. గత సంస్కారములు చాల ఉధృతమైనప్పుడు ప్రకృతి సంస్కారముల అనుభవముల నుండి విశ్రాంతి కలిగించుటకు మరణమును సంభవింప చేయును . అందువలనమానవుడు తరువాత జన్మలో కర్మ ఫలితములను అనుభవించుటకు కొత్త రూపముతో నూతనముగ ఉండును . ఇప్పుడు జీవితపు ఆధ్యాత్మిక ప్రమాణములకు వచ్చేదముయిక్కడ మరణమనగా మనసు యొక్క విసకృతస్థితి (సర్వము మరచిపోవుట జ్ఞప్తిలేక జ్ఞానము లేని స్థితి ) అచ్చట ఉన్న ప్రతి విషయమును నిరాకరించును . అది ఏ

విధముగ జరుగును అనే విషయము నేను నా పద్ధతిలో చెప్పుచున్నాను . మనసు యొక్క స్వభావము - దానిలోనికి వచ్చు ప్రతి విషయమును అది బయటికి త్రోసి వేయును. అందువలననే మనిషి ఎల్లప్పుడు ఆలోచనల తోపిడికి గురియగును . ఆలోచనలు అనునవి గాలిలోని దుమ్ము లాంటివి . అవి గాలిలో , ఎగురునే గాని భవనములను నిర్మించలేవు . ఎందు వలననగా వాటిలో శక్తి లేదు . వాటికి నీవు శక్తి యిచ్చి నట్లయిన అవి చెదపుట్టవలె బలవంతమగును. ప్రతి వ్యక్తికి ఒక జీవితములోని జీవితమనగా అది చివరగా దాని సారాంశములో లయము పొందునది . (జీవితములోని జీవితము యొక్క సారాంశముతో లయము పొందుట).

మనకు వయసు పెరుగు కొలది మన విశ్రాంతిని ఊయలలోనే మరచి పోవుదుము . అదే విధముగ మనము ఆధ్యాతికములో కూడ ఉన్నత స్థితులకు పురోగమించు నపుడు మనమొక నూతన విశ్రాంతి పూరితమగు స్థితిలో ప్రవేశింతుము. ఆ స్థితిని మనము ఊహించలేము ఎందువలననగా విశ్రాంతిభావము అచ్చట ఉన్నది. మరియు మనకు విశ్రాంతి భావము మనసులోనికి రాగానే మనకు మంచము , దిండు గుర్తుకు వచ్చును . అది యించు మించు కృత్రిమమైనదగును. కృత్రిమత అనునది మనము పరస్పర విరుద్ధ భావములు (అనగా - అవును - కాదు - ధన - ఋణాత్మక భావములు )ల నుండి విముక్తి పొందినపుడు మాత్రమే తొలగి పోవును . (వైదొలగును) వ్యతిరేక భావమందు (negative) నీవు కొంత కోల్పోవుదువు. అనుకూల భావమందు (positive) నీవుకొంత పొందుదువు . అందువలన కోల్పోవుట , పొందుట అనునవి ఉన్నంత కాలమునీవు మాయతో అనుసంధింపబడియున్నావు . (ఐక్యమయి ఉన్నావు).

మనము విరామ స్థితిని , అవిరామ స్థితిగను , అవిరామస్థితిని, విరామ స్థితిగనుపేరిడప్పుడు మనము అవిరామ స్థితిలో ఉన్నప్పుడు మనము విశ్రాంతిలో అనగా విరామ స్థితిలో ఉన్నాము అని చెప్పెదము. కాని దీని కొరకు ప్రతి ఒక్కరు విరామ , అవిరామముల రెండింటిని చవి చూడవలయును . ఇది నిజముగ ఆలోచన యొక్క గంభీరత(లోతు) మీద ఆధారపడియుండును . ప్రతి ఆలోచన యొక్క ఆధారము చివరకు సత్యతత్వమే . మన కోరికలన్నిటికి శక్తిని యిచ్చునది ఆ సత్యతత్వమే. మనము శక్తిని గురించి మాత్రమే ప్రధానముగ ఆలోచించెదము కాని ఆ శక్తికిఆధారమును గురించి ఆలోచించము . యిదియే అసలు విచారకరమైన విషయము. అందువలన మనము మంచిపనుల కన్న చెడు పనులనే ఎక్కువ చేయుదుము . నిజమైన శీలము దైవత్వములోనే ఏర్పడును .(saintliness) దుఃఖము సగము నివారణ అయిపోవును. నిజమైన దుఃఖము మనము దుఃఖించనిదే (మనము దేని గురించి దుఃఖించమో అదియే నిజమైన దుఃఖము - అనగా మనము నిజముగ దుఃఖించవలసినది - భగవంతుని చేరుకొనుట కొరకు).

హిందూ దేశము యొక్క ఆధ్యాత్మిక చరిత్ర మనకు చెప్పు విషయము - హిందూ దేశములోని ఋషులు ప్రపంచములోని దుఃఖముల నన్నింటిని తమకే ప్రసాదించమని భగవంతుని ప్రార్థించిరి .

అందువలన మిగిలిన మానవాళి దుఃఖము నుండి విముక్తులగుదురు. సాధారణముగ ప్రజలు ఆధ్యాత్మిక పద్ధతులను దుఃఖముల నుండి విముక్తి పొందుటకు అవలంబింతురు. ఋషులు వారు ఆనందించుటకుకాక, వారి వలన యితరులు ఆనందమును పొందవలెను అని నా అభిప్రాయము. మూలమందు దుఃఖము శాంతి రెండూ ఒకటే (బాధ, ఆనందము, మూలమందు ఒకటే) నేను విదేశములకు వెళ్ళినపుడు నాకు చాలా ఆశ్చర్యమును కలిగించిన విషయము ఏమంటే అక్కడి ప్రజలు శాంతి కొరకు ప్రాకులాడుచున్నారు (Hankering after piece)వారికి శాంతి ముందున్నది తెలుసును కాని శాంతికి తరువాత ఏమున్నదో తెలిసికొనుటకు ప్రయత్నించరు. ఎవరైన దీని వివరణ గురించి అడిగి నట్లయితే శాంతి కాని శాంతి నిజమైన శాంతి యని నిర్భయముగ చెప్పగలను అది దైవమునకు దగ్గరగ ఉండునది. శాంతి తరువాత యదార్ధము - సత్యతత్వము.అది ఎంతో ప్రియము తనలో నిన్ను యిముడ్చుకొన గలిగినది. మనము ఊయలతో ప్రారంభింతుము. సమాధితో విశ్రమింతుము (grace) యిది మానవ జీవిత సమగ్ర చిత్రము.

1942లో మా పూజ్యగురువుల కల వచ్చినది. అందులో ఆయన చెప్పినదిప్రజలు ధనము కొరకు ప్రాకులాడెదరు. వారు నన్ను ఆధారముగ తీసుకొననిచో వారు ఏమి చేయలేరు. మా గురువు గారు ఒక ధ్యాన పద్ధతిని వివరించిరి. యీ విధమైన ధ్యానమును శరీరము యొక్క ఎరుక పూర్తిగా పోయిన తరువాత, ఆత్మ ఎరుక ప్రారంభమైన పిమ్మట మాత్రమే చేయవలెను. యీ విధమైన ధ్యానమును ఆత్మ అనే భావనను తొలగించుట ద్వారా పనిచేయును ఈ ఆత్మ భావము కూడా తప్పని సరిగ తొలగిపోవుట మంచిది. అది మన మంచి కొరకే. అది అవసరము. ఆధ్యాత్మిక చరిత్రలో (మొదటి సారిగ శరీరభావము ఆత్మ భావము రెండూ తొలగి పోవలెనని) నా అనుభవమునకు వచ్చినది. ఆ తరువాత ఎరుక యొక్క ఎరుక కూడ వీడ్కోలు చెప్పవలయును. యీ భావము "రాజయోగ ప్రభావములో" నేను వ్యక్తము చేసితిని. భౌతిక శాస్త్ర ప్రపంచము నా అభిప్రాయముతో ఏకీభవించక పోవచ్చు. ఎందువలననగా యిది పదార్ధమునకు అతీతము, శాస్త్రము దానిని విశదీకరించలేదు. నిజమైన మనఃశాస్త్రము మనలకు ఆవలనే, సత్యతత్వము దానికి అతీతము యింకను ఆవలనే.

ప్రజలు దీనిని సాధారణముగ అస్పష్టమైన, (సందేహాత్మకమైన) సందేశము అని అందురు. అందులో నూతనత్వమున్నది కాని పుష్కలత లేదు. (richness) వారికి ధనమున్నపుడు వారు ధనవంతులు . వారికి ధనము లేనప్పుడు వారుపేదవారు . ఇదియే అసలు సందేహాస్పదమైన అస్పష్ట ద్వంద్వార్ధ విషయము. ఎందువలననగా యీ రెండింటికి నిజమైన సంబంధము వారికి అర్ధము కాదు . రెండూ ఒకే ఒక తల్లి నుండి వచ్చినవి. అందువలన యీ రెండింటి కంటే తల్లి ముఖ్యము.

దీని తరువాత నూతన మొగ్గలు వికశించుట ప్రారంభమై దివ్య చైతన్యముయొక్క పరిమళము కొరకు వేచి యున్నవి. ఒక రకమైన మత్తు (మైకము)ప్రారంభమైనది. అది నాహృదయమునకు, మనసునకు ఆనందమునుకలుగజేయుటయే గాక నా చుట్టూ ఉన్న వారందరికి ఆనందమును కలుగ చేయుచున్నది .

ఒక రకమైన మృదువైన పరవశత్వపు మానసిక స్థితిలో ఒక శ్లోకము హృదయము నుండి పొంగి వచ్చుచున్నది.

కోకిల మధుర కంఠము పూదోట ఆత్మను చైతన్యవంతము గావించినది . లేకున్న ప్రతి మొగ్గ అవి కన్న కలల గర్వముతో మోసపోయెడివి . ప్రకృతి యొక్క సార్వత్రిక ధర్మము ప్రకారముగ మార్పు తప్పనిసరి. మనము యీ రోజు చూచినది. రేపు మరొకటిగ ఉండును బేధము చాల స్వల్పము కావచ్చు. రాత్రి తరువాత పగలు వచ్చును . ప్రతి మార్పు ఏదో ఒక ఫలితము నిచ్చును . మార్పే కనుక లేకపోయినట్లయిన ప్రాధమిక సూత్రమే లేదు . ప్రాధమిక సూత్రమే లేకుంటే (సమగ్ర. సంపూర్ణ, స్వతంత్ర) మూలతత్వమే లేదు . మార్పు యొక్క విధానము ద్వారానే ప్రపంచములోని ప్రతి విషయము ఫలితమును యిచ్చును. ఒక కవి యీ విధముగ చెప్పెను..

భూమ్యాకాశములు రెండూ ఉండిన.

అణువు తప్పక ప్రకాశించి తీరును.

(If the sky and the earth are there the particle is distined to grow into lustre) నిజముగ విప్లవము (సమగ్ర పరిణామము-మౌలికమైన మార్పు) సర్వతోముఖమైన అభివృద్ధికి మూల కారణము. ఒక ఉద్యమము పెరుగుదలకు అవకాశమిచ్చును. పెరుగుదల వలన ఉద్యమము నిలిచిపోవును.

ఇప్పుడు నేను మా పూజ్యగురువులు, సమర్ధ గురు మహాత్మ రామచంద్రజీ మహరాజ్ ఫతేఘర్ వారి అనుగ్రహము, ఆశీస్సులు నా అస్థిత్వములో ప్రతి నరనరములోను ప్రవహించుట యొక్క అనుభవమును, అనుభవించుట ప్రారంభించితిని. నేను అనుభవించిన స్థితి అనుభవము ద్వారా మాత్రమే ఆనందించుటకు వీలగును.

యీ అనుభవములన్నియు వాటి సహజ పరివర్తనముగ ఒకే ఒక అనుభవముగ రూపొందు వరకు అవి వేర్వేరు రూపములుగ అనుభవమునకు వచ్చుట కొనసాగినది. యిప్పుడు యీ స్థితిని వర్ణరహిత స్థితిగ నిర్భయముగ చెప్పవచ్చు. ఆ తరువాత యించుమించు ఏ విధమైన మార్పులేని స్థితి ఉదయించుట ప్రారంభమైనది. యీ స్థితి కొంతకాలము కొనసాగినది. ఆ తరువాత యీ స్థితి హృదయము నుండి పొంగి వచ్చుచున్నది.యొక్క గురుతుకూడ వీడ్కోలు చెప్పినది. ఆ తరువాత నాకు ఏమైనది నాకు తెలియదు. నేను నిశ్శబ్దమై పోతిని. ప్రపంచము నిశ్శబ్దమైపోయినది. ప్రకృతి కూడా నిశ్శబ్దమైపోయినది. ఒక విధముగ నాకు నేనే నిశ్శబ్దము సృష్టించగలవాడిని. నేను ఇంగ్లాండులో ఉన్నప్పుడు నాకు బాగుగ తెలిసియున్న వారితో (within my closer circle) ఒక హాస్యమాడితిని. చాలమంది ఉపన్యాసకులున్నారు. కాని నేను మాత్రము నిశ్శబ్దమును సృష్టింతును అది నా స్థితిని వ్యక్తపరచే హాస్యధోరణి దానిని నేను సమతుల స్థితియని గాని అసమానస్థితి యనిగాని చెప్పలేను.

యీ మధ్య విరామ కాలములో స్వామి వైరాగనంద శిష్యుడు ఒకాయన వచ్చి నాతో కొన్నాళ్ళు ఉండెను. అతని శిష్యునికి రెండు మూడు సార్లు ప్రాణాహుతి యిచ్చితిని కూడ. కొద్ది కాలము తరువాత అతను మరు తిరిగి అతని గురువు దగ్గరకు వెళ్ళిపోయెను. అతని గురువు అతని పరిస్థితిని ఊహించెను. ఈమధ్యకాలములో ఎక్కడికి వెళ్ళితివి? ఎవరు నీకు ప్రాణాహుతి యిచ్చిరి? అని శిష్యుని ప్రశ్నించెను. అతని గురువు (స్వామి వైరాగానంద) మా గురువు గారితో పరిచయ మున్నవాడు. "అతను తన గురువునకు ప్రాతినిధ్యము వహించుచున్నాడు అని చెప్పెను."

అతని గురువు శరీరమును విడిచిపెట్టినపుడు తన శక్తినంతన తన శిష్యునకు బదిలీచేసి, తన శిష్యునిలో సంపూర్ణముగ లయము పొందెను అని చెప్పినస్వామి వైరాగనంద అతని శిష్యునితో, నేను మా గురువుగారి ప్రతినిధిగా వ్యవహరించు సమయము త్వరలోనే వచ్చునని నాకు తెలియపరచమని చెప్పెను అతను మరల వెనుకకు తిరిగి వచ్చి అది, అంతయు నాకు చెప్పెను. కొంత కాలము పోయిన తరువాత మరల అతను తన గురువు దగ్గరకు వెళ్ళెను. అప్పుడు స్వామివైరాగానంద నేను. మా గురువు గారి ప్రతినిధిగా వ్యవహరించు సమయమ ఆసన్నమైనదని నాతో చెప్పమని అతని శిష్యునితో చెప్పెను. ఒక వారము పోయి తరువాత నా పరిస్థితి వికశించుట ప్రారంభమయ్యెను.

నేను సత్యతత్త్వము యొక్క నిజమైన ఉత్సాహమును ఆనందించుకీ ప్రారంభమయ్యెను.

రాబోవు సంపుటలలో మా గురువుగారు ఆశించిన విధముగా నా జీవితము గురువుగా ప్రదర్శితమగును.

నేను నిశ్శబ్దము, ప్రియుడు నిశ్శబ్దము రాత్రి నిశ్శబ్దము, రేరాజు కూ (చంద్రుడు) నిశ్శబ్దమే.

ఒక గిన్నె దివ్య మధుపానములో సర్వమూ నిశ్శబ్దమే.

***(Quiet am I quiet is the beloved Quiet the night and Quiet the moon All is lost in a cup of wine devine)***

సంపుటము ఒకటి సమస్తము